



**ప్రభువైన క్రీస్తు నామమున మీ అందరికి శుభములు**

క్రైస్తవులంతా ఈతరం సాక్షులే. ఆత్మీయ వరాలు 1 కొరింథి 12:9 లోనివి కావాలంటాము. అయితే గలతీ 5:22లో ప్రేమతో ఆరంభించిన తొమ్మిది ఆత్మీయ ఫలాలను మనము ఉపేక్షిస్తాము. నీతి వృక్షమువలె దేవుని మహిమార్థము ఫలిచడం మన విధి. ఆత్మీయ వరాలు ఆకులతో, ఆత్మీయ ఫలాలు ఎర్రని ఆపిల్ పండ్లతో పోలిస్తే ఒక చెట్టుకు రెండూ కావాలి. అందులో ప్రేమ ఫలిస్తుంది. అంతరంగ శక్తిని చూడగల కన్నులు కావాలి.

ఈ సాక్షులు అట్టి కనువిప్పు కల్గించి ప్రతి వ్యక్తి 5వ సువార్తగా, 29వ అపోస్తలుల కార్యముల స్వీయ చరిత్రగా, తెరిచిన పుస్తకంగా లేక పత్రికగా కావాలని నా ప్రార్థన.

నేను సేకరించిన 40 మంది వ్యక్తుల విభిన్న స్వభావ రిత్య నైజ స్వభావాల తీరు, నడిపించేవారి పద్ధతులలో ఏదైనా అసహన భావాలు మీకు తోస్తే వాటిలో ధనాత్మక భావాలు ఏరుకొని, పరిశుద్ధాత్మ సహకారంతో మీ విశ్వాసాన్ని సాన బెట్టుకొని అందరము ప్రభు రాకడకు సిద్ధం కావాలని కోరుతూ.....

ప్రభువు సేవలో

**గ్రేస్ విజయ**

క్రీస్తు....పరిమళవాసన. ఎఫెసి 5:2

# ఈ తరంలో యేసు సాక్షులు

ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె
మనలను ఆవరించియున్నందున....
విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన
**యేసు వైపు చూచుచు,**
మన యెదుట ఉంచబడిన పందెములో
ఓపికతో పరుగెత్తుదము. హెబ్రీ 12:1

# అంకితం

నాకు అత్యంత ప్రియమైన ఆప్తుడు
నా రక్షకుడైన యేసు క్రీస్తుకు ప్రథమంగా,
ఆ తర్వాత, నా భర్త సుందరరావు గార్కి
బిడ్డలు రవి, బ్యూలా కుటుంబాలకు, చిన్ని
సేమ్‌కు, పుట్టింటి, మెట్టింటి బంధువులు,
స్నేహితులు, సహవిశ్వాసులకు,
అతి ప్రాముఖ్యంగా చదువరులై
నన్నభిమానించే మీకు అపురూప
అప్యాయతాభివందనాలతో....
అంకితం

## ముందు మాట

నేను రచయితను కాను. దైవ ప్రేరణవల్ల, ఆత్మీయ సత్యాల సేకరణకై ప్రేరేపించబడ్డ కోడి కూతను, మేడ గది సిద్ధపరచిన జాడీమోయు అనామక వ్యక్తిగా మొదటి పుస్తకంలో సవినయంగా వివరించాను.

ప్రభువు దయ కృప అపారం. నాలోని ప్రయత్నాన్ని అనేక గొప్ప విశ్వాసులు సామాన్యులు, వ్యాపారులు, పనివారు, అమెరికాలో ఉద్యోగులు, వృద్ధులు, పిన్నలు చదివి వారి సదభిప్రాయాలన్నీ నాకు చేరినప్పుడల్లా నేను నా క్రీస్తును స్తుతించి ఘనపర్చాను.

నా స్వకీయులు నాలో దాగిన భాషాజ్ఞానాన్ని విషయాన్ని వివరించే జ్ఞాపకాల నేర్పును బట్టి పెద్దన్నయ్య పీటరు సింగ్, సుధన్నయ్య, తమ్ముడు, చెల్లిళ్ళిద్దరూ, నా బంధు బలగం అమెరికాలో డా॥చిగురుపాటి డేవిడ్ అన్నయ్య వారి సోదరి Dr. సుశీలక్క, Dr.కాళిభాస్కరు అన్నయ్యవారి తోబుట్టువులంతా, కృపానిధి సాక్షుల సమూహము బంధువులు, ఇండియాలో స్నేహితులు, మా స్కూలు అధికారులు, సహ ఉపాధ్యాయునులు ఎందరో వారి అభినందన తెలియజేసినందుకు, నన్ను ప్రోత్సహించినందుకు నా నిండు కృతజ్ఞతలు.

ఆధ్యాత్మిక సత్యాల కదంబమాలలో సాక్ష్యుల జాబితాకు ప్రభావితమై అభినందించిన కొందరు ప్రముఖులు, నా చిన్ననాటి A.C.కాలేజీ హాస్టల్ రూమ్ మేటుగా సన్నిహితంగా గడిపిన Rev.రేచెల్ జ్యోతి కోమానపల్లి, మన్నా మినిస్ట్రీస్, డైరెక్టర్, వారి తమ్ముడు బిషప్ Rev.స్పర్జన్ రాజుగారు, Dr.జయబాలన్‌గారు రచనలతో పాటు సాక్ష్యాలన్నీ సహజంగా ఆసక్తిగా ఉన్నాయని ప్రశంసించినందుకు కృతజ్ఞత.

చదువరులందరి ప్రేరణ ప్రోత్సాహం నన్ను మరి మూడు పుస్తకాలు అందించే అవకాశానిచ్చారు. ఆధ్యాత్మిక సత్యాల కదంబమాల ఎక్కువ ప్రజాదరణ పొందింది, ఆత్మీయ మేలునిచ్చాయి. వివిధ వ్యక్తులతో రక్షణ మహత్కార్యాన్ని దేవుడెలా చేయగలడో చదివి ప్రభువును మరింతగా ఆరాధించగలమనే ఆశతో 40 మంది సాక్ష్యాలు తెలుగులోను, విదేశీయుల (USA) వారి కొరకు ఇంగ్లీషులోను రెండు పుస్తకాలుగా ప్రచురించాలని తలంచాను. ఆధ్యాత్మిక సత్యాల

కదంబమాల భావాలు నాకునచ్చినవి మూడవ పుస్తకము రెండవ భాగంగా వస్తుంది. కేవలము ప్రభువు ఉచిత కృప.

నా భర్తగారైన సుందరరావుగారు నా ముగ్గురు బిడ్డలు రవి, బ్యూలా, చిన్ని సేమ్, నాకు తగిన ప్రోత్సాహాన్ని ఉత్సాహాన్నిచ్చి ఆర్థికంగా సహాయంచేసి, నేనేదైతే యిష్టపడి ప్రేమతో చేస్తున్నానో నా సంతోషం కోరి నేను ధైర్యంగా క్రీస్తు ప్రేమలో సాగిపోయేలా సంపూర్ణ సహకారమందించి నందుకు వీరి ఆత్మీయ శారీరక అవసరాలు తీరి దేవుని దీవెనలు మెండుగా పొందుకోవాలని నా అవిరామ విజ్ఞాపన ప్రార్థన. నా కుటుంబ శ్రేయస్సు కొరకు ప్రార్థించ మనవి.



ఎడవైపు నుంచి అల్లుడు డా॥హేమంత్‌గారు,MD (Rehab) కుమార్తె డా॥బ్యూలా,MD (Onchology) శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయ, సోను, సోహాన్‌లు (పిట్స్‌బర్గ్)

మత్తయి 6:4, రహస్యమందు చూచు తండ్రి ప్రతి ఫలమిస్తారు అను వాక్యం నమ్మిన విశ్వాసి, నా కుమార్తె బ్యూలా తోటి కోడలైన విజయాబెనర్జీ రహస్యంగా నా చేతిలో 200 డాలర్లుంచి, “ఆంటీ మీ పుస్తకం నాకు నచ్చింది. మరొక పుస్తకం తప్పక వ్రాయాలి'' అంటూ అందించిన చిరుబహుమతి నాకు ప్రభువిచ్చిన జవాబు. ఎందుకంటె ఒక వారం పుస్తక రచన ఆరంభంకోసం స్పష్టమైన నడిపింపుకై వేదనతో ప్రార్థించే రోజుల్లో అమెరికాలో ఫ్యామిలి కాన్ఫరెన్సు జరిగింది. డా॥శ్రీ రాజశేఖరు (రాష్ట్ర ముఖ్యమంత్రి) గారి



శ్రీ సుందరరావుగారు, శ్రీమతి గ్రేస్ విజయగారితో పెద్ద కుమారుడు శ్రీ డేవిడ్ రవి కుమార్, BE కవిత, BE ప్రణయ్ ఫిలిప్ (న్యూజెర్సీ)



చిన్న కుమారుడు శామ్యేల్ (సేమ్) MD న్యూరాలజీ (అట్లాంటా)

అల్లుడు అనిల్ గెస్ట్ స్పీకరు. వారి ప్రసంగాలు, వారి పాటలు విజయబెనర్జి నేను ఎడతెగక పాడి నేర్చుకున్నాము. ఆ పాటతో పాటు ఈ బహుమతి నాకు ధృడ నిశ్చయాన్నిచ్చింది. ఆమె అవసరాలు హృదయవాంఛ తీరాలని నిండు కృతజ్ఞతతో దేవున్ని ప్రార్థిస్తున్నాను. అనిల్ పాట భావం

“రాజుల మనకెవ్వరు లేరు, శూరులు మనకెవ్వరు లేరు
సైన్యములకధిపతియైన, యెహోవాయే మన అండ, కొండ నిజమే
ఆయనే నాకు సహాయకుడు యెహోవా ఈరే–చూచుకొనును,
యెహోవా నిస్సీ–ధ్వజము విజయమిచ్చేవాడు,
యెహోవా రాఫా–స్వస్థపర్చువాడు.
యేసు నామమున ఆశ్రయమే ఆయనను స్తుతింతును.
యుద్ధము యెహోవాదే ॥2॥

నా గుండెల్లో గుబులంతా ఎగిరిపోయి పక్షిలా రెక్కలాడిస్తూ నా హృదయంతో పాటు విమానంలో ఎగిరి ఇండియా వచ్చిన వెంటనే పుస్తకాల ప్రచురణ ఆరంభించాను.

నా రచనలు చదివి అభిప్రాయాన్ని సుస్పష్టంగా తెలియజేసి అండగా నిలిచిన పాస్టర్ అహరోనుగారు గొప్ప విశ్వాసి, ప్రార్థనాపరుడు. వీరి బిడ్డలు ప్రతులను సరి చేయుపనిలో సహకరించారు. వీరికి నా కృతజ్ఞతలు. నేడు, గతంలో క్షేమాబాయి అక్క నాకు అండగా నిల్చినందుకు నా కృతజ్ఞతలు.

విలువైన సలహాలతో ఆదరించినందుకు వీరందరికి, విజయకుమారి, ఎవాంజిలిన్, ఉషగార్లకు నా నిండు కృతజ్ఞత. నా స్వకీయులు మెట్టింటి పుట్టింటి వారి పట్ల కృతజ్ఞత భావమెప్పుడూ ఉంటుంది. అందరి ప్రేమా నాకు కావాలి. అందరిలో ప్రభు ప్రేమ మరింత నిండుగా నిండాలని, చదువరులందరికీ అన్ని శుభాలు ప్రభువు అందించాలని దేవుని ప్రార్థిస్తూ...

**ప్రభువు నందు**
**గ్రేస్ విజయ**

## విషయ సూచిక


పేజి నెం.

1. నా నోట క్రొత్త గీతాన్నిచ్చిన అద్భుతమైన దేవుడు
ఆశ్చర్యకార్యాం చేసింది నా యేసే - Dr.శీలారామ్ ...................... 1

2. క్రీస్తులోనే నిజమైన ఆనందం
శ్రీమతి సంతోష వాణి హోటన్, ఆస్ట్రేలియా................................... 13

3. క్రీస్తులో నా క్రొత్త జీవితం
- శ్రీమతి సుల్తానా నవీన్, ఆస్ట్రేలియా .......................................... 18

4. ఆత్మ వరాల సమృద్ధి పంటగా మా పెద్దన్నయ్యను రక్షించి
నడిపిస్తున్న యేసు క్రీస్తు, - పీటర్ సింగ్ గారు .............................. 22

5. కరపత్రం క్రీస్తుతో నన్ను కలిపింది
- Dr.శ్రీ జయరామ్ వనమాల, Phd, అమెరికా.................................. 33

6. అపజయమెరుగని క్రీస్తు నా రక్షకుడు
- Dr. Miss. రాధిక Phd, అమెరికా ......................................................... 37

7. రుచి చూచి ఎరిగి తిని
- శ్రీమతి బాల గోలి, న్యూజెర్సి, అమెరికా.......................................... 43

8. వాక్యమైయున్న యేసు నా రక్షకుడు
- శ్రీమతి సుగుణమ్మ (మంగమ్మ), మంగళగిరి ...................... 52

9. స్తుతికి పాత్రుడైన క్రీస్తు నా రక్షకుడు
- Dr. Miss.హరితారెడ్డి, Phd, అమెరికా ............................................. 57

10. ప్రార్థన వినెడి పావనుడు నా సృష్టికర్త యేసు క్రీస్తు
- శ్రీమతి రాశి గోయల్, అమెరికా................................................... 61

11. నేనే మార్గమని బోధించి రక్షించిన నా రక్షకుడు యేసు క్రీస్తే
- Mr. శివరామ్ రాజగోపాలన్, BE,MS, అమెరికా ................... 66

12. నా జీవిత రథ సారథి క్రీస్తే, నాకు జీవమైయున్న రక్షకుడు యేసే
- Mr.యం.కోటేశ్వరరావు, BE,MS, అమెరికా.................................. 70

13. నాకు వెలుగైయున్న యేసు నా మార్గం, సత్యం, జీవం
- Dr.శ్రీమతి సునీత, M.Pharmacy, Phd, అమెరికా ............................ 76

14. తరతరాలల్లో యుగయుగాల్లో యేసు నా అధిపతి,
- శ్రీమతి సుశీల ...................................................................... 83

15. నమ్మదగిన యేసు నా రక్షకుడు
- శ్రీమతి సుధా చేవూరి, అమెరికా .............................................. 90

16. నా ప్రధాన యాజకుడు నా యేసు క్రీస్తే
- Mr.చిట్టిబాబు, ...................................................................... 96

17. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
ఒక సాక్షి- శ్రీమతి విజయలక్ష్మి (చిన్ని) యం.ఎ. .................. 101

18. నా విమోచకుడును క్రీస్తు రక్తం నా బలము
- శ్రీమతి ఝాన్సీ లక్ష్మి, అమర్తలూరు, తెనాలి ............................. 103

19. జ్ఞానవివేకముల పెన్నిధి నా యేసు
- శ్రీమతి వల్లిక, B.A.,BL, విజయవాడ ........................................... 111

20. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
ఒక సాక్షి - శ్రీమతి విజయకుమారి .............................................. 116

21. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
ఒక సాక్షి, శ్రీమతి రమా దేవి తాతినేని ....................................... 122

22. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
ఒక సాక్షి, శ్రీమతి జలజ ............................................................ 128

*ఇటీవల గ్రేస్ టీచర్ గారి విద్యార్థిని కుమారి మెర్సి జీవితంలో దేవుడు చేసిన అద్భుతము ... 130

23. అవసరాలన్నీ తీర్చి ఆదరించే దేవుడే నా రక్షకుడు
- శ్రీమతి శ్రీదేవి ........................................................................ 131

24. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
- ఒక సాక్షి, శ్రీమతి దుర్గమ్మ ..................................................... 136

25. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
- ఒక సాక్షి, శ్రీమతి ఉషా ............................................................ 139

26. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
- ఒక సాక్షి, శ్రీమతి స్వాతి .......................................................... 143

27. దేవుని సువార్త సాక్ష్యము
- శ్రీమతి సుగుణ ........................................................................ 146

28. భయపడకుమని వాగ్దానమిచ్చిన దేవుడే నా రక్షకుడు,
- శ్రీ చింతలపూడి బుచ్చి రంగారావు ........................................... 149

29. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
- ఒక సాక్షి, శ్రీమతి భారతి ........................................ 157

30. నా గొప్ప ఆదరణ కర్త క్రీస్తు
- శ్రీమతి అనసూయ ........................................ 160

31. నిరాశనుండి నిత్య జీవితానికి వారధి నా యేసు
- శ్రీమతి జయలక్ష్మి ........................................ 166

32. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
- ఒక సాక్షి, శ్రీమతి పార్వతి ........................................ 171

33. ఈరతం సాక్షి సమూహం కృపానిధి సంఘము,
- పాస్టరు రెవ.జాకబ్.పి.జాన్ గారి జీవిత సంగ్రహం ............. 174

34. ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో
- ఒక సాక్షి, ఎవాంజిలిన్ (మస్తాన్ బీ) ........................................ 179

* శ్రీ సుందరరావు గారు నిర్మించిన గోసవీడు మందిర సంఘకాపరి గారి సాక్ష్యం
........................................ 182

35. నా రక్షణ సునాద గీతము
- రత్నం మామ్మ ........................................ 183

36. సజీవుడైన క్రీస్తు నా రక్షకుడు
- శ్రీమతి విజయలక్ష్మి ........................................ 189

37. చదువురాని నాకు జ్ఞానమిచ్చి బోధకురాల్నిగా
మార్చిన క్రీస్తు నా రక్షకుడు, - శ్రీమతి బుజ్జమ్మ ............................ 194

38. నిరాశ, చింత నుండి రక్షించిన రక్షకుడు నా యేసయ్య
- శ్రీమతి మరియమ్మ (అమ్మాజి) విజయవాడ-1. ............. 202

49. పై రూపంకాక హృదయాలను లక్ష్యముంచు
క్రీస్తు నా ప్రభువు, - శ్రీమతి నారాయణమ్మ ............................ 207

40. క్రీస్తు యేసు నా వైభవ క్రైస్తవ జీవిత కేంద్రం
- శ్రీ డేనియేల్ హోటన్ M.A., ఆస్ట్రేలియా ............................ 214

ఈ తరం సాక్షి సమూహం కృపానిధి సంఘం ఏడవ సాక్షి,
శ్రీమతి గ్రేస్ విజయ ........................................ 221

సత్యమును...జ్ఞానమును, ఉపదేశమును, వివేకమును
కొనియుంచుకొనుము. సామె 23:23

# బైబిలు మహిమ బుక్ హౌస్

వివిధ భాషలలో బైబిళ్ళు, బైబిల్ కవర్స్, పాటల పుస్తకములు, నిఘంటువులు, వ్యాఖ్యాన గ్రంథములు, ఆత్మీయ పుస్తకములు, జీవిత చరిత్రలు, అనుదిన మాలికలు, లామినేషన్స్, పాటల క్యాసెట్‌లు, సి.డి.లు., వి.సి.డి.లు, క్యాలెండర్స్, వాగ్దానము కార్డులు మొదలగు అనేక రకాలైన క్రైస్తవ సాహిత్యము తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభించును.

**GLORY OF THE BIBLE**
**BOOK HOUSE**

సంప్రదించండి :

**పాస్టర్ హ్యారీ అహరోను**

రైల్వే స్టేషన్ రోడ్, పంజా సెంటర్, వించిపేట, విజయవాడ-1

మీ సద్విమర్శలు, సలహాలు

ఈ క్రిందివారిలో ఏ ఒక్కరికైన

పంపగోరుచున్నాను

**GRACE VIJAYA Ts.,**

e-mail: gantagrace@hotmail.com

**Smt.USHA.D**
c/o. Krupanidhi Sangham,
26-18-9, Pasalavari Street,
Gandhinagar, Vijayawada - 520 003.
Andhra Pradesh, South India.
Phone : 0866 - 2573293

**GLORY OF THE BIBLE BOOK ROOM**
Ph : 5597095

e-mail: emmanm5@rediffmail.com

# పరిచయం

ప్రభువు కృపతో కృపానిధి సంఘాన్ని ఏడుగురి ద్వారా అపొ॥కార్య॥ 6:3లో ఉన్నట్లు నిలబెట్టారు. ఏడు 40 దినాలు ప్రత్యేకత నాకిష్టం. 40 మంది సాక్షుల వివరాలతో ఈతరం యేసు సాక్షులు అనే ఈ పుస్తకంలో వీరంతా ప్రియ యేసు సైన్య వీరులము, సిలువను భుజమున మోయుచు సాగెదము అని మన ముందు మేఘం వలె ఆవరించిన క్రీస్తు సైన్యాన్ని వెంబడిద్దాం.

ఈ భావాలన్నీ నాలో కలిగించి ఈ పుస్తక రూపంలో నిలబెట్టిన నా ప్రభువుకు, నా రక్షకునికి కృతజ్ఞత.

1. యేసు ప్రభువు ఉపవాస రోజులు 40, మత్తయి 4:2
2. ఏలియా భోజనం చేయని రోజులు 40, 1 రాజులు 19:8
3. నినెవే పట్టణస్తుల ఉపవాస రోజులు 40 , యోనా 3:4
4. నోవా జలప్రళయం రోజులు 40, ఆదికాండము 7:17
5. మోషే కొండ మీద ఉండిన రోజులు 40, నిర్గమకాండము 24:18
6. గొల్యాతు ఇశ్రాయేలీయులపై (40 దినములు) సవాలు విసురుట, 1 సమూ 17:16
7. యుద్ధము లేకుండా (40 సంవత్సరములు) ఉండడం, న్యాయాధిపతులు 3:11

ఈ తరంలో యేసు సాక్షులు రచనకు సాక్ష్యాలనిచ్చి సహ కరించిన 40 మంది క్రీస్తు విశ్వాసులకు నా నిండు కృతజ్ఞత.

# సాక్షుల పరిచయం

అమెరికలో ప్రతిపని డా॥చిగురుపాటి దేవిడ్ అన్నయ్య గారి ఆధ్వర్యాన Family Conference (కుటుంబ ఉజ్జీవ సభులు) నిర్వహించ బడతాయి. సభలలో సావనీర్ పుస్తకాలలో ప్రచురమైన సాక్ష్యాలు చదివి చాలా ప్రభావితమయ్యాను.

మా పాప బ్యూలా స్నేహితురాలైన పావని బంధువులు వారి అత్త గారైన మంగమ్మ (సుగుణమ్మ) (పేజి నెం. 52) గారు నాకు సుపరిచితులే ఆమెను అమెరికాలో దర్శించానుకూడా. బాలను (పేజి నెం. 22)కూడా అమెరికాలో న్యూజెర్సీలో కలిసాను.

బాల తెలియకపోయినా ఆమెను యిటీవల మీటింగ్‌లో స్వయంగా తాకి ఆమె విశ్వాసాన్ని ప్రశంసించి, పరిచయమయి కొన్ని నెలలుగా ఎడతెగక ఉత్తరాలు ఫోనుల ద్వారా మరికొందరి విశ్వాసులతో పరిచయం కల్గించుకొని సహవాసానుభవాన్ని పొందడం నాభాగ్యం.

సుధ (పేజి నెం. 90), కోటేశ్వరరావు (పేజి నెం. 70) గార్లు ఒకే ప్రాంతంలో ఉంటారు. సుధ, మన కృపా నిధి సంఘ విశ్వాసి, పార్వతిగారి పెద్దమ్మాయి. క్రొత్తగా పెండ్లి అయి కాపురానికి వచ్చింది. భర్త శ్రీకాంత్ గారి స్నేహితులు కోటేశ్వరరావు భార్య కవితను ద్వారా నాకు పరిచయ కబుర్లతో ఫోను ద్వారా పరిచయమే. వారిని నేను చూడలేదు. వారి హృదయంలో ఆరాధించే ప్రభువు కన్నులతో నేను వారి విశ్వాసాన్ని చూచాను సాక్ష్యం వ్రాయమని అడిగి E-mail ద్వారా పొందాను. వారి అచంచల భక్తి, దశమ భాగాన్ని ప్రభువుకిచ్చి గౌరవించు క్రమము నేను ఆశ్చర్యపడే భక్తి జీవితమే.

ఆయా ప్రాంతాలలో పనుల ఒత్తిడిలో ఉరుగుపరుగులతో పరుగెత్తే యువత ప్రభువు ప్రేమ పంచడానికి పరుగెత్తడం గమనార్హం.

పందెపు రంగంలో పరుగెత్తే విశ్వాసులలో ప్రథముడిగా సేవాభారం రీసర్చి చేసిన జయరామ్ (పేజి నెం. 17) గారి పరిచయం చాలా వినూత్నమైనది. నీకు విశ్వాసముంటే దేవుడు ఎక్కడైనా తన పనిని చేయకలడు. ఆయన ఆత్మ నడిపింపుకు సిద్ధపడి ఉండాలి. అట్టి వ్యక్తి జయరామ్. గతంలో స్వాతి సాక్ష్యం ద్వారా పరిచయం చేసిన (232) డా॥ లీల, డా॥ జోయల్ గారు 22 మంది కుటుంబ సభ్యుల రక్షణ ప్రోత్సహించిన డా॥గిరి స్నేహితులు లీలా నాకు మా అమ్మాయి బ్యూలాకు, విజయలక్ష్మి (పేజి నెం. 101) తాతినేని కోడలు డా॥లతకు అతిసన్నిహితులు. ఈతరం సాక్ష్య సమూహంలో నేనూ ఒకడినేకదా అన్నట్లు నాతో పరిచయం చేసికొని సాక్ష్యాలను యితర విశ్వాసుల విశ్వాసం బలపడటానికి ఉపయోగించుకున్న గొప్ప వ్యక్తులు డా॥లీలా, డా॥జయరామ్ కలిసి అనేక అమెరికా పౌరుల మధ్య శని, ఆదివారాలు అవిరామముగా సేవలో ఉంటున్నారు. వీరందరికి నా నిండు కృతజ్ఞత తెల్పుతూ....

ప్రభువు నందు

**గ్రేస్ విజయ.**

## నా నోట క్రొత్త గీతాన్నిచ్చిన అద్భుతమైన దేవుడు
## ఆశ్చర్యకార్యం చేసింది నా యేసే



Dr.**శీలారామ్**
MBBS,DPM, (డాలీ)
c/o Dr.K.S.రామ్ MD
Skin Specialist, Cosmetic surgeon

నా బాల్యం, నా అవివాహిత జీవనం ఖమ్మం జిల్లా, మధిరలో. విలువలున్న క్రైస్తవ సాంప్రదాయ కుటుంబంలో, గొప్ప పేరున్న డాక్టర్లు దంపతులైన డా॥కానుకొలను ప్రభాకర్‌గారు, డా॥వసంతమ్మగార్లకు ప్రథమ సంతానంగా 1966లో జన్మించాను. అపురూపంగా, అల్లారు ముద్దుగా ఆప్యాయత నిండిన అనురాగం, గారాలపట్టిగా పెరిగాను. నాకు తెలిసినంత వరకు నేనుకోరింది కొండ మీద కోతినైనా అందుకోగల ప్రేమాభిమానాలు చూపిన నా తల్లిదండ్రులు నాకిప్పుడు లేరు.

తీరని లోటుతో, గుండె బరువై, వివాహ జీవితంలో సంతాన యోగము కరువై, పిల్లలను డాక్టరుగా 16 సుదీర్ఘ సంత్సరాలు వివాహితగా ఎందరో పసి పిల్లల తాకిన నేను నా కడుపుపండని దౌర్భాగ్యంలో ఉన్న దీనురాలిని కటాక్షించి పండంటి బాబును ఇటీవల పొందుకున్న మా దంపతులను కటాక్షించిన ఆ దేవదేవుడు ఆశ్చర్యకరుడు అద్భుత దేవుడు. 2 తిమోతి 1:3-7, ప్రకారం నాలోని విశ్వాసం, దైవభక్తి తిమోతికి సంక్రమించినట్లు మొదట నా అవ్వ, అమ్మమ్మ సంతోషమ్మగారిలోను నా తల్లియైన వసంతమ్మ గారిలోను వసించింది. మా నాన్నగారి తల్లిదండ్రులు,తోబుట్టువులు అమ్మకు దగ్గర బంధువులు పేరున్న విశ్వాసులే.

వారందరి కన్నీటి ప్రార్థనా ప్రవాహం నన్ను దైవ రాజ్యంలోకి కొట్టుకొనివచ్చింది. క్రీస్తువలె జీవించుట కాశించే ప్రార్థన గుంపు అమ్మమ్మ



“క్రీస్తు సువార్త ప్రకటించుటకు వేయి జన్మలు, వేయి శరీరాలు, వేయి నోళ్ళు ఉండిన బాగుండును” అన్న జార్జివిట్‌ఫీల్డ్ గారి మాట ఆదర్శంగా జీవించారు. గంటా సంతోషమ్మగారు మా అగ్ని పరీక్షలకు క్రీస్తే పునాది మీద ఆయన చిత్తంలో సేవచేయాలని మా అమ్మను ఆత్మీయంగా ప్రోత్సహించి సేవాసదనం ప్రారంభానికి పునాదిగా నిల్చారు. స్వలాభ మెరుగక స్వీయఘనత కోరక, ఎవరికీ పోటీపడక ప్రభువిచ్చు ప్రతి ఫలాన్ని కోరి త్యాగపూరిత సేవ చేసిన ఘనత మా అమ్మ మన్ననలనందుకున్నది. మా అమ్మ సాధ్వీమణి అని ఎంతో ఘనంగా ప్రభువును మహిమ పర్చగల్గుచున్నాము.

నా తల్లిదండ్రులు ఖమ్మము హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో ఘనమైన సేవలు చేసి అనేకమంది స్నేహితుల్ని, సన్నిహితుల్ని శాశ్వతంగా పొందారు. నా విద్యాభ్యాసం అక్కడే కాన్వెంటులోనే. ఆ తర్వాత St.ఆనీ హై స్కూలు సికింద్రబాదు హాస్టలులో. పదవ తరగతి పాస్ అయ్యాక సెయింట్ థెరిస్సా కాన్వెంటులో చదివాను. ఇంటరు తర్వాత నా దారి వేరైయింది. డాక్టరు తప్పక కావాలనే పట్టుదలతో నాన్నగారు ఎంతో డబ్బు వ్యయంతో పేరున్న రామచంద్రా మెడికల్ కాలేజి మద్రాసులో చేర్చారు. లక్షల రూపాయలను లెక్క చేయక నన్ను అపురూపంగా చూస్తూ వారి సంపదను యిష్టంగా ఖర్చుపెట్టేవారు. అక్కడే నన్ను ప్రభువు స్వయంగా సంధించారు.

ఆడుతూపాడుతూ, కష్టపడడం యిష్టపడక, ఎన్నో వినోదాలు విలాసాలు యిష్టంగా ఉండేవి. అయితే ఇవన్నీ పరిమితమే. పాప భీతి ఉండేది. పవిత్రత కాపాడుకోగల్గాను, తెలిసీతెలియని వయస్సులో ఏది ఎలా ఉన్నా ప్రభువు ప్రేమతొందరచేసిన కొందరి భక్తుల అవిరామ కృషి ఫలితం F.M.P.B. బృందంతో పాల్గొన్నాను.

Friends Missionary Prayer Band బృందం హైందవ కళాశాలకు కూడా వారి సువార్తను బోధించు సుందరమైన పాద సవ్వడి

నా గుండెల్లో అలజడి రేపి రక్షణకు నాంది అయింది. నా తర్వాత అమ్మనాన్నలకు డానియేల్ (పెద్ద తమ్ముడు) పుట్టాడు. విధిపైపరీత్యం తమ్ముడు మానసిక వికలాంగుడై, మా అమ్మానాన్నల అమ్మగుండెల నిండా దుఃఖంనింపుకొని, వారి వైద్య సేవల బాధ్యతలతో పాటు ఎంతో ధన వ్యయంతో యిద్దరు పనివాళ్ళ సంరక్షణలో ఎన్నో స్థలాలలో ప్రత్యేక చికిత్స చేయించి, విఫలులై కృంగిపోయిన సమయంలో అజ్ఞాతవ్యక్తుల్లో నుంచి దేవుడు తన సేవకున్ని ఎన్నుకొని ఈ మాటలతో మమ్మును దర్శించారు.

**నీడల్లో చీకటి జాడల్లో**
**బీడుల్లో శ్రమల వాడల్లో**
**పూసే పూలు వెదజల్లే విశ్వాస పరిమళం**
**పరిశీలనకందని పరమరహస్యం**
**పరలోకపు తోటమాలి దిగివచ్చి**
**దాగిన ఆ అందాల్ని**
**వెలికి తీసి వెలిగిస్తేనే అవి కన్పిస్తాయి.**

*ఈ మాటల అర్థం ఏమనగా,*
విశ్వాసం పగటివేళ వెలుగు ఉన్నప్పుడు స్తోత్రాలు చెల్లిస్తుంది.
జీవంగల విశ్వాసం కారుచీకట్లో కూడా కీర్తిస్తుంది.
మన కోసం మౌనంగా దేవుడే ఏర్పాటు చేస్తాడు.
అవి ఆశ్చర్య కారకాలైన అనురాగ బహుమతులు
కనీవినీ ఎరుగని అద్భుతాలు అవి మనకోసమే.

మా తలిదండ్రుల లోటుతో ఆవేదనను గమనించే నేను ఎడారిలో సెలయేర్లు పుస్తక భావాలు జీర్ణించుకోవడానికి ఆరంభించాను. ఆయన ఎదపై విశ్వాసంగా ఆనుకొని నిదురపోవాలి. ఆయన కృప మనకు బలం జీవంఫలించే కొమ్మనే కత్తిరిస్తాడు. ఫలభరితమైన సేవ, విశ్వాస భరితమైన ఆరాధనా క్షేత్రంలో పరిమళిస్తుంది.



బ్రతుకు నిరాశలన్నీ దేవుని ప్రేమ విశేశాలే కఠినవైనవన్నీ అతిమధురంగా మార్చగలడు, హోషేయ 2:15.

**పండ్లు + కత్తిరింపు = మరిన్నిపండ్లు**

(శ్రమగల) లోయను నిరీక్షణ ద్వారముగా చేసెదను. మా తమ్ముడు దేనీ వల్లనే నేడు 70 పైగా విద్యార్థులు, అదృష్టహీనులు, మానసిక వికలాంగులకు సేవా సదనం గొప్ప ఆశ్రయం. మా నాన్న తండ్రిగారి పేరు దానియేలు. ఆ పేరే పెద్ద తమ్ముడికి పెట్టారు. నా చిన్నతమ్ముడు జాన్ ప్రభాకర్. నేడు అమెరికాలో ఇంజనీరుగా స్థిరపడ్డాడు.

మా చిన్న తమ్ముడు ఇంజనీరింగ్ సీటు వచ్చి చదవాలని వెళ్ళేతరుణంలో నాన్న గారు మరణించారు. మేము ఒంటరి వాళ్ళమయ్యాము. అమ్మ పై బోలెడు భారం మీద పడింది.

యోబు 34:29, ఆయన సమాధానం కలుగజేయును. అమ్మ మౌనంగా రోదిస్తూ చేసిన ప్రార్థన విజ్ఞాపన నాకు జ్ఞాపకమే.

**నా గుండెల్లో మంటను నీ హస్తంతో ఆర్పివేయి ప్రభూ**
**కదులుతూ మెదులుతూ**
**కలవరపడే నా మనస్సులో**
**నీ శాంతిని స్థాపించి**
**భూకంప అగ్ని జ్వాలల్లో**
**వినబడే నీ కోమల స్వరాన్ని వినిపించు**
**నాకు స్పష్టంగా అర్థం చేసికోగల నీ కృప ప్రసాదించు.**
**అశ్రునయనాల్లో ప్రేమ తరంగాలున్నాయా?**
**సిలువ మోసిన చేతుల్లో కిరీటముందా?**
**శ్రమించని వాడు విజేత కాలేడా?**

**కష్టపడువాడు విశ్రాంతి పొందలేడా?**
**రాతి బండలున్నా దారిగుండా పంపేటప్పుడు**
**ఇనుపచెప్పుల నిస్తావా ప్రభూ.**

ఆ రోజుల్లో 1998లో నాన్న గారి మరణం నాలోని బెంగతో ఆధ్యాత్మిక చింతనలో దేవుడే నాన్నగా అండగా నిలిచే రోజుల్లో ప్రార్థనా బృందం నాలో దైవాశీర్వాదాల నందుకొనే రక్షణ అనుభవాన్ని సిద్ధపరిచి ఆ పరిశుద్ధాత్మ ప్రేరణ వల్ల నా స్వీయ రక్షకునిగా నా సాక్ష్యం స్థిరపర్చారు.

యెషయా 54:10 చివరి భాగం "పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచపోదు సమాధాన విషయమైన నా నిబంధన తొలగిపోదు" అని నీయందు జాలిపడు యెహోవా సెలవిచ్చుచున్నాడు. అహా! ఎంత గొప్ప ఆదరణ, ఎంత గొప్ప నిబంధన! చెప్పనశక్యంగాని ఆనందంతో నా హృదయం ఉప్పొంగింది. నా ప్రభువు కృప, నిబంధన నాలో ఉంది. నేటికీ ఉంది, ఉంటుంది. హల్లెలూయా! అప్పటి నుండి ప్రభువుపై ప్రేమ పెంపొందింది. వాక్యం చదవాలనే తపన నాలో కలిగేది. అప్పుడు క్రీస్తు నన్ను ఆత్మీయ లోతుల్లో క్రొత్త అనుభవాలలో నింపారు.

1989లో ప్రభువు చిత్తానుసారంగా అమ్మ నా కొరకు ఒక మారుమనస్సు పొందిన వ్యక్తితో Dr.రామ్ గారితో (డాక్టరుగా MD చదివే రోజుల్లో) వివాహం జరిగించారు. అయితే నాటికి కుటుంబీకులలో కొందరే విశ్వాసులుగా ఉన్నారు. నా భర్త అంచంచల విశ్వాసం, దైవ ప్రీతి, నిజాయితీ, వారి యోగ్యత, అండదండలు నాకు పెన్నిధిగా నిలిచాయి. నా భర్త నాకు దేవుని అపురూప కానుక. మా మామ నాగభూషణం గారు, వారి సతీమణి సాదు స్వభావులు. నా భర్త ప్రోత్సహం, సహకారం నాకు అండ. నా భర్త ప్రభావం తన తల్లిదండ్రులు, తోబుట్టువులు క్రీస్తును



రక్షకునిగా స్వీకరించగల్గారు. ఎన్నో అనుభవాలు యిద్దరం పంచుకోగల్గాం. కాని సంతానం కలుగలేదు.

హబక్కూకు 1:2, నేను మొర్రపెట్టినను నీవెన్నాళ్ళు ఆలకింప కుందువు? యిదే ప్రశ్న నేను 16 సంవత్సరాలుగా వేస్తూ వచ్చాను. ఎందరో భక్తులు మా బంధువులు కన్నీటితో ప్రార్థించేవారు, ప్రవచనాలు చెప్పారు. సంతాన ప్రాప్తి ఉంది అనేవారు.

హబక్కూకు 2:2, చదువువాడు పరుగెత్తుచు చదువ వీలగునట్లు నీవు ఆ దర్శనమును పలక మీద స్పష్టముగ వ్రాయుము.

హబక్కూకు 2:5, దర్శన విషయము నిర్ణయకాలమున జరుగును, అది తప్పక నెరవేరును, ఆలస్యముగా వచ్చినను దానికొరకు కనిపెట్టుము. అది తప్పక జరుగును.

హెబ్రీ 10:38, నీతిమంతుడైనవాడు విశ్వాసములముగా జీవించును. భక్తులు చెప్పిన అనుభవాలు, వాక్యాలు విశ్వాసంతో నా హృదయంలో భద్రపర్చుకున్నాను. కాని జవాబు లేదు. యింతలో కొన్ని సంవత్సరాలు మస్కట్‌లో వైద్య వృత్తి చేసాము. ప్రపంచంలో పుస్తకాలు రచించి గొప్పగా వైద్యం చేస్తున్న నిపుణుల (Infertility Specialists) వద్ద గర్భము గురించిన పరీక్షలన్నీ చేయించుకున్నాను. అందరూ పెదవి విరిచిన వారే. ఎన్నో లక్షల సొమ్ము ఖర్చుపెట్టి అన్ని పరీక్షలు చేయించుకున్నాను. నిరాశతో కృంగిపోయాము.

ప్రార్థించినప్పుడు జవాబు లేదు. గనుక భర్తతో కలిసి నిశ్చలమైన స్థిరమైన మనస్సుతో బిడ్డలు లేకపోయినా నాకు నీవు, నీకు నేను దైవ సేవలో ముందడుగువేద్దాం అని నిర్ణయించాము.

హబక్కూకు 3:17-19, చివరి వచనం స్వతంత్రించుకున్నాము, పాట పాడగల్గాము.

**"అంజూరపు చెట్లు పూయకుండినను**

**ద్రాక్ష చెట్లు ఫలింపక పోయినను**

**ఒలీవ చెట్లు కాపులేక యుండినను**

**చేనిలోని పైరు పంటకు రాకపోయినను**

**గొర్రెలు దొడ్డిలో లేకపోయినను**

**సాలలో పశువులు లేకపోయినను**

**నేను యెహోవా యందు ఆనందించెదను.**

**యెహోవా నాకు బలం,**

**ఉన్నత స్థలములలో నన్ను నడవ జేయును".** *హల్లెలూయా!*

మా యిద్దరికీ ఉద్యోగ బాధ్యతలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల సందడిలో పిల్లలు లేమి మర్చిపోయాము. OM, CBNలలో ఉజ్జీవంగా క్రైస్తవ కార్యకర్తలతో సహకరిస్తూ, దేశవ్యాప్తంగా డాక్టర్ల ఉజ్జీవ కార్యక్రమల్లో ప్రప్రథమ స్థానాన్నలంకరించి దేవుని మహిమపర్చే కృపనిచ్చారు.

(National executive member of Evangelical Medical Fellowship of India) అంతేకాక Rev.G.Samuel గారి ఆధ్వార్యాన Hyderabad Baptist Trust Service Memberగా ఉన్నాను. హైదరాబాద్ బాప్టిస్టు సంఘ సేవకార్యక్రమాల్లో ఒకరిగా ఉంటున్నాను.

సాఫీగా సాగిపోయేనా జీవితంలో మరొక తీరని విషాదం నా తల్లి అనారోగ్యం. గుండె ఆపరేషన్ చేయించాము. అమ్మ మానసికంగా నలిగిపోయింది. అప్పటికే పెద్దతమ్ముడి పేర ఒక సంస్థ కావాలని ఎన్నో ప్రాంతాలు దర్శించి అమెరికాకు రెండుసార్లు వెళ్ళి ఆయా స్థలాల్లో కార్యక్రమాల వివరాలు సేకరించి, వేర్వేరు సంస్థలలో జరిగే పని పద్ధతుల పరిజ్ఞానంలో 'సేవసదనాన్ని' ప్రభువు నడిపింపుతో స్థాపించారు.

సేవాసదనం గుర్తింపు దానికై ఆర్థిక సహాయం కొరకు పలువురు శ్రమించారు. వారిలో మా అమ్మ తీవ్రంగా శ్రమించారు. శ్రమ ఫలించి



మంచి అధ్యాపకులు, ప్రత్యేకంగా మానసిక వికలాంగులకై ట్రయినింగ్ పొందిన ఏడుగురు నిరాడంబర అధ్యాపకుల సేవా ఫలితంగా దైవ భక్తి ప్రాధాన్యతలో దివ్యంగా నేడు సాగిపోతుంది.

ఇక్కడ ఈ లోకంలో యేసుపై నమ్మకముంచితే పరలోకంలో ఆయన మన పేర్లు వ్రాస్తాడు. మా అమ్మ పేరు అప్పుడే వ్రాసేసి, అమ్మను "అలసిపోయి కృంగిపోయావు విశ్రాంతి కావాలమ్మా" అంటూ ప్రభువే తన సన్నిధికి ఫిబ్రవరి 4వ తేది 2004 సం॥లో పిలుచుకున్నారు. నాకు ఆ రోజుల్లో గొప్ప దర్శనం కల్గింది. విమానం ఎక్కి వెళ్తున్నానమ్మా అంటూ చేతులు ఊపింది. తనకు తోడు దేవదూతలు కన్పించారు. ఒకని దుఃఖం హృదయానికి దర్పణమయితే ప్రజలు అమ్మ దర్పణతో యేసును చూచారు.

**క్రైస్తవ మరణం మహిమకు సింహద్వారం**

**మనం చేసిందేమిటో లోకం చూస్తుంది**

**కాని దేనికోసం దాన్ని చేస్తున్నారో దేవుడే చూస్తాడు,**

**అమ్మను దేవుడు చూచాడు.**

అభాగ్యుల సేవలో తరించి పేదల పెన్నిధిగా గొప్ప సేవలో నిలిచిన మా తల్లి దండ్రులు పూజ్యనీయులు. వారి సంతానంగా మేము దేవుడు మాకిచ్చిన భాగ్యం అని భావిస్తాము. మా అమ్మ వసంతమ్మ గారు పుట్టింటికి మెట్టింటికి వసంతాలుకురిపించి నిత్య సుగంధాలు నింపిన జ్ఞానిధి. సౌహార్ద్ర భావనలతో అనేకులను ఆకర్షించిన తీపి జ్ఞాపకాలనిచ్చిన తేనెపట్టు. మరుపురాని మరువలేని రమ్యమైన రమణీయ కాంతితో వెలుగొందింది. దీక్షతో అవిరామంగా కష్టించింది మా తల్లి.

కానుకొలను వంశంలో ఉన్నతమైన వారసత్వాన్ని పొంది ఉన్నత ఆశయాలతో పేదల రాజుగా ప్రతి వ్యక్తి చేతులెత్తి నమస్కరించేంత జ్ఞానంతో దాతృతంతో పేదలకు వైద్య సేవలందించి ఎందరో గుండెం

నిండా భక్తితో ఆరాధించే నాన్నగారు మాకు మార్గదర్శి. వీరిద్దరూ ప్రసంగాలు చేయలేదు గాని ఎముకలేని చేతితో దానధర్మాలు చేసారు, నిగర్వంగా జీవించారు. కార్యనిర్వహణలో ఓర్పునేర్పు, కుయుక్తిలేని కుశలాగ్రత గణనీయమైనది. వారి అడుగుజాడల్లో నేడు మేము నడుస్తున్నాము. మా అమ్మమ్మ, అమ్మనాన్నలు నాలో ఎన్నో అనుభవాల స్ఫూర్తితోనే అమ్మ వదిలిపెట్టిన బాధ్యతలను వినయంతో నేను స్వీకరించాను సేవాసదనం డైరక్టర్‌గా నేడు గొప్ప విద్యా సంస్థ బాధ్యతలు చేపట్టాను.

నా బాధ్యతను బట్టి పిరికిదాన్నిగా జీవిస్తున్నప్పుడు గిద్యోను జీవితం నాకు ఆదర్శమైనది. న్యాయాధి పతులు 6 అధ్యాయంలో గిద్యోను మిద్యానీయులకు భయపడి అవగాహన లేనివానిగా ప్రశ్నించేవానిగా ఉన్నప్పుడు. "బలాఢ్యుడా, పరాక్రమము గలవాడా" అని పిరికివానిలో గొప్ప వ్యక్తిని చూచిన దేవుడు నాలో సమర్థతను చూచి నడిపిస్తున్నారు. గిద్యోను పిరికివాడైనను ధైర్యపరచి బలాఢ్యుడుగా చేసిన దేవుడు నన్ను కూడా ధైర్యపరిచి బలవంతురాలుగా చేసెను. సొలోమోను ప్రార్థించినట్లు వివేకాన్ని, జ్ఞానాన్ని అడిగినపుడు అన్నీటికి జవాబిచ్చి నన్ను గొప్పగా చేయిపట్టి నడిపిస్తున్నారు.

1కొరింథి 1:9, నన్ను పిలిచినవాడు నమ్మదగినవాడని నమ్మాను. ఆయన వాగ్దానంలో సిద్ధపాటుతో, ప్రేమతో, నమ్మకంగా నడిపిస్తున్నాడు.

యిటీవల స్త్రీల మహాసభలో ప్రసంగించి వలసినదిగా కోరారు. నాకు అమ్మనాన్న అమ్మమ్మలో చూచిన గొప్పగుణాలు

1. Dependence ఆధారపడగల తత్వం
2. Determination దృఢ నిశ్చయత
3. Dedication అంకిత భావం
4. Discipline క్రమశిక్షణ

గుర్తుకు వచ్చాయి. వాటిని ధైర్యంగా చెప్పి దేవున్ని మహిమపర్చాను.



***ఆశ్చర్యం! అద్భుతం!!***

2004 సం॥ డిసెంబరు 23 తేదీ నేను గర్భవతిగా ఉన్నట్లు తెలిసికున్నాను. స్కేనింగు ఫలితం కూడ స్థిరపరచింది. దేవునికి స్తుతి మహిమ చెల్లించాము. సైతాను నా విశ్వాసాన్ని చలింప జేయాలని 2వ నెలలో నాకు రక్త స్రావం జరిగింది. అయితే స్కేనింగు తీయగా పసిబిడ్డ గుండె చప్పుడు గమనించి, ఆశ్చర్యంతో మరొకసారి స్తుతించి దేవుని ఘనపర్చాను. అనుదినం, అనుక్షణం ప్రభువు స్పర్శను సన్నిధిని అనుభవించాను.

గర్భవతిగానుండగా మరలా ఒక భక్తుని ప్రవచనం నన్ను విశ్వాసంతో బలపర్చి నిరీక్షణ నిచ్చింది. యెషయా 66:7, ప్రసవవేదన పడక మునుపు ఆమె పిల్లను కనినది. నొప్పులు తగులక మునుపు మగపిల్లను కనినది. ఈ ప్రవచన వాక్యాన్ని నమ్మి స్వతంత్రించు కున్నాను.

అనుకోని రీతిగా గర్భంలో ఉన్నరోజులంతా సంపూర్ణ విశ్రాంతికై పడక మీద ఉండుటకు దేవుడు తన చిత్తానుసారంగా ఆత్మీయంగా గొప్ప అనుభావాలన్నిచ్చి కృపతో బలపర్చారు.

7వ నెల గర్భంతో ఉండగనే విపరీతమైన రక్తస్రావం వల్ల అకారణంగా శ్రమల పాలయ్యాను. మరలా దేవుని వాగ్దానాలపై ఆనుకొని మొర్రపెట్టాను. ఆస్పత్రికి తక్షణమే వెళ్ళగా అత్యవసర పరిస్థితులలో సిజేరియన్ ఆపరేషన్ జరిగించారు. దేవుడు నిత్య నిబంధన స్థిరపరచి, వాగ్దానాలపై నమ్ముట ఎట్టిదో అనుభవపూర్వకముగా చూపించారు. పసిబాబును యింక్యుబేటర్లు (ప్రత్యేక పెట్టెలో) గమనించడానికి కొన్ని రోజులుంచారు. పేతురు కొరకు సంఘం ప్రార్థించిన విధంగా దేశ విదేశాల్లో పలుచోట్ల అనేక మంది భారంతో ప్రార్థనలు చేసారు.

మరొక వాగ్దానంతో ప్రభువు నన్ను సంధించారు. యెషయా 27:6,7 రాబోవు దినములలో యాకోబు వేరుపారును. ఇశ్రాయేలు చిగిర్చి పూయును. వారు భూలోకమును ఫలభరితముగా చేయుదురు.

యెషయా 27:3, యెహోవా అను నేను దానిని కాపుచేయు చున్నాను. ప్రతి నిమిషము నేను నీరు కట్టుచున్నాను. ఎవడును దానిమీదికి రాకుండా దివారాత్రము దాని కాపాడుచున్నాను.

ఆరు నెలలుగా మధిర సేవాసదనం చూడలేక, తమ్ముడు డేనీని చూడని రోజుల్లో కమలత్త మమ్ములను ఆదుకున్నారు. మా నాన్నగారి తోబుట్టువులలో త్యాగజీవి, అవివాహిత, 88 సంవత్సరాల వృద్ధ మహిళ మా కమలత్తగారు. తన తండ్రి కానుకొలను దానియేలుగారు. మరణం అనంతరం తండ్రి బాధ్యత స్వీకరించి తన ముగ్గురు తోబుట్టువులు సాదామణి, విమలామణి, దేవమణి కుటుంబాల అవసరతలు కొరతలు గమనించుకుంటూ ప్రత్యేకంగా మా నాన్నగారు డా॥ప్రభాకరరావు గారి విద్యా భ్యాసం, వివాహానంతరం నాన్న పేరుతో ఉన్న డానీ తమ్ముని బాధ్యత ఆఖరి దశలో నిండుగా స్వీకరించి అహ్నషలు వాడి సంరక్షణకై పాటుపడుతూ అమ్మానాన్నలేని మాకు లంకంతటి యింటి పర్యవేక్షణ భారంతో పాటు, సేవాసదనం బాగోగులు నాకందిస్తూ, దైవిక స్వస్థతకై ప్రార్థిస్తూ డానీని కనుపాపలా కాపాడుతూ మాకు అండగా నిలిపి బ్రతికిస్తున్న ఆ దేవునికి నా నిండు కృతజ్ఞతలు.

దేవుని వాగ్దానాన్ని బట్టి బాబు క్రమేణా కోలుకొన్నాడు ఎందుకనగా దేవుడే దివారాత్రులు కాపాడువాడు కునుకడు, నిద్రపోడు, దేవునికి స్తోత్రము. ఈ అద్భుత దీవెనను నేను నా భర్త 16 సంవత్సరముల వివాహం తర్వాత క్రీస్తు అద్భుత దీవెనను చూచి ప్రభుని ఘనపర్చి ఆనందిస్తున్నాము.



నా తమ్ముడు జాన్, ఇంజనీరుగా అతని భార్య రేచెల్ లాయర్‌గా అమెరికాలో స్థిరపడ్డారు. 5 సంవత్సరములు తర్వాత ప్రభువు రేచెల్ గర్భాన్ని తెరిచారు.

నమ్మదగిన దేవుడు నేను ఆశించిన దాని కంటె అధికంగా నా ప్రార్థనల నాలకించి నన్ను సంరక్షించి నడిపిస్తున్నారు.

ప్రపంచ వింతలలో ఏడు వింతలు ముఖ్యం కాదు గానీ మానవునికి సృష్టికర్తలుగా చేసి గర్భఫలాన్ని స్వాస్థ్యముగా బహుమానంగా యిచ్చి, వారిలో

1. స్పర్శ జ్ఞానము
2. రుచిచూచుట
3. దృష్టిజ్ఞానము
4. శ్రవణ జ్ఞానము
5. వాసన చూచుట
6. నవ్వగల్గుట
7. అన్నిటికన్న విలువైన జ్ఞానము ప్రేమించడం.

ఏడు వింతలు యివే. క్రీస్తు ప్రేమ గొప్పది.

మత్తయి 5:11-16, ప్రకారం భూమికి ఉప్పయిన మనము ఉడుకుతున్న వంటకంతో చేరి దానికి రుచిని కల్గించాలి,

నిన్నటి నీడల్లో నివసించేబదులు నేటి వెలుగులో రేపటి నిరీక్షణతో సాగిపోదాం.

**నా కోసం ప్రార్థించిన వారందరికి చదువరులకు నా కృతజ్ఞతలు.**

## క్రీస్తులోనే నిజమైన ఆనందం
## శ్రీమతి సంతోష వాణి హోటన్, ఆస్ట్రేలియా



నేను నా రక్షకుడైన ప్రభువైన యేసు క్రీస్తుకు స్తుతిరాధన సమర్పిస్తున్నాను. నన్ను చీకటిలోనుండి గొప్ప వెలుగులోనికి పిలిచినందుకు ఆ దేవున్ని కీర్తించి, ఘనపరుస్తున్నాను. ఆ మంచి దేవుని జ్ఞాపకం చేసికొనే ఘనమైన అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు.

నూతులపాటిగా వ్యవహరించే నేను నేడు శ్రీమతి సంతోష వాణి హోటన్‌ను. శ్రీ నూతులపాటి సుందరరావు గారు, గంటాదేవకృపావరం దంపతులకు ప్రథమ పుత్రికను. హోటన్ గారితో వివాహం, తదనంతరం ఆస్ట్రేలియాలో నివాసం. ముద్దుల జోయిస్ కుమార్తెగా ప్రభువు బహుమతిగా యిచ్చారు. నాకు ఒక చెల్లి సుదీప ఆమెకు ఇగ్నేషియస్‌గారితో వివాహం, వారికొక అందమైన పాప కీర్తన. మరియు నా తమ్ముడు రవి కుమార్.

నా పసితనంలో క్రైస్తవ భావాలు నాలో బీజాంకురమైన క్షణాలేవనగా “మంచి దేవుడు, మంచి దేవుడు, మంచి దేవుడు నాకు” అన్న పాట వరుసలో నిలిచిపాడే సమయమే. దైవ భయం, భక్తి బాల్యంలో మా తల్లిదండ్రుల వద్ద నేర్చుకున్నాను. నాన్నగారు కాథోలిక్ మతశాఖలో మాస్ కేటకీసమ్ (Catechism) వీటిల్లో క్రమము పాటించేవారము. అమ్మ CBNC పద్ధతిలో కుటుంబ ఆరాధన బైబిలు స్టడీ, ఉజ్జీవ ప్రార్థనలు, ఎందరో భక్తులతో సంప్రదింపులు, కలిసిచేయు ప్రార్థనా సహవాసం యివన్నీ నాలో తండ్రి దేవుని యెడల, ఆయన అద్వితీయ పుత్రుడైన



క్రీస్తు యెడల పరిశుద్ధాత్మ నడిపింపు యెడల సరియైన అర్థవంతమైన అవగాహన కల్గింది.

ఏది ఏమైనప్పటికిని, నా జీవితము పాపసహితమే. నా పాపాలన్నీ బహిరంగంగా ఒప్పుకొని దూర పర్చుకోలేకపోయిననూ దేవున్ని మహిమ పర్చాలనే తపన కల్గి ఉండేదాన్ని. గతకాలపు పాపపు సిగ్గునుండి తన అమూల్యరక్తము ద్వారా నా అవమానమును కడిగివేసిన దేవుడు ఆరాధనకు యోగ్యుడు. యీ అనుభవం వల్ల దేవునికి మరింతగా కృతజ్ఞత కల్గియుండి, ఎక్కువ పాప క్షమాపణ ఎక్కడ ఉంటుందో మరి ఎక్కువ కృతజ్ఞతాభావం అక్కడ నిలిచి ఉంటుంది అని భావించాను.

నా జీవితంలో యేసు పిలుచుచున్నాడు బహిరంగ ఉజ్జీవ సభలలో ప్రసంగాంశాలు, ఆ గొప్ప అద్భుతానుభావాలు సూటిగా నా హృదయాన్ని స్పందించాయి. ప్రభుని పరిశుద్ధాత్మ తాకిడిని అనుభవించాను.

ప్రప్రథంగా దేవుని దివ్య వాక్కులు బైబిలు గ్రంథ పఠనంలో నన్ను ఉత్తేజపరచుటయే గాక గొప్ప భక్తుల జీవితాలు, మదర్ థెరిస్సా గారు కుష్టురోగంపై చూపిన ప్రేమ, మా పెద్దమ్మ డాక్టర్ వసంతమ్మగార్ల నిస్వార్థ సేవ, మానసిక వికలాంగులపై అపారప్రేమ, నన్ను ప్రభావితం చేసాయి. ఎందరో భక్తుల జీవిత చరిత్రలలో దాగిన క్రీస్తు ప్రేమ నన్ను దైవ భక్తితో క్రీస్తుకు సన్నిహితంగా జీవించడానికి దోహదం చేసాయి.

ఒక రోజు హైదరాబాద్, సఫిల్‌గూడాలో రోసర్ బాప్టిస్టు చర్చివారి విరామ బైబిలు పాఠశాల కార్యక్రమానికి హాజరయ్యాను ఆ ప్రాంతంలోనే రక్షణ స్వీయానుభవం పొందడానికి ప్రారంభం అదే. “అమ్మా వాణీ, నీకు రక్షణానుభవం ఉందా? లేనిచో దాని ప్రత్యేక ఆవశ్యకత తెలిసికోవాలి”

అని ఎన్నో బైబిల్ వాక్యాల ద్వార నన్ను సిద్ధపరిచారు. ఒక గాయకుల మహోత్సవ పండుగ సమయంలో నన్ను నేను దేవునికి అర్పణ చేసికొని నా హృదయం క్షమాపణను అర్థించి పాపక్షమను పొందాను. దేవుని ప్రేమ ప్రవాహం హద్దులులేని రీతిలో పొంగి ప్రవహించింది. నా హృదయం శక్తితో, దైవిక ప్రేమతో, చెప్పనశక్యమైన సంతోషములో ఉరకలు వేసింది.

ఆ ప్రత్యేక రాత్రి మరపురాని రాత్రిగా కన్నులకు నిద్రదరిచేరని రాత్రిగా ఆనందం వెల్లివిరిసింది. నేను రక్షణ నిశ్చయతను పొందిన నాటి నుండి నా ఆశీర్వాదాల అనుభవం విభిన్నంగా ఉంది. చాలా కాలం తర్వాత నా విద్యాభ్యాసంలో మార్కులు ఉన్నతంగా నిలిచి తరగతిలో ప్రథమ స్థానాన్ని అలంకరించాయి.

ఎంతో గొప్ప ఆనందం, విజయముతో దేవుడు నన్ను ఆశీర్వదించారు. యెహోవా యందు భయభక్తులు బహు ధైర్యము పుట్టించి, జ్ఞానము కల్గించగలవు. ప్రతి స్వల్ప విషయాల్లో వాక్యానుసారంగా ప్రయోగాత్మకంగా జీవించే కృపనిచ్చారు. గలతీ 5:22 ప్రకారం పరిశుద్ధాత్మీయ ఫలాల పంట తాజాగా ఫలించడానికి సహకరించారు.

నా కుటుంబీకులను, నా సన్నిహితులందరిపై అపార ప్రేమతో ప్రేమించగల్గే హృదయమిచ్చారు. ప్రతి జీవిత ఘట్టాలలో చెప్పనశక్యమైన రీతిగా పరమానంద భరితురాల్నిగా దీవించారు. పరిశుద్ధాత్మీయ అభిషేకం దాని నింపుదలను అనేక సందర్భాలలో అనుభవించడం నేనెన్నటికీ మరువలేను. దీనికి అనుబంధంగా, గొప్ప విశ్వాసిని కోరేష్ డానియల్‌హోటన్‌ను భర్తగా పొందడం, నా కార్యక్రమాల్లో, పనుల్లో విద్యాభాస్యంలో అన్ని రంగాల్లో దేవుని ఆశీర్వాదాన్ని నా జీవితంలో స్పష్టంగా గమనించాను. నా భర్తగారి తల్లి ముస్లిం మతం నుండి క్రైస్తవురాలయ్యారు. నా రక్షణానుభవం నాకే పరిమితంగా ఉంచుకోగల్గానుకాని బహిరంగ సాక్షిగా జీవించుటకు నీటిలో ముంచుటం ద్వారా



బాప్తీస్మానుభవం ఆవశ్యకత, ప్రాముఖ్యత నా భర్తగారు నాకు సవ్యంగా బోధించారు. క్రీస్తు చనిపోయి సమాధి చేయబడి తిరిగి పునరుద్ధాన బలంతో లేచి పరలోకాని కెగసిపోయారు. అట్లే ప్రతి విశ్వాసి నీటిలో మునిగి లేచి ఆ శక్తిని పొందుకోవాలని అది ఆవశ్యమని గ్రహించి బాప్తీస్మం తీసికున్నాను. అదొక అపూరూపమైన అనుభవం క్రీస్తు ప్రేమను రుచిచూచి ఎరిగితిని, నిజముగా క్రీస్తు ఉత్తముడు.

ఆస్ట్రేలియాలో నా భర్తగారితో నివాసం. కుమార్తె, అందమైన జోయిస్ ప్రిన్సస్ మా జీవితాల్లో ఆనందాన్ని దేదీవ్యమానంగా ప్రకాశించే ఆనందజ్యోతిగా కోటి ఆనందాల్ని విరజిమ్మింది. మా నాన్నగారు నాకు దేవుని గూర్చిన జ్ఞానాన్ని బోధించారు. దేవునిపై ప్రగాఢ విశ్వాసం, అచంచల విశ్వాసం, దేవుడే మనకు సమృద్ధి సమకూర్చువాడు అనే నమ్మకం ఉండేది.

ఇక మా తల్లి (పుట్ని) ప్రప్రథముగా ఏ సమయమైన, ఏ స్థితిలోనైనా, సర్వవేళలా దేవుని ప్రార్థించు విధము, స్తుతించు పద్ధతి, కలిమిలో లేమిలో కష్టాలయందు స్తుతించుచు, నష్టాలలో స్తుతించి కన్నీటి లోయలో కీర్తించి పాడెదను. నష్టాల ఊబిలో నన్నాదుకున్న నాధుని స్తుతింతున్, స్తుతింతున్, స్తుతింతున్. నాకు ఆలోచనకర్తయగు దేవున్ని కీర్తింతున్, నీ సన్నిధిలో మోకరించి నిన్నే ఆరాధింతును అని నేర్పారు.

ఏ అనుభవానికైనా యేసు చాలును చాలును చాలునంటూ ధైర్యం ప్రదర్శించే నా చెల్లి సుదీప చక్కని సలహాలు ఎంతటి కారు చీకటి అనుభావాల్లోనైనా దుఃఖానుభవాల్లో కూడా చిరుదీపకాంతిగా దేదిప్యమానంగా వెలిగింది. ఆమె అచంచల విశ్వాసం నాకు స్ఫూర్తినిచ్చింది.

ప్రార్థన పరిస్థితులను తప్పక మార్పు తెస్తుందనే సత్యం దుడుకు తమ్ముడు రవి జీవితం ద్వారా అర్థం చేసికున్నాను. అన్నింటికన్నమిన్నగా నన్ను సృజించిన సృష్టికర్త పేరు పెట్టి పిలిచిన నా దేవుడు. నా తలంపులకన్న ఆ దేవుని తలంపులు ఉత్తమమైనవి, ఉన్నతమైనవి అని గ్రహింపునిచ్చిన దేవుని మనసారా స్తుతించి, కీర్తించి, ఆరాధించి కొనియాడగలను.

రోమా 8:28, ప్రత్యేక ఉద్దేశములో నన్నీలోకంలో ఉంచారనీ, సమస్త జ్ఞానమునకుమించిన జ్ఞానవంతుని అపురూపమైన బిడ్డనని దేవునికి కృతజ్ఞత చెల్లిస్తున్నాను. శిలువలో చిందించిన అమూల్యరక్తం ద్వారా, నా పాపాల్ని పరిశుభ్రపరచి విమోచించారని స్తుతిస్తాను. క్రీస్తు నన్ను తానుపొందిన గాయముల ద్వారా నాకు స్వస్థతనిచ్చి, పాపపురోగము నుండి విముక్తి ప్రసాదించి, నన్ను ఈ స్థితిలో నిలబెట్టినందుకై స్తుతిస్తున్నాను. నన్ను ఆనందంతో, ప్రేమ నిండిన జీవిగా జీవింప చేసినందుకు ఆ దేవున్ని, ఆరాధిస్తున్నాను. ఈ సంతోషాన్ని మీతో సాక్ష్యంగా పంచుకోగల గొప్ప కృపనిచ్చినందుకు ఆ తండ్రి కుమార పరిశుద్ధాత్మ సహవాసానికై స్తుతిస్తోత్రములతో నిండు హృదయంతో ఆరాధిస్తున్నాను.

**చదువరీ, మీరు కూడా క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా పరమానంద భరితులుగా రక్షణానుభవంలో స్థిరులుగా జీవించాలని నిండు మనస్సుతో ప్రార్థిస్తున్నాను.**



## క్రీస్తులో నా క్రొత్త జీవితం
## శ్రీమతి సుల్తానా నవీన్

నేను ముస్లిం కుటుంబమునకు చెందిన వ్యక్తిని. సనాతనాచరంలో నిష్టగల ముస్లిమ్‌గా మా నాన్నగారు, మతమంటే ప్రీతిగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పోలీసుశాఖలో ఉద్యోగం చేసేవారు. మా తలిదండ్రులకు వివాహమయిన కొన్ని సంవత్సరాల వరకు సంతానంలేదు.

భారత దేశంలో బిడ్డలులేని స్త్రీని గొడ్రాలుగా చాలా న్యూనత భావంతో చూస్తారు. బిడ్డల కొరకై దేవుడిని చాలా ప్రార్థించేవారు. నాన్నగారి వద్ద అమ్మ పరిస్థితి గమనించి క్రీస్తు గొప్ప దేవుడని అవసరాలు తీర్చు దయామయుడని పరిచయం చేసారు. రోమా 8:24, దేవుని దృష్టితో ఒక వ్యక్తి స్మర్మించతరిస్తే ఎవరినో ఒకరిని స్పష్టంగా వ్యక్తిగతంగా మనుష్యులను పట్టు జాలరిగా సిద్ధపర్చగలరు. అమ్మ ప్రార్థనల ఫలితంగా ఆమె గర్భాన్ని తెరచారు. ఒక బిడ్డనిచ్చి ఆశీర్వదించారు. ఈ అద్భుత సంఘటన ఆమెకు నిజ దేవుని వెదకాలని సత్యాన్ని గ్రహించాలనే తపన కల్గించింది. ఆ ప్రభువును గూర్చిన సత్యాన్ని కనుగొని క్రీస్తును స్వీయ రక్షకునిగా అంగీకరించాను. ముస్లిమ్‌గానే ఉంటున్న నాన్నగారు అమ్మలో క్రీస్తు పట్ల విశ్వాసాన్ని గమనించి బోధించి హీనపర్చడం మొదలెట్టారు. దేవుని ఆత్మ ఆదరణకర్త ఆమెను ఓదార్చింది. సజీవుడైన క్రీస్తు ప్రేమా స్వరూపి, దీనులకు అండ. బాధింపబడువారి పక్షంగా ఉండే దేవుని స్మరిస్తూ ధైర్యపడేవారు.

సుల్తానా అనే నా స్థానం మా కుటుంబములో రెండవది. ప్రథమ సంతానం మా అన్నయ్య, నా తర్వాత ఐదుమంది తోబుట్టువులున్నారు. క్రీస్తు విశ్వాసిగా మా అమ్మగారు మా అందరినీ దైవ భయంలో పెంచారు.

రోజుకు మూడుసార్లు వాక్యాన్ని పఠిస్తూ ప్రార్థిస్తూ ఉండే దైవిక ధ్యానం వల్ల నేను చాలా పవిత్రురాల్ని అనే భావంతో ఉండేదాన్ని. నేను నా స్వనీతిపై ఎక్కువ ఆధారపడేదాన్ని, క్రమేణా, నేను పాపినని అవగాహన కల్గింది. ఈ గ్రహింపు యింకా సుస్పష్టంగా దివ్య వాక్య వెలుగులో అర్థమయింది. రోమా 3:10.

నేనీ భావాలతో నలిగి ఉన్నప్పుడు, మా సన్నిహితులు "నీవు రక్షింపబడ్డావా? నీవు రక్షింపబడ్డావా? నీకు రక్షణానుభవం ఉందా?" అని సూటిగా నన్ను ప్రశ్నించారు. నా దగ్గర సరియైన జవాబులేదు. ఆందోళనతో ఉండే సమయంలో రోమా 10:9 వాక్యంపై నా దృష్టిపడింది.

రోమా 10:9, యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినడెల, నీవు రక్షింపబడుదువు.

కన్నీటితో దేవుని ఆశ్రయించాను. "నా ప్రభువా, నేను నిన్ను గాఢంగా విశ్వసిస్తున్నాను కాని రక్షణను గూర్చిన సరియైన అవగాహన నాకు అంతుపట్టడం లేదు. భారభరిత హృదయంతో దేవుని సన్నిధిలో చాలా తీవ్రంగా ప్రార్థించాను. జీవితంలో సరియైన మార్పు రాలేదు. అనుకోని రీతిగా ఒక రోజు 1975 సంవత్సరము అక్టోబరు నెలలో విక్టోరియమ్మగారు కాకినాడలో ప్రత్యేంగా స్త్రీలకై కేటాయించిన మీటింగ్ (Conference)కి హాజరయ్యాను.

విలాపవాక్యములు 3:59, యెహోవా, నాకు కలిగిన అన్యాయము నీవు చూచియున్నావు నా వ్యాజ్యెము తీర్చుము.

దైవ వాక్యధ్యానంగా విక్టోరియమ్మగారు గంభీరమైన ప్రసంగం చేస్తుండగనే, ఆ వాక్యం సూటిగా నా హృదయాన్ని తాకింది. నాకు నిజమైన



ఒప్పుకోలు అనుభవమయింది. సినిమారీలు తిరిగినట్లు నాలో దాగిన ఒక్కొక్క పాపము నాకళ్ళ కెదుటిగా కన్పించడం ఆరంభించగా పాపక్షమాపణ కొరకై దేవుని వైపు చూచే సమయములో గతంలో నేనిష్టపడి చదివిన అసభ్యకరమైన నవలలు చీట్ల పేకాటలు మద్యపానాన్ని రుచిచూడడం అవన్నీ నా మనస్సులో మెదిలాయి. స్వనీతి కార్యాల ద్వారా ఏ వ్యక్తీ తననుతాను రక్షించుకొనలేడు అనే సత్యము, అమూల్యమైన ప్రభువైన యేసుక్రీస్తు శిలువలో కార్చిన విలువైన రక్తధారల వలననే ప్రతి వ్యక్తి పాపము పరిహరింపబడుననే సత్యము నాకు స్వీయానుభవమైనది. దేవుని సన్నిధిని నా పాపములను పరిహరింపుమని పశ్చాత్తాప హృదయంతో నిశ్చయంగా క్షమాపణ వెదకి దానికై గోజాడి ప్రార్థించాను.

ఆ ప్రభువు నన్ను పరమానంత భరితురాల్నిగా శాంతి సమాధానంతో నింపాడు. ఎవడైన క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. ఇదిగో పాతవి గతించెను. సమస్తము నూతన మాయెను. ఈ బంగారు వాక్యము నాకు రక్షణస్థిరతనిచ్చి నేను రక్షణ పొందానని ధైర్యంగా చెప్పగల కృపనిచ్చింది.
1 కొరింథి 3:16

దేవుడే వాక్యం ద్వారా స్పష్టంగా మాట్లాడారు. నేను దేవునికి సంపూర్ణ సమర్పణ చేసికోడానికి వాక్యం సహకరించింది. అదే నా రక్షణదినము. క్రీస్తు నా జీవితంలో ఆహ్వానించిన రోజు. అత్యానందముతో నా జీవితంలో ఉప్పొంగిన సంతోషాన్ని అనుభవించాను. అదే సమయంలో నా వివాహ సమస్యరేకెత్తింది. చాలా సార్లు విశ్వాసులు అవిశ్వాసులతో విజ్జోడుగా ఉండరాదనే సత్యాన్ని చదివాను. నిశ్చయముగా నేనొక క్రైస్తవ విశ్వాసినే వివాహం చేసికోవాలని నిర్ణయించుకున్నాను. నా నిర్ణయం తెలిసికున్న

మా నాన్నగారు తీవ్రకోపంతో మండిపడ్డారు. నా బొందిలో ప్రాణముండగా నా యింట్లో క్రైస్తవవివాహానికి తావులేదని స్పష్టంగా చెప్పేసారు. అంతేకాక యింటిలో నుండి తరిమి వేయగలనని బెదిరించాను. గుండెలనిండా బాధల్ని భరించడానికి చాలినంత ఓర్పు, కృప ఆ దేవుడే మాకనుగ్రహించారు, హాల్లెలూయా! భయపడరాదు, నేను మీతో ఉన్నానని వాగ్దానము ఆధారంగా ఆ దేవుడు అమిత ఆధ్యాత్మిక బలాన్నిచ్చి బలపరచారు. దేవుని వాక్యము పరిపూర్ణమైనది సత్యమైనది. దేవుడు చేసిక కార్యాలు అమూల్యమైనవి. అద్భుతమైనవి ఎందుకంటే బెహరన్‌లో ఉద్యోగిగా ఉన్న నవీన్ సుందర్‌గారితో నా వివాహానికి ప్రార్థనాఫలితంగా మా నాన్నగారు అంగీకరించారు. మా నాన్న గారు హృదయం పూర్తిగా, తన పూర్తి సమ్మతితో నా వివాహాన్ని వైభవంగా జరిపించారు. నా జీవితంలో అది కేవలము ప్రభువు చేసిన అద్భుతము.

నా భర్త నాకన్నివిధాల సహకరించే వ్యక్తి. ప్రస్తుతము మాది క్రీస్తు కేంద్రిత కుటుంబము. మా జీవితాశయము అభిలాష ఒక్కటే, అదే ఈ లోకంలో దేవుని మహిమపర్చడానికే జీవించాలనే, ఆ దేవుని సేవ చేయాలనే మా కోరిక. నా వివాహ జీవితంలో దేవుడిచ్చిన అమూల్యవరాలు నా ముగ్గురు బిడ్డలు హైడ్, యీనోష్, నోవా. నన్ను సర్వసత్యములోనికి నడిపించి అద్భుతంగా నాకెన్నో ఉపకారాలు చేసిన దేవునికి స్తుతులు. నేను నా కుటుంబం యెహోషువా వలె నేను నా యింటివారును యెహోవాను సేవించెదము.

**నా ముస్లిమ్ స్నేహితులు, హిందూ స్నేహితులు అంతా యేసు క్రీస్తును స్వీయరక్షకునిగా స్వీకరించి నిత్య జీవితాన్ని పొందాలని ఆ క్రీస్తును వినయంతో ప్రార్థిస్తున్నాము. ప్రెయిస్ ద లార్డ్, ఆమేన్.**



## ఆత్మ వరాల సమృద్ధి పంటగా మా పెద్దన్నయ్యను రక్షించి నడిపిస్తున్న యేసు క్రీస్తు, *By* పీటర్ సింగ్ గారు



మా బాల్యమంతా సామర్లకోట, ఉయ్యూరు, అవనిగడ్డలో గడిచింది. మా పెద్దన్నయ్య ఉయ్యూరు దగ్గర గండిగుంటలో జన్మించారు. (కృష్ణాజిల్లా, ఆం.ప్ర.) అమ్మానాన్న గంటా సంతోషమ్మ గంటా జాన్‌గార్లకు ప్రథమ సంతానమైన అన్నయ్యకు నాన్నగారి నాన్న పేతురు గారి పేరు, భక్తుడు కావాలని సాధుసుందర్ సింగులో ఉన్న సింగ్ చేర్చి పీటర్ సింగ్ అని పేరు పెట్టారు.

పేతురు నామము ప్రభువు పెట్టినపేరు, పిలిచిన పేరు, వాడినపేరు. సీమోను పేతురు, సీమోను గ్రీకు నామము సుమోయెను. ఆలకించుట, చెవియొగ్గుట, వినుట, పేతురు ఆరామిక భాషలో కేఫా, గ్రీకు భాషలో పెట్రాస్ అనగా రాయి అంటారు. రాయి హద్దుగలది, స్థిరత్వముగలది, గట్టిది, కట్టడాలుకు, గృహాలును కట్టడానికి వాడతారు, పాత్రలు చేస్తారు, రాళ్ళు కేకలు వేస్తాయి, మొర్రపెడతాయి. రాళ్ళు ఆత్మీయ జీవితానికి గుర్తు. పేతురు “మీరే సజీవరాళ్ళగా ఉన్నారు” అని అన్నాడు.

‘పేతురు వంటి ఆత్మ జాలరిగా ప్రసాదంపాడులో పౌలు, పేతురు వస్త్రాలు ముట్టి స్వస్థత. వెండి బంగారాలు లేవు యేసు నామము పేరట లేచి నడువు అనే నినాదమే మా అన్నయ్య పాట, మాట, బాట.

అద్భుతాలు చేసే దేవుడు, అద్భుతాలు చేయిస్తాడనే సత్యం అంటానికి రుజువు అన్నయ్య జీవితమే సాక్ష్యం.

బాల్యంలో మా అన్నయ్య చాలా తక్కువ మాట్లాడేవాడు. అమాయకంగా ఉండేవాడు. తరచుగా అమ్మానాన్నలతో చీవాట్లు తినేవాడు. నిద్రమత్తు ఎక్కువ, చెడు స్నేహాలు ఎక్కువ. బాధ్యత తెలీనివాడుగా ఉండేవాడు.

మొదటి సంతానమంతా అలాగే ఉంటారా? అనిపిస్తుంది. రెండవ అన్నయ్య అతిశ్రద్ధ తెలివి, యుక్తిని బట్టి, చిన్నవాడు చూడు సుధా, చెప్పకుండా ఏదైనా చేసేస్తాడు అంటుంటే తప్పించుకొని తిరుగుట ద్వారా యింటిపట్టున తక్కువ కాలం ఉంటూ క్యారం బోర్డు ఆటలు జట్టాపట్టాలుగా చిన్నవారైన మధు,

మోహన్ యిలా ఎవరెవరి తోనో తిరిగేస్తూ సరదాగా B.A. వరకు చదివాడు కష్టపడి చదివితే మంచి మార్కులు వచ్చేవి. తెలివికి పదును పెట్టుకోలేదు. లయోలా కాలేజీలో విద్యాభ్యాసం చేసే కాలంలో ఫ్యాన్సీ డ్రస్ పోటీలో తిరుగులేని ప్రైజ్‌లన్నీ అన్నయ్యకే. పాములవాడు, లంబాడీ అమ్మాయిగా వేశాడు. మ్యూజిక్‌లో ఫస్టుగా ఉండేవాడు స్వయంగా నేర్చుకొని హార్మోనియం వాయించేవాడు, తబల, ఫ్లూట్, ఎకార్డియన్ వేసేవాడు. పాటలు పాడేవాడు. చిన్న చిన్న కవితలు మా అందరి మీద చెప్పి ఏడ్పించేవాడు. ఉదా॥ గుంటలోని ఎఙ్టల నింపు మా విజ్జిదాని బుర్ర సొంపు. చెట్టు క్రింద మేక మా దేవానందం పీక. అందరం అన్ని పనులు చేసుకునేవారము. అన్నయ్యకున్న తలాంతులను బట్టి మేమంతా పాటలు పాడుతూ ఉంటే వాయిద్యాలు సొంపుచూస్తూ మైమరచి చుట్టు చేరి ఆరాధనగా ఆనందించేవారం.



చాలాకాలం సరియైన ఉద్యోగం రాలేదు. సీజనెరీగా పంచదార ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసే రోజుల్లో బాధ్యత తెలియాలని 22 సం॥ వయస్సులో ఘనంగా బి.ఎ.,బి.ఇడి ఎలిజబెత్ దేవదర్శిని అను గొప్ప మనస్సుగల సాంప్రదాయంతో గొప్ప విలువలున్న కుటుంబీకురాలు శ్రీ ఈతకోటి ప్రకాశం AELC ప్రెసిడెంట్‌గారి అన్న కుమార్తె ఎల్సి. మా పెద్ద వదిన గజగమన గంభీర వదనంతో గలగలలాడే ఆడపడుచుల గుండెల్లో గంపెడంత ప్రేమను నింపింది. ఒక అక్కపోగా చిన్న మరిదులిద్దరూ వదినమ్మ అని గౌరవంగా పలకరిస్తూ ప్రేమగా ఉండేవారు. అన్నయ్య వదినలకు ముగ్గురమ్మాయిలే. మూడు ముచ్చటైన ముత్యాలు ప్రేమకు పెన్నిధి. సుజాత, శశి, సునీతలు వివాహాలై గొప్పగా దైవ సేవలో కుటుంబాలతో కొనసాగిపోతూ ఉన్న మా అందరికీ అండ. పుట్టిల్లుగా మా ప్రేమను అందుకుటున్నారు. వదిన బంధువులను భక్తులను ప్రేమగా చూచేది. ఎల్సి వదిన, అన్నయ్య భార్య స్కూలు టీచరుగా చేస్తున్న రోజుల్లోనే నాలుక కేన్సర్ వల్ల అకాలమరణంపాలై అందరినీ దుఃఖసాగరంలో ముంచేసింది.

అన్నయ్య బిడ్డలు దివ్యమైన సేవలు ప్రమాను రాగాలు పంచారు. ఎందరో విశ్వాసులు ప్రార్థించేవారు. నిబ్బరంగా అచంచల విశ్వాసంలో ప్రశాంతంగా మౌనంగా బాధపడ్తూ ప్రభుని చేరింది.

చివరిలో ఆమె పాడిన పాట



"దినదినంబూ యేసుకు దగ్గరగా చేరుతా...
అనుదినంబు యేసునే నా మదిలో కోరుతా"

అన్నయ్య ఆత్మీయ జీవితం చాలాకాలం శూన్యంగా ఆర్థిక యిబ్బందులలో నలిగిపోతున్న భార్య బిడ్డలను పట్టించుకోక తన విలాస జీవితం, సిగరెట్లు, చెడుస్నేహాలు, స్నేహితుల ఒత్తిడిలో త్రాగుడు స్థితి, వీటిని బట్టి మా అమ్మనాన్నలు, తోబుట్టువులు ఎంతో దుఃఖపడి ప్రార్థించేవారం.

మా వదిన ఎల్సిగార్ని అన్నయ్య బాధపెట్టి ఎరుగడు. ఆమె అన్నయ్యను కఠినంగా మాట్లాడి ఎరుగదు. ఎన్ని బాధలు పడినా అపనమ్మకంగా జీవించిన జీవితాన్ని వదిన ముందు ఒప్పుకొని క్షమాపణ అడగగానే వదిన కరిగిపోయేది. ఆమె కన్నీటి ప్రార్థన, విసుగక ఎడతెగక అన్నయ్య రక్షణకై కార్చిన కన్నీటి ఫలితంతో పాటు, ప్రథమ పుత్రుడిని, పేతురుగా సేవకు అంకితమిచ్చిన అమ్మ ప్రార్థన ఫలితంగా అన్నయ్య అకస్మాత్తుగా ఒక రోజు పశ్చాత్తాపంతో కృంగి ప్రార్థించి, పాప క్షమాపణ పొందాడు. అన్ని వ్యసనాలకు స్వస్తీ చెప్పి కొన్ని నెలల వ్యవధిలో రక్షణ పొందాడు.

మా దేవానంద్ తమ్ముడు అప్పటికే గొప్ప విశ్వాసిగా రక్షణానందంలో ఉంటూ మాకు ఎన్నో పుస్తకాలు, హెచ్చరికలు, చేస్తూ ఉండేవాడు. పరలోకానందంగా మా విశ్వాస యాత్ర సాగింది.

వదిన ప్రతి యింటిలో వారి అవసరాలు, బాధలు కనిపెట్టి చూస్తూ, క్రీస్తుకు గొప్ప సాక్షిగా, మనుష్యులను పట్టు వ్యక్తిగత జాలరిగా, భక్తసింగ్ స్నేహితురాలి ప్రభావంతో వారి ఆధ్వర్యాన్ని యిల్లే మందిరంగా కొంతకాలం, భక్తి కూటాలు, వాక్య పరిచర్య అనుభవాలలో సంఖ్య పెరిగి అక్కడే ఒక స్థలం కొనగా నేడు పెద్ద మందిరమయింది.

అన్నయ్య వదిన యిద్దరూ ఉగ్యోగాలుమాని సేవలో ఉంటేనే సరి అన్నారని దానిని ఉపేక్షించి స్వయంగా షాలోమ్ మినిస్ట్రీస్ సంస్థగా ఒక్కొక్కరితో కట్టిన కట్టడమే 700 మందితో గొప్ప సంఘం, 80 మంది అనాథల ఆశ్రయము, 400 పైగా పాటల రచయితగా, 56 మంది పాస్టర్ల సహకారంతో గొప్ప స్వస్థతావరమున్న భక్తునిగా, చీకటి శక్తులు చేతబడి చిల్లంగి అను వివిధ రకాల వ్యాధులపై స్వస్థత, ఆత్మల రక్షణ బాధ్యతలతో అన్నయ్యకు సేవలో గొప్పగా

సహకరిస్తున్న రెండవ సతీమణి ఫిన్‌లేండు వాస్తవ్యురాలు ఎల్విసింగ్ ఆత్మీయ వరాలుగల గొప్ప విశ్వాసి.

స్వయం పోషణతో స్వేచ్ఛగా సేవ చేస్తున్న అన్నయ్య అభినందనీయుడు. పరిశుద్ధాత్మను పొంది ఆత్మీయ వరాలు పొందుకొని అలల వలె శక్తి ప్రవహిచిన అపోస్తులులకార్యంలో 29వ అధ్యాయముగా, 5వ సువార్తగా జీవిస్తున్న దంపతులు పీటరుసింగ్, ఎల్వి సింగ్ గార్లు.

క్రైస్తవ జీవితం అద్భుతాలతో నిండి ఉండాలి. ఒక్కరోజు కూడా దేవుని హస్తం లేకుండా ఎవరి జీవితం గడవకూడదను. కొన్ని ఆత్మలను ప్రభువు రక్షణలోనికి నడిపించుట గొప్ప ధన్యత. అన్నయ్య ఎల్విగారి జీవితాశయం అదే సువార్త సత్యాన్ని బోధించుటకు దేవుని చేతిలో సాధనంగా ఉండడము ఎంతో అద్భుతం. పరలోకంలో స్థలాన్ని పొందాలంటే శిలువ మార్గంలోనే వెళ్ళాలి. యేసు రక్తం ద్వారానే. ఆయన కోరుకొనే వ్యక్తి దేవుడు యిష్టపడేవ్యక్తిగా జీవించాలి. అదే క్రైస్తవ విశ్వాసి గురి, గమ్యం. ఎముక ఎముకతో అతికినట్లున్న దివ్య సేవలో అధికారం బలం ఉంటుంది. ఆత్మీయంగా దేవుని మార్గంలో నడిపించాలంటే ఆత్మీయ తల్లి దండ్రులు అవసరం. పెద్దన్నయ్య పీటరు సింగ్ గారు భార్య ఎల్విగారు అట్టివారే. యిద్దరికీ గొప్ప వరాలనిచ్చిన దేవుడు గొప్పవాడు.

వరాలు కల్గి ఉండడం వేరు ఉపయోగించడం వేరు.

మత్తయి 14:28-29 "రమ్ము" అని క్రీస్తు మాటకు ఆనాటి పేతురు నీళ్ళపై నడిచాడు. యేసును తప్ప ఎవరినీ చూడలేదు. యోహాను 14:12 నేను చేయుపనులు మీరును చేయగలరు. వీటికంటే గొప్ప వాటిని కూడా మీరు చేయగలరు. పడవలో నుండి బయటకు రావడం విశ్వాసంతో వాక్య ప్రకారం నీటిపైన నడవడం. అల్పవిశ్వాసులారా అను మాట మత్తయి 4 సార్లు లూకాలో ఒకసారి వ్రాసారు. వరాలు, బుద్ధి వాక్యం, జ్ఞానవాక్యం కొరకు అన్నయ్య ప్రార్థించాడు.

"నాకిచ్చిన వరాలను వాడుకో ప్రభూ. నేను బయటకు రాకపోతే పడవ నుండి బయటకు నెట్టండి" ఎన్నికలేని, అయోగ్యునిగా, అసమర్థుడుగా బాధ్యత లేనివాడుగా ఉన్న గతంలో అన్నయ్య ఆత్మీయ వరాల పంటగా, ఎన్నో వేల మందికి ఊరూరా వాక్య పరిచర్యలో, ప్రార్థనలలో మన్నలందుకొని గొప్ప స్థితిలో గొప్ప సంస్థతో గొప్ప సేవకై నిలబెట్టిన క్రీస్తు ప్రేమను చూస్తూ అన్నయ్యను



తోబుట్టువులంగా ఎంతో ప్రేమిస్తాము. అన్నయ్య పట్ల ప్రభువు చేసిన గొప్ప కార్యాలకు మేము సాక్షులము. యిటీవల గుండె ఆపరేషన్ జరిగింది. సేవ కుంటుపడకుండా సాగిపోయేది. దేవుడే ముదిమి వచ్చు వరకు ఎత్తుకొని అరచేతిలో చెక్కుకొని పేరుపెట్టి పిల్చారు. ఘనమైన సేవచేస్తున్న మా అన్నయ్య జీవితం ప్రశంశనీయమమనొ నొక్కి వక్కాణిస్తూ యీ సాక్ష్యాన్ని అందిస్తూ, కొన్ని సాక్ష్యాలు పొందుపరుస్తున్నాను.

**అనుభవ సాక్షులు**



షాలేము మినిస్ట్రీస్ అధినేతలు అన్నయ్య, ఎల్విగారు. అన్నయ్య సేవా ఫలితాలలో కొన్ని

1. ఎల్వి గారి సోదరికి నాలుగు ఆపరేషన్లు జరిగి అస్వస్థత కల్గింది. అద్భుతంగా బాగుపడింది. ఎల్విగార్కి కలలో కన్పించి కర్రల సహాయంతో నడిచినట్లుగా చూచారు. దేవునికి స్తోత్రం.

2. దేవుని మహిమార్థం జరిగిన స్వస్థతలో మరొకటి, కృష్ణమ్మ ఒక చాకలమ్మాయి కొడుకు పేరు చంద్ర. మనుమడు బలహీన స్థితిలో టానిక్కు అని భ్రమపడి డెటాల్‌ను స్పూనులో పట్టించారు. ఒక సంవత్సరము వయస్సు గలబాబు అస్వస్థతకు గురియ్యాడు. ఒకే రంగులో ఉన్న మందుగా భ్రమపడి విషాన్నిచ్చానని తల్లిడిల్లింది. ఎట్టకేలకు పాస్టరు పీటరు సింగ్ భార్య ఎల్వి గారు ప్రార్థించి యిచ్చిన ప్రార్థన నూనెను కొన్ని చుక్కలు నోటిలో వేసి ప్రార్థించగా ఒక్క గంటలలో విరోచనమయింది. బాబుకు పూర్తి స్వస్థత చేకూరింది. హల్లెలూయా.

3. రాజేశ్వరిని కూరగాయలు అమ్మే వ్యాపారి దయ్యములచే సీడించబడగా అన్నయ్య, ఎల్విగార్లు ప్రార్థించగా విడుదల పొందింది. తన కుమార్తెను క్రైస్తవునికాని వ్యక్తితో వివాహం నిర్ణయించింది. నిశ్చితర్థం చేయలని మాట యివ్వడానికి భయం వేసింది.అకస్మాత్తుగా దారిలో జారిపడింది. కాలి మెలికపడి ఎముక విరిగింది. కాలమడిమ నొప్పితో డాక్టరు దగ్గరకు వెళ్ళగా 15,000 రూ॥ వ్యయంతో ఆపరేషన్ చేస్తామన్నారు. సంపూర్తి నమ్మకం తెలుపలేదు. ఆమె విధవరాలు, డబ్బులేదు. అన్నయ్య పీటరు సింగ్‌గారు భార్య పిన్‌ల్యాండ్‌లో ఉన్నారు. షాలేము సంఘంలో కొందరు ప్రార్థనాపరులు వెళ్ళి ప్రార్థించారు. ఆ

రాత్రి రాజేశ్వరికి కల వచ్చింది. కలలో పెద్దన్నయ్య పీటరు వంటి వ్యక్తి కాలికట్లు విప్పి లోపల కల్మషాన్ని ఇంజక్షన్ ద్వారా గాయంలో తోడి లాగి పారవేసినట్లుగా చూచింది.

అద్భుతం ఆశ్చర్యము జరిగింది మూడు నెలలుగా లేవలేక మంచం పట్టిన ఆ స్త్రీ, ఎవరి సహాయం లేకుండా మంచము మీద నుండి లేచింది. కాళ్ళపై నిలబడింది. చిట్లిన చిరు శబ్ధంతో కాలు కుదుటపడింది. నొప్పి మటుమాయమయింది. రాజేశ్వరయితే, "నాకు నిరీక్షణ లేదు నా బిడ్డకు హిందూ బిడ్డతో వివాహ నిర్ణయము తప్పు" అని తలంచి ఆ పెండ్లి మానుకున్నారు.

కీర్తనలు 119:75, యెహోవా నీ తీర్పులు న్యాయమైనవనియు, విశ్వాస్యతగలవాడవని నీవు నన్ను శ్రమపర్చ నేనెరుగుదును.

కీర్తనలు 119:71, నీ కట్టడలు నేర్చుకొనుటకు శ్రమ నొందుట మేలాయెను.

4. అన్నయ్య ప్రసంగించు షాలేము చర్చిలో సత్యవాణి ఒక మంచి విశ్వాసి. మగపిల్లవాడే కావాలని గర్భంతో ఉన్నప్పుడు ప్రార్థించింది. బాబు పుట్టాడు. ఆరు నెలలు గడిచాయి. అతిసార విరోచనాలు కల్గేవి. డాక్టర్లు మందు పనిచేయలేదు. మరణాపాయం కల్గింది. డాక్టరు ఆకారం డ్రస్‌తో పీటరుసింగ్ అన్నయ్య ప్రార్థించినట్లు కల వచ్చిందట. ఆ మరుసటి రోజు నుండి స్వస్థత కల్గింది. దేవునికే మహిమ. ఆయనకే వందనాలు. చాలా మంది వ్యక్తులకు ఎల్విగారు పీటరుగారు కలలో వచ్చినట్లుగా చూచేవారు.

5. నాకు కల్గిన అద్భుత కల అన్నకు వెంటనే ఫోనులో చెప్పారు. నాకు గత సంవత్సరం పెరోటిడ్‌గ్లాండు వాచి చెవి వద్ద చాలా భయాన్ని కల్గించి దుఃఖంతో నిద్రపోయినప్పుడు పెద్దన్నయ్య పీటరుసింగ్‌గారు వచ్చి ఒక తాళాం చెవితో వచ్చారు. "అమ్మా బాగున్నావా" అని అక్కున చేర్చుకొని ఓదార్చి, నా దగ్గర తాళముంది తలుపు తీయగలనురా అన్నారు. తలుపు తీసి ఉంది. రా అన్నా అన్నాను. ధైర్యం చెప్పారు. ఆ తర్వాత స్వస్థత పొందాను.

6. సెప్టెంబరు 7వ తేది రమణకు కూడా అనుభవం. కడుపులో కేన్సర్ కణిత ఉందనే అనుమానం ఒక వారం తర్వాత విపరీతమైన నొప్పి డాక్టరుగా పెద్దన్న ఇంజక్షన్ యిచ్చునట్లు కలరావడం, ఆ తర్వాత రోజు పరీక్షకు పంపి చూడగా



కేన్సరు జాడ లేదు. వారు హిందువులు. విశ్వసించి ప్రార్థన ద్వారా స్వస్థత యేసు క్రీస్తు ద్వారా పొందారు. దేవునికి వందనాలు.

7. వర్షంకై ప్రార్థన వింజరముపాడు అనే పల్లెటూరిలో పీటరు సింగ్‌గారు వారు నిర్మించిన మందిరం దర్శించడానికి వెళ్ళారు. ఫిన్‌ల్యాండ్ నుండి వచ్చిన వెంటనే జరిగిన ఘటన. వర్షాలు లేక పొలాలన్నీ ఎండి పోయాయి. గాడిదతో పెండ్లి చేస్తే వర్షాలు రావచ్చుననే మూఢనమ్మకము దురాచారం ఆంధ్రప్రదేష్‌లో మూరుమూల గ్రామల్లో యింకా ఉంది. ఆగ్రామ పెద్ద అన్యుడే కాని కబురుచేసి ప్రార్థించమన్నారు. రోడ్లు మధ్యలో నిలచి మీటింగు జరిపి ప్రార్థించారు. ఆ తర్వాత వర్షంకై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్ద వర్షం రెండు రోజులుగా సాగింది.

8. సంతోష్ అనే 25 సం။రాల స్త్రీ గుండె ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడు తుంది. వారి అత్తగారు సుశీల 15 సం။ క్రితం ఆసహవాసానికి వచ్చేవారు. వారమ్మయి రాణి, మేరీరాణి దయ్యాలనుండి ప్రార్థన ద్వారా విడుదల పొందారు. సంతోష్ గూర్చి ప్రార్థించమన్నారు. సొంత పనుల వల్ల వెళ్ళడానికి వెనుకాడిన సమయంలో పీటరుసింగ్ గార్కి ప్రభువు మాట్లాడిననట్లు అనుభవం "నేనీకారణం కొరకే నిన్ను సజీవంగా ఉంచాను" ఈ మాటను బట్టి వెంటనే కాఫీ, త్రాగడం ఆపి ఆస్పత్రికి వెళ్ళి ప్రార్థించారు. నాకు దేవుని సన్నిధికి వెళ్ళాలని ఆశ అని ప్రార్థనను అభ్యంతపరచి ఆమె స్వయంగా ప్రార్థించింది. అమె కోరిక విధంగా నిత్య విశ్రాంతిలో ప్రశాంతతలో విశ్వాసిగా కన్నుమూసింది. ఎఫెస్సి 4:27, అపవాదికి చోటియ్యరాదు. 30 ఏళ్ళు వయస్సుగల కొండా అనే వ్యక్తికి మూర్చరోగం. ఆత్మహత్యా ప్రయత్నంలో మెడత్రాడు తీసి వాళ్ళమ్మ రక్షించింది. అతని భార్య అవిశ్వాసి. యిద్దరూ ఆడపిల్లలు. భార్య భర్తతో గొడవ వల్ల పుట్టింటికి పారిపోయింది. కొండా ఆత్మ హత్య ద్వారా మరణించాడు. మామ్మ ఏడుస్తూ అతని మీదపడగా, ఆమె కూడా నిరాశతో చావ సిద్ధమయింది. సరిగ్గా కొండా లాగే కొండా మామ్మ దయ్యాల శక్తులనుండి ప్రార్థన ద్వారా విడుదల పొంది హిందూవులైన బంధువుల మధ్య గొప్ప సాక్షిగా మారింది.

9. ఫిన్‌లేండ్ నుండి ప్రార్థన అవసరతలు, ఫోన్ ద్వారా జవాబులు పొందుట దేవుని మహా కృప. దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు. ఫోన్ ద్వార దయ్యాల నుండి విడిపింపబడుచున్నారు.

10. సెప్టెంబర్ 2004లో పీటరుసింగ్ అన్నయ్యకు కల వచ్చింది. ఆ కలలో కొండ శిఖరాలు కన్పించాయి. చీకటిలో అటు యిటూ పరుగెత్తే జనాలు అంతా

గాఢాంధకారము. ఆకాశం ప్రకాశవంతమైంది. మేఘాలపై క్రీస్తు రాక స్పష్టంగా చూచారు. యిదే రెండవ రాకడ అని ఎవరో చెప్పగా విని అమె ఆశ్చర్యంతో ఉండగానే గాలిలో తేలిపోయి క్రీస్తు చెంతకు చేరి "నిజంగా క్రీస్తేనా?" అని సంభ్రమముగా చూడసాగాడు. ఆయన చేతులను ఆత్రంగా తాకగా గాయలు స్పర్శ అనుభవించడం యీ గొప్ప అనుభూతిని సాక్ష్యంగా సంఘాలలో పంచుకొనగా ఎందరో విశ్వాసుల చల్లారినీ విశ్వాసం పునరుద్ధీకరించబడింది. యువతకు బాల బాలికలతో ప్రత్యేక పద్ధతితో క్రీస్తు సందేశ బోధనాలు జరుగుట 56 పాష్టర్లు విభిన్న ప్రాంతాలలో సేవ 80 మంది అనాథ విద్యార్థుల పోషణ, యువకులకు రిట్రీట్ ఏర్పరచడం వీరందరిని ఆత్మీయాహారంతో పోషించడం క్రమమైన సంఘారాధనలు, వివిధ పల్లెప్రాంతాలలో బోధకులు యీ విధంగా గొప్ప సేవాభారంతో పీటరు సింగ్ అన్నయ్య సతీమణి ఎల్సీసింగ్ దైవ పరిచర్య కార్యక్రమాల్లో అవిరామంగా, అనామకంగా, పబ్లిసిటీ కోరక, మారుమూలకు జరిగిస్తున్న స్వచ్ఛంద సేవలు 1 కొరింథి 15:58లో చెప్పినట్లు మీ ప్రయాస ప్రభువు నందు వ్యర్థం కాదనేది సత్యము. వృద్ధాప్య బలహీనతలో ఉన్న వీరికొరకు సేవ కొరకు చదువరులంతా ప్రార్థించాలని కోరుకుంటున్నాను.

మా అమ్మ సంతోషమ్మగారి ఆశయం, ప్రతి ఒక్కరూ క్రీస్తుకు సాక్షులుగా కావాలనే ఆశయాలు మేరకు చిన్నన్నయ్య బైబిళ్ళు పంచుతూ, గిడియన్ సేవ, వసంతక్కకు సేవా సదనం సేవ, నేను పుస్తకాల సేవ, పుట్ని విజ్ఞాపన ప్రార్థన, తమ్ముడు దేవానంద్ అంతర్జాతీయంగా బైబిలు సొసైటీలో సంపూర్ణ సమర్పణ, కుటుంబంగా అనేక దేశాలలో దైవసేవ, మా చిన్న చెల్లి సుస్సీ బొంబాయిలో స్త్రీల మధ్య సేవ. పరిచర్యలో మేమంతా యీ రీతిగా దైవ ప్రేమలో ప్రేరేపితులమై నాటిన చోటనే ఫలించే రీతిగా ఆధ్యాత్మిక పుష్పాల కదంబమాలగా, క్రీస్తుకు పత్రికలుగా సువాసనయై ఉండునట్లు మోకాళ్ళ మీద నిలిచి ప్రార్థిస్తున్నాము. అపొస్తులకార్యాలలో 29 అధ్యాయముగా, 5వ సువార్తగా, వెలుగుగా, ఉప్పుగా ఉంటూ సూచక క్రియల ద్వారా సువార్తను స్థిరపరచుతూ గొప్ప సాక్ష్య జీవితాలు కుటుంబాలతో చేయులాగున చదువరులంతా ప్రార్థించమనవి. దేవుడు గిన్నెడు చన్నీళ్ళకే ప్రతిఫలమిస్తే మీ ప్రార్థనకు మీకు ప్రతిఫలముంది.

*ప్రభువు మిమ్మును దీవించును గాక!*



## కరపత్రం క్రీస్తుతో నన్ను కలిపింది

**Dr. శ్రీ జయరామ్ వసమాల, P.Hd, అమెరికా**



నా బాల్యంలోనే యేసుక్రీస్తును గూర్చిన మొదటి బహిరంగ పరిచయం కల్గింది. అనామక కరపత్రం క్రీస్తు నందించింది. హిందూ మత పూజలలో మా కుటుంబం నిమగ్నమైపోయేది. ఇండియాలో ఆంధ్రప్రదేశలో మారుమూల గ్రామంలో మా నివాసం ఉండేది.

క్రీస్తు విశ్వాసి ఒక మిషనెరీ బోధకుడు మా గ్రామంలో కరపత్రాలు పంచేవారు. దైవికంగా నేనాకరపత్రానందుకొని చదివాను. ఆ కరపత్రాదారలో క్రీస్తు యేసుని గూర్చి చదివి ఆయన గొప్ప వ్యక్తిత్వానికి ప్రభావితుడనయ్యాను. యోహాను 8:1-11 పాఠ్యభాగంలో వ్యభిచారంతో పట్టబడిన స్త్రీ పట్ల క్రీస్తు చూపిన ప్రేమ వైఖరి నా హృదయాంతరంగాల్ని స్పర్శించి దయ, జాలితో చలింపజేసి నన్ను కదిలించింది. హిందూమత శాస్త్రల దృష్ట్యా ఎవరి కర్మకు వారే బాధ్యత వహించాలని ఉంది. యీ సందర్భములో క్రీస్తయితే ఆమె పాపాలను సంపూర్ణంగా క్షమించడమేకాక, "ఇకను పాపము చేయకుము" అని ఆప్యాయముగా చెప్పి పంపారు. యీ ఒక్క సంఘటన, ఆ క్రీస్తు చూపిన జాలి, కరుణను బట్టి ఆ క్రీస్తు నాకు హీరో (Hero) అనుకరించదగిన (రోల్ మోడల్) (Role Model) గొప్ప వ్యక్తి నా హృదయములో అట్టి గౌరవ ప్రవృత్తి పెంచింది, ఆ క్రీస్తే నా దేవుడు కావాలని దృఢంగా భావించాను.

నా కనుచూపుమేర ఒక్క క్రైస్తవుడుగాని గుడి (Church) గాని కన్పించదు. అందువల్ల హిందూ సదాచార సంస్కృతిలో యేసు చరిత్ర ఒక చిన్న భాగమైనట్లు భావించాను.

మా గ్రామాన్ని వదలిపెట్టి నేను డిగ్రీ చదువుకై హైదరాబాద్ చేరేవరకు యేసుక్రీస్తు క్రైస్తవుల మత గురువని తెలియలేదు. నేను చదివే విశ్వ విద్యాలయములో బోధనా భాష ఇంగ్లీషులో ఉండేది. నా చదువంతా తెలుగు మీడియమ్‌లోనే. అందుకై చాలా కష్టంగా బాధలో శ్రమించవలసివచ్చేది. విద్యాభ్యాసంలో నా మార్కుల స్థాయి, చాల తక్కువగా ఉండేది. నా మనస్సంతా యీ గ్రేడులు తక్కువ మార్కుల దుస్థితి బోధించేది. గనుక కాస్త మనసు తేలిక పడుతుదని, మానసిక పోరాటాన్ని మైమరిచిపోవాలనే భ్రమతో హైదరాబాద్ నారాయణగూడాలో ఉన్న శాంతి సినిమాహాలులో సినిమా చూడాలని ఆశించాను. సినిమా హాలు నిండుకొంది, యిక చేసేదేమీ లేక వెనుదిరిగాను. మరింత నిస్పృహ నిరాశతో నడవసాగాను. అలానడుస్తున్న నాకు దారిలో బాప్టిస్టు చర్చి కనిపించింది. అది శాంతి సినిమా హాలుకు సమీపంలో ఉంది. చిన్నతనంలో నేను చదివిన విషయాలను బట్టి క్రీస్తును గూర్చిన కథలు తెలుసు గనుక ఎలాయిందోనన్న కుతూహలంతో ఆ చర్చిలో చొరబడి ఖాళీగా ఉన్న బెంచీలో కూర్చున్నాను.

అలా ఒంటరిగా కూర్చున్న నాలో చెప్పశక్యమైన గొప్ప శాంతి నా హృదయములో నిలిచింది. నిజదేవుని ప్రత్యక్షత సాక్షాత్కరించి ఆనందబాష్పాలతో నా కండ్లు తడిసాయి. ఆ రోజు మొదలుకొని క్రీస్తును గూర్చి ఎవరు మట్లాడుకున్ననూ, చాలా శ్రద్ధతో వినేవాడిని.

అనుకోని రీతిగా యేసు పటమును యిల్లు మారిపోతున్నప్పుడు ఒక స్నేహితుడివ్వగా నా హిందూ దేవతల విగ్రహాలపక్కన యేసు పటాన్ని భద్రపరచాను. ఇక ఆ యేసుతో మాట్లాడసాగాను ఆ క్రీస్తు నాకొక మంచి స్నేహితుడిగా ప్రతిరోజు మాటలాడటం క్రమంగా సాగింది. ఒక సంవత్సరం పూర్తయ్యేసరికి నా అపజయన్నిచ్చిన మార్కులతో అద్భుత మార్పు కల్గింది. ఆ తరగతిలో ద్వితీయ స్థానాన్ని పొందాను. నేను నాల్గవ సంవత్సరంలో



చేరే సరికి మేమున్న హాస్టలుహాలులో ఒక క్రైస్తవ బోధకుడు (పాస్టరుగారు) దేవుని వాక్యాన్ని ప్రచురించారు.

క్రీస్తు నా కొరకై ఆ సిలువలో మరణంలో చూపిన త్యాగాన్ని ధ్యానిస్తూ, ప్రార్థించి క్రీస్తును ఆహ్వానించాను. నా హృదయంలోకి చెప్పనశక్యమైన శాంతి, ఆనందం కల్గింది. ఆ తర్వాత ఎందుకో నాకు కాస్త వణుకు భయము ఆవరించింది. కారణం ఏమనగా నా నిర్ణయం గూర్చి నా స్వకీయులు స్నేహితులు తెలిసికుంటారనే నా భయమంతా.

నా డిగ్రీ విద్యాభ్యాసం పూర్తికాగానే ఢిల్లీలో పోస్టుగ్రేడ్యుయేషన్ చేయడానికి వెళ్ళాను. నేను విద్యాభాసం చేసే విశ్వవిద్యాలయంలో ఒక ప్రొఫెసరు గారు క్రీస్తును నమ్మిన విశ్వాసి. హిందూమత విశ్వాసంనుండి క్రీస్తును కనుగొని, వెంబడిస్తున్న ఆ ప్రొఫెసర్‌గారు డాక్టరు విజయ రాఘవన్‌గారి యింటిలో జరిగే ఆత్మీయాభివృద్ధికై బైబిల్ పఠన దినాలు జరిగేవి. అవి నాకెంతో ఆనందానిచ్చేది.

ఆ గొప్ప విశ్వాసిగానున్న ప్రొఫెసర్ గార్కి క్రీస్తుపై అపారప్రేమ తోటి విశ్వాసులను "నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమించు" క్రియాత్మక క్రైస్తవ విశ్వాస ప్రేమలు నా విశ్వాస జీవితానికి ప్రాణం పోసాయి. నా దృష్టిలో ఆ ప్రొఫెసర్ గారు ప్రార్థనలకు పొందు జవాబులను బట్టి నా గురి వారి విశ్వాస జీవితానికి ఆకర్షింపబడింది. ఆ సజీవ సాక్షాన్ని చూచాను. ఆయనలోనే, ఆయన బడిలోనే నా చోటు, దేవుడు మన అనుదిన జీవితపు అనుభవం అల్లికలోనే తన ప్రేమ కృపల పసిడి దారాలను పెనవేస్తుంటాడు.

ఢిల్లీలో నా పి.జి.కోర్స్ ముగించిన వెంటనే పి.హెచ్.డి. డాక్టరేటు డిగ్రీ కోర్సుకై ప్రయత్నించాను. కష్టించి చదవసాగెను. నాతోపాటు మరో యిద్దరు విద్యార్థులతో సహకరించి చదివేవాడిని. నాకు పూర్తిగా తెలుసిందేమిటనగ అక్కడ కోర్సులో రెండు స్థానాలే ఉన్నాయి. మాలో

ఒక్కరు తృణీకరింపబడే అవకాశం ఉంది. అనగా ఒకరు అంగీకరింపబడరు.

నా ప్రార్థనల ఫలితంగా నాకు మరొకరికి యిద్దరికి ఆ రెండు స్థానాలు లభించాయి. ఎందుకో మరొకరికోసం ప్రార్థనాపూర్వకముగా నా స్థానాన్ని వదులుకొని మిగిలిన యిద్దరికీ ఆ సీటు లభించాలని కోరుకున్నాను. నా తర్వాత జీవితం, నా భవిష్యత్తు ఏమగునో అని నేనాలోచింపలేదు. కానీ సర్వశక్తిమంతుడైన సార్వత్రిక సృష్టికర్తయైన ఆధిపత్యానికి నన్ను నేను సమర్పించుకున్నాను. ఎడారిలో సెలయేర్లు 4వ పేజీలో భావాలు నన్ను ధైర్యపరచాయి.

**"నీ కోసం ఏర్పాట్లు తప్పకుండా చేస్తాడు**
**నిన్ను విస్మరించడు.**
**దేవుని విశ్వాసత్యతలో నిశ్చంతగా ఉండు**
**ఆయనలో నీవు వర్ధిల్లుతావు,**
**నీ కోసం మౌనంగా ఏర్పాటు చేస్తాడు**
**అవి ఆశ్చర్యకారకలైన అనురాగ బహుమతులు**
**కనీవినీ ఎరుగని అద్భుతాలు**
**నీ కోసమేవాటిని కేవలం నీ కోసమే"**

ఇక నాయింటికి తిరుగుముఖం పట్టాను. ఏదో చేయాలి గనుక నేషనల్ విశ్వవిద్యాలయం మలేషియా వెళ్ళి ఉద్యోగం చేయాలని నిర్ణయించుకున్నాను. ఆర్థిక సహాయమందించడానికి మా నాన్నగారు నిరాకరించారు. కాని నా దేవుడు నన్ను చేరదీసారు. మలేషియాలో గ్రాఫైట్ ఇండియా లిమిటెడ్ అనే సంస్థకు ప్రభువే నన్ను సిద్ధపరచారు.
మలేషియా చేరిన తర్వాత మొదటి ఆదివారం ఆలయానికి వెళ్ళాలని ఆశించి రోడ్డు మీద ఒక వ్యక్తిని ప్రశ్నించాను. అది ముస్లిమ్‌ల ప్రభావిత దేశం. యాదృచ్ఛికంగా రోడ్డుపై నేనడిగిన వ్యక్తి కూడా దైవాలయానికి



వెళ్తున్నాడు. అద్భుతంగా దేవుని దైవిక హస్తము సూటిగా తను చర్చికి వెళ్ళేదారిలో నన్ను కూడా సంధించింది. ఆ చర్చి నిజంగా బైబిలు క్రమాన్ని పాటించేదిగా ఉంది. నేను అతనితో కలిసాను. ఆ సంఘ పాస్టరుగారు వారి సతీమణి ఆధ్వార్యాన నడపబడే బసలో నేను చేరిపోయాను శ్రీ టీన్ మరియు జెర్సీవాంగ్ వారు నన్ను ఎంతగానో ధైర్యపరచి ప్రోత్సహపరచారు.

మరింత నమ్మకంగా ప్రభువును సంధించి వెంబడించడానికి బాప్తీస్మం అనువైన మార్గమని నన్ను ప్రేమతో ఒత్తిడి చేసారు. అది ఆత్మీయంగా నాకు శ్రేష్టమని ప్రభోధించారు. నేను నిర్జీవునిగా అసహాయంగా నిలిచివుండిపోయాను. ఎందుకనగా నా కుటుంబీకులకు నా క్రైస్తవ నమ్మకం యెడల సదభిప్రాయం లేనందున భయపడ్డాను. అనుకోని సంఘటన నా జీవితంలో ఎదుర్కొన్నాను. అదేమనగా ఒక రోజు సైకిల్ పై వెళ్ళుచుండగా కారు గుద్దింది. నా సైకిల్ నా తల, కాళ్ళపైగా పడింది. వెంట్రుకవాసిలో కారు వైరు నుండి కొన్ని అంగుళాలు దూరంగా పడ్డాను. అట్టి నిస్సాహాయస్థితిలో "ప్రభువా నన్ను కనికరించు నన్ను కుంటివానిగా చేయకు" అని బ్రతిమిలాడాను. నా అంతర్వాణి నాలో స్పష్టంగా మెల్లగా మాట్లాడింది" *"నీ కొరకెంత కాలం కనిపెట్టాలి?"* నా శరీరగాయాలు చేతులలో కాళ్ళలో మానిపోగానే తక్షణమే స్థానిక పాస్టరుగారిని సంప్రదించి ఆ దగ్గరలోనున్న ఒక ఆదివారం నాకు బాప్తీస్మము యివ్వవలసినదిగా కోరాను.

నాకు పిరికితనం, భయంపూర్తిగా తొలగిపోయింది. క్రీస్తు ప్రభుని పట్ల ప్రగాఢ ప్రేమ విశ్వాసాలు కల్గాయి. నమ్మకంగా వెంబడించాలని నిర్ణయం కల్గింది. ఇక నేను సాక్ష్యము చెప్పడము ఆరంభించాను. నా చుట్టు ప్రక్కలవారితో క్రీస్తు ప్రేమను గూర్చి మాట్లాడడం వల్ల శ్రమలు, హింసపొందాను. ఎందుకనగా క్రైస్తవ మత ప్రచారము ముస్లిమ్ ప్రాంతంలో నిశిద్ధము. గనుక ఒక రోజు ఫిలెప్పీన్ ప్రాంతము నుండి ఒక పాస్టరు

గారు మాకు ప్రసంగం తర్వాత వ్యక్తిగంతగా ప్రార్థించారు. వారు ప్రార్థిస్తూండగా నాకొక మంచి దర్శనం కల్గింది. నా దర్శనంలో చూచినదేమనగా కొన్ని వేలమంది ప్రజలు విశాలమైన ప్రాంతంలో చీకటి ఆవరించిన స్థలంలో అతిపెద్ద గోడలు, పెద్ద చెక్కచేలు ఆ స్థల మందు బందీలుగా ఉన్నాట్లుగా చూచాను.

కొద్దిమందిలో నేను కూడా దేవుని స్తుతిస్తూ, ప్రార్థిస్తూ, ఆ తలుపులను తెరిచి లోపలవారికి విముక్తి దయచేయాలనే ఆశతో దేవుని ఆశ్రయించాము. ఆ తలుపులు తెరువబడగా, కొన్ని వేలమంది మాతో కలిసి, అందరము దేవుని స్తుతిస్తూ ఘనపర్చాము. మేము దేవుని స్తుతిస్తూనే మరోకొన్ని తలుపుల యొద్దకు చేరి మరి కొందరు బందీలకు విడుదల నిచ్చాము. ఆ తర్వాత దేవుడు నాకు అమెరికాలో టెక్సాస్‌లో విశ్వవిద్యాలయంలో డాక్టరేటు పి.హెచ్.డి. విద్యాభ్యాసంనకై ప్రవేశము లభించింది. ఆ రోజుల్లో నాకు కల్గిన దర్శనానుభవం వెంటాడేది.

అప్పుడు మలేషియా నుండి ఇండియాకు తిరిగి వచ్చాను. నేను యిష్టపడి ప్రేమించిన అమ్మాయి కోసం కొన్ని సంవత్సరాలు వేచి ఉండి, వివాహం చేసికున్నాను. యిద్దరము కలిసి అమెరికా తరలివచ్చాము. మేమిద్దరము యింటి ఆత్మీయ సహవాసాన్ని ఆరంభించాము. అప్పటిలో ఏడు మందితో ఆరంభించాము. దేవుని ఆశీర్వాదాలను సమృద్ధిగా అనుభవించాము. మరింత విశాల ప్రాంతంలో వసతి అనుకూలంగా ఉన్న చోట, సహవాసం ఆరంభించాము. దైవసేవకు అది గొప్ప కేంద్రీయ స్థానంగా పరిగణించాము. అదే ప్రస్తుతము 270 సభ్యుల సమాజం. అనేక హిందువులు విద్యార్థులు, ఉద్యోగులు, అమెరికాలో ఉన్నవారితో సహ క్రీస్తు కొరకు తగిన నిర్ణయాన్ని తీసికోగల్గారు. వారంతా ఆత్మీయ జ్ఞానంలో చాలా అభివృద్ధి పొందనల్గుచున్నారు.



**"హలందున్ని పండించిన పంటపొలంలా**
**దేవా, నా హృదయ క్షేత్రాన్ని సాగుచేయ్యి**
**వికసించిచే మొగ్గ పగిలి కుసుమించినట్లుగా**
**నా జీవితాన్ని బద్దలు చేయి**
**అత్తరు బుడ్డిని పగులగొట్టి**
**నా విశ్వాస పరిమళాన్ని**
**దేవా! విశ్వమంతా వ్యాపింపజేయి."**

ప్రియ స్నేహితుడా, దేవుడు నిరంతరము మన జీవితాలపై పనిచేస్తూనే ఉంటాడు. మనము ఆయన ఉనికిని అవగాహన లేక ఉపేక్షిస్తాము. ఎంతో ఒర్పుతో తీక్షణంగా మనలను సంధిస్తాడు. ఆ దేవుడు కనికరమూర్తియై మనలను వెంటాడి రక్షించి ఆదరించి కాపరిగా నమ్మకంగా నడిపిస్తారు. ప్రతి మంచి కార్యానికై నీతి ఫలాలకై మనలను రూపాంతర అనుభవానికి నడిపిస్తాడు.

మీకు నా ప్రేమ శుభాకాంక్షలు.

**ప్రేమతో**

**జయరామ్ వనమాల.**

*దేవునికే మహిమ!*

## అపజయమెరుగని క్రీస్తు నా రక్షకుడు

**రాధిక**



నా జీవిత సాక్ష్యాన్ని మీతో పంచుకోవాలని నా అభిలాష. ప్రార్థన గురించిన కొద్ది భావాలు సర్వశక్తిమంతుడైన, అద్భుత దేవునితో నా జీవిత గమనం గూర్చి నా అనుభవాల్ని తెల్పుతూ సర్వసృష్టికర్తను స్తుతించి కీర్తిస్తున్నాను. హిందూ ఆచారాల్లో ఉన్న కుటుంబంలో పెరినప్పటికీ నా బాల్యంలో నా సృష్టికర్తను స్మరణకు తెచ్చుకోగల్గాను. అప్పటికి నా వయస్సు 11 సంవత్సరాలు. క్రీస్తును నా స్వీయ రక్షకునిగా, ప్రభువుగా స్వీకరించినది నా పాఠశాలలోనే.

బాల్యం నుండి నాలో ఎన్నో ప్రశ్నలు రేగేవి. దేవుడున్నాడా? ఉంటే నిజదేవుడెవరు? ఆ దేవునితో సత్సంబంధాలనెలా నెలకొల్పాలి? ఏ రూపంలో ఉంటారు? మన పట్ల శ్రద్ధ కల్గి ఉంటారా? అన్ని మతాలు ఒక్కటే అన్న మాట సత్యమేనా? దివంగతులైన నా ప్రియమైన నాన్నగారి నుండి నా ఈ ప్రశ్నలకు జవాబులు ఆశించేదాన్ని. మా నాన్నగారు గొప్ప కమ్యూనిష్టు అయితే నాస్తికుడుకాదు, భక్తిగలవారుకాదు. అందువలన “అమ్మా రాధికా, నీవు చాలా చిన్న పిల్లవు నీకీ ప్రశ్నలెందుకు? సర్వప్రపంచాన్ని శాసించి పరిపాలించే సంరక్షించి అదుపాజ్ఞలలో ఉంచగల గొప్ప అసాధారణ శక్తిమంతుడు. అతనే దేవుడు!! అని అనేవారు.

మా నాన్నగారి జవాబు నాకు సంతృప్తి నివ్వలేదు. ఆ పిదప నేను క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసం చేసే రోజుల్లో అప్పుడప్పుడు గుడికి ఆరాధనకు వెళ్తున్నప్పుడు క్రీస్తు శిలువలో వ్రేలాడు దృశ్యం నాకు వింతగా, అపురూపంగా ఉండేది.



ఒక రోజు రోడ్డు మీద నడుస్తూ ఉండగా క్రొత్త నిబంధనలో తప్పిపోయిన కుమారుని కథ వివరణగల కరపత్రాన్ని చూచాను. ఆ వివరాలన్నీ చదవగా దేవుడంటే కృపగలవాడు, దయగలవాడు, క్షమించేవాడు అని కొంత అవగాహనమయింది.

దేవుని గూర్చి ఆలోచించసాగాను. ఈ లక్షణాలున్నవాడు దేవుడని ఎంచాను గాని ఈ దేవుడు ఒక్కడే సజీవుడైన ప్రేమాస్వరూపి అని గ్రహించలేదు.

నాకు అతి సన్నిహితంగా మెలిగే ఒక స్నేహితురాలు దాచుకున్న డబ్బు పోగొట్టుకుంది. అన్ని హిందూ దేవుళ్ళకు ప్రార్థన చేసాము, చాలా వెతికాము. ఒక గంట ప్రార్థించాము. అది మాకు దొరకలేదు. అంతలో ఒక క్రైస్తవ విశ్వాసము గల స్నేహితురాలు మా సమస్యకై ప్రార్థించింది. “దేవుడు సహాయకుడని, పసి బిడ్డలవంటి దృఢ విశ్వాసం కావాలి” అని అన్నది. మేమంతా ఆమెతో కలిసి ప్రార్థించాము పరమాద్భుతం, ఆ డబ్బు సంచి దారిలోనే దొరికింది. ఈ స్వల్ప సంఘటన నా జీవితాన్ని తారుమారు చేసింది. యేసును గూర్చి చాలా తెలిసుకోవాలని కోరుకున్నాను. కాని మా తల్లిదండ్రులకు భయపడ్డాను. ఎందుకంటే గతంలో క్రీస్తును గురించి బంధువులకు తెలియని సమాజము నాది.

మూడు సుదీర్ఘ సంవత్సరాలు ఆరాధన జరిగే ఆలయమునకు వెళ్ళలేకపోయినప్పటికి నా విశ్వాసం చాలా దృఢంగా నిలిచింది. స్కూల్లో చదువుకునే రోజుల్లో నా స్నేహితులు పాత నిబంధనలోని గాథలన్నీ వివరంగా చెప్పేవారు. నాకున్న కొద్ది విరామకాలములోనే వినేదాన్ని. పదవ తరగతిలో మొట్టమొదటిగా బైబిలు గ్రంథాన్ని పొందాను. దానిని చాలా రహస్యంగా చదువుకోవాలని నిర్ణయించుకున్నాను. గొప్ప వ్యక్తుల జీవిత

చరిత్రలు క్షుణ్ణంగా చదివేదాన్ని. మార్టిన్ లూథర్, సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్, జాన్ పేటన్ (నరమాంస భక్షకులైన ఆఫ్రికా అడవుల మధ్య సేవ) బిల్లీ గ్రెహం, మథర్ థెరిస్సా యింకా మరెందరో మహానుభావులు, నాయకుల జీవితాలు ఎంతో ప్రోత్సాహానిచ్చేవి.

మార్టిన్ లూథర్ గారి జీవిత చరిత్రలో ఒక పేరాగ్రాఫ్ నన్ను బలంగా ఆకట్టుకుంది. "నీతిమంతుడు విశ్వాసమూలంగా జీవించును" ఇలా ప్రత్యేకమైన మాట ఆధారంగా రిఫర్మేషన్ (మతోద్ధారణ) జరిగింది.

కేవలము ఒక్క వాక్యాధారంగా మతోద్ధారణ ఉద్యమము ఉనికి నా దృష్టిలో చాలా ప్రత్యేకత సంతరించుకుంది. నా విశ్వాసం మరొక పై మెట్టుకు చేరి బలపడింది. నా భావాలు అర్థం చేసికున్నట్లు నా తల్లిదండ్రులు అనిపించేవారు గాని, గుడికి ఆరాధనకు వెళ్ళడం చూచి వింతగా పెద్దముఖం చేసికొనేవారు. డిగ్రీ చదివేకాలంలో ఒంటరిగా ఉండే అవకాశం గనుక క్రమంగా ఆలయానికి వెళ్ళడం వల్ల అక్కడ సహవాసంలో ఆత్మీయంగా స్థిరపడ్డాను.

అమెరికాలో అడుగుపెట్టగలనని ఎన్నడూ తలంచలేదు. ఎన్నో దర్శనాల ఫలితంగా స్పష్టమైన నడిపింపుతో దేవుడు అమెరికాలో ప్రవేశించే అవకాశమిచ్చారు. అమెరికా వచ్చాక దేవునితో నా గమనం, పయనం చాలా అమోఘమైనది. నాకున్న సమర్థతలో ఎక్కడున్నా సరే, దేవునికి ప్రత్యేక ఉద్దేశం నా జీవితం పట్ల ఉందని నాకు చాలా స్పష్టంగా తెలుసు. అందుకు నేను యేసును వెంబడించి నా జీవితకాలమంతా సేవిస్తాను.

దైవ భక్తిగల సహవాసులతో జీవితం ఎంతో ఆనందంగా సాగిస్తూ, పుస్తకాల్లో చదివిన భక్తుల ప్రబోధాలలో ప్రాముఖ్యమైన అంశాలన్నీ నా స్వీయ డైరీలో భద్రపర్చుకుంటాను



## ప్రార్థన ప్రాముఖ్యత

నా కిష్టమైన అంశం ప్రార్థన. మత్తయి 6:5-18 ప్రార్థన గూర్చిన వివరణ ఉంది. ప్రసంగించుట తేలికే గాని ప్రార్థించుట చాలా కష్టము. ప్రార్థించాలి అని అనిపించదు. కొద్ది సమయమైనా ప్రార్థించాలి.

ఒక విలేఖరి, బిల్లీగ్రెహం గారిని ఒక ప్రశ్న అడిగారు "మీకు ఫలితాలనిచ్చే దైవసేవ యొక్క రహస్యమేమి? "మూడు విషయాలున్నాయి" అని జవాదు ఇచ్చారు. ముఖ్యాంశాలలో ఒకటి ప్రార్థన, రెండవది ప్రార్థన, మూడవ అంశం ప్రార్థన. మరొక విలేఖరి మదర్ థెరిస్సాను ప్రశ్నించారు ''అమ్మా, మీరు మిలియన్ల కొద్ది అసహాయులకు సహాయపడి ఘనవిజయాన్ని సాధించారు. మీ జీవిత రహస్యమేమమి?" అమె జవాబు "ప్రార్థనయే". బిల్లీగ్రెహెం గారి సతీమణి అన్నారు "అన్ని పరిచర్యలలో గొప్ప పరిచర్య ప్రార్థనయే".

యీ భావాలన్నీ నాలో గొప్ప ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ప్రార్థన ప్రాముఖ్యతను గూర్చి త్రీవంగా ఆలోచింప జేసాను. ప్రార్థన దేవుని మనస్సు, చిత్తాన్ని మార్చలేదుగాని మన పరిస్థితులను మార్చగలదు. ప్రార్థనలో గొప్ప శక్తి ఉంది. ఏ పరిస్థితికైనా, ఎంత జఠిలమైన సమస్యలు తలెత్తినా, వినయంతో మోకరిల్లి ప్రార్థిస్తే పరిష్కారము ఉంటుంది. ఎడతెగక ప్రార్థించుము అని బైబిలు ప్రభోదిస్తుంది. యేసు క్రమమైన ప్రార్థనా జీవితాన్ని కల్గియున్నారు. ఎలా ప్రార్థించాలో తెల్పారు. భూలోకంలో సంచరించిన కాలములో ప్రార్థన ప్రాముఖ్యత వివరించారు. సర్వాంతర్యామియైన దేవునితో సత్సంబంధాన్ని ఏర్పరచేది ప్రార్థనయే. ప్రార్థనద్వారా దేవునితో ముఖాముఖిగా మాట్లాడగలము. దేవునికి మనకు పరస్పర సంబంధాన్ని అనుబంధాన్ని ఏర్పచేది ప్రార్థనయే. విశ్వప్రధాత అల్పులమైన మన ప్రార్థనను అంగీకరించి ఆలకించుట ఎంతటి మహా

భాగ్యము! ఎంత ఎక్కువగా ప్రార్థించగల్గితే అంతగా దేవుని హృదయాన్ని దోచుకోగలము. అధిక ప్రార్థన, అధిక శక్తి. స్వల్ప ప్రార్థన స్వల్ప శక్తి. ప్రార్థన లేమి శక్తి హీనుణ్ని చేస్తుంది. ప్రతిరోజు ప్రార్థనతో దినాన్ని ఆరంభించాలి, ప్రార్థనతోనే ఆ రోజు ముగించాలి. అప్పుడే యేసు ఎంతటి సంతోషాన్ని ఆనందాన్ని యివ్వగలరో రుచిచూచి ఎరిగితిని అని చెప్పగలము.

ప్రతి క్షణం ఆ దేవుని ఉనికిని అనుభవించగలను. నా జీవితం ప్రభునికే స్వంతం. ప్రార్థన గూర్చి శ్రీ టి.డి.ప్రసన్న కుమార్ గారి భావాలు నాకు నచ్చినవి మీతో పంచుకుంటున్నాను.

యిర్మియా 31:9 "వారు నన్ను ప్రార్థించుచుండగా నేను వారిని నడిపించుదును" మన రక్షకుడు అందరినీ ఆదరించి, పోషించి, హెచ్చరించి నడిపిస్తారు. అన్ని విషయాల్లో మంచి ఆరంభం ప్రార్థనయే. అపొ॥కార్య॥ 9:11 "ఇదిగో అతడు ప్రార్థనచేయు సౌలు పౌలుగా మార్చిన సందర్భంలో అననీయ గ్రహించున్నాడు" పౌలు మహిమగల పరిచర్య రహస్యం ప్రార్థనయే. బలమైన ప్రార్థన పెనుగులాడే ప్రార్థన ఆత్మీయతలో ముందుకు కొనసాగేలా నడిపిస్తుంది. సిమియోను ప్రార్థనలో అన్యుజనులకు వెలుగు క్రీస్తే. పేతురు క్రొత్త దుప్పట సేవ పరవశుడై ఆరాధించే ప్రార్థనయే.

అపొ॥కార్య॥ 12:5 అత్యాసక్తితో చేసే ప్రార్థన ఫలితాలనిస్తుంది. సంఘం ప్రార్థించగా పరమునుండి దూత విని వచ్చి పేరుతును సిద్ధపరచి కావలి వానికి నిద్ర మత్తు కల్గించింది. సాధారణ ప్రార్థనకు జవాబు నిదానంగా వచ్చును గాని అత్యాసక్తిగల ప్రార్థన సింహాసనాన్ని కదిలించి కృప చూపిస్తుంది.



ప్రార్థన అంటే మాటల ప్రవాహన్ని దేవునికి పంపడం కాదు. అపొస్తులుల కార్యం అంతం కాలేదు 29వ అధ్యాయాన్ని సారము జీవించాలి. ప్రతి విశ్వాసి తన సొంత అధ్యాయాన్ని వ్రాస్తూ శతాబ్దముల తరబడి ఉన్న భక్తుల జీవిత చరిత్రలో తాను ఒక భాగముగా ఉండవలసియ్యుంది. మన విశ్వాసమే ఆయనకు అడ్డుగా ఉంది. ఎడతెగక ప్రార్థన, ఏక మనస్సుతో ప్రార్థన, అపజయములేనిది ప్రార్థన. ధైర్యమిచ్చునది ప్రార్థనయే.

ప్రస్తుతము రీసర్చ్ డాక్టరేట్ సంపాదించాలని అమెరికాలో ఉంటూ, మూడు సంవత్సరాలుగా నా విశ్వాసాన్ని సాక్షమిస్తున్నాను.

ప్రార్థించండి ప్రార్థించండి ప్రార్థించండి

# రుచి చూచి ఎరిగితిని

శ్రీమతి బాల గోలి, న్యూజెర్సి



నా పేరు బాల. సనాతన హిందూ కుటుంబంలో పుట్టి పెరిగాను. మాది గుంటూరు దగ్గర మంగళగిరి. యేసు ప్రభువే నా నిరీక్షణకు ఆధారం. నేనొక సామాన్య విశ్వాసిని. ఇంటి యజమానుని బల్ల క్రింద ఉండు చిన్న కుక్కపిల్ల వంటిదానను. బల్ల మీద నుండి జారిపడు ఆ రొట్టెముక్కలే నా కిష్టం. ఆ మాత్రం వాక్యం దొరికితే చాలు అనుకొనేదాన్ని. అలాంటి నన్ను ఎత్తుకొని, ముద్దాడి, గొర్రెపిల్లగా మార్చి, తన మందలో చేర్చి, తన కాపుదల భద్రతను నాకొసగిన యేసు ప్రభువుకు నా స్తుతులు. ఆ నిజ దేవుని ప్రేమను రుచి చూచిన నేను, ఆ మాధుర్యాన్ని మీతో పంచుకోవాలని ఆరాటపడుతూ నా సాక్ష్యాన్ని మీతో పంచుకొంటున్నాను.

నాకు బాగా ఊహ వచ్చినప్పటినుండి మా ఇంట్లో పూజలు, వ్రతాలు చాలా ఆర్భాటంగా జరిగేవి. మా అమ్మ, నాన్నలిద్దరూ విగ్రహారాధన చేసేవారు. మాది ఉమ్మడి కుటుంబం. మేము అయిదుగురు సంతానం. ఇద్దరు అన్నయ్యలు, అక్క, నేను, చెల్లి. మా నాన్నగారి బంధువు ఒకామె లూథరన్ స్కూలులో చదువుకుని, దేవుని తెలుసుకుంది. ఆమె ద్వార మా నాన్నమ్మ, అమ్మ, చిన్నమ్మలు దేవుని తెలుసుకున్నారు.

ఆ రోజుల్లో జనాన పంతులమ్మ (ఇలా ఎందుకు అంటారో నాకు తెలియదు) ఒకామె మాకు తెలిసినప్పటినుండి దేవుని వాక్యం అమ్మవాళ్ళతో కలిసి వినేదానిని. ఒకసారి నాన్న, అమ్మచేతిలో బైబిలుచూచి చాలా కోపంతో దానిని తీసి విసిరికొట్టాడు. అది ఇంట్లో ఉంటే నేను ఉండను



అని అనడంకూడా నాకు బాగా గుర్తు. అయితే నేను ఇంట్లో రహస్యంగా బైబిలు చదువుకోవడం, కష్టం వచ్చినపుడు తెలిసినవారి దగ్గరకు వెళ్ళిప్రార్థనచేయించుకోవడం. చాలా మామూలు జీవితం. కాని చిన్నప్పటినుండి ఆయన వాక్యాన్ని గట్టిగా పట్టుకునేదాన్ని. అడుగుడి మీకు దొరకును. అడిగినది పొందామని నమ్ముడి. అడిగినది పొందామని నమ్మకం కలగాలి అంటే ఆ రూపు నా హృదయంలో ఏర్పడేవరకు ప్రార్థించేదానిని. అంతేగాక అడిగింది ఆయన ఇస్తాడని నమ్మి స్తుతి చెల్లించేదానిని.

చిన్నప్పటినుండి పాటలతో దేవుని స్తుతించడమంటే నాకు చాలా యిష్టం. అయితే బోధకుల చేత దిద్దుబాటు లేనిది నా జీవితం మా అత్తగారిది మంగళగిరి. విగ్రహారాధికులు కూడాను! పెద్దకుటుంబం. నేను ప్రార్థన చేసుకుంటానిని తెలుసు. అందువలన ప్రతి విషయంలోను నా మీద ఒక కన్ను వేసి ఉంచేవారు. ఇరుగుపొరుగు వారితో ఎక్కువ సంబంధాలు పెట్టుకొనేదానిని కాదు. ఎందుకంటే వాళ్ళు ఏ పండుగలకో, పూజలకో పిలిస్తే నేను రాను అంటే అది ఒక పెద్ద చర్చగా మారితే...? ఎందుకొచ్చిన గొడవ అని అనుకొనేదానిని.

నా భర్త దేవుని ఎరుగకున్నను లోక రీతిగా చాలా మంచివారు. నా ప్రార్థన, దేవుని విషయాల్లో ఎప్పుడూ జోక్యం చేసికొనేవారు కాదు. నాకు ఇద్దరు పిల్లలు. బాబు పుట్టిన  తరువాత మా వారికి హైదరాబాదు ట్రాన్స్ఫర్ అయింది. పిల్లలు కొద్దిగా పెరిగిన తరువాత మా వారు ఊర్లోలేని సమయాల్లో పిల్లలతో కలిసి ప్రార్థనకు వెళ్ళేదానిని. ఒకసారి మా పాప (మూడేళ్ళు) ఎదురింటికి ఆడుకోడానికి వెళ్ళి, అక్కడ వాళ్ళ డాబా మీద నుండి క్రిందికి పడిపోయింది. హాస్పటల్‌కి తీసికెళ్ళగానే ఫిట్స్ వచ్చాయి. డాక్టర్లు స్కల్ ఫ్రేక్చర్ అయింది. వెంటనే ఆపరేషన్ చేయాలి అన్నారు.

దానికి తగిన ఏర్పాట్లన్నీ చేసేసారు. ఆ సమయంలో నేను, మావారు మాత్రమే ఉన్నాము. పాప ఒకటే ఏడుపు. ఆ ఏడుపును చూడలేకపోయాను.

నాకు తెలియకుండానే నా నోటి నిండా స్తుతి నిండి పోయింది. స్తుతి తప్ప మరేమీ రావడం లేదు. ఆ సమయంలో ఎలా ప్రార్థించాలో కూడా తెలియక కన్నీరు కారుస్తూ స్తోత్రం చెప్పుకుంటూ ఉన్నాను. పాపను స్కానింగ్ కోసం థియేటరకు తీసుకెళ్ళారు. ఆ క్షణంలో నా చిన్న ప్రార్థన "ప్రభువా! నీవిచ్చిన బిడ్డ. నాకు తిరిగి ఎలా ఇవ్వనై యున్నావో, నీ చిత్తం తండ్రీ. ఆపరేషన్ అవసరంలేకుండా చేయి ప్రభువా!" అంతే! ఆ తరువాత రిపోర్టుల్లో ఏమీ లేదని, ఆపరేషన్ అక్కరలేదని, 48 గంటలు అక్కడే అబ్జర్వేషన్‌లో ఉంచమని అన్నారు. తర్వాత పాపని తీసికొని క్షేమంగా యింటికి వచ్చాము. నా జీవితంలో ఇదొక గొప్ప అద్భుతం! అప్పుడు దేవుని పట్ల నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది.

మా అమ్మ మా చిన్నతనం నుండి మమ్మల్ని దైవభయంలో పెంచడానికి ఆశపడేది. తనకు చర్చికి వెళ్ళే అవకాశం లేకున్నా మమ్మల్ని వెళ్ళమని ప్రోత్సహించేది. మా అందరి వివాహాలు హిందూ పద్ధతిలోనే జరిగాయి. పెళ్ళిళ్ళు అయ్యాక అన్నయ్యలు లోకంవైపుకు తిరిగారు. మేము మాత్రం దేవునిలో ఎదగలేక, అటు లోకంలో కలిసిపోలేక, అవిశ్వాసులైన భర్తలతో మాకు కలిగిన కొద్ది విశ్వాసాన్ని గట్టిగా పట్టుకుని జీవితం పోరాటమును సాగించాము, సాగిస్తున్నాము. అప్పటినుండి నా జీవితంలో మార్పు వచ్చింది.

ఒక సోదరి ద్వారా మా ఇంటిదగ్గరలోనే ఉన్న ప్రార్థన మందిరానికి క్రమంగా వెళ్ళడం మొదలుపెట్టాను. అక్కడి స్త్రీలు ప్రతి శుక్రవారం విజ్ఞాపన ప్రార్థనలు చేయడానికి కూడుకొనేవారు. ఆ సహవాసం నాకు ఆధ్యాత్మిక



సత్యాలు ఎంతో నేర్పింది. అప్పటి వరకు నోరు తెరిచి నలుగురి ముందు ప్రార్థన చేయలేని నాకు, ప్రార్థించే శక్తి వచ్చింది. విజ్ఞాపన ప్రార్థన చాలా శక్తి గలది. అది బైటికి కనబడని సేవ. మన యింటివారికోసం, బంధువులకోసం మనం ఏడుస్తాం. కాని పరిచయస్థులకోసం, తెలియని వారి కోసం కన్నీరు కార్చడం అనేది ఒక్క పరిశుద్ధాత్మునికే సాధ్యం! దేవునికి వందనాలు. విజ్ఞాపన ప్రార్థన ద్వారా అనుకోని రీతిగా నా భర్తకు స్వస్థత కలిగింది. నేను మరొకరి సమస్య గురించి ప్రార్థనలోపోరాడుతుండగా, నా యింటి పనిని ఆయనే చక్కదిద్దారు.

మొదటిసారిగా ఆయన స్వరం వినగలిగాను. వైజాగ్‌లో మా వారి స్నేహితుని కుమార్తె బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతుందని తెలిసి చూడడానికి వెళ్ళాం. వారికి ఇద్దరు పాపలు. ఈ పాప పెద్దది. 13 ఏళ్ళ వయస్సు. తలిదండ్రులు ఎంతో వేదనలో ఉన్నారు. ఆ రోజు మొట్టమొదటి సారిగా మా వారి ఎదుట, ఆ స్నేహితుని ఎదుట ధైర్యంతో నోరుతెరిచి, నిజ దేవుని గురించి చెప్పి వారిగురించి ప్రార్థించాను. తిరిగి హైదరాబాదు వచ్చిన తరువాత కూడా వారి గురించి ఉపవాసముండి ప్రార్థించాను. ఇలా ప్రార్థించాను "ప్రభువా, ఆ యింటిలో బిడ్డల సంఖ్య తగ్గించకు. ఆ పాపను బ్రతికించు. అప్పుడు నా భర్త, ఆ కుటుంబం కూడా నీవు నిజమైన దేవునివని నమ్ముతారు". నిలుచున్నా, కూర్చున్నా ఇదే ప్రార్థన. ఒకరోజు మెల్లగా దేవుని స్వరం వినబడింది. "బ్రతికించకపోతే నేను దేవున్నికానా?" ఒక్కసారిగా త్రుళ్ళిపడ్డాను. భయమేసింది. "లేదు ప్రభువా, ఎప్పటికి నీవు దేవ దేవుడవే. మరణం, జీవం అన్నీ నీ చిత్తమే!" అని సమాధానం ఇచ్చాను. అయితే వైజాగ్‌లో ఏదో అయింది అని అర్థం అయింది. తరువాత తెలిసింది ఆ పాప చనిపోయిందని. ఆ తరువాత ఆమె మరల గర్భవతి కావడం, మరో పాప పుట్టడంతో ఆమె నెమ్మదిగా ఆ దుఃఖం నుండి తేరుకుంది.

నేను ఆ కుటుంబం గురించి విజ్ఞాపన ప్రార్థనలు చేస్తుండగా ఒక రోజు నా స్నేహితురాలి యింటికి మా వారితో కలిసి వెళ్ళాను. అప్పుడే ప్రార్థన ముగించుకొని బైటికి వస్తున్న ఒక దైవ సేవకురాలు మాకు ఎదురయింది. ఆమెకు మా వారిని పరిచయం చేయగా చిన్న ప్రార్థన చేసి వెళ్ళింది. ఆ ప్రార్థనలో వెన్ను నొప్పితో బాధపడుతున్న నా భర్త స్వస్థత గురించి చేసింది. కొన్ని నెలలుగా వెన్ను క్రింద భాగంలో నొప్పితో ఆయన బాధపడుతున్న మాట వాస్తవమే గాని, ఇది బయటి వారికెవ్వరికీ తెలియని సంగతి. అద్భుత రీతిగా ఆ నొప్పి మరలా ఎప్పుడూ రాలేదు.

దేవునికి సమీపంగా వెళుతున్న కొద్ది నాలో ఆరాటం ఎక్కువవుతుంది. అయితే ఎంత ప్రార్థించినా తృప్తి ఉండేదికాదు. అయితే ఎలా?...ఎలా? ఆయనను సమీపించాలి. అప్పటికే దేవుని బిడ్డల ద్వారా నన్ను తన సాక్షిగా నిలబడమని ప్రవచనపూర్వక హెచ్చరిక వచ్చేది. తన సాక్షిగా నేను నిలబడగలగడం నా వల్లకానిపని. మారని భర్త, అత్తింటి వైపు, పుట్టింటి వైపు నుండి తిరస్కారం ఎదురౌతుందేమోననే భయం. రెండు పడవల మీద ప్రయాణం. ఈ సంఘర్షణతో ఒక రోజు దేవుని ముందు మోకరిల్లి, నా హృదయం విప్పి చెప్పుకోవడం మొదలుబెట్టెను. అంతలో ఒక ఆలోచన వచ్చింది. ఎదురుగా ఉన్న వ్యక్తిని ఒక ప్రశ్న వేస్తే జవాబు చెపుతాడు. దూరంలోనున్న వారికి ఉత్తరం వ్రాస్తాము. నాకెందుకో ఆ దేవదేవునికి ఉత్తరం వ్రాయాలనిపించింది. ఇక ఆలస్యం చేయకుండా ఉత్తరం వ్రాయడం మొదలుబెట్టాను. ఇది నా మొట్టమొదటి ఉత్తరం. ఆ రోజు అక్టోబరు 29, 1998. నా హృదయాన్ని తెరచి చూచుకొంటూ, సరి చేయమని, విడుదలనీయమని మనవులు వ్రాశాను. సరిగ్గా ఒక సంవత్సరంలోగా బాప్తీస్మం తీసికోడానికి ఆయన కృపనిచ్చాడు.



ఎలాగంటే, "గుడ్ ఫ్రయిడే" రోజున. మందిరములో, మార్కు 16:16 "నమ్మి బాప్తీస్మం పొందినవాడు రక్షింపబును. నమ్మని వానికి శిక్ష విధింపడును." దేవుడు నాతో మాట్లాడాడు. ఈ మాట నా హృదయంలో గ్రుచ్చుకొంది. ఇంతవరకు జీవించిన భక్తిజీవితం, విశ్వాసం వ్యర్థమనిపించింద. ఎన్నాళ్ళనుండి నమ్ముకున్నాను అని లేక్కలేదు గాని నమ్మినదానికి ఋజువు బాప్తీస్మం అని ఉంది. ఆ క్షణంలోనే ఆయన ఎదుట మోకరిల్లి అవిధేయతని ఒప్పుకున్నాను. నా పాపాల నిమిత్తం పశ్చాత్తాపపడ్డాను. వాటిని ప్రభువు తన రక్తంలో కడిగారన్న నిశ్చయత వచ్చింది.

ఈ సంవత్సరం ముగియకమునుపు నేను బాప్తీస్మం తీసుకొనేమార్గం నీవు చూపాలి, క్రొత్త సంవత్సరంలో నీ బిడ్డగా ప్రవేశించాలి ప్రభువా అని ప్రార్థించాను. ఆ తరువాత నా మీద నుండి కొండంత బరువు దింపేసినట్లయింది. నాలో ఏ భయమూ లేదు. ప్రభువే చూచుకొంటారనే దృఢ నిశ్చయత వచ్చింది.

నా సమస్య ఒక్కటే! అది బొట్టు గురించి. అది తీయకుండా బాప్తీస్మం తీసికొంటే తనకి అభ్యంతరం లేదన్నారు మావారు. అదెలా సాధ్యమో నాకర్థం కాలేదు. ఈలోగా మా అమ్మ బాప్తీస్మం తీసికోవాలని సిద్ధపడి నా దగ్గరికి వచ్చింది. నాలోని సంఘర్షణ ఎక్కువైంది. ఆ సమయంలో మరోసారి ప్రభువు స్వరాన్ని స్పష్టంగా విన్నాను. "ముందుకు అడుగువేయి. నేను నీతో ఉన్నాను. భయపడకు, అదే విశ్వాసమని". చివరికి మా అమ్మ బాప్తీస్మం తీసికొనే రోజు రానే వచ్చింది. నేను కూడా ప్రభువు మాట ప్రకారం తీసికోడానికే సిద్ధపడ్డాను. అయితే మా వారికి చెప్పాలా, వద్దా? అని మీమాంస. చివరికి చెప్పే ధైర్యం లేక, చిన్న కాగితం మీద "దేవుని మాట ప్రకారం బాప్తీస్మం తీసికొంటున్నాను, భార్యగా మీకు లోబడే ఉంటాను" అని వ్రాసి, ఆయన చేతిలో పెట్టి గబగబవెళ్ళిపోయాను. అదే

రోజు అమ్మ, నేను, చెల్లి బాప్తీస్మం తీసికొన్నాము. ఎంత సంతోషం వేసిందో చెప్పలేము. ముగ్గురము ఒకేసారి బాప్తీస్మం తీసికోవడము అంటే వింతగాను, ఆయన ఏర్పాటు ఆశ్చర్యంగాను ఉంది.

ఉద్యోగ పరంగాను, ఆర్థికపరంగాను ఒత్తిడులు వచ్చినప్పుడు మార్చి 2001 సం॥లో రెండో ఉత్తరం వ్రాసి ప్రభువు దగ్గరనుండి జవాబును పొందాను.

ఆయన ప్రణాళిక, పద్ధతే వేరు. దేవునికి స్తోత్రం. హల్లెలూయా! జీవితంలో అతి పెద్ద నిర్ణయం తీసికోవడంతో పరలోకానికి వెళ్ళిపోయినట్లేననిపించింది. నా భర్తని సంతోష పెట్టడానికి నా బొట్టు మాత్రం తీయలేకపోయాను. క్రైస్తవ జీవితం ఒక పోరాటమని, నిరంతరం సవాలును ఎదుర్కోవడమని అర్థమయింది. అప్పటి నుండి సంఘస్థులతో కలిసి ప్రభువునారాధించుకోడానికి, ఆదివారమంతా ఆలయంలో గడపడానికి నాకు అనుమతి దొరికింది. అయితే శోధనలు బయటి నుండి రావని, నాకు నేనే అడ్డమని, తెలిసింది. ఈ సమయంలోనే సంఘంలోని కొంతమంది స్త్రీలతో బుధవారం విజ్ఞాపన ప్రార్థనలు చేసేదానిని.

"వెలుపట బహుయుద్ధములు, లోపటను భయము" అనే ఆత్మ సంఘర్షణలో ఉన్నాను. బొట్టు తీస్తే లోకస్తుల మధ్య, ఉంచితే సంఘస్తుల మధ్య చిన్నతనంగా ఉండేది. ఎంతో దయతో దేవుని బిడ్డలు అప్పుడు నన్ను భరించారు. అంతకన్నా ఎక్కువ దయతో లోకస్తులు (ఇంకా అన్యులుగ నన్ను నా తోబట్టువులు, అత్తింటివారి) ఇప్పుడు నన్ను భరిస్తున్నారు.

దేవుని పరిశుద్ధాత్మను పొందుకోవాలంటే ఉపవాస ప్రార్థన ఎంతో అవసరమని గ్రహించాను. కాని శరీర దౌర్బల్యం వలన చేయలేని అశక్తత. అది కూడా ప్రార్థనలోనే పెట్టాను. శక్తినీయమని 40 రోజుల ఉపవాస



ప్రార్థన మొదలుపెట్టక ముందు ఆ విషయాన్ని మరోసారి జనవరి 2002లో దేవునికి ఉత్తరం వ్రాసుకున్నారు. అలా వ్రాసుకోవడం వలన నాకు చాలా మేలు కలిగేది. నాకు తెలియకుండానే నా గుండె లోతుల్లో సంగతులు బయటికి వచ్చేవి. వ్రాసినది పదేపదే చదువుకోవడం వలన మరలమరల దేవుని విన్నపించుకున్నట్లయింది. మరుసటి రోజునుండే ఉపవాస ప్రార్థన మొదలైంది. ఎన్ని రోజులుండగలనో తెలియదు. బయటి వారెవ్వరికీ నా ఉపవాస ప్రార్థన సంగతి తెలియనీయలేదు. వారం తరువాత మారుమనసు లేని మా వారికి తెలిసినా ఆటంకం కలిగించకుండా నాకెంతో సహకరించారు.

చాలా సార్లు ఉత్తరాల ద్వారా ప్రార్థనలో నేను అడిగినదానికి జవాబు వెంటనేవచ్చేది. ఈ సమయంలోనే ఒక సోదరిని ప్రార్థనలో నాకు తోడుగా ప్రభువిచ్చారు. ప్రార్థనలో ఏకత్వమంటే ఏమిటో నాకు ఈమె ద్వారానే తెలిసింది. నా యిల్లు ప్రార్థనా గృహముగా మారిపోయింది. కొందరు అన్యులు సహితం వారి ప్రార్థనా అవసరములగురించి దేవుని చేత నా దగ్గరికి తీసుకురాబడినారు. నా శరీరంలో నీరసంగాను, పనులు చేసుకోలేని అశక్తత గాని ప్రభువు నాకు రానీయలేదు. పరిశుద్ధాత్మ గురించి, నా భర్త రక్షణ గురించి ప్రధానాంశాలుగా పెట్టుకున్నాను. బాగా పలుచగా ఉండే ద్రవపదార్థాలు మాత్రమే తీసికొనేదానిని.

నా సమయమంతా ప్రభుపాద సన్నిధిలో గడిపేదానిని. ఆయన సన్నిధిని, అందులోని ఆనందాన్ని...మీకెలా వివరించును? ప్రార్థనా శిఖరం అనుభవంలోనికి వచ్చింది. 24-8-2002 నాటికి నలువది రోజులు ముగిసాయి. వరములను యిస్తారు, ఫలములను మనము (నేను) ఫలించాలి. అందుకే గలతీ 5:22 ప్రకారం ఆత్మఫలములను ఫలించాలని,

ఒక్కొక్క రోజు ఒక్కో ఫలమును దయచేయమని ప్రార్థించేదానిని. ఈ ప్రార్థనలలోనే నా భర్తకి ఉద్యోగంలో ఉన్నత నీయమని చేసిన నా ప్రార్థనకి జవాబుగా వారికి ఈ దేశంలో ఉద్యోగం ఇచ్చి, ఆ సంవత్సరంలోనే (2002) డిశంబరులో వారిక్కడికి రావడానికి ప్రభువు మార్గం సరాళం చేసారు. అంతేకాక ఆయన కూడా ప్రభువు ప్రేమను రుచిచూచిన అనుభవంలోనికి రావడం నా భాగ్యం. ఇలా అద్భుతరీతిగా పరిస్థితులను సానుకూలపరిచి, ఒక దివ్యమైన అనుభూతిని నాకు దయచేసి, ఆరాటపడే నా హృదయానికి నెమ్మదినిచ్చిన యేసు ప్రభువుకు వేవ్వేల కృతజ్ఞతా స్తుతులు.

యెహోషువ 24:15 ప్రకారము నేనును, నా యింటివారును యెహోవాను సేవించెదము అని చెప్పగలిగే స్థితిలో దేవుడు నన్నుంచినందుకు దేవునికి వందనములు. ఆయన ఇన్నివేల కోట్ల మనుష్యుల మధ్య నన్ను ప్రేమిస్తున్నాడు అని ఆయన ప్రేమను రుచిచూచి ఎరిగితిని.



## వాక్యమైయున్న యేసు నా రక్షకుడు

**శ్రీమతి సుగుణమ్మ (మంగమ్మ), మంగళగిరి**



బాల్యములోనే తండ్రిని పోగొట్టుకొని మేన మామగార్ని ఆశ్రయించాను. హిందూ సాంప్రదాయ కుటుంబములో జన్మించాను. కాని ప్రభువు మహాదయవల్ల నా తల్లి, మేనమేమగార్లు ప్రభువును నమ్మారు. థాంమ్సన్, మిస్సమ్మగారి బోధలవల్ల మా అమ్మగారు శ్రీమతి మహాలక్ష్మి బాప్తీస్మము తర్వాత జమాయమ్మ పేరుతో తన స్వీయ రక్షకునిగా ప్రభువును స్వీకరించారు. నా అసలు పేరు మంగమ్మ. నా మూడవ తరగతిలో 9 సంవత్సరాల వయస్సులో అమ్మతోపాటు బాప్తీస్మము తీసికొని సుగుణమ్మగా మారాను. మా బంధువులంతా అన్య దేవతలను ఆరాధించేవారు. ఇప్పటికీ కొందరు అదే విశ్వాసంలో ఉన్నారు.

నేనైతే దేవుని నమ్మకంలో పెరిగాను. రక్షణానుభవంలో ఉన్నాను. కీర్తనలు 52:8, నేనైతే దేవుని మందిరములో పచ్చని ఒలీవ చెట్టువలె ఉన్నాను. నిత్యము దేవుని కృపయందు నమ్మికయుంచుచున్నాను. నేనైతే ప్రభువును వెంబడించుటలో ప్రత్యేక క్రమాన్ని క్రీస్తు వలె వాడుక చొప్పున వాక్య పతనము, ప్రార్థన బోధించుట యందు ఎడతెగక ఉండునట్లు ప్రభువు నన్ను బాగుగా ఆశీర్వదించారు.

నా 15 సం॥లత వయస్సులో మల్లయ్య గారితో హిందూ పద్ధతిలో వివాహం చేసుకున్నాను. బంధువుల ఒత్తిడి వల్ల తప్పించుకోలేక పోయాను. నా పెండ్లి కార్యక్రమమునకు అన్యులైన బంధువులు అవసరమని తప్పలేదు గాని ఆ తర్వాత పూజలకు నన్ను ఒత్తిడిచేయలేదు. ప్రార్థనతో విశ్వాసంతో వివాహ జీవితం సాఫీగా సాగింది. నాకు దేవుడు ముగ్గురు మగబిడ్డలను స్వాస్థ్యముగా బహుక రించారు.

ఒకసారి మాత్రమే నా ఆచారంలో పొరపాటు చేసాను. పెద్దబాబు పుట్టినప్పుడు శాంతి చేయించాము. మనస్సు నొచ్చుకుంది దేవున్ని క్షమాపణ దావీదు (కీర్తన 51) వలె గోజాడి పొందుకున్నాను. ఆ తర్వాత నవంబరు నెలలో కార్తీక మాసంలో నోములు వంటి ఆచారాలన్నీ తప్పించుకున్నాను. ముగ్గురు బిడ్డలను విశ్వాసంలో పెంచాను. అద్భుత రీతిగా నా భర్త మల్లయ్య గారు కూడా బాప్తీస్మ అనుభవం పొందారు.

నా శరీరం క్రమేపీ క్షీణింపనారంభించింది. నరాల బలహీనత, అనేక సమస్యలు చుట్టుముట్టాయి. అన్నిటిలో దేవుని ప్రార్థించి అన్ని సమస్యలలో దేవుడే నాకు అండగా, కోటగా, కాపరిగా ఉండి నడిపించారు. పెద్దబాబు పుట్టినప్పుడు (నా వయస్సు 18 సంవత్సరాలు). నాకు నరాల బలహీనత ఆవరించి, ప్రమాద స్థితిని ఎదుర్కొన్నాను. నాలుగు నెలలు ఆస్పత్రి పాలయ్యాను. రోజుకు 8 ఇంజక్షన్లు చేసేవారు. అప్పట్లో ఆధునిక వైద్యం, మందుల లోపం వల్ల ఒక ఇంజక్షన్ రియాక్షన్ వల్ల శరీరమంతా నీలిరంగుగా మారి డాక్టర్లు బ్రతుకుట అసాధ్యమని యింటికి కబురు చేసారు.

నా బలహీతనలో దేవుని శక్తి పరిపూర్ణమవుతుందనీ, క్రీస్తు శిలువలో కార్చిన అమూల్య రక్తము ద్వారా తన బిడ్డగా చేసి విశ్వాసమందు నన్ను బలపర్చుతుంది గనుక తాను పొందిన గాయముల చేత నాకు స్వస్థత ఉందని దృఢ నమ్మకముతో "ప్రభువా, నీవే నా రక్షకుడవు. నన్ను స్వస్థపరచు దేవుడవు నీవే, నీ కొరకు జీవించి, నీకు సాక్షిగా నిలుస్తాను, కనికరించు దేవా" అని కన్నీటితో మొఱ్ఱపెట్టాను. అపత్కాలములో నేను నమ్ముకొనిన నా దేవుడు అదృశ్య రూపంలో నన్ను బ్రతికించారు.

ఎవరు పెట్టారో తెలియదు గాని, నా సమీపంలో తెల్లని కప్పులో ఎరుపు రంగు జ్యూస్, అది ఏపిల్ జ్యూస్ వలె ఉంది. అది నాకివ్వ బడింది. ఆ రుచి చూచి ఎరిగితిని. అది ఎంతో మాధుర్యంగా తీయగా ఉంది. ఆ



రుచి ఎన్నటికి మరువలేను. యిది ఎవరిచ్చారు అని తలస్తున్నప్పుడు. "యిది మనుష్యులు యిచ్చింది కాదు, యిది యేసు రక్తం" అనే మెల్లని స్వరము వినబడింది. దేవున్ని ఎంతగానో స్తుతించి, ఘనపరచాను. మరుసటి రోజు నుండి అద్భుత స్వస్థత కల్గింది. నా ప్రమాదపరిస్థితి నాకు తెలియలేదు. మా మామయ్య, అమ్మ వచ్చి "నీకు మరణం తప్పింది" అని అన్నారు. నీకు చావు లేదు అని అన్నారు.

నా బిడ్డలందరినీ భక్తిలోనే పెంచాను. అమెరికాలో Dr.రావ్ అతని భార్య అరుణ యిద్దరూ విశ్వాసమున బిడ్డలను రక్షణలోనే పెంచు కుంటున్నారు. 1980లో నేను వారి వద్దకు U.S.A. వెళ్ళాను. చిగురుపాటి దేవిడ్‌గారు వారి కుటుంబీకులతో పరిచయాలు ప్రార్థన సహవాసం వారితో సన్నిహిత సాంగత్యం నన్ను ఆత్మీయంగా స్థిరపర్చాయి. ఈ మధ్య బాలగోలి (తమ్ముడి కుమార్తె) U.S.A. వెళ్ళింది. తన బిడ్డలిద్దరినీ చిన్న వయస్సులోనే బాప్తీస్మ అనుభవానికి నడిపించుకొన్నది. బాలగోలి తోబుట్టువులు విశ్వాసులే. చాలా మంది బంధుజనం యింకా అవిశ్వాసులుగానే ఉన్నారు. వారందరి కొరకు నిరంతరం విజ్ఞాపన చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. గతంలో 1981లో మరొక స్వస్థతాద్భుతం ద్వారా ప్రభువు స్థిరంగా మహిమపర్చు సాక్షిగా నిలబెట్టారు. ప్రభువుకు మహిమ. స్తుతిస్తోత్రం, హల్లెలూయ!

ఒకరోజు రెస్ట్‌రూంలో అకస్మాత్తుగా పడిపోయాను. తలనొప్పితో బాధపడగా ఆస్పత్రిలో స్కేనింగు తీయగా బ్రెయిన్ ట్యూమర్, తప్పక ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పారు. నేను బ్రతుకుతానన్న ఆశ అడుగంటింది. అయితే చాలా అధైర్యముతో ఉన్నాను. కన్నీటితో ప్రార్థించసాగాను.

చిన్నప్పటినుండి వాక్యాలు నేను నేర్చుకున్నాను.

కీర్తనలు 147:3, గుండెచెదరిన వారిని ఆయన బాగుచేయువాడు వారి గాయములు కట్టువాడు.

కీర్తనలు 145:11, నిజముగా మొఱ్ఱపెట్టువారికందరికి యెహోవా సమీపముగానున్నాడు.

కీర్తనలు 143:11, యెహోవా నీ నామమును బట్టి నన్ను బ్రతికింపుము.

కీర్తనలు 119:175, నీవు నన్ను బ్రతికింపుము నేను నిన్ను స్తుతించెదను.

కీర్తనలు 88:10, 11 మృతులకు నీ అద్భుతములు చూపెదవా? ప్రేతలు లేచి నిన్ను స్తుతించెదరా? సమాధిలో నీ కృపను స్తుతించెదరా? సమాధిలో నీ కృపను ఎవరైనా వివరింతురా? నాశన కూపములో నీ విశ్వాస్యతను ఎవరైనా చెప్పుకొందురా? అంధకారములో నీ అద్భుతములు తెలియనగునా? పాతాళములో నీ నీతి తెలియునా? యెహోవా నేను నీతోనే మనవి చేయు చున్నాను. నేను మరణిస్తే నీకు లాభమేమి ప్రభువా? నీవు నన్ను సజీవంగా ఉంచితే క్రీస్తే రక్షకుడని సాక్షమిస్తాను నాలో పరిపూర్ణత నీవు చూడగల్గితే నన్ను నీ సన్నిధిని చేర్చుకో, లేదా నన్ను సజీవంగా ఉంచితే, మంగళగిరిలోనే నీ సాక్షినవుతాను అని ప్రార్థించుకున్నాను.

నా బాబు Dr. రావ్ గార్కి నా అనారోగ్యం గురించి తెలుపలేదు. గానీ నా ప్రార్థనా అవసరతను గూర్చి డాక్టర్ చిగురుపాటి డేవిడ్ గార్కి ఆమె తల్లిగార్కి తెలియపర్చాను. వారంతా సహవాసంలో ప్రార్థనలు జరిపారు. ఇక్కడ నాకు ఆపరేషన్ సిద్ధపరచి కొందరితోపాటు తలకత్తిరించి సంసిద్ధంగా ఉంచారు. అందరి ఆపరేషన్లు పూర్తిచేసారు. కాని అద్భుతంగా నాకు కొంత వ్యవధి యిచ్చారు. ఎక్స్‌రేలు, స్కేనింగ్‌లు తీశారు. నేను



వారి అనుమతికై కనిపెట్టే రోజుల్లో ఒక కల వచ్చింది. కలలో ఎవరో అజ్ఞాత వ్యక్తి ఆపరేషన్ చేసినట్లుగా చూచాను, హల్లెలూయా! ఆశ్చర్యకరుడైన పరమ వైద్యుడు క్రీస్తు నన్ను స్వస్థపరిచాడని విశ్వసించాను. అదే నమ్మకంతో డాక్టరు గారి వద్ద పరీక్షకు వెళ్ళినప్పుడు "నీకు ఆపరేషన్ అవసరత లేదమ్మ" అని అన్నారు. చెప్పనశక్యము గాని సంతోషంతో దేవుని స్తుతించుకున్నాను.

చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయి దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తాలని నా ఆశ.

మా కొడుకు సహాయంతో పేదవారికి విద్యా సేవ ఒక సంఘ నిర్మాణం జరిగింది. సహవాసం ఆరంభించాను.

నా సేవ ఫలిభరితం కావాలని ప్రార్థించండి, ఆమేన్.

దేవుడు మిమ్మలను దీవించునుగాక, ఆమేన్.

# స్తుతికి పాత్రుడైన క్రీస్తు నా రక్షకుడు

**హరితారెడ్డి, అమెరికా**

ఎందుకోనన్నింతగా నీవు ప్రేమించితివో దేవా అని పాడుకోగల ధన్యత హరిత అనే నాకు క్రీస్తు యేసు యిచ్చారు. ఆయన నన్ను ఎన్నుకున్నారు. సర్వాంతర్యామి ప్రభువైన యేసుక్రీస్తు నన్ను రక్షించి, విమోచించి, మారుమనస్సు అనుభవాన్నిచ్చారు. నా రక్షణను బట్టి అదొక గొప్ప భాగ్యముగా భావిస్తాను. దేవుడు సర్వోన్నతుడు మాత్రమేకాక సర్వలోకాన్ని ప్రేమించే తండ్రి.

తన జీవితాన్ని మనకోసం అర్పించేంతగా ప్రేమించారు. నా హృదయాంతరంగంలో నుండి కృతజ్ఞతా భావం పొంగిపొర్లుతుంది. ప్రతి పరిస్థితికి చాలిన దేవునిగా ఆ దేవ దేవుని ప్రియమైన పుత్రికగా గౌరవింపబడే ధన్యత ఆయన నాకిచ్చారు. నేను ఆ నిజదేవుని ఆరాధిస్తున్నాను, ప్రార్థిస్తున్నాను. ఆయన తప్పక రెండరాకడలో తిరిగి వచ్చు వరకు నమ్మకమైన ప్రియ బిడ్డగా నిలబెట్టగలరనే ధృడ విశ్వాసం నాకున్నది.

నేను హిందూ సాంప్రదాయంలోనే పెరిగాను. దేవుడు రక్షింపదలిస్తే ఎవరిని పంపి రక్షణకార్యానికి అనుమతించగలరో నిజంగా ఆశ్చర్యంగా ఉంటుంది. మా ఊరు కడప. ఆ ప్రాంతంలో పోస్టుమాస్టరు గారు గొప్ప విశ్వాసి, క్రీస్తు అనుచరుడు, క్రీస్తు ప్రేమ వారిని తొందర చేయగా ప్రతిచోట క్రీస్తుకు సాక్షిగా, తను పనిచేసే చోట నమ్మకమైన సాక్ష్య జీవిత ప్రభావం వల్ల మా అమ్మమ్మగారు ప్రభువును స్వీయ రక్షకునిగా అంగీకరించింది.



క్రైస్తవ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మా అమ్మ గారి విద్యాభ్యాసం జరిగింది. బాల్యంలోనే క్రీస్తును గూర్చి తెలిసికొన్నారు. ఆమె వివాహం తర్వాత మాత్రమే క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించింది. అదే పోస్టుమాస్టరు గారు అమ్మ రక్షణకు సహకరించారు. ఒకరోజు మా అమ్మగారి యింటిలోని హిందూ దేవతల విగ్రహాలన్నీ యింటినుండి తొలగించారు. మేము పూజించే విగ్రహాలు పండుగల సమయంలో ప్రత్యేక స్థానాన్నలంకరించేవి. అవి లేకపోయేసరికి నాలో చాలా వెల్తి ఏర్పడేది. మన పరలోకపు తండ్రి, కృపగలవాడు నమ్మకమైన వాడు తన స్వంత కుమార్తెగా నన్ను అంగీకరించారు.

బాల్యం నుండే ప్రార్థించేదాన్ని దేవుడెవరో సరిగ్గా తెలియకపోయినా, పాపమనగా ఏమిటో తెలియక పోయినా, పాపక్షమాపణకై ప్రార్థన చేసేదాన్ని. ఒకరోజు అలవాటుగా ప్రార్థిస్తూ ఉండగా నీ పాపములు క్షమింపబడినవి" అనే స్వరం వినబడింది. నా గుండెల్లో భారమంతా పోయింది. అప్పటినుండి అమ్మతో, ఆంటీతో కలిసి ప్రార్థనలో ఏకీభవించేదాన్ని. మా అమ్మ చెప్పిన విషయమేమనగా దేవుడు వెలుగు రూపంలో కనిపిస్తారని, కలలద్వారా కూడా మాట్లాడగలడని తెల్పారు. ఒక రోజు మేము ప్రార్థిస్తూ ఉండగా, ఒక బలమైన ప్రేరేపణ కల్గింది. అదేమనగా మూసుకున్న కండ్లు తెరిచి చూడాలని, కళ్ళు తెరువగానే వెలుగుచున్న కాంతి రేఖ నా ముందునట్లుగా చూచాను. భయపడి తిరిగి కళ్ళు మూసుకున్నాను. ప్రార్థన పూర్తికాగానే పూర్తిగా కళ్ళు తెరిచాను. ఆ కాంతి ఇక కన్పించలేదు.

ఒక రోజు అమ్మమ్మగారి యింటిలో ఉన్నాము. మధ్యరాత్రి సమయంలో నాకొక కలవచ్చింది. ఆ కలలో క్రీస్తు గార్ధబాన్ని (గాడిద) నెక్కి వీధులలో ఊరేగు దృశ్యాన్ని చూచాను. జయోత్సాహముతో కేకల శబ్దాన్ని మా అమ్మమ్మ

గారింటి ముందుగా ఉండుట చూచాను. కళ్ళు తెరిచిచూడగా, యింకా చీకటిగా ఉన్నట్లు గమనించి అది కలేనా అనుకున్నాను. ఈ సంఘటనలన్నీ చూస్తున్నాను గాని, క్రీస్తును సంపూర్ణంగా తెలిసికోలేదు. క్రీస్తు నా కొరకు ఏమి చేసారో గ్రహించలేదు. 1994 సంవత్సరంలో ఒక గొప్ప ఉజ్జీవ సభలకు హాజరయ్యాను. ఆ విలువైన వాక్య పరిచర్య జరుగు సమయములో, పరిశుద్ధాత్మ నన్ను ఒప్పింపజేసి రక్షణానుభవం పొందు కృపనిచ్చిరి. 1995లో క్రీస్తును స్వీయ రక్షకునిగా అంగీకరించాను.

క్రీస్తు అనగా ఎవరు? ఆయన సర్వశక్తిమంతుడని, ఆత్మల రక్షకుడని, ఆదరణకర్తయని యింకా ఎన్నో అనుభవాల నిలయమని సరిగా అవగాహన చేసికొనుటకు ప్రారంభించాను. బైబిలు గ్రంథం పఠనము వల్ల, ఎందరో భక్తుల ఆరాధనా సమయంలో ప్రసంగాల ప్రభావం వల్ల క్రీస్తును గూర్చి క్షుణ్ణంగా తెలిసికోవాలనే ఆకాంక్ష నెరవేరుతుంది. దేవుని గూర్చి తెలిసికోగల అవకాశాలకై నేను మరింతగా స్తుతిస్తున్నాను.

నా భవిష్యత్తును గూర్చి మరింతగా ఆకాంక్షిస్తూ కనిపెడుతూ రక్షకునిగా స్వీకరించిన మారుమనస్సు అనుభవంతో పరిశుద్ధాత్మ నడిపింపుకై అత్యాసక్తితో ప్రార్థిస్తున్న సమయంలో దైవ వాక్కు ద్వారా దేవుడు మాట్లాడారు. ఆదికాండము 28:15 "ఇదిగో నేను నీకు తోడైయుండి, నీవు వెళ్ళు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు ఈ దేశమునకు నిన్ను మరల రప్పించెదను; నేను నీతో చెప్పినది నెరవేర్చువరకు నిన్ను విడువను".

ఒక్కోసారి ఆత్మీయంగా ఎడారి భావం, ఆత్మీయత లోపంగా అనిపించిన సమయాల్లో, జీవనయాత్రలో దేవుని సన్నిధి కోల్పోయానన్న



భావన కల్గినప్పుడు బైబిలు వాక్యం పాట రూపంలో నాకు అధిక బలాన్ని ఆత్మీయంలో ఉత్తేజాన్ని కల్గిస్తుంది. దేవుడు ఎడారి జీవితంలో ఓయాసిస్ సృష్టించగలడు వంకర మార్గాన్ని సరిచేసి తిన్నని దానిగా చేయగలడు. ఒక్కమాటచే విశ్వాన్ని సృష్టించి శాసించగలడు. నా జీవితములో యింత వరకు నమ్మకంగా నా చేయిపట్టి నడిపించారని నా దృఢ నమ్మకం. మంచి చెడు మార్గాలు మన ముందున్నాయి మన ఎన్నిక మంచిది కావాలి. ఆ ఎన్నుకొనే స్వేచ్ఛనిచ్చారు. మన నిర్ణయాలకు ఫలితాన్ని ఒకసారిగా అనుభవిస్తాము. ఏమి విత్తుతామో అదే పంటను కోస్తాము. నా సాక్ష్యము ద్వారా దేవుడు మిమ్ములను బలపర్చాలనే నా నిరంతర ప్రార్థన.

ఫిలడెల్ఫియాలో రీసర్చ్ డాక్టరేట్ డిగ్రీ కొరకు విద్యార్థినిగా ఉన్నాను. టెంపుల్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం. బేతనీ సహవాసంలో అనిల్ అంకుల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించే మందిరంలో నేను ఆత్మీయముగా ఎదుగుతున్నాను. ఆత్మీయానుభవంతో ఆనందిస్తూ, అబీగయేలు అక్కయ్య మరికొందరితో రోజు ప్రార్థనలు జరుపుకుంటూ సాగిపోతున్నాను.

# ప్రార్థన వినెడి పావనుడు నా సృష్టికర్త యేసు క్రీస్తు

శ్రీమతి రాశి గోయల్, అమెరికా

నా సాక్ష్యాన్ని పంచుకునే అవకాశ మిచ్చిన ఆ దేవ దేవునికి నా కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. మా నివాసం ఢిల్లీలో. నేను హిందూ సంస్కృతిలో నుండి వచ్చానని నా పేరు రాశిగా తెలుస్తూనే ఉంది. మా నాన్న గారు బిల్లీగ్రెహంగారి ఉజ్జీవ సభలలో ప్రసంగాల ద్వారా రక్షణానుభవాన్ని పొందారు. హిందూ సాంప్రదాయాల నుండి దూరమయ్యాను. ఒక క్రైస్తవ కుటుంబంలో జన్మించానని ఎంతగానో అదృష్టవంతురాలనని సంతోషిస్తాను.

మా తాతగారు నానమ్మగారు ఎక్కువ కాలం మాతో ఉండేవారు. వారు ఆచరించే హిందూ సాంప్రదాయ పూజలు, పునస్కారాలు పండుగలు, హిందూ దేవతా విగ్రహారాధన ఒక ప్రక్క జరుగుతూ ఉండేది. మేము మాత్రం క్రైస్తవ ఆచారాలు నిష్టగా అతి భక్తితో క్రీస్తును సేవించేవారము.

బాల్యంలో దేవుడన్నా, మతమన్నా గందరగోళంగా, కంగారుపడేలా ఉండేది. అయోమయంలో పడేదానను ఎందుకనగా చిన్ననాటి నుండి మా తలిదండ్రులు, తాతమామ్మ, బంధువులంతా ఆత్మీయతలో ఆధ్యాత్మికంగా భక్తిలో మెలిగేవారు. యిప్పుడైతే దారులు పూర్తిగా విభిన్నాలయ్యాయి. తలిదండ్రులను గౌరవించాలని మా నాన్న గారు ప్రభోదించారు. అయితే మతము మాట కొస్తే మా నాన్న వాళ్ళ నాన్నగార్ని (మా తాత) ధిక్కరించి క్రైస్తవునిగా ధైర్యంగా సేవిస్తున్నారు.

ఈ భావన నన్ను మరింత గాబరానికి గురిచేసేది. అచంచల విశ్వాసంలో దీక్షతో మా నాన్న అమ్మగారి విశ్వాసం, దేవుని యెడల వారికున్న సత్సంబంధాలు చెక్కుచెదరేవికాదు. మా కుటుంబానికి అదే పరమ రక్షగా ఉండింది.



మా తాత నానమ్మ మరణించిన తర్వాత ఆధ్యాత్మికతను అనుసరించడములో మా అమ్మనాన్న మరింత నిష్టతో ధైర్యంతో యేసుక్రీస్తును వెంబడించారు. యీ క్రొత్త విశ్వాసం నమ్మిక చూచి మా బంధువులందరకి మేమంటే అయిష్టత కల్గింది. దాని ఫలితంగా అంతా మాకు దూరమయ్యారు. మా తలిదండ్రులు ధృడనిశ్చయత కల్గియున్నారు.

యెహోషువా 24:15, యెహోషువా చెప్పినట్లే నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము.

ఈ సత్యాన్ని నేను జీర్ణించుకోవాలంటే చాలా యిబ్బందిగా ఉండేది. ఏమనగా నా తలిదండ్రులు మాకు ప్రియమైన బంధువులందరికి ఎలా దూరమయ్యారు? అంతటి విశ్వాసం వారికెలా కల్గింది? యీ రీతిగా ఆలోచిస్తే ఒకే ఒక భావంతోచింది. నాన్న అమ్మ నమ్మిన క్రీస్తులో ఏదో ప్రత్యేకత ఉండి తీరాలి. అందుకే ఆ క్రీస్తును ఎంతగానో ఆరాధిస్తూ ప్రేమిస్తున్నారు అనే భావన కల్గింది.

ఆ యేసు క్రీస్తు యందలి ప్రేమ నా ఆత్మను ఆత్మీయంగా మండించి, నా హృదయంలో దేవుని గూర్చి నా రక్షణ అవగాహన గూర్చి విత్తనము నాటింది.

యీ విధంగా నా యవ్వన ప్రాయంలో 16 సంవత్సరాల వయస్సులో యేసు క్రీస్తుతో సత్సంబంధాలు కల్గాయి. రోజూ మా యింట్లో క్రైస్తవ వాక్య పరిచర్య ద్వారా దైవ వాక్య జ్ఞానము కల్గింది. దానితోపాటు భక్తసింగ్‌గారి మందిరం రూర్కీలాలో ఉంది. దానికి మేమంతా ఆదివారాలు ఆరాధనకు వెళ్ళే వాళ్ళము. నాకు తెలుగురాదు. హిందీలోనే మాటలు, వాక్య పరిచర్య జరుగుతుంది. యీ అనుభవాలన్నీ నేను ఒక పాపినని, నాకు స్వయంగా రక్షకుడు కావాలి. నాకు రక్షణ కావాలని నేర్పించాయి. కీర్తనలు 51:5, పాపములోనే నా తల్లి నన్ను గర్భం ధరించింది.

నా స్వంత క్రియలు నన్ను పరలోక వారసత్వానికి అర్హురాలిగా చేయలేవు. నా పాపములకు పరిహారముగా ఆ క్రీస్తు యేసు సిలువలో కార్చిన అమూల్య రక్తము ద్వారానే నాకు రక్షణ అని గ్రహించాను. క్రైస్తవత్వంలో నన్ను ఆకర్షించిన గొప్ప సత్యమేదనగా నన్ను పరలోకంలో నిత్యజీవితానికి యోగ్యురాలనుగా చేసి, పాపక్షమాపణ ద్వారా రక్షణనిచ్చి మరణం తర్వాత నిత్య జీవమిచ్చేది క్రీస్తు అని ధృడనిశ్చయత కల్గింది.

ఈ అనుభవాలన్నీ కేవలము ఉచితమే. ఏలింకులు లేవు, కండిషన్లు లేవు. ఏ యాజకుడిని యాచించే పనిలేదు. ఏ బలులు అర్పించనవసరం లేదు. కేవలం ఉచితంగా రక్షణ పొందగలమని నమ్మాను.

నిజరక్షకుని గూర్చి రక్షణ గూర్చి తెలిసికోగల జ్ఞానము కల్గినందుకు నాకు కనువిప్పు కల్గినందుకు దేవుని స్తుతిస్తున్నాను. గతంలో నా వయస్సు 16 నుండి యిప్పటి వరకు ఈ విశ్వాసయాత్ర నిర్విఘ్నంగా కొన సాగించాను. అది చాలా ఆశ్చర్యకరమైన అందమైన అనుభవం. కీర్తనలు 16:11, జీవమార్గమును నీవు నాకు తెలియజేసెదవు.

నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము గలదు. నీకు కుడి చేతిలో నిత్యము సుఖములు కలవు. ఆ యేసు క్రీస్తు నన్నెడు విడవలేదు, ఎడబాయలేదు. నా జీవితంలో ప్రతి చిన్న విషయానికి కూడా కలుగజేసికొని సంరక్షకునిగా ఉన్నారు. మార్పులేని నమ్మకస్తునిగా ఎడతెగక నాకు సన్నిహితునిగా స్నేహితునిగా ఉండి నడిపిస్తున్నారు. అనేకసార్లు ఆ క్రీస్తుకు దూరస్తురాల్నిగా ఉన్నప్పటికీ ఆయనను బాధించినప్పటికీ ఆ ప్రభువు నమ్మదగిన దేవుడు. నా జీవితంలో అతి ప్రశస్తమైన ప్రాముఖ్యమైన స్నేహితునిగా ఉన్నారు. అందుకై ఆయన ప్రేమకై ఎంతో ఋణపడియున్నాను ఆశ్చర్యపడుతూ ఉంటానుకూడ. శాశ్వతమైన ఐశ్వర్యంతో నన్ను ఆశీర్వదిస్తున్నారు. దానికై స్తుతించి ఆరాధిస్తాను. ఆ దేవుడు నా కొరకు మంచి భక్తిగల ఆశ్చర్యకరమైన



విలువైన భర్తను కుటుంబాన్నిచ్చి ఆశీర్వదించారు. నా మామగారు దైవజనులు, అత్తగారు సాధ్వి. తల్లికంటె ఎక్కువగా ప్రేమిస్తారు. నాకిప్పుడు యిద్దరు అమ్మాయిలు. నా భర్త ఫిలిప్పుగారు ఉన్నత విద్యగలవారు. అమెరికాలో ఉద్యోగం. ఫిలడెల్ఫియాలో నివాసం ఎందరో భక్తులచే నడిపించబడే క్రైస్తవ సహవాసంగల మందిరంలో సభ్యత్వం. బేతనీ ఫెలోషిప్ కార్యక్రమాల్లో నేను నా భర్త చురుకుగా పాల్గొంటాము.

యోహాను 10:10, యేసు నేను సమృద్ధిగా జీవాన్నిచ్చే దేవుడనని తన పిల్లలకిచ్చిన వాగ్దానాన్ని నా పట్ల నెరవేర్చి ఆశీర్వదించారు. బైబిలులో దేవుని వాక్యం ద్వారా, ప్రార్థన ద్వారా అంతులేని దైవిక శక్తిని ఏ సమయంలోనైనా ప్రార్థించి, దేవుని ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నడిపింపును అందుబాటులోకి రప్పించుకోగల అవకాశమున్నదని ధృడంగా భావిస్తున్నాను.

నా యేసు క్రీస్తు నాకు అన్ని సమయాల్లో ఆప్తునిగానున్నాడు. విచార సమయాల్లో ఆదరణ కర్తగా ఉన్నందుకు కృతజ్ఞతకల్గి ఉంటాను. బలహీన స్థితిలో శక్తినిచ్చువాడు గందరగోళ పరిస్థితులలో అశాంతితో అలమటించే వేళలో శాంతినిచ్చేవాడు. నిరీక్షణ లేని సమయాల్లో నిరీక్షణ నిచ్చి విజేతగా నిల్పేవాడు యేసే. రోమా 8:31, యివన్నీ ఎందుకు? యేసు క్రీస్తు మన పక్షంగా ఉంటే మనకు విరోధి ఎవరు? జకర్యా 2:8 నన్ను, నా ఆత్మను కాపాడువాడు యేసే, వాక్యంలో వాగ్దానమిచ్చినట్లు కనుపాపగా కాపాడువాడు యేసే. ఎన్నో ప్రార్థనలకు జవాబిచ్చిన యేసును బట్టి ఎడతెగక, తెంపులేని రీతిగా విశ్వాసములో నన్ను నిలబెట్టుచున్న యేసుకు సదా కృతజ్ఞత చెల్లిస్తాను. ఎన్నో వాగ్దానాలిచ్చి అద్భుతంగా ఆశ్చర్యంగా నెరవేర్చిన దేవుని ఆరాధిస్తాను.

కీర్తనలు 37:4, యెహోవాను బట్టి సంతోషించుము, ఆయన నీ హృదయవాంఛలను తీర్చును.

కీర్తనలు 16:8, సదా కాలము యెహోవాయందు నా గురి నిల్పుచున్నాను, ఆయన నా కుడిపార్శ్వముననున్నాడు గనుక, నేను కదల్చబడను.

ఇహలోక జీవితంలోనేకాక పరమపురిలో నిత్యత్వ జీవితము వరకు నన్ను నడిపించే క్రీస్తుకు నా జీవితాన్ని అంకితం చేయడం గొప్ప భాగ్యంగా, గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాను.

మత్తయి 11:28, ప్రయాసపడి భారము మోసుకొను సమస్తమైన వారలారా నా యొద్దకు రండని పిలుస్తున్నారు. అన్ని సమయాల్లో నాకు ఆ యేసు క్రీస్తు అందించె విశ్రాంతి, శాంతి గొప్పది దానికై స్తుతిస్తాను.

యేసు నన్ను సంధించిన తరుణం నా జీవితంలో చాలా ఉత్తమమైన ఓ ఘటన. చదువరీ, నీవు యీ అనుభవం యిప్పటి వరకు పొందనిచో, వాస్తవంలో యేసు క్రీస్తును కనుగొని, ఆయనయందు సంపూర్ణ నమ్మిక కల్గియుండుటకు ప్రాముఖ్యమైన మెట్టును స్వయంగా విశ్వాసంతో తీసికొని సాగిపో వలసినదిగా మిమ్ములను కోరుకుంటున్నాను. నీ జీవితాన్ని రూపాంతర అనుభవంలోకి మార్చగలరు. నీ హృదయాంతరంగంలో నీ హృదయ వాంఛలను ఆయన మాత్రమే తీర్చగల శక్తిమంతుడు.

యోహాను 14:6, యేసు నేనే మార్గం, సత్యం జీవం అని చెప్పారు. మార్కు 8:36, ఒకడు లోకమంతా సంపాదించుకొని తన ప్రాణాన్ని పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము? పునీత అగష్టీన్ గారు చెప్పినట్లు, నా ఆత్మ నీలో విశ్రమించేవరకు కొట్టుకుంటుంది. దేవుని మహిమ కొరకు అంతము వరకు విశ్వాసం కాపాడుకొనేలా నా కోసం దయతో ప్రార్థించండి. యేసు క్రీస్తు ప్రార్థనలన్నీ విని జావాబిచ్చు గొప్ప దేవుడు, హల్లెలూయా!



## నేనే మార్గమని బోధించి రక్షించిన నా రక్షకుడు యేసు క్రీస్తే

## శివరామ్ రాజగోపాలన్, అమెరికా

నేను శ్రీలంకకు చెందిన హైందవ సాంప్రదాయంలో 33 సుదీర్ఘ సంవత్సరాలు శ్రీలంక ఇండియాలోనే గడిపాను. నా పేరు శివరామ్. 1995 సం॥లో అమెరికాలో ప్రవేశించాను.

బౌద్ధమతాన్ని 70% ఆచరిస్తూ రోజూ హిందూ పూజపునస్కారాలు, ప్రార్థన మందిరములో జరుపుకొంటూ, దేవాలయాల దర్శనాలు, ప్రత్యేక పూజలు, వ్రతాలు, పూజారాధనలు, మంచి క్రియలు చేస్తే పుణ్యం వస్తుందనే సిద్ధాంతాలు. దైవ ప్రీతి, భీతి ఉండేవి. బాల్యములో క్యాథలిక్ స్కూలులో అభ్యాసం చేయడం వల్ల 12 సంవత్సరాల వ్యవధిలో పాప ఒప్పుకోలు. క్రిస్మస్ వేడుకలు, సరదాలు, ఆ సంస్కృతికి సంబంధించిన ఆచారాల్లో సర్దాపడేవాడిని.

1995 సం॥లో దైవ సేవకుల గుంపుతో అట్లాంటా, అమెరికాలో నాకు పరిచయం కల్గింది. దేవుడొక్కడే పరలోకానికి మార్గమని వివరించారు. ఆరు నెలల సుదీర్ఘ వ్యథ అన్వేషణ తపన కల్గి ఉంటిని.

సత్య దేవుడ్ని తెలిసికోవాలని మానసిక ఆత్మీయ యుద్ధం నన్ను నడిపించింది. నాకు పరిచయమైన ఆరుమంది సన్నిహితులు నాకు సహకరించారు. నా ప్రభువును నా రక్షకునిగా క్రీస్తును నా హృదయంలోనికి ఆహ్వానించిన వెంటనే నా గుండెల్లో మంట ఆగింది. ప్రశాంతత ఆవరించింది, ఎల్లలులేని ఆనందం పొంగింది. నా క్రైస్తవ విశ్వాసుల సహాయ సహకారాలతో ముంచడం బాప్తీస్మం తీసుకున్నాను. బైబిలు చదవడం ఆరంభించి పాత క్రొత్త నిబంధలను ముగించాను.

"సమృద్ధి జీవపు ఆత్మీయ శక్తి" అనే పేరున గొప్ప ఉజ్జీవ సభలకు హాజరయ్యాను. జీవితం ఉత్తేజంగా ఉల్లాసంగా సాగింది. దేవుడిచ్చిన శాంతిలో, ఆశాభావాలలో దర్శనాలు కలలు, సుస్పష్టమైన నిజక్రైస్తవుని లక్షణాలన్నీ నాలో పెంపొందాయి. అంకిత భావంతో క్రీస్తును వెంబడించడం ఆరాధించడం, ప్రేమించే మంచి కుటుంబంలో డాక్టరును వివాహమాడాను. నేనొక ప్రముఖ యింజనీరును. నాకు కుటుంబ వ్యవస్థపై గొప్ప నమ్మకాలున్నాయి. ప్రతి ఫలం కోరక, అవధులులేని ప్రేమతో యితరులను ప్రేమతో మన్నించడం నేర్చుకున్నాను. గొప్ప గొప్ప ఉన్నత ఆశయాలలవరచుకున్నాను. యిదంతా యేసు క్రీస్తును నమ్మడం వల్ల మంచి ఫలితం కల్గిందని దేవున్ని ఎల్లప్పుడు స్తుతించి ఆరాధిస్తాను.

నేను కోరుకున్నట్లుగానే నేనన్నీ పొందాను. వ్యర్థభావాలతో, ఉరుములు మెరుపులతో, గాలిలో కాదుగానీ, వినుట వల్ల విశ్వాసం కల్గును. పరిశుద్ధాత్మ శక్తితో నాకు జ్ఞానోదయం కల్గి మనస్సు వికసించి ప్రశాంతంగా పాపక్షమాపణ, ప్రార్థనానుభవంలోనే రక్షణానుభవాన్ని పొందుకున్నాను. విశ్వాసం ద్వారా రక్షణ పొందాను.

హెబ్రీ 11:6, విశ్వాసము లేకుండా దేవునికి యిష్టుడైయుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు. ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను.

యిలా నమ్మాలి అంటే పరిశుద్ధాత్మ సహాయం తప్పక అవసరము. యోహాను 4:24, దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను. ఉద్రేకతతో స్వంత మనోభావాలతోకాక స్పష్టమైన దైవిక పరిశుద్ధాత్మ నడిపింపుతో స్నేహితునిగా యేసు క్రీస్తు ద్వారా దేవునితో అతి సన్నిహిత సంబంధ భాంధవ్యాలు పెంచుకోవాలి అనే సత్యాన్ని అవగాహన చేసికున్నాను. అది ఆత్మ ద్వారానే



జరుగుతుంది. స్వంత ప్రయత్నం విఫలమే. నాలో మూడు ప్రశ్నలు నిరంతరం వేదిస్తూ ఉండేవి.

1. **నన్నెవరు నిర్మించారు?**
2. **ఈ భూలోకంలో నా ఉనికికి కారణమేమి? ఉద్దేశమేమి?**
3. **నిత్యత్వంలో నా స్థానమేమి?**

రెండవ వ్యతిరేఖ శక్తుల పోరాటం ఉందని గ్రహించాను ఆత్మీయ పోరాటం కేవలము దేవునికి దుష్టశక్తిగల సైతానుతో మాత్రమే. దేవుని చట్టానికి పరిమాణాల రిత్యా నేనెప్పటికీ అపవిత్రుడనే.

1 కొరింథి 1:27, ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింప కుండునట్లు జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములో నుండు వెర్రివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలహీనులైన వారిని దేవుడు యేర్పరచు కొనియున్నాడు. ఎన్నికైన వారిని వ్యర్థము చేయుటకు లోకములో నీచులైన వారిని, తృణీకరింపబడిన వారిని ఏర్పరచుకొనియున్నాడు. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తునందున్నారు దేవుడెంత పరిశుద్ధుడో, జ్ఞానవంతుడో పూర్తిగా గ్రహించాను. రక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని, క్రీస్తు త్యాగపూరిత శిలువ మరణ ఆవశ్యకతను పూర్తిగా అర్థం చేసికోగల్గాను.

నేటికి 9 సంవత్సరాల నుండి క్రీస్తును వెంబడిస్తున్నాను. నన్ను ఈ సత్యం స్వతంత్రుడినిగా చేసింది. క్రీస్తు మాత్రమే పరలోకానికి మార్గం, దేవునితో సహవాసానికి మార్గం. యోహాను 8:31, మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. సత్యం మిమ్ములను స్వతంత్రులనుగా చేయును. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలి అనే భావం, క్రీస్తుని అవయవాలుగా ఘన పర్చుట ఎట్లననగా ఆత్మ ఫలాల ద్వారానే. గలతీ 5:22, ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము.

శ్రమలు బాధలు హింసలు ఎదురైనను యేసు క్రీస్తు అన్ని అనుభావాల చేదును మధురముగా మార్చగలడు. శాంతినిస్తాడు. అశాభావంతో వాక్శక్తితో వాస్తవంలో కూడా భవిష్యత్తు గూర్చి ధైర్యంగా మాట్లాడగలము. పదవ వంతు దేవునిదనే చట్టము ఆచరించాలి. ఋణస్తులముగాక సమృద్ధిగల వారమగుదుమనె నిరీక్షణ అవినీతిని నిర్మూలిస్తుంది. దేవుని వాస్తవ సత్యవాక్కుల కోసం నిలవాలి. దేవుడిచ్చిన నియమాలు శాసనాలు పదవవంతు దేవునిదని తప్పక పాటించాలి.

యివన్నీ ఆచరించగల్గితే తప్పక పరిపూర్ణమైన శాంతి ఆనందం కుటుంబాలలో వెల్లివిరుస్తుంది. భార్యాబిడ్డలతో సుఖజీవనం దేవుడిచ్చారు. ప్రతి విధమైన తొందరపాటులను కోపాలను అణుచుకొనే కృప క్రీస్తులోనే పొందాను.


నా సాక్ష్యాన్ని గమనించి ఓ భర్తా, నీ భార్యను రక్షించుకుందువేమో? వాక్యం సార్థకమైన రీతిలో నా భర్య ఒక డాక్టరు. ఆమె నా విశ్వాసాన్ని యిటీవల నమ్మింది. నాకు యిద్దరు అమ్మాయిలు. ప్రభువు దానమని స్తుతిస్తాము.

చిన్నపాప గర్భంలో ఉన్నప్పుడు గుండెలో రంధ్రముందని స్కేనింగులో కనుగొన్నారు. ఆరోగ్యకరమైన పాపను నేను నమ్మిన క్రీస్తు నాకిస్తారు అనే ఆశావాదంతో నేను, నా భార్య ప్రార్థించినప్పుడు అద్భుతం జరిగింది. అందమైన ఆరోగ్యంతో రెండవ పాప జన్మించి ఒక్క సంవత్సరం అయింది. దేవునికి స్తోత్రం. మా శ్రీలంక బంధువులలో మేము మాత్రమే క్రైస్తవవులం అందరూ నిజదేవుని నమ్మేలా మీరు ప్రార్థించండి, ఆమేన్!



## నా జీవిత రధ సారధి క్రీస్తే, నాకు జీవమైయున్న రక్షకుడు యేసే

### యం.కోటేశ్వరరావు, అమెరికా



నా బాల్యం అంతా హిందూ సాంప్రదాయంలోనే. హిందూ దేవాలయాలలో ఆరాధించే వాడిని. నా తలిదండ్రులు, స్నేహితులు ఆ దైవ పూజలలో అనేక దేవతా విగ్రహాలు సేవించేవారు, వారితో పాటు నేను కూడా విగ్రహారాధన చేసే వాడిని.

నా బాల్యంలో నేను ఒక మంచి క్రైస్తవ విద్యా సంస్థలో విద్యాభ్యాసం కొనసాగించాను. అది గవర్నమెంటు గుర్తించిన సంస్థ. ప్రతి దినం దైవ ప్రార్థన జరిగేది. ఆ సంస్థలోని విద్యార్థులందరూ చాలా వరకు పేదవారే ఎందుకంటే అది గవర్నమెంటు అనుబంధ (Aided School) పాఠశాల పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత రేటు చాలా తక్కువ నేను కూడా ఆ కోవకు చెందాను. మా ఉపాధ్యాయులంతా నేనొక ఉత్తమ విద్యార్థిననియు, బాగా చదువు కుంటాననే సదభిప్రాయంలో ఉండేవారు. వాస్తవ స్థితి అది కాదు. నాకు క్రీస్తు అంటే చాలా యిష్టం.

మా స్కూలులో జరిగే ప్రార్థనలు బైబిలు వాక్య పఠనం నాకెంతో ఆదరణ, శాంతి సమాధానాలిచ్చేవి. నేనే మార్గము సత్యం జీవంనైయున్నాను. మీరు లోకానికి వెలుగు, విలువగల ఉప్పు, మీ సత్క్రియలతో దేవుని మహిమ పర్చాలి. ఆత్మ విషయమై దీనులుగా ఉండాలి నిజమైన భక్తి శ్రద్ధలతో నిజదేవుని కొలవాలి. నిన్న నేడు రేపు ఒకే రీతిగా ఉండేది దేవుడే. నాకు క్రీస్తు మీద నమ్మకం ఉండేది.

మత్తయి 5,6, అధ్యాయాలు నాకు చాలా యిష్టం. నాకు మంచి మార్కులు ప్రసాదించే దేవునిగా నమ్మి విశ్వాసంతో ప్రార్థించేవాడిని. కనీసం

ఒక్క సబ్జక్ట్‌లోనైనా అపజయంకల్గేది "మంచి మార్కులు ప్రసాదించండి ప్రభువా" అని భారంతో ఆశతో ప్రార్థించేవాడిని. పదవ తరగతి అర్ధ సంవత్స పరీక్షల వరకూ అపజయమే. నాకు రెండు విషయాలెప్పుడూ ఆందోళన కల్గించేవి. ఒకటి, నా భవిష్యత్తు ఎట్లుంటుంది? నా వాళ్ళు, తలిదండ్రులు, బంధువులు స్కూలు ఉపాధ్యాయులు, స్నేహితులు, ప్రవేటు మాష్టార్లు నాపై గొప్ప నిరీక్షణ కల్గి ఉండేవారు. "కోటేశ్వరరావు తప్పక విజయం పొందగలడు" అని అనేవారు. నాకుచాలా భీతిగల మనస్సు ఉండేది దీని నిమిత్తమై మరింత పట్టుదలతో దీక్షతో అచంచల విశ్వాసంతో యేసుక్రీస్తును ఆశ్రయించి, నమ్మకంతో దీనంగా ప్రార్థించుకునే వాడిని. కేవలం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడను కావాలనే కాంక్ష.

నా ప్రార్థనలన్నీ ఆలకించి నా హృదయ వాంఛలన్నీ తీర్చిన ప్రభువు. ప్రతి జీవి కోర్కెలను తన గుప్పిలి విప్పి నెరవేర్చే యేసు ప్రభువు పట్ల నాకు అసమానమైన అమితమైన భక్తి విశ్వాసాలు స్థిరపడి పునాదిగా నిలిచిన మొదటి మెట్టు ఆ గొప్ప విజయము ఏదనగా నేను పబ్లిక్ పరీక్షలలో ప్రథమ శ్రేణిలో విజయాన్ని పొందడమే, దేవునికి స్తోత్రం హల్లెలూయా.

క్రైస్తవ సంస్థలో అందరం కలిసి అందంగా స్తుతి పాటలు పాడేవారం. దేవుని వాక్యాన్ని ధ్యానించేవారం అదెంతో శాంతిని ఆనందాన్నిచ్చేది. వారి బోధలు ఎంతో విలువైనవి, జీవితానికి దిక్సూచివంటివి. బైబిలు మనలను సరిగ్గా నడిపిస్తుంది ఎప్పుడంటే మంచి భక్తికలిగి, దేవుని నమ్మి జీవించినప్పుడే. చింత, కోపం, గర్వము చెడు తలంపులు జయించడం చాలా కష్టము, మనలను గూర్చి అంతా దేవునికి తెలుసు. ఆ దేవుడు మనకై చనిపోయి, తిరిగిలేచి, పరలోకానికి ఆరోహణమయ్యారు. ఆ విజయపు జీవధారలు పెల్లుబీకి, పాపాలనుండి విడుదల నిచ్చి విజేతలుగా నిలుపుతుంది. యుద్ధం లేనిదే విజయం లేదు. పరీక్ష లేనిదే ప్రమోషన్‌లేదు. క్రీస్తు చేసిన గొప్ప కార్యాలను గూర్చి విశాల భావాలు కల్గి ఉండాలి.



ఎఫెస్సీ 1:19 ఆత్మీయ నేత్రాలు వెలిగింపబడాలి. యివన్నీ తెలియని రక్షణానుభవం శూన్యం.

యేసు క్రీస్తు నా మనవి ఆలకించి ఆయన చెవియొగ్గి నా మొర్రకు ప్రతిఫలాన్నిచ్చిన గొప్ప దేవుడు. ఆ తర్వాత ఇంటర్ పరీక్షలలో విజయం చేకూరేలా సహాయం చేసారు. నా ప్రార్థన కొనసాగించాను. శ్రీమతి ఎ.వి.ఎన్.కళాశాలలో ప్రవేశం కొరకు లెక్కల సబ్జక్టు కావాలని కోరుకొని ప్రార్థించాను. మరొకసారి నా మనవి మన్నించి రెండు కోరికలు నెరవేర్చారు.

నేను పదవతరగతివరకు తెలుగు మీడియం స్కూలులో విద్యాభ్యాసం గనుక ఇంగ్లీషులో ఇంటరు చదవడం నాకు చాలా క్లిష్టపరిస్థితిగా తోచేది. ప్రతి మాటను డిక్షనరీ ద్వారా అనువాదం చేసికొని, ప్రతి మాట అర్థం చేసికోవడానికి మూడు చెరువుల నీళ్ళు త్రాగాను. అంటే ఎంతో శ్రమించాను. "అనుదినం, అనుక్షణం నీ సహాయం నాకు అవసరం యేసూ, నీ బిడ్డ నేనయ్యా, నన్ను కనికరించు" అని దీనంగా ప్రార్థించుకొనేవాడిని. నాకు ప్రతి ఘట్టంలో తోడుగా ఉండి నన్ను నడిపించారు. విజయానిచ్చారు. అద్భుత ప్రభువుగా నా ప్రార్థనలకు జవాబుగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత, ఎమ్‌సెట్ ప్రవేశ పరీక్షలలో 2080 ర్యాంకు నిచ్చి సంతోష పెట్టారు. దేవుడిచ్చిన విజయాల పరంపరకై ఆ అద్భుత ఘడియలకై ఎంతగానో ఆనందించి స్తుతించాను.

నా కోరిక అంతటితో ఆగలేదు. అడుగుడి మీకివ్వబడును. వెదకుడి మీకు దొరుకును. తట్టుడి మీకు తీయబడును దేవుని వాక్యం నా పట్ల స్వతంత్రించుకున్నాను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు కావాలని మరలా ప్రార్థించసాగాను. విశాఖపట్నంలో

కావాలని స్పష్టంగా అడిగాను. దేవునికి స్తోత్రం, శాశ్వతమైన ప్రేమతో ఆదరించే దేవుడు నేను కోరినట్లే నాకు జవాబిచ్చి నడిపించారు. దేవుడు నాకు తోడుగా ఉండి అడిగిన వాటిని అనుగ్రహిస్తూ ఊహించని జవాబులనిచ్చి ప్రేమించి ఆదరించేకొలది, మరింత విశ్వాసంలో ఆ దేవుని కృపాసనం దగ్గరకు ధైర్యంగా చేరి మరెన్నో కోరికల కొరకు ప్రార్థించి జవాబు పొందాను. 10వ తరగతిలో అపజయాలతో నలిగిపోయిన నేను ధైర్యంగా ఎమ్.టెక్.(M.Tech) I.I.T. లో చేరాలని ప్రార్థించగా గొప్ప మార్కులతో విజేతగా నిలిచాను. 95.39% మార్కులు పొందాను. ఢిల్లీలో I.I.T. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోరినట్లు సీటు లభించింది. ఎంతటి గొప్ప దేవుడు నా క్రీస్తు!

లెక్కించలేని సందర్భాలలో దేవుడు తనకు తాను ఉన్నవాడను అనువాడనని ప్రత్యక్షపరచుకున్నాడు. నేనెల్లప్పుడు ఆ దేవదేవునికి వందనస్తుడను. నాకెన్నో మేలులు చేసిన దేవుని యెడల ఒకే ఒక మంచి అభిప్రాయముంది. అదేమనగా అంచంచల విశ్వాసంలో, పసిపిల్లల వంటి హృదయంతో అడిగినవాటిని పొందుకోగలమని, అడిగితే ప్రభువు అన్నీ దయచేయగలరు. కీర్తనలు 111:10 “దేవుని యందలి భయభక్తులు జ్ఞానమునకు మూలము” యిదే నా వాక్యము. నా విశ్వాసానికి పునాది.

దేవునిని నా కోరికలు అడిగి పొందుకోవడమే తెలుసు గాని రక్షణానుభవం గూర్చిన అవగాహన బొత్తిగా లేదు. దేవుడు నన్ను ప్రేమించి సాటియైన సహకారిగా నాకు కవితను ధర్మపత్నిగా బహుకరించారు. నా వలె హిందూమతస్తురాలు అయినా క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసం వలన క్రీస్తును గూర్చి తెలుసుకొని విశ్వాసముంచింది.



దేవుని మహాకృపవల్ల అమెరికాలో ఉద్యోగం కోసం యిద్దరం వెళ్ళాము. మాకున్న క్రైస్తవ విశ్వాసాన్ని బట్టి మొదటి బాప్టిస్టు సంఘం అమెరికాలో ఫ్లోరిడాలో సంఘ సభ్యులుగా చేరాక రక్షణ అనే మాటకు సరియైన అవగాహన, జ్ఞానాన్ని పొందాము. వారందించిన బోధల సారాంశములో రక్షణ పొందుటకు ఏమి చేయాలి? పాపక్షమాపణ పొందుటెట్లు? మారుమనస్సు అవశ్యకత ఏమి? ప్రతి క్రైస్తవ విశ్వాసి నిరీక్షణ ఏమి? బాప్తీస్మం అవసరం ఏమి? మా యెడల అధిక శ్రద్ధతో ప్రేమతో మా సంఘస్తులు, అన్యజాతి మతస్తులను స్వీకరించిన క్రీస్తు ప్రేమ, మమ్ములను ముగ్దుల్ని చేసి బాప్తీస్మ అనుభవాన్నిచ్చింది. హల్లెలూయా, ఎంత ఆనందం. అహా! ఎంత సంతోషం యేసు నాలో కూడా ఉన్నందున. మాతో మా కుటుంబంలో మొదటి స్థానానిచ్చాము. 2000 సం॥ ఏప్రిల్ 5వ తేదిన బాప్తీస్మము తీసుకున్నాము. ప్రభువు మాకు అతి సన్నిహితులై మమ్ములనెంతో ప్రేమించి ఆదరించారు.

మా జీవితాలను అద్భుతంగా నడిపించే విధానం మాకెంతో ఉత్తేజాన్ని ఆహ్లాదాన్ని కల్గించి ఆ దేవుని మేమిద్దరం కలిసి స్తుతించి కృతజ్ఞతతో మెలిగేవారం. దైవ గ్రంథపఠనము ప్రార్థన ద్వారా దేవుని నడిపించే హస్తాన్ని దినదినము పట్టుకొని సాగిపోయాము. దైవవాక్యాన్ని ధ్యానించడం, నేర్చుకోవడం మా వ్యక్తిగత జీవితాలను ఆత్మీయంగా బలపర్చేవి ఏ శక్తి అయితే క్రీస్తును విజేతగానిల్పిందో ఆ పరిశుద్ధాత్మ శక్తి మాలో ఉందని గ్రహించాము. విశ్వంలో అతి శక్తివంతమైన పునరుత్థాన శక్తిని అనుభవించాము.

మాకు కవల బిడ్డలను అజయ్, అజిత్‌లను 2001లో దేవుడు ప్రసాదించారు. వీరితోపాటు సంఘానికి వెళ్ళి ఆరాధిస్తాము. (వారికి క్రీస్తు అంటే చాలా యిష్టం). సుధ, శ్రీకాంత్ మా స్నేహితులు, మా విశ్వాసాన్ని సుధ విశ్వాసిగా చాలా అభిమానిస్తుంది. పరిశుద్ధాత్మ శక్తి నడిపింపుతో మేమున్న ప్రాంతములో క్రీస్తును గూర్చి సాక్షమిస్తున్నాము. మా జీవితాలు ప్రభునకే అంకితం. ఆయన మార్గాలు మా జీవపు నిధి. మా జీవితాల్లో దేవుడు ప్రముఖ పాత్రవహిస్తున్నారు. మా జీవిత రథసారథి క్రీస్తే అని మా ప్రగాఢ విశ్వాసం.

మార్కు 9:23 నమ్మువానికి సమస్తము సాధ్యమే. దేవునికి నిండు హృదయంతో కృతజ్ఞతతో స్తుతిస్తున్నాము.

చదువరీ, నా జీవితాన్ని క్రీస్తు ఎంత నమ్మకంగా నడిపించారో, మిమ్ములను కూడా నడిపించాలని ప్రార్థిస్తూ, దేవుని నామానికి స్తోత్రములు, ఆమేన్.



## నాకు వెలుగైయున్న యేసు నా మార్గం, సత్యం, జీవం

**శ్రీమతి సునీత, అమెరికా**

మేము హిందూ సాంప్రదాయానికి చెందిన వారము. వెంకట సుబ్బమ్మ గారు, మా అమ్మమ్మ గారు వారి పంతులమ్మ గురవమ్మ గారి ద్వారా బాల్యంలోనే క్రైస్తవ విశ్వాసాన్ని కల్గినవారు ఎవరో ఆమెకు క్రీస్తే మార్గము, సత్యము, జీవమని బోధించడంవల్ల. అదే కాక సత్యమును మీరు తెలిసికుంటారు, సత్యము మిమ్ములను స్వతంత్రులను చేస్తుంది. ఈ వాక్యాలన్నీ నిజంగా నమ్మ దగినవే. లోకానికి వెలుగైయున్న క్రీస్తును నా స్వంత రక్షకునిగా స్వీకరించాను. ఆయనే ఈ లోకంలో చీకటిని పారద్రోలగలడు. నేను యవ్వనంలో అడుగు పెట్టిన రోజులో దేవుని నమ్మాను.

మా అమ్మమ్మ నాకు దేవుని యెడల విశ్వాసాన్ని గూర్చి సజీవుడైన దేవుని నమ్మడం సంపూర్ణ సమర్పణా జీవిత మనియు, కేవలము ఆచార వ్యవహారాలు పూజలు కాదనీ, నిజదేవున్ని చేరాలంటే బైబిలు మాత్రమే మార్గమని, ఈ సత్యాలన్నీ పూర్తిగా నమ్మాను. అప్పట్లో నా వయస్సు 19 సం॥ముల నా సహాధ్యాయులతో కాలేజీ విహార యాత్ర పై ప్రముఖ హిందువుల పుణ్యక్షేత్రమైన వారణాసి (కాశి) దర్శించాలని వెళ్ళాము. అప్పటికే పూజలు చేయని నేను క్రీస్తు లో విశ్వాసిని గనుక దారిలోనే నా హృదయం చాలా కలవరంతో నిండిపోయింది. ఆ దేవాలయాన్ని దర్శించడానికి యిష్టపడలేదు.

నా తరగతిలో స్నేహితులతో పాటు వెళ్ళడం తప్పలేదు. పూజకు కావలసిన సామాగ్రి అందరితో పాటు కొన్నాను. అందరితో పాటు

దేవాలయంలో పూజలో పాల్గొన్నాను. ప్రతి పని పూర్తి చేసికొని నా గదిలో చేరాను. ఆ రాత్రి నాకు కలత నిదుర పట్టింది. ఆ తర్వాత ఒక దర్శనాన్ని చూచాను. నేనొక గదిలో బంధీనైనట్లుగా ఆ దర్శనంలో చూచాను. గది నాలుగు మూలలా హిందూ దేవతల చిత్ర పటాలు తగిలించి అందంగా అలంకరింపబడి ఉన్నాయి.

ఆ పటాలన్నీ నా దృష్టి ముందే తీవ్రంగా కదలాడి నన్ను తీవ్రంగా కలత పెట్టసాగాయి. నేను మౌనంగా యేసుక్రీస్తును ప్రార్థించసాగాను. దేవుడెందుకు నాకీ అవకాశం కల్గించాలి? నేను నమ్మకపోయినా ఈ ప్రయాణం ఎలా కొనసాగించాను? యిలా ఆలోచిస్తూ ఉండగనె నేను ప్రార్థిస్తూ ఉండగనె తక్షణం, గొప్ప కాంతి ఒక్క క్షణంలో ఒక మూల నుండి ప్రకాశవంతంగా విరజిమ్ముట ఆరంభమైంది. కొద్దిసేపట్లోనే ధగధగమనే కాంతివంతమైన వెలుగులో నిండిపోయింది. అప్పుడు నాకు ఆ దర్శనము యొక్క గూఢార్థము అసలు అర్థం కాలేదు.

మా అమ్మ పిన్ని కుమార్తెలిద్దరూ నాకు పెద్ద పిన్ని, చిన్న పిన్నిగా విజయలక్ష్మి, విజయకుమారి తాతినేని విజయవాడలో ఉంటారు. వారు గొప్ప విశ్వాసులు బాప్తిస్మ అనుభవంతో దర్శనాలు, మెల్లని స్వరంతో దేవుని మాటలు వినుట మాకు తెలుసు.

అపొస్త 2:43 వీరు అపోస్తలుల బోధయందును, సహవాస మందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందు ఎడతెగక ఉండిరి. ఆ అనుభవంలో ఏడు మంది విశ్వాసులలో ఆరంభమైన కృపానిధి సంఘ సభ్యులుగా మాతో ఎంతో ఆత్మీయమైన సందేశాలు, అనుభవాలు పంచుకునేవారు.



మా నాన్న గార్కి విశాఖపట్నంలో ఉద్యోగం వచ్చింది. నేను, అమ్మ, నాన్న గారు విజయవాడ వచ్చినపుడు యిద్దరి బంధువుల మధ్య కొంత కాలం గడిపి దేవుని పుస్తకాలు ఆత్మీయాహారానికి అనువైన వనరులన్నీ అందుకునేవారం. కొన్ని సంవత్సరాల క్రితం నేను అమెరికా లో ఫార్మసీలో పెద్ద ఉద్యోగం కొరకు ప్రయత్నించగా వెంటనే లభించింది. దేవుడే నాకు వెలుగుగా దారి చూపియున్నారు. గతంలో ఆ వెలుగును గూర్చిన దర్శనం మా చిన్న పిన్ని విజయకుమారి గార్కి చెప్పగానే యీ అనుభవము కేవలము దేవుని ఆశీర్వాదమని, యెషయా 60:1లో ఉన్నది.

నీకు వెలుగు వచ్చియున్నది. లెమ్ము తేజరిల్లుము. యెహోవా మహిమ నీ మీద ఉదయించెను. “మనుష్యులు మీ సత్క్రియలను చూచు నట్లు వారి యెదుట మీ వెలుగును ప్రకాశింప నీయుడి” అనే మాట అర్థం అయింది. యిదే దేవుని ఉనికిగా, నా రక్షణ స్థిరతగా గుర్తించాను. యెహోవా నాకు వెలుగాయెను. యెహోవా నాకు రక్షణాయే. నా ప్రాణ దుర్గమయ్యెను. నేనెవరికి ఎన్నడు భయపడను. ఆ పాట గుర్తుకు వచ్చింది. హెబ్రి 13:5, నిన్ను ఏ మాత్రము విడువను. నిన్ను ఎన్నడు ఎడబాయను అని ఆయనే చెప్పెను కదా, కాబట్టి ప్రభువు నాకు సహాయకుడు, నేను భయపడను. నరమాత్రుడు నాకేమి చేయగలడు ? దేవుని వాక్యాలన్నీ నాకు చాలా ధైర్యమిచ్చాయి. దేవుడు నాతో ఉండి నడిపించి నా యెడల శ్రద్ధ కల్గియుండుట నాకెంత నిబ్బరము !

ఈ క్రొత్త సంతోషము నాకు మరింతగా విశ్వాసము కల్గించింది. అప్పటి నుండి అన్ని వివిధ నమ్మకాల నుండి దూరమై క్రీస్తును మాత్రమే వెంబడించుటకు నిశ్చయత కల్గి ఉన్నాను. 1995 సంవత్సరములో ప్రముఖ ధనికుడైన డాక్టరు గారి అబ్బాయి, అతను కూడా డాక్టరే, వారితో నాకు హిందూ పద్ధతిలో వివాహం జరిగింది. మా అత్తగారు బంధువులంతా హిందువులు గనుక నా విశ్వాసాన్ని గూర్చి వారికి తెలియదు. నా విశ్వాసం

వారి మధ్య భయంతో సడలిపోసాగింది. అంతలో బాబు పుట్టాడు. రోహన్ పేరు పెట్టాము. విధి వశాత్తు మరొక దుర్ఘటన. నా భర్త ఆకస్మిక మరణము. నా భర్త డాక్టరు కోర్సులో పి.జి. చదివేరోజుల్లోనే జరిగింది. నిశ్చేష్టురాలిగా నిలిచాను.

నేను విశాఖలో ఫార్మసీలో ఎన్ని డిగ్రీల చదువుందో అంతా చదివాను. దేవుడు సదా నాతో ఉన్నాడు. నా చదువు, ఉద్యోగము అన్నింటిలో నన్ను అధికస్థాయిలో నిల్పారు. ఒంటరిగా అమెరికా బాబుతో చేరాను. ధైర్యంగా ఉద్యోగం చేస్తూ బాబును చదివించుకోగల్గాను. పెద్ద పిన్ని, చిన్న పిన్ని సంతానము అందరూ వివిధ ప్రాంతములలో అమెరికాలోనే ఉన్నారు. కొందరు స్నేహితులు కూడా ఉన్నారు.

విజయవాడ కృపానిధి సంఘంలో ఒకరైన గ్రేస్‌విజయ టీచర్ ఆంటీ మా అమ్మమ్మ గార్కి అతి సన్నిహితులు. మా స్వంత పిన్నితో కలిసి చదివారు. ఆమె సుగుణ పిన్నికి ఫ్రెండ్. గ్రేస్ ఆంటీ తన ముగ్గురు బిడ్డలు కూడా అమెరికాలో స్థిరపడినందువల్ల ఎక్కువ కాలము అమెరికాలో ఉంటూ నాలాంటి ఒంటరి వాళ్ళతో పరిచయాలు పెంచుకొని క్రీస్తు ప్రేమను పంచుతూ ప్రార్థించేవారు. అమ్మతో ఆమెను ఒకసారి సందర్శించి ఆనందించాము. ఆమె నా వలె ఒంటిరిగా ఉంటున్న రాధిక, హరితారెడ్డి వీరు పి.హెచ్.డి. చదువులో చాలా బాధ్యతలున్నను క్రీస్తుతో అతి సన్నిహితంగా ఉంటూ మంచి క్రైస్తవ సాక్షాన్ని పంచే మంచి అమ్మాయిలు. గ్రేస్ ఆంటీ నన్ను వారితో పరిచయం చేయగా, వారు నన్ను నా విశ్వాసాన్ని గౌరవంగా ప్రేమగా ఆదరించి ఫోను ద్వారా మంచి సహవాసం మరొక విశ్వాసి అబీగయేల్ డేవిడ్ గారితో అంతా కలిసి రోజూ ప్రార్థించే పధకం వేసుకొని ఆత్మీయ జీవితంలో సాగిపోతున్నాము. దేవునికి స్తోత్రం.



అయితే నేను ఒంటరి పిచ్చుకగా, యవ్వనంలో విధవగా జీవిస్తూ దేవుని శిలువను ఆశ్రయించి నా భవిష్యత్తుకై ప్రార్థిస్తూ ఉండగా, మరొక దర్శనం కల్గింది. ఈ సారి వింత కాంతి కన్పించి నా బాబును నా నుండి దూరంగా తీసికొని పోతున్న దృశ్యము. ఎందుకో నా వెనుకగా కొందరు మనుష్యుల గుంపు ఏడుస్తూ నిలిచారు. ఆ రాత్రే నా జీవితానికి మరొక గొప్ప మలుపు. నన్ను నేను మరొకసారి భారంతో ప్రార్థించి నా జీవితాన్ని క్రీస్తు పాదాల పై సమర్పించి సంపూర్ణంగా మొదటి విశ్వాసులతో నిలబడ్డాను.

దేవునితో నా నడకను క్రమ పద్ధతిలో నడిపిస్తూ దేవుని సన్నిధిని అతి సన్నిహితంగా రోజూ వెదికాను. మా అమ్మ గారు కూడా విశ్వాసంతో స్థిరపడి బాప్తిస్మం తీసికొని నన్ను ఫోనులు, ఉత్తరాల ద్వారా విశ్వాసంతో ధైర్య పరచడం విజయవాడ లో బంధువుల ప్రార్ధనలు, సలహాలు ఆత్మీయంగా నన్ను నిలబెట్టాయి.

నాకొక మంచి స్వంత యిల్లును దేవుడిచ్చారు. నా బాబు చదువు సవ్యంగా సాగిపోతుంది. నాకీ జీవితం చాలు ప్రభూ అని స్తుతిస్తున్న నాకు ఆకస్మాత్తుగా సైతాను శ్రమతో నన్ను కృంగ దీసింది. భయంకరమైన తలనొప్పి, అసహనం ఆవరించాయి. ఒకరోజు వాంతితో తలతిరగడం ప్రమాద పరిస్థితుల్లో 911 పోలీసు కారు సహాయంతో ఎమర్జెన్సీ పరీక్షలు మొదలగు వైద్యం వెంటనే అందడం, దేవుని దయ, నరాల బలహీనత గుండె పోటు వంటి బాధ చివరకు వైద్య పరీక్షల ఫలితంగా మెదడులో కణిత అన్నారు. దానికి తారీఖు నిర్ణయించి ఆపరేషన్‌కై సిద్ధం చేసారు. యీ నా బాధలో ఎందరో ప్రార్థించారు. నా ఆఫీసు యాజమాన్యం నన్ను వెన్నంటి తోడుగా ఉండి, నా ఏకాంత జీవితంలో ఆలంబనగా దేవుడే

నిలబెట్టారు. బంధువుల సంతానమంతా అమెరికాలో ఉన్నారు గనుక, రాధిక, హరితారెడ్డి అబీగయేలు అక్క గ్రేస్‌టీచర్ ఆంటీ వీరంతా క్రమంగా నా ఆరోగ్య పరిస్థితులు సంప్రదింపులు ఇండియాతో అమెరికాలో ఉధృతంగా జరిపి నాకు దిగులు చింత రానీయక ఫోనులో ప్రార్థనా సహవాసం తగిన ధైర్యాన్నిచ్చి ఎంతగానో ఆదరించారు. నా కొడుకు రోహన్ చాలా నిబ్బరంగా ధైర్యంగా ఉంటూ నాకు సహకారిగా ఉన్నాడు. దేవునికి స్తుతి. హల్లెలూయా.

మా పిన్ని బిడ్డలు నా గూర్చిన సమాచారం మా తల్లిదండ్రులకు సకాలమున కందించి వారు నా ఆపరేషన్ తర్వాత కోలుకొనే రోజుల్లో అండగా నిలిచారు. వీరంతా ప్రభువు విశ్వాసులే. మా ఆఫీసు వారి సన్నిహితులు కూడా ప్రార్థించారు. వారి వారి స్నేహితులతో బాలగోలి విజయవాడ అమ్మాయి గొప్ప విశ్వాసి నేను తెలియకపోయినా ప్రార్థించి పరిశుద్ధాత్మ తోడుగా స్వస్థత యిస్తారనే నిశ్చయత కల్గి, ఆమె అనుకోని రీతిగా గ్రేస్ ఆంటీ ద్వారా ఫోనులో ప్రార్థించి, స్వయంగా మేరీ లేండ్‌లో నన్ను దర్శించి ప్రార్థించడం గొప్ప విశేషము.

ఇదంతా ప్రభువు సంకల్పంతో ఆత్మీయుల ఆదరణ నిచ్చి పూర్తిగా స్వస్థత నిచ్చి అతి స్వల్ప వ్యవధిలో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించే అర్హత నిచ్చారు. నిశ్చయముగా యిది నా జీవితంలో జరిగిన అద్భుతమే. దేవునికి ఎంతగానో కృతజ్ఞత తెల్పాను.

నాకైతే ఈ అనుభవాలన్నీ అసమానమాన నిబ్బరమైన విశ్వాసం క్రీస్తులో నిలిచి యుండే రీతిగా నన్ను స్థిరపరిచాయి. ఏ స్థితికైనా, క్రీస్తు ప్రభువు తప్ప మరెవ్వరూ ఒకరి జీవితంలో గొప్ప రక్షకునిగా ఉండతడు. క్రీస్తే గొప్ప రక్షకుడు నా ప్రభువు.



క్రీస్తును నమ్మిన చదవరులందరకూ నేను చాలా నిశ్చయతతో ప్రోత్సహించే సత్యమేమనగా క్రీస్తుతో క్రైస్తవ జీవితంలో స్థిరంగా ఉండి సాగిపోవాలని. జీవితంలో ఎట్టి శ్రమలు, సవాళ్ళు ఎదురైనా, అవాంఛనీయమైన ఆకస్మిక విపత్తులు సంభవించినా, ఏ రకమైన గందరగోళ పరిస్థితులెదురైనా, దేవుడైన క్రీస్తుకు గల పరిశుద్ధాత్మ శక్తికి మించినది ఏ శక్తీ యీ లోకంలో లేదు.

హల్లెలూయా!

*జకర్యా 4:6-7 శక్తి చేకాదు, బలముచే కాదు,*
*ఆత్మతో ప్రభువు వలననే జరుగును.*

## తరతరాలల్లో యుగయుగాల్లో యేసు నా అధిపతి, సుశీల

మాది సాంప్రదాయికంగా నిష్టగల హైందవ కుటుంబము. బంధువులంతా విగ్రహారాధికులే. అన్య దేశస్తుల మతము క్రైస్తవ మతమనే భ్రమ. క్రైస్తవ్యం మతం కాదు మార్పు అని మా అమ్మ వెంకట సుబ్బమ్మ గారు నేర్పారు. నా పేరు సుశీల క్రీస్తులో నమ్మకాన్ని అమ్మదగ్గర నేర్చుకున్నాను. పాపులను శిక్షించక రక్షించే రక్షకుడు యేసు క్రీస్తయితే, భగతద్గీతలో దుష్ట శిక్షణ, శిక్షరక్షణ మాటలో భావాల తేడా గ్రహించాను.

అమ్మ క్రీస్తును నమ్మి, జీవితాంతం మంచి విశ్వాసంతో గడిపి, మహిమలో ప్రవేశించి మంచి క్రైస్తవ సమాధి చేయిబడ్డారు. ఆమె బాల్యంలో ఎలిమెంటరీ స్కూలు పంతులమ్మగారు హిందూమతం నుండి క్రైస్తవవు రాలిగా మారిన గురువమ్మగారు. వారి సాక్ష్యము ద్వారా తన విద్యార్థుల నెందరినో ప్రభావితము చేశారు. సాధు సుందరసింగ్ గారి మీటింగ్‌లకు పరుగెత్తేవారట. వారి మాటలు ప్రతిచోటా క్రీస్తుకు సాక్ష్యంగా ఉండేవి. రహస్య బాప్తీస్మం అనుభవం. మా తోబుట్టువులందరినీ భక్తితో పెంచారు. నాన్నగారు పూజలు చేసేవారు.

మా వివాహాలు మాత్రం హిందూ ఆచారాల్లో జరిగించుట తప్పలేదు. హిందూ సంస్కృతిలో నిష్టగల పూజలతో క్రీస్తును బహిరంగంగా ఒప్పుకోలేని శక్తి హీనత.

నీ ప్రవర్తనను, నీ పాపమును, నీ క్రియలను, నీ స్థితిని, నీ అర్పణ, నీ దేవుని, నిన్ను నీవు జ్ఞాపకంచేసికో. పాపం చేయుటకు వాడుకగా ఉన్నావా? గ్రహింపులేనివానిగా ఉన్నావా? శాపగ్రస్తుడివిగా ఉండి



పోతావా? దేవునిని ఆరాధించి స్తుతించి సేవించడంలో ఎంత నిర్లక్ష్యం చేస్తున్నావో గ్రహించావా? యిట్టి భావాల అంతఘర్షణలో నలిగిపోయాను. గుండెల్లో దడ, నేరభావనతో పశ్చాత్తాపంతో ప్రార్థించడం ఆరంభించాను.

దేవుని కృప ఉత్తమమైనది, ఘనమైనది, బలమైనది, అధికమైనది, విడిచిపోనిది, తోడైయుండేది. నిరంతరం నిలిచేది అనే గ్రహింపుతో ఆలోచించడం ఆరంభించాను. నా భర్తగార్కి పెద్ద ఆఫీసరుగా వివిధ ప్రాంతాల్లో ఉద్యోగరీత్యా తిరగడం వల్ల బిడ్డలను విశాల భావాలు, మంచి పద్ధతులు, దేవుని దయలో, మనుష్యుల దయలో సాగిపోయారు. కేరళాలో ఉన్న రోజుల్లో యింటిగలవారు మంచి క్రైస్తవులు. నా బిడ్డలు మంచి సండేస్కూలులో ప్రవేశం బైబిలు వాక్యాలు కంఠతా, పాటలు ప్రార్థన నారు మడిగా నేర్చుకోగల్గారు.

ఏ దేశమేగినా, ఎందుకాలిడినా మరువక క్రీస్తును ప్రార్థించుచూ వచ్చాను. దేవుని అద్భుత హస్తం తోడై మమ్ములను నడిపించేది.

బిడ్డలకు వివాహాల వయస్సులో మరలా హిందూ పద్ధతులు అవలంబించడం తప్పలేదు. తెలిసి చేసిన యీ దోషం వల్ల దుఃఖం, వేదన, అనారోగాలు వెన్నంటాయి. నాకు గుండెల్లో దడ, ఆయాసం ఎక్కువై వైద్య పరీక్షల ఫలితంగా గుండె ఆపరేషన్ తప్పదన్నారు. మనస్సు బాధలో కృంగిపోయింది. అమ్మ అధికంగా ప్రేమించిన చెల్లి హనుమాయమ్మ గారి యిద్దరి కుమార్తెలు విజయలక్ష్మి, విజయకుమారి గార్లు గొప్ప విశ్వాసులు. కృపానిధి సంఘంలో మూల స్థంబాలు. ప్రార్థన, సహవాసం, రొట్టె విరుచుట, వాక్య పరిచర్యలలో ఎడతెగక ఉండేవారు. వారి ఆధ్యాత్మికత ఆదర్శంగా నేను నెమ్మది పొందాను. ప్రభువు మాట్లాడే అనుభవాలు, ఉపవాసాలు వారి ద్వారా ఫోనులో హెచ్చరికలు నాకు ఊపిరిపోసాయి.

ఒకసారి గుండె చాలా నీరసంగా ఉండి ఆస్పత్రికి వెళ్ళేదారిలో మౌనంగా దేవునికి మొర్రపెట్టాను.

కీర్తనలు 34:4, గాఢాంధకారపు లోయలో సంచరించినను ఏ అపాయమునకు భయపడను.

మత్తయి 11:28, ప్రయాసపడి భారము మోమువారలారా రండి. మీకు విశ్రాంతి నిస్తాను. ఈ వాక్యాలన్నీ ధ్యానిస్తూ కళ్ళు మూసుకున్నను. స్వరాన్ని విన్నాను "సమాధి నుండి నిన్ను లేపుతున్నాను. పక్షిరాజు యవ్వనము యిస్తున్నాను కలత చెందవద్దు"

కీర్తనలు 62:12, కృప చూపుట నీది మా బలమును నీదే అని సెలవిచ్చిన దేవుడవు ప్రభువా, అని స్తుతించాను. "స్వస్థతనిచ్చే దేవుడవు నీవే. ఈ కష్టకాలంలో నీవు మాట యిచ్చావు గనుక డాక్టరు గారి ద్వారా నీ స్వరాన్ని వినిపించండి" అని ప్రార్థించాను. వైద్య పరీక్షలో ఆపరేషన్ అవసరతలేదన్నారు. హల్లెలూయా! ప్రభువు రక్తం ద్వారా ఆయన గాయాల ద్వారా మనకు స్వస్థత. వ్యాధి నుండి పాపం నుండి, ధర్మశాస్త్రము నుండి, చీకటినుండి, లోకం నుండి శిక్షా విధి నుండి మరణం నుండి విడుదల నిచ్చే దేవుడు నా దేవుడు.

విశాఖపట్నంలో ఉంటున్నాము. అక్కడకూడా మంచి విశ్వాసుల సహవాసం ప్రభువిచ్చారు. నీవు దాగిన చోటులో నీవు పుష్పించి ఫలించు అనే భావంతో సాక్ష్యం నా యింటి చాకలమ్మాయితో ప్రారంభించాను. ఆమె తన చుట్టుప్రక్కవారితో క్రీస్తును గూర్చి ప్రకటిస్తూ ఒకరు మరొకరికందించే దీపకాంతి ప్రకాశమానమై చిన్ని సంఘంగా 60 మంది సభ్యులతో దిగ్విజయంగా కొనసాగుతుంది. నాకు బాప్తీస్మ అనుభం కావాలనే ఆశ. స్వేచ్ఛగా ఆరాధనకు నా భర్త సహకారం తక్కువ.



నిర్బంధమైన పరిస్థితులలో నన్ను నేను సమర్పించుకొని రక్షణ స్థిరత్వము, బాప్తీస్మముకై కనిపెట్టి ప్రార్థించాను.

యేసు మనలను ఏర్పరచుకొన్నారు. పాప శాపము మరణం నుండి విడిపించ సమర్థుడు, సమాధానకర్త. వర్థిల్లచేసి సంపూర్ణులుగా చేయగలరు. రాజులుగా యాజకులుగా రాజ్యవారసులగా చేయు దేవుని అనుగ్రహముకై పశ్చాత్తాపంతో ప్రార్థించుచుండగనె బలమైన శక్తి నన్ను ఆవరించింది. "ఆత్మీయ ప్రేరేపణ స్పష్టంగా ఉంది. ధైర్యంతో స్థానిక పాస్టరు గారి ద్వారా 1997 సం॥లో బాప్తీస్మం తీసికున్నాను. రక్షణానుభవం అదే. అనేక సంవత్సరాలుగా లేని స్థిరత, నెమ్మది, శాంతి, దైవ ప్రేమ పరిశుద్ధాత్మ ఉనికి ఆ రోజు నుండి ప్రతి రోజూ అనుభవిస్తున్నాను.

వాక్య పఠనం, ఎడారిలో సెలయేర్లు రోజూ నాకు ఆత్మీయాహారం. అమ్మ నాకు ఆత్మీయ పాఠాలు నేర్పింది. వివిధ సమయాల్లో అనేక విశ్వాసుల అనుభవాల్లో కొన్ని ముఖ్య సత్యాలు నేర్చుకున్నాను. వాటినే నా బిడ్డలకు సందేశానందిస్తున్నాను.

<u>Be Still</u> ఊరక నిలిచిచూడిడి. ఓర్పుతో కనిపెట్టి అద్భుతాలు చూడండి. యాకోబు 4:8, ద్విమనస్సు విడనాడాలి. మీ మాట సూటిగా స్వచ్ఛంగా, ఖచ్చితంగా ఉండాలి. మనస్సులో యోచన, క్రియలో సూచన ఏకీభవించాలి.

<u>Be Holy</u> కీర్తనలు 47:6,8 పరిశుద్ధ సింహాసనము పై రాజు అన్య జనులకును రాజు. యేసు క్రీస్తు అందరికి ప్రభువు. ఆయన పరిశుదద్ధుడు. మనమును పవిత్ర జీవితాన్ని గడపాలి.

ఎఫెస్సి 6:10-18, కొలస్సి 3:17, దేవుని వాక్యం చదవాలి. దానిలోని మహిమను తెలిసికొనుటలో ఆనందము, సంతోషము

సమాధానము. వాక్యాన్ని జీవితాలకు అన్వయించుకొని వాక్యాధారంగా జీవించాలి.

యాకోబు 4:7 దేవునికి లోబడి యుండుటకును అపవాదిని ఎదురించుటకును శక్తి కల్గించే సర్వాంగ కవచాన్ని ధరించాలి.

కీర్తనలు 34:7, ప్రభువు దూతలకు సెలవిచ్చి అదనముగా రక్షణ భద్రతనిచ్చే దేవుడు.

## Be Obedient & Submissive

తన్నుతాను తగ్గించుకొని, దేవునికి లోబడాలి. దేవుని బలిష్ఠమైన చేతి క్రింద దీనమనస్సుతో మెలగాలి. యితరులపై ఆసక్తితో సహాయపడాలి. క్రీస్తు సిలువ మరణము వరకు విధేయత చూపిన మాదిరి అనుసరించాలి.

## Be Steadfast

కొలస్సి 4:2, ప్రార్థన యందు నిలకడగా నిబ్బరంగా కృతజ్ఞతతో, మెళకువతో జీవించాలి. ఫిలిప్పి 4:6-9, చింతకు దూరంగా ఉండండి సమస్త జ్ఞానమునకు మించిన శాంతి పొందండి. ఏవి దేవుని దృష్టికి రమ్యమో వాటిని చేయండి సమాధానకర్త ఎల్లపుడు తోడునీడగా నిరంతరము నడిపిస్తూ మీతో ఉంటారు.

మా అమ్మ జీవితం నాకు ఆదర్శం. ఆమె పంచసూత్రాలు ప్రార్థనా శక్తి నాకు మాదిరి. సామెతలు 31:30, యెహోవాయందు భయభక్తులు గల స్త్రీ కొనియాడబడును. సూసన్నావెస్లీ వలె మా అందరి కోసం ప్రతి రోజు ప్రార్థన విజ్ఞాపన చేసేవారు. ఆమె సజీవంగా ఉన్న రోజుల్లో చెల్లి సుగుణ అకస్మిక మరణం, యిద్దరు అన్నయ్యల గుండె పోటుతో మరణించినా మా విశ్వాసం చలించలేదు.



క్రీస్తు ప్రేమకు దూరం కాలేదు, ఆమె మాటలు జీవపు ఊట. కపటము, కుయుక్తి తెలీదు. పరుషవాక్కు ఏనాడూ నోట రానీయలేదు. భక్తుల జీవిత చరిత్రలు చదివి చెప్పేవారు. పగిలిన హృదయంతో విరిగిన, మనస్సుతో చేసే ప్రార్థనలో ఎక్కువ నమ్మకంగా ఉన్నారు. ఆమె మాతో నిలిచి నన్ను విశ్వాసిగా స్థిరపరచింది. నేను నా బిడ్డలను స్థిరపరచాలనే నా జీవిత ధ్యేయం.

పెద్ద కుమార్తె సుజాత, కుమారుడు మంచి వ్యక్తిత్వము కల్గి మంచి ఉద్యోగాల్లో ఉన్నారు. విశ్వాసులు కావాలని నా ప్రార్థన.

మా అమ్మాయి సునీత చిన్నతనము నుండి క్రీస్తు భక్తిని అలవరచు కొంది. హిందూ వివాహం ఒక ఘనమైన డాక్టరు గారి కుమారుడు డాక్టరుతో జరిగింది. 5 సం॥రాల వివాహ జీవితంలో ఒకమగ బిడ్డ రోహిత్ ఆమెకు ఆశాజ్యోతి. భర్త అకస్మిక మరణం ఆమెను కృంగదీసింది. వెన్ను విరిగిన నిస్సత్తువలో దేవుడే నిలబెట్టి అమెరికాలో ఉద్యోగిగా నేడు మంచి గృహమిచ్చి దేవుని రక్షణలో జీవిస్తుంది.

నా చెల్లి సుగుణతో హై స్కూలులో సహ విద్యార్థిగా, గ్రేస్ విజయ టీచరు గారు మా చెల్లి విజయకుమారికి ఉపాధ్యాయిని. మాకు ఫ్యామిలీ ఫ్రెండ్‌గా, అమ్మకు ప్రార్థనా సహవాసిగా, మాకు ఆత్మీయ బలాన్నందించె ఎన్నో పుస్తకాలు అందించి ప్రార్థించి, కష్టాలలో ధైర్యపరిచిన ఆమె అమెరికాలో ముగ్గురు బిడ్డలతో స్థిరపడి నా బిడ్డకు ఆత్మీయ తల్లిగా కొందరు భక్తిగల అమ్మాయిలను పరిచయం చేశారు.

రాధిక, హరితలు రీసర్చి విద్యార్థినులు. చాలా వరకు ప్రతి రోజు ఫోను ద్వారా ప్రార్థనా సహవాసమందిస్తున్నారు. మరి కొందరు బాల, అబీగయేలు సిస్టర్ కూడా సునీతకు అండగా నిలిచారు.

సునీత జీవితంలో అనేక తుఫానును ఎదుర్కొంది అకస్మాత్తుగా తలనొప్పితో విలవిల్లాడి ఆస్పత్రిలో బ్రెయిన్ ట్యూమరు బాధతో ఆస్పత్రి పాలయింది. దగ్గర నా అనేవారు లేరు. దూరంగా ఉంటున్న బంధువులు రాలేని పరిస్థితుల్లో, ఆమె ఉద్యోగ అధికారులు, సహోద్యోగుల సమీక్షలో ఆపరేషన్ సవ్యంగా జరిగింది.

ఎందరో ప్రార్థించారు. మా బంధువులు రోజూ ఫోను ద్వారా వివరాలు ఇండియాలోనున్న మాకు చేరవేస్తూ ధైర్యపరచారు. స్వస్థతనిచ్చే దేవుడు ఆశ్చర్యరీతిగా స్వస్థపరచి సంపూర్ణ జ్ఞాపక శక్తితో తిరిగి ఉద్యోగ ప్రవేశం వల్ల నెమ్మదితో జీవించే కృపనిచ్చారు.

మా జీవితాల్లో దేవుడు చూపిన ఉపకారములకు నేనేమి చెల్లింతును? రక్షణ పాత్రను చేబూని అర్పించే కృతజ్ఞతగల జీవితాన్ని నా దేవునికి సమర్పిస్తున్నాను.

**తరతరాలలో యుగయుగాల్లో యేసే నా అధిపతి.**



## నమ్మదగిన యేసు నా రక్షకుడు

**సుధా చేపూరి, అమెరికా**



నా బాల్యము ఆర్థికంగా గొప్ప స్థోమతగల హిందూ ఆచారాల్లో మునిగితేలే సాంప్రదాయ కుటుంబంలో గడిపాను. విజయవాడలో పంచశీల పేరుతో ఎన్నో బంగారం అమ్మే షాపులు చాలా పేరు గడించాయి. మాది అదే వ్యాపారం. ఎన్ని ఆస్తులు, బలగం ఉన్నా మా హృదయాల్లో శాంతి నెమ్మదిలేదు.

మా అమ్మ పార్వతి గారు క్రీస్తును కనుగొన్నారు ఆమె మా చిన్నతనం నుండి క్రీస్తు ప్రేమ ఉపదేశాలు ప్రబోధించేవారు. మా నాన్న గారు మాత్రం త్రాగుబోతుగా వ్యర్థ జీవితాన్ని గడిపేవారు. నేను సుధను, మా చెల్లి తమ్ముడుతో సహా ముగ్గురము. యిట్టి విచ్ఛిన్నమైన కుటుంబంలో తీరని వ్యథతో కూడిన బాల్యాన్ని గడిపాము. కేవలము ఈ వ్యసనమువల్ల మా అమ్మను చావమోది గట్టిగా అరుస్తూ ఘర్షణ పడడం మా పసి హృదయాల్ని గాయపర్చేది.

నానగారిపట్ల గౌరవము, ప్రేమకు బదులుగా భయం ఉండేది. పెద్దబిడ్డగా నాకు అమ్మను గూర్చిన బెంగతో కుమిలిపోయేదాన్ని. అబ్బో! ఎంతో తీవ్రమైన క్షోభతో నలిగిపోయేదాన్ని. మా జీవితాలు చిరిగిన విస్తరాకువలె చిందరవందరగా ఉండేది. అస్తవ్యస్తంగా ఉండే గలిబిలి జీవితం గడిపాము. ఆదివారం ప్రభుదినం క్రమంగా ఆచరిస్తూ ఆలయానికి వెళ్ళేదానిని. క్రైస్తవ పాఠశాలలో విద్యాభ్యాసం గనుక యేసుక్రీస్తు అందరి దేవుళ్ళలో ఒకరై ఉంటారని భ్రమలో ఉండేదాన్ని. 17 సంవత్సరాల కాల వ్యవధిలో నాకు క్రీస్తు ఒక్కరే నిజదేవుడని అవగాహన కల్గింది. క్రీస్తు

యేసు ఒక్కరే నిజమైన దేవుడనీ, అందరికీ ప్రభువని, లోక పాపాల్నిమోసే దేవుని గొర్రెపిల్ల అని, పాపాలు క్షమించి, రక్షించి, పరలోక వారసుల్ని చేసే పావనమూర్తిగా నిజదేవున్ని గుర్తించాను.

మేము ముగ్గురము నాన్నగారి వ్యసనాన్ని గూర్చి దుఃఖపడుతూ భయపడి దూరంగా గడిపేవారము. మా నాన్న గారు మా పరిస్థితి గమనించి, అయ్యో, నా త్రాగుడు వల్ల పిల్లలు, భార్య బెదిరిపోతున్నారని బాధతో ఎన్నో విధాల ఆ దురభ్యాసాన్ని రూపు మాపుకోవాలని వ్యర్థ ప్రయత్నాలన్నీ చేసి, విసిగిపోయి మానుకోలేక అలాగే గడిపేసెవారు.

ప్రత్యేకంగా మందులు వాడి మానాలని చూచేవారు ఏమీ మార్పులేదు. ప్రతిసారి, పెద్ద తగువుతో ప్రతి రోజు అంతమయ్యేది. నేను అమ్మతో కలిసి యేసుప్రభువు పాదాల చెంత నమ్మకంగా నాన్నగారి కొరకు కన్నీటితో విజ్ఞాపన చేసేవారము. విజ్ఞాపన ప్రార్థన బహుబలముకలది. ఆయన యొద్దకు వచ్చువారిని ఆయన ఎంతమాత్రం త్రోసివేయడు.

సామెతలు 2:11 బుద్ధి నిన్ను కాపాడును. వివేచన నీకు కావలికాయును. స్త్రీలు జ్ఞాన వివేకములు గలవారైతే తమ భర్తలను, బిడ్డలను దైవ చిత్తములోనికి నడిపించుకొనగలరు. ఆదివార ప్రసంగ సారాంశములో కొందరు భర్తలు నాబాలు వలె దుష్టత్వము చేత దైవ నియమము గ్రహించనివారిగా భక్తి హీనులు ఉంటే, జ్ఞానముగల స్త్రీ సత్యములోనికి నడిపిస్తుంది. సామెతలు 14:1 జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టుకొనును. కుటుంబాలను కాపాడుకోవాలంటే దైవజ్ఞానం, వివేకం కావాలి. జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము ఇప్పుడే మేల్కొని నిర్జీవ క్రియలు విడిచి, దేవుని పాదాలు ఆశ్రయించి ఆయనను నమ్మాలి.



అసలు మాకు ఆదివారం మందిరమునకు ఆహ్వానించిన ప్రథమ విశ్వాసి భారతి ఆంటీ, కృపా నిధి సంఘంలో ఏడుగురు మూల స్థంభాలలో ఒకరు. ఆత్మీయ బలాన్నిచ్చే మంచి ప్రసంగీకులైన పాస్టరు జేకబ్ జాన్‌గారి బోధల వల్ల మేమంతా భక్తిలో స్థిరపడ్డాము. స్త్రీలు అధిక సంఖ్యలో ఉన్నారు స్త్రీల కొరకు వారి ఆత్మీయ కుటుంబ అవసరతల కొరకు రేయి మొదటి జామున లేచి విజ్ఞాపన చేయాలి. గృహములలో సమాజములో దేవునికి వ్యతిరేకమైన ప్రతికార్యమును ఖండించి దేవుని వాక్యానుసారమైన జీవితం జీవించుటకు జ్ఞానం కలిగి ఉండాలి.

అరణ్యమైన యీ లోకంలో మనలను, మనబిడ్డలను గర్జించు సింహమైన సాతాను బారి నుండి తప్పించుటకై దేవుడే మనకు తోడుగా ఆశ్రయముగా ఉంటారు. క్షేమకరమైన సంతోషకరమైన జీవితం కొరకు కృతజ్ఞతతో ప్రార్థించుకొని మన హృదయము కుమ్మరించి కన్నీటితో దేవుని వేడుకుంటే సత్ఫలితాలు తప్పక పొందగలము." అని గంభీరంగా హృదయానికి హత్తుకొనే రీతిలో బోధించారు.

అమ్మతో నేను కూడా పట్టుదలతో ప్రార్థించాను. పరమాద్భుతం. ఆ రోజే నాన్నగారు ఆత్మీయంగా కదిలించబడి పశ్చాత్తాప ప్రార్థనతో సంపూర్ణ సమర్పణలో త్రాగుడు మానివేసారు. సరిక్రొత్త జీవితం క్రీస్తుతో పయనము. "ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో" 1 కొరింథి 6:16 ఈ వాక్యం అక్షరాలా అమ్మ జీవితంలో నెరవేరింది. హల్లెలూయ!!!

అదేరోజు నేను కూడా నాన్నగారి పరివర్తన బట్టి ఆరాధించి స్తుతించే ఒంటరి ప్రార్థన సమయంలో పరిశుద్ధాత్మ తాకిడిని అనుభవించాను. వింత ఆనందం, శాంతితో హృదయం నిండి పోయింది. 1 కొరింథి 6:2 అనుకూల సమయమందు నీ మనవి ఆలకించితిని. రక్షణదినమందు నిన్ను ఆదుకొంటిని. ఇదిగో రక్షణ దినము. ఈ మాటలు పదేపదే నాకు ఆత్మీయ ప్రేరేపణ ద్వారా జ్ఞప్తికి తేబడ్డాయి. ఆ వాక్య భాగాన్ని వెదకి,

గుర్తించి నా రక్షణ దినమిదే అని స్తుతించాను. నా పాపాలను క్షమించిన యేసు నా తండ్రిని కూడా క్షమించి క్రొత్త సంతోష జీవితాన్ని ప్రసాదించిన క్రీస్తు నమ్మదగిన దేవుడు, ప్రార్థనలు ఆలకించే దేవుడు, మా రక్షకుడు. ఆ దినం నుండి క్రొత్త ప్రేమలో కుటుంబమంతా క్రీస్తును వెంబడింప సాగాను.

కీర్తనలు 118:5 ఇరుకు నందుండి నేను మొఱ్ఱపెట్టితిని, విశాల స్థలమందు యెహోవా నాకు ఉత్తరమిచ్చెను.

కీర్తన 118:2,3,4 అది యెహోవావలన కలిగినది అది మనకు ఆశ్చర్యముగా కనబడుచున్నది. ఇది యెహోవా యేర్పాటు చేసిన దినము, దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము.

మా తల్లి పార్వతిగారికి తన 22 సంవత్సరాల కుటుంబ జీవితములో గొప్ప సుదినము. నాన్నగారు యిప్పటి వరకు మద్యాన్ని ముట్టలేదు. ఇట్టి గొప్ప మార్పును దేవుడు నాన్నగారికిచ్చారు. నాకు రక్షణా నందాన్నిచ్చారు, దేవునికి స్తోత్రం, హల్లెలూయ!

యేసే నిజమైన దేవుడు. నిత్యత్వము నిచ్చే గొప్ప ప్రభువు. అది మొదలుకొని ఎన్నో విలువైన గొప్ప అద్భుతాలు మా జీవితంలో ఆరంభమయ్యాయి. యెహోషువా వలె మేము "నేను నా యింటివారును యెహోవాను సేవించెదను" అనే అనుభవంలో ఉన్నాము. మా నాన్నగారు, అమ్మ, బంధువర్గములో మమ్ములను అత్యున్నత స్థితికి లేవనెత్తారు. బండపై అడుగులు స్థిరపరచారు. ఎత్తైన కొండపై ఎక్కించారు. స్తుతిగీతాలు మా నోట నుంచి క్రొత్త కీర్తనలు పాడి ఆరాధించాము.

ఎవరూ అందుకోలేని, ఊహించని రీతిగా గొప్ప సంబంధాన్ని అమెరికాలో ఉద్యోగిగా ప్రేమించే యోగ్యుడైన శ్రీకాంత్ గార్ని నాకు భర్తగా దేవుడే నిర్ణయించి ఘనంగా వివాహం జరిపించారు. నేను కూడా



అమెరికాలో ఒక్లోహోమాలో సుఖశ్శాంతులలో జీవించే ధన్యతనిచ్చారు. క్రీస్తును నమ్మిన గొప్ప భక్తులు హిందూ మతం నుండి మార్పుచెందిన కవిత కోటేశ్వరరావు గారి కుటుంబముతో పరిచయాన్నిచ్చారు.

కృపానిధి సంఖ సభ్యులు తాతినేని విజయకుమారి ఆంటీ, తాతినేని విజయలక్ష్మి ఆంటీ, గ్రేస్ విజయ టీచరు ఆంటీ వారి స్నేహితులు నాలాంటి విశ్వాసులు రాధిక, బాలగార్లతో ఆత్మీయ సంభాషణలతో నా జీవితం క్రీస్తులో బలపడుతూ సాగుతుంది. ఇది దేవుని కృప హల్లెలూయా! గత 22 సంవత్సరాలు మా అమ్మ పార్వతిగారు నాన్నగారి మార్పు కొరకు ఓర్పుతో కనిపెట్టి నిరీక్షణతో ప్రార్థించి ఫలితాన్ని పొందారు.

1 కొరింథి 13:4-8, ప్రేమ దీర్ఘకాలము సహించును దయ చూపించును, స్వప్రయోజనము విచారించుకొనదు, అన్నిటికి తాళు కొనును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును.

1 పేతురు 4:8, ప్రేమ అనేక పాపాలు కప్పును. నాన్నగార్ని అమ్మ ఎంతో ప్రేమతో ఓర్పుతో కనిపెట్టి సాధించారు. అన్ని కాలాలు, సమయాలు దేవుని ఆధీనంలో ఉన్నాయని అందరము విశ్వసించాము దేవుడే శిల్పి, నిర్మాణకుడు, సృష్టికర్త. ఆయనే మనలను నిర్మించెను, మనమాయనవారం. నిత్యత్వానికి అధిపతి ఆ తండ్రియే. అందుచేత మనము సంపూర్ణ నమ్మకాన్ని దేవుని పట్ల కల్గి ఉండాలి. దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు. ఊరకుండి నిలిచిచూడండి దేవుడు మన జీవితాల్లో ఘనమైన కార్యాలు చేయు గొప్ప కృపా సత్య సంపన్నుడు.

ప్రియ చదువరీ, నా మనస్సును తొలిచే ఒక ప్రశ్న నిరంతరం నన్ను ఆలోచింపజేస్తుంది. ఆ ప్రశ్న మిమ్ములను అడగాలని ఉంది. "దేవుడు

ఎంతైనా నమ్మదగినవాడు అయితే దేవుని పట్ల మనము నమ్మకస్తులముగా ఉంటున్నామా?"

మన జీవితాలు సవరించుకోవాలి. అది క్రీస్తుకే సాధ్యము. ఆయన కొరకు ప్రతి చోట సాక్షిగా ఉండాలి. ఆయన స్వారూప్యం మనలో ప్రతి బింబించాలి. ఆయన కోరినట్లు మనము అన్ని సమయాల్లో సంపూర్ణ చిత్తానికి లోబడి జీవించాలి. క్రీస్తే మార్గం, క్రీస్తే సత్యం, క్రీస్తే జీవం.

విలాప 3:23, ఆయన ఎంతైనా నమ్మదగిన దేవుడు అట్టి యోగ్యత నీకు నాకు కలగాలని ప్రార్థిస్తున్నాను.

*దేవునికి స్తోత్రం! హల్లెలూయా, ఆమేన్.*



## నా ప్రధాన యాజకుడు నా యేసు క్రీస్తే
## చిట్టిబాబు



మనము నమ్మదగిన వారము కాకపోయినా మనలను ఏర్పరచుకున్న దేవుడు నమ్మదగినవాడు. నేను ఉన్నవాడను, అనువాడనని స్పష్టంగా మోషేతో మాట్లాడి ఇశ్రాయేలును రక్షించిన దేవుడు పాపినైన నన్ను వెదకి రక్షించారు. కృపానిధి సంఘము ఏడుమంది స్త్రీల ప్రార్థనా ఫలితముగా నేను ఆ సంఘంలో రక్షించబడి నిలబడ్డ మగవారిలో ప్రథముడను.

భూమికి పునాదులు లేనప్పుడు దేవుడు తన ప్రణాళికలో ఏర్పరచుకొని తన చిత్తానుసారంగా నా జీవితాన్ని నడిపిస్తూ నా సాక్షాన్ని మీకందించే గొప్ప భాగ్యమిచ్చినందుకు దేవునికి స్తుతులు.

నేను పక్కా అన్యుల కుటుంబంలో విగ్రహారాధికుడిని. బ్రహ్మ, విష్ణు, శివుడు త్రిమూర్తులు ముక్కోటి దేవతలు మా వాళ్ళే అని తలంచేవాడిని బాల్యం నుండి దేవుణ్ని వెదికే మనస్సు ఉండేది. మా పిన్ని ఒక మంచి డాక్టరుగా విజయవాడలో ఉండేవారు. నా బాల్యం అంతా వారితో గడిపేవాణ్ని వారింటికి వచ్చే శ్రీ గణపతి సచ్చిదా నందమైసూరు స్వామిజీ దేవుళ్ళు గారితో మాట్లాడేవాడిని. ఆయన దేవుళ్ళతో మాట్లాడేవాడని నమ్మి హోమంలో పూలదండ నేస్తే విష్ణు మూర్తి మెడలో ధరించేస్తారని అంటే నేను గుడ్డివానిలా నమ్మేవాడిని. బాల్యంలో నాకు స్నేహితులంటే పిచ్చి ప్రేమ. రంగారావు అనే స్నేహితునికి ఒక బంగారు ఉంగరము చేయించి బహుమతిగాయిచ్చాను. అతను మా యింటికి వచ్చి నప్పుడెల్లా ఆ ఉంగరం చూచుకొని అది స్నేహబలం అని తలంచే వాడిని. నేను లయోలా కాలేజీలో ప్రవేశించాను. నా స్నేహితుడు M.P.C. నేను Bi.P.C. తీసుకున్నాము.

ఒక రోజు మా పిన్ని బాబాయి గార్లు కారులో గుడికి వెళ్ళే దారిలో మా స్నేహితున్ని చూచాను. మా తలిదండ్రులు భిలాయిలో ఉన్నారు. నన్ను పట్టించుకొనే స్నేహితుడు నేనిచ్చిన రింగు పోగొట్టాడు. నా జీవితం వ్యర్థం అని పించింది. బల్ల డ్రాయరు తీయగా నిద్ర మాత్రలు చూచి అవి పొడిచేసి త్రాగాను. నా పరిస్థితి మా పిన్ని, వాళ్ళబ్బాయిలు గమనించి గుంటూరుకు ఆస్పత్రిలో చికిత్స చేయగా బ్రతికాను. అది 1/2 గంటలో కక్కించారు. 1971 మే 21 తేది జరిగిన దుర్ఘటన దేవుని శక్తి నా పట్ల పని చేసి బ్రతికించింది. ఎందుకంటే తల్లి గర్భంలో పుట్టకమునుపే ఏర్పరచుకున్న సాధనం గనుక చావురాలేదు.

ఆ రోజుల్లో మా ఒకేఒక్క మామయ్య, అమ్మ తమ్ముడు చౌదరి గారి భార్య విజయకుమారి గారు వారి అక్క బేబీ గారు నన్ను చాలా ఆప్యాయంగా చూచేవారు. మా అత్తయ్యలు యిద్దరూ గొప్ప క్రీస్తు విశ్వాసులు విజయలక్ష్మి (బేబీ) విజయకుమారి గారు కృపా నిధి సంఘానికి మూలస్థంబాలు. యేసును అంగీకరించి ఆయన ప్రేమలో సాగిపోతున్నారు. వారి నమ్మకం గూర్చి నాకెప్పుడు చెప్పలేదు. క్రైస్తవులంటే తక్కువ వారనే చిన్నచూపు చూసేవాడిని. నా స్నేహితుడొకడే మతంలోకివచ్చారు. నాకు చాలా కోపంగా ఉండేది. నేను గుంటూరు ఆస్పత్రిలో చావు బ్రతుకుల పోరాటంలో ఉన్నప్పుడు పెద్దత్తయ్యకు అమ్మలాంటి ప్రేమ ఆమె నా కాళ్ళు పట్టిందట, చిన్నత్తయ్యది సోదరిప్రేమ.

మనం తండ్రిని మార్చుకోలేనట్లే మతం మార్చుకోలేము. నా యింటి పేరుకు త్రిపురనేని వంశానికి మంచిపేరు తేవాలనే ఆశ ఉండేది. ఎదుటి వాళ్ళకు అపకారం చేయరాదనే భావం నాలో ఉండేది. భయానికి డబ్బుకు మనుష్యులకు లొంగేవాడిని కాదు. "చిట్టిబాబుకు చదువురాదు పిచ్చి కబుర్లు, అనాలోచన పనులు చేస్తాడు" అని సన్నిహితులు గొణుగుడు వల్ల మద్రాసు నటి సావిత్రి యింటికి పారిపోయాను.



యిప్పుడు వినిపిస్తుంది భారతీయులంతా రక్షింపబడి యేసే దేవుడు అని గొంతెత్తి అరవాలి అని. నేనే మార్గం, సత్యం, జీవం అన్న సజీవుడైన క్రీస్తును నమ్మి సేవించాలి. యిదే నా అనుదిన ప్రార్థన. ఎందుకంటే ఏ ఒక్కరూ నశించుట ఆయన చిత్తం కాదు. అందరూ నశింపక నిత్యజీవాన్ని పొందుకోవాలనే నా నిరంతర తపన. నటి సావిత్రి గారి దగ్గర ఉన్న రోజుల్లో ఒక గురువు ద్వారా జోతిష్యం నేర్చుకున్నాను. సినిమాలో అవకాశాలు రాలేదు. విజయవాడ వచ్చి "సావిత్రి జ్యోతిష్యాలయం" అనే బోర్డుపెట్టి అందరికీ వాళ్ళ భవిష్యత్తు గురించి చెప్పేవాడిని. ఏ శక్తితో చేప్పానో తెలియదు. నేర్చుకున్న కొన్ని అంశాలలో ఎలాగో ఆ పనిలో రాణించాను. యింతలో భాను అనే అనుకూల వతితో వివాహం, సాయిపవన్ అనే బాబు కల్గడం దేవుని కృప. నేడు ప్రభువు దయ వల్ల M.Tech ఇంజనీరింగ్ కాకినాడలో సీటుపొందాను. ఆ రోజుల్లో పెద్దత్తయ్య విజయలక్ష్మిగారి రెండవ బాబు బన్నుకు కేన్సర్ వ్యాధి సంబంధించి పూజలు వద్దనుకున్న అత్తయ్య ఏదో పరధ్యానంలో బన్ను ఆశతో అడిగాడు ఏ పుట్టలో ఏపాముందో వాడు బాగుపడితే చాలని అనుమతించింది.

నా దేవుడు సజీవుడు అని ధైర్యంగా సాక్షము యివ్వలేని స్థితి. బాబు మరణం తర్వాత పేతురువలె పశ్చాత్తాపపడి మరింత దేవునికి దగ్గరయింది. చనిపోయే ముందు బన్ను క్రీస్తు వాక్యాన్ని వాళ్ళ అమ్మతో చదివించుకున్నాడు. వ్యాధి ఆరంభంలో నన్ను సాయిబాబుగా పూజలు 40రోజులు చేయుదునని అలాగే చేసాను. నేనైతే ఆ రోజుల్లో సాయిబాబా బాగుచేసాడు. ఇంగ్లాండు ట్రీట్‌మెంట్‌కు పంపి స్వస్థత యిచ్చారని నమ్మాను. రోడ్డు మీద వెళ్తుంటే కరెంటు స్థంబాలు గోడలపై యేసే దేవుడు, యేసే రక్షకుడు. యేసే దేవుడు అని వ్రాసింది చూస్తే చాలా కోపం వచ్చేది. బన్నును ఎందుకు మరణంపాలు చేసాడు? అనే బాధ నాలో ఎక్కువైంది.

యేసు రక్షకుడు కాదు భక్షకుడుగా భావించేవాడిని. నా గూర్చి, నా రక్షణ గూర్చి మా అత్తయ్యలిద్దరూ ప్రార్థించే వారు. పెద్దత్తయ్య విజయలక్ష్మికి ఒక కల వచ్చింది. చిట్టిబాబు సైకిలు స్టాండు కొంటున్నాడని, "అత్తయ్య ప్రార్థించండి" అని అడిగాడట కలలో. ఆమె నిజంగానే ప్రభువు చిత్తప్రకారము చిట్టిబాబు ఆయన చిత్తంలో ఉన్నాడని నమ్మి రక్షణకై ప్రార్థించడం రక్షణను గూర్చి వివరించింది. మా పెద్దత్తయ్య యింట్లో భర్తగారి పూజలు ఒక గదిలో మరొక గదిలో యేసు ప్రభువు గూర్చి ప్రార్థనలు, యివి నాకెంతో ఆనందంగా భావించాను. భార్య భర్తిలిద్దరూ ఏదో భక్తిలో ఉన్నారని సంతోషంగాని విడివిడిగా ఉండే భక్తి ఎంత నరకమో నాకు తర్వాత తెలిసింది.

నా ఆధ్యాత్మిక తపనకు అంతం లేదు. ఏదో ఆందోళన, గలిబిలి ఉండేది. పెద్దత్తయ్య చిన్నత్తలు రక్షణ గురించి మాటలు, వారి స్నేహితురాలు అంబికేశ్వరి క్రీస్తును నమ్మింది. మంచము మీద ఉండే ప్రభువును స్వీకరించి, ప్రభువును చూచింది. యీ మాటలన్నీ నాలో విశ్వాసం కలిగించాయి. నేను పాపిని అని ఎవరు చెప్తారు? దైవసేవకులా, బైబిలా? నీకునీవే తెలిసికుంటావా? నిశ్చయముగా బైబిలే. మనపాపములకు క్షమాపణ ఉంది. మనపాపాలకు మారుగా క్రీస్తు సిలువ శిక్ష అనుభవించి మరణించి తెరిగి లేచాడని చెప్పగల్గేది బైబిలే.

పాపక్షమాపణ పొందినట్లు ఎలా తెలిసికుంటావు? బైబిలు ద్వారానే. యేసు రక్తం ప్రతి పాపము నుండి మనలను పవిత్రులుగా చేయును. రక్షణ అనగానేమి? అపాయము నుండి తప్పించుకొనుట. నా మాట వినువాడు నిత్య జీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణంలో నుండి జీవములోనికి దాటియున్నాడు.



రక్షణ ఫలితమేది?

2 కొరింథి 5:17, ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను.

రోమా 8:1, కాబట్టి యిప్పుడు క్రీస్తు నందున్న వారికి ఏ శిక్ష విధియులేదు. క్రీస్తును విశ్వసించి పాపక్షమాపణ ద్వారా రక్షణానుభవాన్ని కొత్త జీవితాన్ని పొందుకోవడం ప్రతి జీవికి అవశ్యకత అని మా అత్తయ్యలిద్దరూ అంబికేశ్వరి జీవిత సాక్షాన్ని వివరించారు. ఒకరు రక్షింపబడాలంటే ప్రసవవేదన కావాలి అని అత్తయ్య అన్నారు.

మనము దేవున్ని ప్రేమిస్తే దేవునితో ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తాము. ఆ తరువాత రోజే నాకు దైవ దర్శనం కల్గింది. మనస్సులో రక్షణ, పాపక్షమాపణ ప్రార్ధన అంశాలు నన్ను గుచ్చి గుచ్చి ప్రశ్నించినట్లు భావన. దేవునితో సన్నిహితంగా ప్రార్థన ద్వారా గడపాలనే ప్రగాఢ కాంక్ష కావాలి. చివరిగా క్రీస్తు రక్త నిబంధన అనగా సాతాను శక్తులను బలంగా ఎదిరించే మన ప్రార్థనయే. ఒడంబిడికకు తగినట్లు మనము జీవిస్తే దేవుడు తన వాగ్ధానమునకు కట్టుబడి ఉంటాడు.

ప్రభువు నా రక్షకుడు అని నేను పూర్తిగా నమ్మి. ఈ మతంలో ఏకీభవించాలంటే బాప్తీస్మము అవసరమని బైబులు పఠనం ద్వారా గ్రహించాను. నమ్మి బాప్తీస్మం పొందిన యెడల రక్షింపబడగలననే నిండు విశ్వాసంతో పిన్ని సలహా ద్వారా కృపా నిధి సంఘములో ముంచడం ద్వారా బాప్తీస్మం తీసుకున్నాను. ప్రభువు ప్రేమలో కొనసాగుపోతున్నాము.

**దేవుని స్తోత్రములు, ఆమేన్**



## నా విమోచకుడును క్రీస్తు రక్తం నా బలము
### శ్రీమతి విజయలక్ష్మి (చిన్ని) యం.ఎ.

నేను శ్రీమతి రమాదేవి గారి రెండవ కుమార్తెను. మా అమ్మ విశ్వాస జీవితాన్ని గమనిస్తూ క్రైస్తవ జీవితం కష్టాలు, నిందలు, అవమానాలు, శ్రమలు భరించే శక్తి లేదని వీటిని దూరంగా ఉండాలను కొనేదాన్ని.

అమ్మను కొన్ని బైబిలు సత్యాలను గూర్చి నేను అడుగుతూ, విషయాలు తెలుసుకునేదాన్ని. గతంలో ఏమాత్రం బైబిలు జ్ఞానములేని అమ్మ ఎన్నో పేర్లు, మాటలు ఎత్తి పెట్టి ఆశ్చర్యపరుస్తూ ఉండేది.

నిజంగా దేవుడేనా అమ్మతో మాట్లాడేది? అది స్పష్టంగా తెలిస్తే నేను నమ్మిన విగ్రహాలు విడిచిపెట్టి నిజదేవున్ని కొలుస్తానని . 40 రోజులు నిర్ణయించుకొని ఉపవాస దీక్షలో ఉన్నాను. 40 వ రోజు నుండి దేవుని కృప నా పై ఉంది. ఆయన సన్నిధికాంతి నా పై ఉదయించిందని నమ్మాను. ఆ రోజు నుండి విగ్రహ పూజ మానివేసాను. దేవుని నమ్మిన వారినే వివాహం చేసికోవాలని నిర్ణయించుకొన్నాను. ఎన్నో అడ్డంకులు, విమర్శలు, నిందలు, అవమానాలు అన్నీ ప్రభువు కోసం భరించాను.

ప్రభువు అమ్మకిచ్చిన అనుభవాల్లో నాకు కొన్ని యిచ్చారు. అభిషేకమిచ్చారు. సేవకు సిద్ధపరుస్తున్నారు.

చిన్న పిల్లలకు స్వచ్ఛంద సేవ చేయాలకున్నాను. ఎండిన ఎముకులకు జీవాన్నిచ్చి నడిపిస్తానన్నారు. “బంధకాల్లో ఉన్న వారిని నీ దగ్గరకు పంపుతాను” అని అన్నారు. కృపా నిలయము ప్రేయర్ హాల్ సముద్రం పాయలు చేసాను. నా ఆత్మ కార్యము జరిగిస్తాను. ప్రతి శుక్రవారం నా



సన్నిధిలో నిలువు. కృపావరములతో నింపుతాను. గొప్ప దేవుడు నాకున్నాడు. శ్రమలో, బాధలో ఓర్పునిచ్చి గొప్ప ఆదరణలో విశ్వాస జీవితంలో సాగిపోయే కృపనిచ్చారు. నావలె కష్టాలలో నిలిచిన వారికి నిబ్బరంగా వుండేలాగ నా సాక్ష్యం ధైర్యాన్ని యివ్వాలని నా ప్రార్థన

.

# నా విమోచకుడును క్రీస్తు రక్తం నా బలము

## శ్రీమతి ఝాన్సీ లక్ష్మి, అమర్తలూరు, తెనాలి



మాది నిష్టతో, గాఢ భక్తితో, మూఢ భక్తితో విగ్రహాలను పూజించే కుటుంబము. ప్రతిరోజు దినాహారాన్ని నైవేద్యాలగా అర్పించేవారము. నా బాల్యం నుండి పాపభీతి దైవప్రీతి, సంఘ నీతి ఆవశ్యకత ఆధారంగా జీవించాను. సున్నితమైన మనస్సాక్షితో సున్నితమైన భావాలతో యితరులను గౌరవించి మాట్లాడడం మా సాంప్రదాయం. అందుకే అన్ని కులాలవారు, మతాలవారు మమ్ములను ప్రేమగా పలుకరిస్తూ ఆ ఊరిలో గవినుల వద్ద కూర్చుని తీర్పు తీర్చు పెద్దగా నా భర్త గౌరవమర్యాదలు, పొలిటికల్‌గా పేరున్న పెద్దగా భర్తతోపాటు నాకు కూడా ప్రాధాన్యత యిచ్చారు. నేను ఝాన్సీరాణినేగానీ, పిరికిమనస్సుతో ఉండేదాన్ని. కాలేజీ అభ్యాసము J.M.J.St.Joseph's (క్రైస్తవ కళాశాల) గనుక ప్రార్థన, బైబిలు, వాటిని ఉపయోగించే క్రైస్తవుల గూర్చి అవగాహన ఏర్పడింది. గొప్ప భక్తులు అక్కడ కాథలిక్ సిస్టర్స్ తెల్ల వస్త్రాలలో వైరాగ్య జీవితం నాకు చాలా ఆశ్చర్యాన్ని కల్గించి, వారి వద్ద ప్రార్థనలు చేయు విధం తెలిసికొని, వారిని ప్రార్థించమని అర్థించేదానిని.

వివాహానంతరం, నా భర్త పొలిటికల్‌గా పెద్ద స్థానంలో ఉడడం వల్ల అన్ని జాతుల వారితో సస్సంబంధాలు అవసరం గనుక చర్చికి వెళ్ళి ప్రార్థించుకోవడం క్రైస్తవులను ఆప్యాయంగా పరిచయం చేసికోవడం పరిపాటి. నా ఆశయాల్లోనే నాకు యిద్దరు కుమార్తెలు వల్లిక, లతలు నాతో లతల్లా పెనవేసుకొని నా అభిప్రాయాలు గౌరవించేవారు. నా పెద్దమ్మాయి వల్లికకు అనుకూలుడైన సాత్వీకుడు శివగారితో వివాహం



జరిగింది. ఆ తర్వాత లతకు అద్భుత రీతిగా విజయలక్ష్మి తాతినేని ప్రథమ పుత్రుడు బుజ్జి గారితో వివాహ నిర్ణయం కేవలం నా జీవితానికి మా బిడ్డల జీవితానికి పరలోక నిత్యవాసులుగా స్థిరపడడానికి దేవుని ప్రత్యేక ప్రణాళికగా నేను క్రీస్తును దృఢంగా నమ్మి సదా స్తుతిస్తున్నాను. మా చిన్నమ్మాయి డాక్టర్ చదివే రోజుల్లో నా భర్త మరణం నన్ను కృంగదీసింది. మా వియ్యపురాలు వారి చెల్లి శ్రీమతి విజయకుమారి, వారి తోటికోడలు రమాగారు, యింటి ప్రక్క భారతిగారు, ఉషగారు గ్రేస్ టీచరుగారు వారి సాక్ష్యాలు, కృపనిధి సంఘం, సంఘ పాస్టరుగారైన జాకబ్‌జాన్‌గారి పరిచర్య ఇవన్నీ కథలుగా పొడిపొడిగా విన్నాను. అంతగా హృదయానికి తాకలేదు. తరుచుగా బేబీగారి ఉపవాసాలు వారి రెండవ బాబు మరణంతో వారి కన్నీటి ప్రార్థన ఆశ్చర్యాన్ని కల్గించేవి. బేబీగారు నన్ను మతపరంగా ఒత్తిడి చేయలేదు మేము నొచ్చుకుంటామని ముక్తసంగా చెప్పేవారంతే. యేసు క్రీస్తంటే అయిష్టత లేదు అయితే యేసు పటాన్ని మా యిష్ట దేవతల ప్రక్కకు చేర్చాను.

అనుకోని రీతిగా ఒకసారి నేను పడిపోయాను. కాలు విరిగింది. నడవలేని సమయంలో ఒక క్రైస్తవ సోదరి రోజా నన్ను దర్శించి ప్రార్థన చేసేవారు బేబీగారు కూడా ఆదివార ప్రసంగాలలో క్రీస్తును గూర్చి నేను బాధలో ఉన్నానని ఉపశమనం కోసం ధైర్యంగా వివరంగా చెప్పసాగారు. క్రీస్తు యేసును రక్షకునిగా స్వీకరించడంతో ఆవశ్యకత. ఆ దేవుడే శాంతిదాత, స్వస్థపర్చు యెహోవా దేవుడని ఎందరినో మాట మాత్రం చేత అద్భుత స్వస్థత పొందారని రక్షణ, పాప క్షమాపణ, స్వస్థత, నిత్యరాజ్యం వీటి విషయాలు విజయలక్ష్మి వారి చెల్లి విజయకుమారిగార్లు పొందిన క్రైస్తవ అనుభవాలనుండి చాలా స్పష్టంగా బోధించారు. నా బాధలో వారి మాటలు చాలా ఉపశమనాన్ని కల్గించి మానసికంగా ఊరట చెందాను. యీ క్రైస్తవ బృందము వ్యాధి సమయంలో హిజ్కియా చరిత్రను వివరంగా

బైబిలులో చూపించారు. నాకెంతో నచ్చింది. హిజ్కియా మొట్టమొదటిగా తాను సంస్కరించుకున్నాడు. 2 రాజులు 18:3. ఆ తర్వాత యుదా సమాజాన్ని సంస్కరించడానికి సాధనంగా నిలిచాడు. సరిగ్గా నేడు నా రక్షణ కార్యం తర్వాత నా ఆశయం అదే. హిజ్కియా పూర్ణముగా నీతిని అనుసరించాడు. నైతిక విషయాల్లో రాజీవడలేదు. కష్టమైనా నష్టమైనా ప్రవాహానికి ఎదురీదాడు. 2 దినవృత్తాంతములు 31:20,21 దేశమంతా హిజ్కియా యిలా జరిగించి దేవుని దృష్టికి నమ్మకంగా సేవించాడు. తాను ఆరంభించిన ప్రతి పని హృదయపూర్వకముగా జరిగించి వర్ధిల్లాడు. నేను కూడా క్రీస్తును నమ్మాలి వర్ధిల్లాలనే ఆశతో రక్షణ పొందగల్గాను. యోహాను 20:29 యేసు, "నీవు నన్ను చూచి నమ్మితివి చూడక నమ్మిన వారు ధన్యులని" తోమాతో చెప్పారు. వినుట వలన విశ్వాసం కలుగును. చెవులు గలవాడు వినునుగాక యీ మాటలన్నీ నా జీవితంలో నా యిద్దరి బిడ్డల విశ్వాస జీవితంలో అక్షరాలా నెరవేరాయి. శిష్యులలాగ సూచక క్రియ అడుగలేదు. అద్భుత స్వస్థత పొందలేదు కేవలం సామాన్య నమ్మిక మమ్ములను క్రీస్తు చెంతకు నడిపించింది.

నాకు బలహీనత కల్గిన రోజుల్లో మరొక హైందవ సోదరి క్రీస్తులో విశ్వాసిగా నిలిచి నన్ను నిలబెట్టింది. శ్రీమతి లక్ష్మి కుమారి నన్ను బైబిలు సత్యాలకు పరిచయం చేసి, వారి సంఘకాపరి గారైన శ్రీ శ్యామ్‌ప్రసాద్‌గారికి వారి సంఘ క్రమానికి నన్ను వెంటబెట్టుకొని తీసికొని వెళ్ళి ప్రార్థన, వాక్య పఠనము ఉపవాస దీక్షకు ప్రేరేపించారు.

అరటిపండు ఒలిచి నోట్లో పెట్టేంతటి నైపుణ్యములో క్రీస్తు కోరిన ఆత్మీయ ఫలాలపంట సమృద్ధిలో ఆ పాస్టరుగారు నన్ను ఆత్మీయతలో బలపర్చుచున్నారు. మత్తయి 6:33, కాబట్టి మీరాయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి అప్పుడవన్నియు మీకను గ్రహింపబడును. అట్లే నాకు ఆదర్శమైన హిజ్కియా కూడా దేవుని నీతిని న్యాయవిధులను



అనుసరించాడు. 2 రాజులు 18:4, హిజ్కియా ఉన్నత స్థలములను కొట్టివేసి విగ్రహములను పగులగొట్టి, దేవతా స్థంభములను పడగొట్టి మోషే చేసిన ఇత్తడి సర్పమును భిన్నాభిన్నము చేసెను.

విగ్రహారాధన పూర్తిగా మానుకున్నాను. ఆయన చిత్రపటాలు పెట్టుకోవడం కాదు. ఆయన భావాలు, ప్రేమ సాత్వీకము మనలో కన్పించాలనీ నాలో నేనెదిగిన ఎత్తైన స్థానం ఆ దేవుని పాదసన్నిధి అని సంపూర్ణంగా గ్రహించాను. 2 రాజులు 18:5, హిజ్కియా దేవుని యందు విశ్వాసముంచెను. నేను కూడా యేసును స్వరక్షకునిగా అంగీకరించి, విశ్వాసించాను. పాపాలు క్షమించమని అడిగాను. రక్షణ స్థిరత కల్గింది.

కీర్తనలు 20:7,8 కొందరు గుఱ్ఱముల రధాలు ద్వార అతిశయం కాని యెహోవా నామమును బట్టి అతిశయించాలని తెలిసికున్నాను. మెండుగా నిండుగా దీవెనలు కావలెనంటే యెహోవాను హత్తుకోవాలి. పెద్ద చెట్టుకు లతలాగా అల్లుకుపోవాలి. నా బిడ్డలు నా విశ్వాసంలో లతలాగ లత, వల్లిక అల్లుకు పోయారు. ఎన్ని తుఫానులు వచ్చినా తీగ చెక్కుచెదరదు. ఆయన ప్రేమ రోమా 8:35–39 ఏ సంఘటన అయిననూ క్రీస్తు ప్రేమనుండి ఎడబాపదు అనే సత్యాన్ని దృఢంగా నమ్మాను. 2 రాజులు 18:6 హిజ్కియా దేవుని ఆజ్ఞలను అనుసరించాడు.

ఫిలిప్పు నపుంసకునికి దేవుని వాక్యం వివరించగానే, బాప్తీస్మంనకు నాకు ఆటంకమేమి? అని వెంటనే అంగీకరించిన విధంగా నమ్మి బాప్తీస్మం పొందిన వారు రక్షింపబడుదురనే సత్యాన్ని అనుసరిస్తు త్వరపడి కృపానిధి సంఘం పాస్టరుగారి ద్వార బాప్తీస్మ అనుభవమును పొందాను. ఆ రోజే విజయకుమారిగారి పాప హరిత ఒక విశ్వాసి. ఆమె అమెరికా ప్రయాణము సందడి నాకేమీ ఆటంకం కాలేదు. ఆ తర్వాత ఆత్మీయంగ బలపడ్డాను. అప్పటికి నాకు వాక్య వివరణ తెలియదు క్రైస్తవ విశ్వాసం లోతు అసలే

అర్థం కాలేదు. సామాన్య పద్ధతిలో బైబిలంతా చదివేసాను. కొంచెం అర్థమయింది. 2 తిమోతి 1:12, నేను నమ్మిన వానిని ఎరుగుదును గనుక నేను సిగ్గుపడను. నేను ఆయనకు అప్పగించిన దానిని ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను. రోమా 8:31 యెహోవా నా పక్షమున ఉంటే నాకు విరోధి ఎవ్వడు? దేవుని ప్రేమకు అంతంలేదు కృపకు హద్దులేదు. ఆయన శక్తికి ఎల్లలులేవు, చల్లని మన యేసుపేరట కృపను ఎల్లకాలము దేవుని నుండి పొందుతూనే ఉంటామనే నాలో ఒక ఆశ కల్గింది. హిజ్కియా సమాజాన్ని సంస్కరించాడు. 2 దినవృత్తాంతములు 29:3,5 మనము సంపూర్ణముగా సమాజ శ్రేయసు కొరకు సంస్కరించడానికి సాధనములుగా వాడుకొనును. నా కుటుంబంలో నా బిడ్డలిద్దరి కుటుంబాలలో దేవుని మహిమ ఆధ్యాత్మిక ఆనందం, నూతన ఉజ్జీవము పునరుద్దరించబడింది. హిజ్కియాకు దేవుడు తోడుగా ఉండి జయంపొంది మరణకరమైన వ్యాధి నుండి తప్పించి ఆయుష్షు పొడిగించినట్లు నాకు చేసారు. మబ్బు ముసిరినప్పుడే పాటకు సమయం, కన్నీరు కార్చిన వాడు కమ్మని పాట వింటాడు. క్రైస్తవ జీవితంలోని ఎన్నో ప్రధానమైన సద్గుణాలు మనకు అలవడడానికి దుఃఖమే కారణం. పరీక్ష పెట్టే శ్రమలు లేకుండా విశ్వాసమెక్కడిది? నా బాధల్లో దేవుని ఆదరణ స్పష్టంగా చూచాక, నా దృష్టిని సమాజ సేవకై ప్రసరించాను.

మొదటిగా నా యింటిలో పనివాడు (ఇస్సాకు) తోనే ఆరంభించాను. అతడు చాలా శ్రమలో ఉన్నాడు. రెండు నెలలు అతనికోసం నిరంతరం విజ్ఞాపన చేశాను. గొప్ప అనుభవం కల్గింది. ఇస్సాకును ప్రభువు దర్శించారు. కలలో లేదా దర్శనంలో స్పష్టంగా సూటిగా మాట్లాడారు. దేవుడు నా పనివాడైన ఇస్సాకుతో యిలా మాట్లాడారు. “ఇస్సాకూ, నేను విమోచకుడను, రక్షకుడను. నీవు నీ పాపాల నిమిత్తము పశ్చాత్తాపపడి బాప్తీస్మం తీసికోవాలి. నీ మార్గం సరాళం కావాలంటే దేవుడు నీ నుండి



నీ జీవితాన్ని కోరుకుంటున్నాడు.” నీ ప్రేరణలో చేయి అని నాకు కూడా ప్రబోధించారు. అతనికి కలలో తట్టలో పొట్టును యింటి నుండి బయటికి పారవేస్తున్నట్లు చూపించారు. అనగా తన హృదయంలో కల్మషాన్ని కడిగివేసి రక్షణ యిచ్చిన నిశ్చయతతో ఆ తర్వాత రోజే, మా సంఘ కాపరి శ్రీ శ్యామ్ ప్రసాద్‌గారి ఆధ్వర్యాన బాప్తీస్మం తీసికొని రక్షణానుభవంలో మంచి విశ్వాసిగా క్రీస్తు బాటలో సాగిపోతున్నాడు. ఈ అనుభవం నాకు లేదు. గొల్లలకు దూత స్పష్టంగా చెప్పింది. జ్ఞానులకు తార దారి చూపింది. దేవుని పద్ధతులు మనవంటివికావు.

ఆత్మఫలాలు గలతీ 5:22లో తొమ్మిది ఉన్నాయి. అవి మనలో ఉండాలి. ఆత్మీయ ఫలాలు చెట్టుకు నిండుగా ఉండి మనుష్యుల యిష్ట అవసరాలకు రుచిగా ఉండి ఉపయోగం కావాలి. అందరూ దీనికి ప్రాముఖ్యతనివ్వక ఆత్మవరాలకై వెంపరల్లాడి అతిశయించి క్రీస్తు మనస్సు గాయపర్చువారై ఉంటున్నారు. ఈ వరాలు అందరిలో విభిన్నంగా ఉంటాయి అది ఎవరికివారు వ్యక్తిగతంగా గుర్తించి దేవుని మహిమపర్చాలి. 1 కొరింథి 12:8 ఆత్మ మూలముగా

1. జ్ఞాన వాక్యము
2. బుద్ధి వాక్యము
3. విశ్వాసం
4. స్వస్థపరచు వరము
5. అద్భుత కార్యము చేయు శక్తియు
6. ప్రవచన వరము
7. ఆత్మల వివేచన వరము

యీ ఏడు మెట్టులలో సాగిపోవాలి.

మా లత కుటుంబము అమెరికాలో స్థిరపడిన తర్వాత వారంతా క్రమంగా ఆదివారం సంఘూరాధనలో పాల్గొని రక్షణానందాన్ని పొందటం

నాకెంతో ఆనందం. విజయవాడలో మా పాప వల్లిక కూడా ఎంతగానో విశ్వాసంలో ఎదిగింది. కృపానిధి సంఘ కార్యక్రమాల్లో క్రమంగా పాల్గొంటూ అక్కడ వాక్యాలన్నీ నాకు ఫోను ద్వారా ఆందించడం. బేబీగారు కూడా ఆత్మీయ సలహాలు యివన్నీ నా క్రైస్తవ యాత్రలో ఫలభరితమైన జీవితానికి తోడ్పడుతున్నాయి. శ్యామ్‌ప్రసాదుగారి ప్రసంగాలు సారాంశంలో ఆత్మీయ ఫలాలు ప్రప్రథమని, ఫలభరితంగా ఫలించడానికి క్రీస్తులో అంటుకట్టబడాలి. ద్రాక్ష తీగ ఫలించకపోతే నరికివేయాలి. శిష్యులు 70 మందికి మించగా 12 మంది చివరకు ముగ్గురు రూపాంతర అనుభవాలకు శుద్ధి చేసి ప్రత్యేకించారు. వేలాది శిష్యులలో కొందరు రూపాంతర అనుభవాన్ని అందుకున్నారు.

నా కుమార్తె లత డాక్టర్ ఉద్యోగం రీత్యా దూరంగా ఉండగా, నా మనుడైన ప్రదీప్‌ను పెంచడానికి 2,3 సార్లు 6 నెలలకు ఒకసారి విజిటర్‌గా అమెరికా వెళ్ళడం, అక్కడ ఒంటరి సమయంలో బైబిలు పఠనం నాకెంతో ఆధారమైంది. ఒక సంవత్సరంలో జనవరి మొదలు మార్చి వరకు ఏడుసార్లు బైబిలు చదువగల్గాను. సంఘారాధనలో పాల్గొన్నాను. ఏకాంత ప్రార్థనలో బలంపొందాను. గ్రేస్ టీచరు గారు క్రమంగా ఫోను ద్వారా బైబిలు విషయాల వివరణ. టి.వి.లో బైబిలు కార్యక్రమాల వివరణ నాకెంతో ఆదరణనిచ్చేవి. వారికి సన్నిహితంగా ఉండే విశ్వాసులు రాధిక, హరిత, సుశీలగారు, డేవిడ్ చిగురుపాటిగారు, నా అనుభవాలు విని ఎంతో ప్రోత్సహించి ప్రార్థించేవారు. ఏ దేశమైనా క్రీస్తు ప్రేమ ఒక్కటే. నేను, నా యింటివారు నా యిద్దరు బిడ్డలు, యేసునే సేవించాలనేది నా ఆశ. ఆది 18:14లో దేవునికి అసాధ్యమేమన్నా కలదా? ఇదే నా నమ్మకం ఆ మాట నాకు స్ఫూర్తి,



నాకు పదేపదే జ్ఞాపకములో వచ్చే దైవ వాక్యము కీర్తనలు 92:12-15, నీతిమంతులు తమల వృక్షము వలె మొవ్వ వేయుదురు...ఎదుగు దురు... వర్ధిల్లుదురు.......వారు ముసలి తనమందు ఇంక చిగురుపెట్టుచూ సారముకల్గి ఉందురు. ఒక ఈ వాక్యం నేను స్వతంత్రించుకున్నాను. నా రక్షణానుభవం యాదృచ్ఛికం కాని ప్రభువు చిత్తం ఉంది. ఎన్నో సార్లు బైబిలు చదివినందున దేవుడు నాకు జ్ఞానం దయచేశారు. ఏభక్తులు వాక్యాలు చెప్పినను, ఎక్కడ ఉందో ఏ అధ్యాయమో అవగాహన కల్గి త్వరితముగా రెఫరెన్సు అందుకొనే భాగ్యం దేవుడు నాకు కల్గించారు. అది అందరూ గమనించగా నేను దేవుని మహిమ పర్చగల్గుతున్నాను. నేనడిగిన వరం నాకు మీకు ఆశీర్వాదం కావాలని నిండు మనస్సుతో ప్రార్థిస్తున్నాను. దేవునికి స్తోత్రం.

కీర్తనలు 27:4, నా జీవిత కాలమంతయు నేను దేవుని మందిరములో నివసింపగోరుచున్నాను. నేను పాడెదను స్తుతిగానము చేసెదను. హల్లెలూయా.

## జ్ఞానవివేకముల పెన్నిధి నా యేసు

**శ్రీమతి వల్లిక,** B.A.,BL, **విజయవాడ**



నేను సాంప్రదాయ ఒక గ్రామ కొ-ఆపరేటీవ్ బ్యాంక్ ప్రెసిడెంట్ గారైన నాన్నగారు గౌరవాలందుకున్న అమర్తలూరు, గుంటూరు జిల్లా ప్రాంతంలో పుట్టి పెరిగాను. బాల్యం నుండి ప్రజలాదరాభిమానాల పెన్నిధిగా అమ్మనాన్నగార్లు, బంధువులు స్నేహితుల మధ్య నేను నా చెల్లి లత దివ్యంగా స్నేహితుల్లాగా ప్రేమ బంధాలలో పెరిగాము.

చెల్లి లత కోయంబత్తూరులో మెరిట్‌లో డాక్టర్‌గా విద్యాభ్యాస్యం వల్ల నాకు దూరమైంది. నేను డిగ్రీ పూర్తిచేసికొని శివగారితో వివాహం గొప్ప అనుభవం. నా భర్తగారు ప్రస్తుతం నాలో ఏకీభవించి విశ్వాసిగా ఉన్నారు. నా భర్త శివగారు వారి కుటుంబీకులంతా నన్ను చాలా ఆప్యాయంగా స్వీకరించారు. కొరతలేమీ లేవు. చెల్లి వివాహం రమణగారితో జరిగాక క్రీస్తును గూర్చి పూర్తి అవగాహన నాకు, అమ్మకు, చెల్లికి కల్గింది. బాల్యం నుండి క్రీస్తు ఒక దేవునిగా అన్ని విగ్రహాలలో ఒకరిగా పెట్టి ప్రార్థించడం తెలిసు.

గతంలో మా అమ్మగార్కి క్రీస్తు ఒక దేవునిగా క్రైస్తవులతో చర్చికి వెళ్ళి ప్రార్థించుట తెలుసు. యింతలో మా నాన్నగారి మరణం మమ్ములనెంతో కృంగదీసింది. పిల్లలులేరనే చింత లేకుండా మమ్ములను ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలు పంపాలని కలలుండేవి. మా చెల్లికి అనుకోని రీతిగా పెండ్లయిన వెంటనే అమెరికా ప్రయాణం అక్కడ డాక్టరుగా స్థిరపడుట దేవుని ప్రణాళిక. లత అత్తగారు విజయలక్ష్మి తాతినేని క్రీస్తులో విశ్వాసి. వారి చెల్లి విజయకుమారిగారు, రమ, ఉషగార్లు, భారతి, గ్రేస్



టీచరుగారు, రమగారమ్మాయి విజయలక్ష్మి గార్లు వీరితో ఏర్పడిన కృపానిధి సంఘం పరిచయం మాకొక పెన్నిధి. వారిని నడిపే పాస్టరుగారు జాకబ్‌జానుగారి ప్రసంగాల సారంశం మాకు రక్షణ ఆవశ్యకత కల్గించాయి.

యింతలో అమ్మకు కాలు విరగడం లక్ష్మి గారి పరిచయం. ఆమె శ్యామ్ ప్రసాద్ గారి సంఘానికి పరిచయం చేయడం అమ్మ కూడా రక్షణ స్థిరత్వాన్ని పొంది నన్ను బలపర్చారు. వీరందరి సారాంశ సందేశాలు ఒకే భావాన్ని వ్యక్తపరచేవి. జీవజలమగు యేసు కొరకు యితరులను దప్పిగొనేలా చేసేవాడే సారమున్న క్రైస్తవుడు అన్నట్లు అందరూ కారు చీకటి జీవితాలను మార్చుకొని దివ్యకాంతిలో వెలుగుగానున్న క్రీస్తును వెంబడిస్తున్నావారే. గతంలో ఆరాధించే మార్గాలు దేవుళ్ళు ఎన్నెన్నో కాని ఆరాధనా పాత్రుడు ఒక్కడే యేసు క్రీస్తని బాగా అర్థమయింది. యెషయా 28:16, పరిశోధించబడినరాయి, అమూల్యమయిన తలరాయి పునాదిరాయి క్రీస్తే. ఎఫెస్సీ 2:20లో ముఖ్యమైన మూలరాయి.

ఎఫెస్సీ 5:23, సంఘమునకు శిరస్సు దేవుని కుమారుడైన క్రీస్తని నమ్మకం కల్గింది.

ఆ క్రీస్తు ద్వారా పరిశుద్ధాత్మ పాపిని పావనుణ్ని చేస్తుందనీ, ఆ యెహోవా ఆత్మ యెషయా 11:2లో చెప్పినట్లు జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ, తెలివిని భయభక్తులు పుట్టించు ఆత్మ.

మాకు టి.వి.ద్వారా తేజాలో ప్రసారమయే భక్తి ప్రసంగాలు చాలా ఆదరణనిస్తూ ఆధ్యాత్మిక మేలు కొలుపుకై ప్రేరణనిచ్చాయి.కల్వరి ప్రేమధార పరిచర్యలు మాకు ప్రబోధంచేసాయి, క్రీస్తు అనుచరులు, కృపా ఘడియలు సమృద్ధి జీవం యివన్నీ మేలుకొలుపులే.

మా గురి - ఆత్మల సంపాదన

మా నిధి - దేవుని వాగ్దానం

మా భారం - సువార్త ప్రకటన

మా మూలం - విశ్వాసం

మా బలం - ప్రేమ

మా శిరస్సు - క్రీస్తు ప్రభువు

మా నిరీక్షణ - క్రీస్తు రెండవ రాకడ

వారి సేవ సిలువను మోస్తూ, ప్రసవవేదన పడుతూ హృదయభారంతో సువార్తను ప్రకటిస్తూ ఆత్మలను సంపాదించాలనే భారంతో చేయునది నిజమైనదేవుని సేవ.

మత్తయి 20:28, ఆ సేవ చేయిడానికే క్రీస్తు వచ్చారని నమ్మాను. దేవుని సేవ చేయడానికి ప్రతి విశ్వాసి నిలవాలనీ, ముఖ్యమైనది ప్రార్థన రెండవది ప్రణాళిక మూడవది పట్టుదల అని గ్రహించి చూచి నమ్మినవారి కంటే చూడక నమ్మిన వారు ధన్యులని నమ్మి క్రీస్తును స్వీకరించాను.

మా అమ్మ ఏ అద్భుతంగా స్వస్థతగాని దర్శనం గానీ లేకుండాగానే కేవలము వినుట ద్వారా పొందిన రక్షణ మార్గం నాకు మా చెల్లికి ఆదర్శమైంది.

క్రీస్తు పట్ల సాక్ష్యం చీకటి లోకానికి దీపంగా ఉండడం, మన కష్టాలు మనకు చేవ నివ్వడానికేగాని, మనల్ని చేదు చేయడానికి కాదని నమ్మాను. విధేయతలో అమ్మ విశ్వాసాన్ని అనుకరించడం ఆనందానికి బాగా, విశ్వాస దృష్టి దేవుని కార్యాలను చూస్తుందనీ, గర్వాన్నీ మింగేస్తే



అజీర్తిఏమి కల్గదని పూర్తిగా నమ్మాను. నేనిక దైవ ప్రేమను అనుభవించడం నేర్చుకున్నాను. నా హృదయం చల్లారిపోకుండా ఉండాలంటే దేవుని కొరకు అగ్ని మండుతూ ఉండాలని, క్రైస్తవ జీవితం ఇతరులు దానిగుండా క్రీస్తును చూడగల్గే తలంపని మంచి విశ్వాసిగా సహవాసాన్ని వెతుక్కుంటూ క్రమంగా ఆరాధనకు వెళ్ళాను.

అమ్మ క్రమంగా విశ్వాసంలో ఎదుగుట ద్వారా విజయవాడలో ఉన్నతాభ్యాసం కోసం భర్తతో కాపురం పెట్టిననూ అమ్మ చెప్పే సాక్ష అనుభవాలు, కృపానిధి సంఘంలో సాక్షాలు, హెచ్చరికలతో పోత్సహంతో కూడిన ప్రసంగాలు నా రక్షణ స్థిరత్వం తర్వాత బాప్తీస్మము తీసికొని సంఘంలో చేరి ఆత్మీయ మేలు పొందాలనే తపన కల్గేది.

అమ్మ ఆత్మీయంగా బలపడే మందిరంలో యిద్దరు భార్యాభర్తలు కలిసి బాహ్మణ విశ్వాసం నుండి క్రీస్తు విశ్వాసంలో స్థిరపడి ఒకేసారి ముంచడం బాప్తీస్మ అనుభవం నాకు స్ఫూర్తి నిచ్చి నేను నా భర్త కూడా కృపానిధి సంఘంలో బాప్తీస్మాన్ని పొంది సభ్యులమై క్రమంగా క్రీస్తును వెంబడిస్తున్నాము. మా విశ్వాస జీవితంలో ఎన్నో మేళ్ళు చవిచూచాము.

ఒకసారి మా మామగారు పక్షవాతం వ్యాధికి గురై చాలా బాధలో గుంటూరు సెయింట్ జోసఫ్ ఆస్పత్రిలో చేర్పించాము. అక్కడ చర్చిలో ఒకవారం ఉపవాస ప్రార్థనలో కన్నీటితో స్వస్థతకై ప్రార్థించాము. అద్భుతంగా దేవుడు స్వస్థతనిచ్చారు. మా అందరిలో గొప్ప విశ్వాసం పెంపొందింది.

స్వతహాగా నేను చాలా పిరికిదాన్ని లూనాలో ప్రయాణం అంటే విపరీతమైన భయం, దడవుండేది. ప్రభువు విశ్వసించాక, నా అవసరాల

కొరక లూనాలో ప్రయాణం ప్రస్తుతం అవలీలగా కొనసాగే గొప్ప కృపనిచ్చారు. మా కృపానిధి సంఘంలో ఏ ఒక్కరికి షాపింగు పనులు, పుస్తకాలు బైబిళ్ళు కావలసినా చీరెలు నగలు తెప్పించుకోవాలన్నా సరే, నేను ఇదిగో నేనున్నాని సహకారిగా అందరికీ చేదేడువాదోడుగా ఉంటూ అందరి ప్రేమ అందుకుంటూ ఆనందంగా ఉన్నాను.

10 సంవత్సరాల డిగ్రీ తర్వాత 'లా' కోర్సు చదవాలనే ఆశ కల్గి ప్రస్తుతము చదువు పూర్తి చేసే సమయంలో ఉన్నాను. అద్భుతంగా జ్ఞానవివేకములనిచ్చి ఉన్నతంగా నిల్పి గొప్ప మార్కులతో నన్ను సంతోషపెట్టిన ప్రభువునకు సదా స్తుతిచెల్లిస్తున్నాను.

దిగుళ్ళు చింతలనే కలుపు మొక్కల్ని పెకలించడానికి మోకాళ్ళ పై వంగి ప్రభువును సేవిస్తే అద్భుత దీవెనలు పొందుతాము. నాకు జ్ఞానమిచ్చి నడిపించే ప్రభువు మీకు అండగా ఉండాలని ప్రార్థిస్తూ...

**దేవునికే మహిమ ఘనత చెల్లుగాక, ఆమేన్.**



## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, విజయకుమారి

నా బాల్యం పూజలు చేసే హిందూ విగ్రహాలుగల కుటుంబ అనుభవం. క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసం. అమ్మనాన్నలకు అక్కా, నేను యిద్దరమే సంతానం. వారి రెండు కళ్ళూ మేమే అన్నట్టు అపురూపమైన ప్రేమానురాగాలలో పెంపకం. ప్రముఖులు విలువైన వ్యక్తుల బంధు బలగము మా తల్లిదండ్రులకు యిద్దరి అల్లుళ్ళు అన్నాదమ్ముల బంధుత్వం అవడంతో ప్రతి కుటుంబ వేడుకలలో అనేక మంది బంధువుల కలయికతో సంబరంగా, గొప్పతనంతో ఆనందంగా గడిపిన వివాహవ్యవస్థలో సాగిపోయాము.

బాల్యంనుండి నాకు సత్యాన్వేషణ, నిజదేవుని తెలిసుకోవాలనే నిరీక్షణ ఉండేది. మా పెద్దమ్మగారు విశ్వాసి. వెంకటసుబ్బమ్మగారు మద్రాసులో ఉండే రోజుల్లో ఆమె బాల్యంలో గురువమ్మ గారనే పంతులమ్మగారు దేవుని గూర్చి, క్రీస్తు రక్షణ సిలువ మరణం, పునరుత్థానము గూర్చి పసి హృదయాల్లో బీజాలు వేసారు. గురవమ్మ గారు మా పెద్దమ్మకు విలువైన క్రైస్తవ పునాది నిచ్చారు. ఆమె ప్రభావం మా పెద్దమ్మ మొదటిగా క్రైస్తవ పద్ధతిలో సమాధి చేయబడింది.

మా నిరీక్షణలోశక్తి, బంధువుల దూషణ, నింద యిరుకులతో మమ్ములను సుగంధముగా మార్చాయి. మాకు క్రైస్తవ పద్ధతులు, ఆచారాలేమి తెలియదు. నాకు 9, 10 తరగతులలో లెక్కల టీచరుగా పరిచయము 30 సం॥ క్రితము యిల్లు కొనుక్కొని నా యింటి ముందు నివాసం ఉండడము, మా పట్ల దేవుని ప్రత్యేక సంకల్పము గ్రేస్ విజయ టీచరు గారు సహాయపడ్డారు. అనేక భక్తుల జీవిత చరిత్రలు, విశ్వాసుల సాక్ష్యులు, విశ్వాసము నడకలో మెళుకువలు, వ్యక్తిగతంగా వాక్యానుసారంగా గృహకూడికలలో వాక్య పరిచర్య వీటి ద్వారా ప్రార్థన

చేసే విధానాన్నిన ఆత్మీయాభివృద్ధి ఎలా కాగలమో, క్రీస్తు సన్నిధి, ప్రసన్నత స్వయానుభవాన్ని స్పష్టమైన రీతిగా దైవ చిత్తాన్వేషణ పరిశుద్ధాత్మ నడిపింపులో నేర్చుకోగల్గాము. ఏ విధంగా దేవుని గూర్చిన జ్ఞానము, ఎంతోమంది సాక్షి సమూహము, వారి అనుభవాలు యుద్ధాలలో జయము, పోరాటాలు, దేవుని నడిపింపు దేవుని చిత్తము అన్నీ అర్థమయ్యేవి.

పెండ్లయిన తర్వాత కొన్ని సమస్యల వలన నిజమైన దేవుని వెతికాను. నా వయస్సులో తలంంచాను ఒక్క వారం గడువులో నిజదేవుని కనుక్కోగల్గితే నా జీవితమంతా ఆ దేవుని వెంబడించాలని లేదా నాస్తికురాల్నిగా మిగలాలని నా నిర్ణయము. ఆ రాత్రి కలవచ్చింది. ఐదు రోజులు భారంగా గడిచాయి. ఒక సింహం నన్ను తరుముతుంది. తప్పించుకోవాలని పరుగెడుతూ ఒక చర్చి ఆవరణలో ప్రవేశించాను. అక్కడ పెద్ద సిలువ ఉంది. ఆ సిలువ ఎదుట ఎటూదారిలేని స్థితిలో మోకాళ్ళపై పడిపోయి నిస్సహాయురాల్నిగా భయంతో నిలిచాను.

ఇక ఆ సింహం చర్చి గుమ్మము దాకావచ్చి తొంగి చూచి సిలువ ఎదుట మోకరించిన నన్ను చూచి మెల్లగా జారుకుంది. పలువిధ పథములరసి ఫలితమేమీ కానలేక సిలువ యెదుట నిలిచాను. అన్నట్లు నాకు సిలువ రక్షణ నిచ్చింది. ఈ క్రీస్తు నిజరక్షకుడని ఆ క్షణంలో దృఢ విశ్వాసం కల్గింది. ఎన్నటికెన్నటికి క్రీస్తు నిజదేవుడనే భావన నన్ను పరమానందభరితురాల్ని చేసింది. పాట గుర్తుకువచ్చింది. "చూడము ఈ క్షణమే కల్వరిని గొప్ప రక్షణ నివ్వ శ్రీయేసు, సిలువలో వ్రేలాడు చున్నాడుగా" సిలువలో వ్రేలాడింది నా కోసమే ప్రభువా అని కృతజ్ఞత తెల్పాను.

అప్పటి నుండి యిప్పటి వరకు కలలు, దర్శనాలు, మెల్లని తియ్యని స్వరంతో క్రీస్తు నన్ను సంధిస్తున్నారు. కలలో ఒక రోజు ఒక కొండ కన్పించింది. ఆ కొండ చేరాలంటే నేను తెగ ప్రయాస పడవలసి వచ్చింది.



సరియైన రోడ్డు లేని చోట కొండ మీద దేకుతూ, ప్రాకుతూ, కొండ శిఖరాన్ని చేరుకున్నాను. అనేకులతో కలసి నేను కూడా ప్రయాణిస్తూ ఆ కొండ చేరగానే శిలువలో వ్రేలాడు ప్రభు క్రీస్తును దర్శించాను. క్రీస్తు ఎన్ని హింసలు అనుభవించారు నా రక్షణ కొరకై మరణించారు అని ఆలోచిస్తూ చేతులు జోడించి ఉన్నాను. సిలువలో క్రీస్తును చూస్తూనే ఉన్నాను.

నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. ఇక నేను కాదు క్రీస్తు జీవిస్తున్నారని క్రీస్తుకు సాక్షిగా ఉండాలని దృఢంగా నమ్మాను. వ్యాపారపరంగా ఆర్థిక యిబ్బందులు కల్గినపుడు "అనుకున్నవన్నీ అనుకున్నట్లే జరిగితే....." అనే స్వరం ప్రథమంగా నా చెవిలో పలికినట్లుగా విన్నాను. ఈ శ్రమలో దేవుని ప్రణాళిక తప్పక ఉంటుదని నమ్మాను. నీవు వెళ్ళే పనిలో 60% జయము కల్గుతుందని చెప్పిన మాట నేను మా వారికి కలలో కన్పించి చెప్పినట్లు మా వారు చూచారు అట్లే జరిగింది.

యిలా విశ్వాస జీవితము సాగుతున్న రోజులలో మా బంధువులలో ఎందరో డాక్టర్లున్నారు. మా అక్కయ్య రెండవబాబు బన్ను ఇంజనీరింగు కాలేజీలో రెండవ సంవత్సరము చదువుతూ ఉండేవాడు. తెలియని రీతిగా నాలుకకు పుండు వచ్చింది. కారణం ఎవరూ కనుగొనలేకపోయారు. ఆఖరు స్టేజిలో కళ్ళు తెరిచారు. ఇంగ్లాండులో గొప్ప వైద్యం చేయించారు. ప్రభువుపై ఆధారపడి ఎన్నో ఉపవాసాలు ప్రార్థనలలో బ్రతుకుతాడని ఆశలలో ఉండగా దేవుని స్వరం వినబడింది. యిర్మియా 2:13 నీళ్ళు నిలువని తోట్టి నిర్మించారు నాకు దూరమయ్యారని సూటిగా హెచ్చరించారు.

ఈ లోకంలో జీవించిన కాలము వ్యర్థమని ఈ జీవితానంతరము నిత్య జీవముందని అది దేవుని సన్నిధిలో గడిపేవిధంగా ఈ లోకంలో ఉండగానే సంపాదించుకోవాలని రక్షణానుభవానికి వచ్చాము.

విగ్రహారాధన పాఠాలు నేర్పాక నొసట బొట్టు గురించి సూటిగా రెండవ పాఠాన్ని నేర్పారు. గనుక క్రైస్తవ ఆచారాలుకాక మన హృదయం దేవునికి తెలుసుకదా అనే నమ్మకములో అన్య ఆచారాలలోనే ఉన్నాము. రోమా 12:1,2 కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును, దేవునికి అనుకూలము నైన సజీవ యాగముగా శరీరములను దేవునికి సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

మీరు లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి. లోకమర్యాద అనగా బొట్టు అని అర్థమయింది. ప్రభువు స్వరం వినబడింది. శరీరములో కూడా మహిమపర్చాలనే భావ తెలియజేయడానికి నీవు సాక్షిగా లేవని నాతో చెప్పారు. క్రీస్తును నమ్మి సాక్షిగా ఉన్నాను కదా అని ఆలోచించే సమయంలో ప్రకటన 13 అధ్యాయము చదవమని ప్రభువు ఆత్మ ప్రేరేపించింది.

నొసటి మీద 666 గుర్తును గూర్చి చెప్తూ గ్రహించు వానికి దీనిలో జ్ఞానముకలదు, అనే వాక్యం నన్ను తాకింది. అందవరకు బొట్టు అలంకారముగా భావించాను గాని విగ్రహం సంబంధమైన గుర్తుగా, హిందూ ధర్మశాస్త్ర నిబంధనగా నేను గుర్తించలేదు. ఆ విషయము గుర్తించలేదు. ఆ విషయము గుర్తించేలాగా దేవుడు నా ఆత్మ నేత్రాన్ని తెరిచారు.

యోహాను 3:3, అందుకు యేసు అతనిలో ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.



ఎఫెసి 4:17-34, అన్యజనులు నడుచుకొనుట్లు మీరిక మీదట నడుచుకొనవలదు.

ప్రాచీన స్వభావమును వదలుకొని నవీన స్వభావము ధరించాలి. క్రీస్తు ఆత్మ మనలో జీవిస్తే అసత్యము నుండి సత్యం లోనికి నడిపిస్తారు. ఆయన మార్గము, సత్యము, జీవము. ఈ జీవిత ప్రయాణములో ఎన్నో గొల్యాతులను ఎదుర్కోవలసి ఉండి. ఎఫెస్సి 6:13 ప్రతి రోజు సర్వాంగ కవచాన్ని ధరించి ఉపవాసంతో జయించాలి. దావీదు చిన్నవాడైనా గత అనుభవాల్లో కొదమ సింహాన్ని ఎలుగుబంటిని చీల్చిన విధంగా నెమరువేస్తూ గొల్యాతంటే భయపడలేదు.

ఉపవాస ప్రార్థనా శక్తి ఆయుధం దేవుని బిడ్డలో ధైర్య సాహసాలు సైతానును జయించే శక్తినిస్తారు. నా జీవితంలో ప్రభుని చిత్తము తెలిసుకొని పవిత్ర జీవితాన్ని జీవిస్తూ ఆయన కృపవల్ల విశ్వాసాన్ని కాపాడుకుంటూ అన్యజనాంగాలమధ్య ఆయనకు సాక్షులుగా జీవించగల్గుచున్నాము. కీర్తన 23లో ఆయనను వెంబడిస్తున్న సమయంలో బిడ్డలకు లోటులేని స్థితి అమెరికాలో ప్రవేశము మంచి ఉద్యోగాలు వారి స్థాయి పెంచి ఆశీర్వదిస్తున్నారు. పెద్ద కొడుకు, కోడలు డాక్టర్లుగా, అమ్మాయి, అల్లుడు కంప్యూటర్లు, చిన్నబ్బాయి, కోడలు కూడా ఇంజనీరింగు కంపూటర్లులో ఉద్యోగాలలో స్థిరపరిచారు.

అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంఘ సభ్యులుగా చిన్నబ్బాయి ప్రకాష్, అమ్మాయి హరిత కుటుంబాలు క్రమంగా ఆరాధనలో పాల్గొని ఆత్మీయంగా ఎదుగుతున్నారు. దేవుని దీవెన పరసంబంధమైనది, భూసంబంధమైనది కాదు. నా నీతిని నా రాజ్యాన్ని వెదకమన్నారు. ఆ రాజ్యాన్ని వెదుకుటలో సాగితే ఆయన కోరుకున్న నీతిని నేరవేర్చడానికి మనము సిద్ధపడితే ఆయనే బోధించి బలమిచ్చి నడిపిస్తారు. మనలో ఆశక్తి ఉంటే చేయడానికి శక్తి

నిస్తారు. జకర్యా 4:7 శక్తి చేత నైనను, బలము చేతనైనను కాని నా ఆత్మ ద్వారా ఇది జరుగునని సైన్యములకధిపతి యగు యెహోవా సెలవిచ్చెను. యిదే నా అనుభవం. ప్రభువు మీకు కూడా గొప్ప అనుభవాలనివ్వాలని దేవునితో సన్నిహితంగా జీవించాలని నేను దేవునికి మీ చదువరులందరి కోసం ప్రార్థిస్తాను.

**దేవునికి స్తుతి స్తోత్రం.**



## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, రమా దేవి తాతినేని

నేను సాంప్రదాయ హిందూ కుటుంబ సభ్యురాల్నిగా పచ్చి విగ్రాహారాధికురాల్ని. నా మనస్సులో దేవుడంటే చాలా యిష్టం. అన్ని దేవుళ్ళకు పూజ చేస్తూ యేసు క్రీస్తు కూడా ఒక దేవుడని నమ్మి గుడికి కూడా వెళ్ళేదాన్ని. మనస్సులో ఏదో తపన నిజ దేవునితో సత్సంబంధాలు కావాలనే ఆరాటము నిత్యము నాలో అలజడిని లేపేది. ఈ లోకంలో ఏదైనా, ఎవరికైనా సహాయం చేయాలనే యిష్టత ఉండేది. మంచి భర్త పరిమిత కుటుంబము, ఆర్థిక స్థితి అతి సామాన్యం. కుదిరేపనికాదని బాధలో ఎవరికీ చెప్పుకోలేని అసహాయత మా తోటికోడలు తాతినేని విజయలక్ష్మి క్రీస్తు గూర్చి ఎన్నో అనుభవాలు నాతో ముచ్చటించేది. ఆమె చెల్లి విజయకుమారి తాతినేని ద్వారా బాల్యంలో పెద్దమ్మ వెంకట సుబ్బమ్మ గారి ద్వారా క్రీస్తుతో పరిచయం మనస్సులో శాంతి లేదు.

అనుకోని రీతిగా విజయలక్ష్మి రెండవ కుమారుడు బన్ను ఇంజనీరింగు చదువుతూ ఉండే సమయంలో నాలుకకు కేన్సరు వ్యాధి సోకి బాధతో దేవుని నమ్మకంతో ప్రార్థిస్తున్న వారిలో సహకరించేదాన్ని. క్రీస్తు నా పాపాల కోసం చనిపోయారని రక్షణ నిచ్చి పరలోకం చేర్చగలరని నమ్మాను. క్రీస్తు నా పాపాల కోసం చనిపోయారని, తిరిగి లేచారని రక్షణ నిచ్చి పరలోకం చేర్చగలరని నమ్మాను.

మాకు దగ్గరలో చాలా పెద్ద క్రైస్తవ సహవాసం ఉండేది. ఆదివారం ఆరాధన చాలా గొప్పగా, గంభీరంగా జరుపుకొనే విశ్వాసులతో కలిసి వారి ప్రార్థనలలో ఏకీభవించి ఒక రోజు మోకరిల్లి ప్రార్థిస్తున్నప్పుడు తెల్లని పావురము నా ముందు వ్రాలినట్లు దర్శనంలో చూచాను. వెంటనే తెల్లని

కవరు నా చేతికి వచ్చింది. అదేమిటో అర్ధము కాని స్థితి. అయినా సరే వచ్చీరాని మాటలతో ప్రార్థన చేసుకొనేదాన్ని.

"ప్రభూ! నాకు నీ చిత్తాన్ని స్పష్టంగా తెల్పు. నా వల్ల నీకు అవమానము రానీయకుము. నేను చదువురానిదాన్ని, జ్ఞానం కలదానికాను దయ చూపు దేవా" అని వేడుకున్నాను. ప్రకటన 22 అధ్యాయము అనే మెల్లని స్వరము వినబడింది. నీటి కాలువ అనే వాక్యము యిచ్చారు. స్వరములో అన్నారు "అమ్మా, అందరితో పాటుకాదు ఇది ప్రత్యేకమైన అనుభవం నీకిచ్చానన్నారు". మా తోటి కోడలు విజయలక్ష్మి చాలా ఆనందపడింది. "అక్కా ఇది దేవుని మాట చాలా విలువైన దేవుని వాక్యము. చాలా అనుభవముంది" అని ప్రోత్సహించింది. ప్రకటన 22:1,5,12 జీవ జల నది ప్రవహించుట దూత నాకు చూపెను. ఆ నది యొక్క ఈవలను ఆవలను జీవ వృక్ష ముండెను. అది నెల నెలకు ఫలించుచు పండ్రెండు కాపులకాయును. దీప కాంతియైనను సూర్య కాంతియైనను వారికక్కరలేదు. దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును.

ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియ చొప్పున ప్రతి వాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది. నేను ఆల్ఫాయు ఓమెగయు మొదటివాడను కడపటివాడను. ప్రభువు చెప్పిన మాటలనుబట్టి దేవుని దృష్టిలో ఉన్నానని, పన్నెండు కాపులు కాయు తాజా ఫలాలు, ఆత్మ ఫలాలిచ్చే అనుభవంలో నన్ను నడిపించగలరని రక్షణానందాన్ని పరిశుద్ధ ఉనికిని మొదటిగా పావురము, తెల్ల కవరులో రక్షణ పత్రాన్ని అందించారని నాకు అవగాహన కల్గి దేవుని నిండు మనస్సుతో స్తుతించాను.

కీర్తనలు 63 అధ్యాయములో 1,4 దేవా, నా దేవుడను నీవే. వేకువనే నిన్ను వెదకుదును. రాత్రి జాములయందు నిన్ను ధ్యానించునప్పుడు క్రొవ్వు



మెదడు నాకు దొరికినట్లుగా నా ప్రాణము తృప్తి పొందుచున్నది. దావీదు దేవుని హృదయానుసారుడు గనుక నాలోని భావాలు ఆయన మాటలో దాచుకొన్నాను. నా కాలోచనాకర్తయగు దేవుని స్తుతింతున్.

మాకు ముగ్గురు సంతానం. పెద్ద వాళ్ళిద్దరూ అమ్మాయిలు. వివాహితులు. అబ్బాయి ఇంజనీరు. అమెరికాలో ప్రవేశం దేవుని నడిపింపు. ముగ్గురూ విశ్వాసులే. భర్త గారిలో నమ్మకం కోసం నిరీక్షిస్తున్నాను. రెండవ అమ్మాయి నాకు మంచి ఆత్మీయతనిచ్చేది. ఎన్నో గొప్ప విశ్వాస పాఠాలు నాతో పంచుకుంటూ అనారోగ్య స్థితిలో సైతాను నలగగొట్టి కృంగదీస్తున్నా ఎన్నో సంవత్సరాలు కన్నీటి లోయలో కష్టాల నిశిలో మేము కీర్తించి పాడే కృపనిచ్చారు. ఎన్నో విలువైన పాఠాలు నేర్పారు. ఒక రోజు విజయలక్ష్మి మా అమ్మాయి చాలా బలహీన స్థితిలో మంచం పట్టిందని కబురు చేసారు.

ప్రయాణమయ్యాను. దారంతా కన్నీటి ప్రార్థన. "ఇమ్మానుయేలు" అనే స్వరం ఇంతకు ముందు ఏనాడు ఆ మాట నేను వినలేదు. అయితే "దేవుడు మనకు తోడు" అని తర్వాత అర్థమైయింది. దమస్కులో సౌలును దర్శించిన దేవుడు అని స్వరం వింటున్న నేను నోరు తెరిచాను. అది యాదృచ్ఛికం. ఒక గంభీరమైన వెలుగు నా నోటిని నింపింది.

క్రొత్త విశ్వాసం నిరీక్షణతో 21 రోజులు ఉపవాస దీక్షలో ప్రభువు దయగల హస్తంతో నా బిడ్డను స్వస్థపర్చారు. ఉపవాస క్రమము ఫలితంగా నాలో ప్రార్థనాత్మతోపాటు, నిత్యుడైన దేవుని తోడూ నీడా నీపై నిత్యము ప్రకాశిస్తుంది అని అభయమిచ్చారు. నన్ను దేవునికి భక్తికి ప్రోత్సహించింది. విజయలక్ష్మి, ఆమె చెల్లి విజయకుమారి. విజయకుమారికి గ్రేస్ విజయ గారు, టీచరు ఆత్మీయ తల్లి. అనేక సంవత్సరాలుగా పుస్తకాలు, విశ్వాసుల సాక్ష్యాలు ద్వారా బలపర్చారు. నేను కూడా పుస్తకాలు, బైబిలు పఠనంలో

ఆధ్యాత్మిక సత్యాలు వారి ద్వారా నేర్చుకొన్నాను. ఎందరో ఇతర విశ్వాసులతో ఆమెకు సుపరిచితాలు.

ఉష అనే విశ్వాసిని పరిచయం చేయగా ఆమె గృహంలో కూడిక జరిగాయి. కలసి ప్రార్థించిన ఆ చిన్న మందిరమే నేడు కృపానిధి సంఘం. గ్రేస్ టీచరు గారిని వదిలిపెట్టవద్దు ఉష ఇల్లే మీకు ఆత్మీయ నివాసము. టీచరు గారు మీ ఏడుగురికి కంచెగా భారమిచ్చాను. కృపానిధి సంఘాన్ని కృపానగరుగా మారుస్తారు. ఏడు నెలలుగా ఒక్కరింట్లో ప్రార్థించి ఉపవాసంతో విజ్ఞాపన ఆత్మనిచ్చి అది అన్నిటికన్నా శ్రేష్టమైనది నీకిస్తున్నానని మాట్లాడారు.

"అమ్మా", నీ ప్రార్థన నా కిష్టము, నీవెలా ప్రార్థించినా నేను అంగీకరిస్తాను. 'ఆమెన్' అన్నా సరే చాలు. సంఘంలో ఎవరు పొందుకోవాలన్నా నీ ప్రార్థన అనే అంటుకావాలి. అది నాటబడి ఫలింపజేయడం నీ పని. నా పని నేను నీలో ఉంటాను" అన్నారు. కీర్తన 95 చదువు. కూడి ప్రార్థించండి". ఒక రోజు మందిరములో మామిడి చెట్టు అంటుకట్టితే ఎంత విశాలంగా విస్తరిస్తుందో చూస్తున్నాను. మామిడి మొక్క గోడలో యిరుక్కుపోయింది. ఒక వ్యక్తి వచ్చి నిలిచారు. "అయ్యా, ఇది ఎక్కడ పెట్టాలి". అని అడిగితే, ఉషా గృహంలో పెట్టాలి అని జవాబు వచ్చింది.

మీ ఏడు మందికి పని ఇస్తున్నాను. మీరు ఏడుగురు నా ప్రణాళికలో ఉన్నారు. ఒక్కరి కోసం విడిగా 7 రోజులు ప్రార్థించమన్నా. ఆదేశానుసారం చేయగా కృపపొందుకొని కృపానిధి మందిరంగా రూపుదిద్దుకుంది. అప్పుడే గ్రేస్ టీచరు గారు వారి స్నేహితురాలైన కృపావరం గారు గొప్ప విశ్వాసి, ప్రార్థనాపరురాలు. ఫిలదెల్ఫియా సంఘ సభ్యురాలు. పాస్టరు గారిని పరిచయం చేశారు. పాస్టర్ జేకబు జాన్ గారు సతీమణి గొప్ప సేవకులు.



నేను విశ్వాసిగా బాప్తీస్మం అనుభవంలో దేవుని సన్నిధి మరింత మెరుగ్గా అనుభవిస్తూ విలువైన సందేశాలను అందుకుంటున్నాను.

1. కర్మేలు పర్వతము మీద ఏలీయా పట్ల అద్భుతము సూటికి నూరుపాళ్ళు నీ పట్ల చేయగలను. అలసి బదరీ వృక్షాన్ని ఆశ్రయించకు.
2. నిన్ను విడువను, ఎడబాయను. నిబ్బరముగా నుండుము. హెబ్రీ 13:5.
3. స్వచ్ఛంద సేవకురాలిగా నుండాలి.
4. ఎలీషా ప్రార్థనా శక్తి, దాని యేలుకున్న పరలోక జ్ఞానాన్ని నీకిస్తాను.
5. 1 సమూయేలు 17 అధ్యాయములో దావీదు గొల్యాతును ఎదుర్కున్నట్లు నిన్ను ధైర్యపరుస్తాను.
6. అది నెమరు వేసికొని విజయాల్ని చేపట్టు. సంఖ్యాకాండము 13 అధ్యాయములో కాలేబు అనుభవాల్నిస్తాను.
7. కీర్తనలు 68లో వలే దేవుడు ప్రతి గృహంలో లేచి నిలబడేలా విజ్ఞాపన చేయాలి.
8. ప్రియమైన గొప్ప జీవముగల దేవుని సేవించుటకు నన్ను ఎన్నుకొని నాకు బోధిస్తూ ప్రేమిస్తూ ఈల వేసి పిలిచినట్లు పిలిచి రోషముగల ఆత్మతతో అగ్ని బాణంవలె నన్ను బలపరచి అన్య జనులలో మహోన్నతునిగా కనపరచుకుంటూ లోతైన అనుభవాల్లో నడిపిస్తున్నారు. నీవే నా పాట్నర్, నీవే నా వ్యాపారం అంటూ ఇమ్మానుయేలుగా ఉంటున్నారు. క్రైస్తవునిగా జీవిచడం మనకొక భాగ్యం. అన్య జనులలో నుండి వెలుగులోకి పిలిచిన దేవుడు మీలో, నాలో సదా ఇమ్మానుయేలుగా ఉండాలని నా నిత్య ప్రార్థన.

9.   "ఆశ నిరాశల మధ్య నలుగుచున్న వేగువ చుక్కా" అని పిలిచారు. కళ్ళు తెరిస్తే ఆకాశంలో రథం. బంగారపు రంగులో మెరుస్తుంది. కదులుతూ మెరుపుగా వెలుగు వెదజిమ్ముతుంది. 1 రాజుల గ్రంథం ప్రకటన 5 అధ్యాయాలు చదువుకో 1,5,10,11 అధ్యాయాలు అని చెప్పారు. యెషయా 61,43,45 అధ్యాయాలు ఏడు నక్షత్రములు, ఏడు ఆత్మలు కల్గిన దేవుడు నీలో ప్రవేశించాడు. సత్య స్వరూపియైన ఆత్మ నీలో ఉందమ్మ అని అన్నారు.

మోషేను అద్భుతములలో నడిపించిన శక్తితో నిన్ను కూడ నడిపిస్తాను. వెంటనే ఒక దర్శనము, గుండ్రంలో మధ్య నేను నిలబడ్డాను. గుండ్రమంతా అగ్ని జ్వాలలు కంచెగా నిలిచాయి. ఈ విధంగా మరలా చెప్పుదును ఆనందించండి. ఫిలిప్పీ 4 అధ్యాయం బలపర్చువాని యందు సమస్తము చేయగల శక్తిని దేవుడిచ్చారు. ఆర్థిక యిబ్బందులు తీర్చి, మంచి గృహమిచ్చి శాంతి సమాధానాలతో, ఇహలోక బంధాలకతీతంగా దేవునిలో సాగుచున్నాను. అప్పటి నుండి సంఘం కోసము ప్రయాసపడే బాధ్యత, భారం యిచ్చారు. సంఘం త్వరలో ఏర్పడింది. యిర్మీయా 33:10 అన్నీ లేని వారిగా కనపడినప్పటికి, సమృద్ధిగా కృపావరములతో నింపబడియుంటారు. అది రాబోవు దినాల్లో జరుగు అనుభవాల్ని చూపించారు. కృపానిధి సంఘం ఎవరి విశ్వాసము చొప్పున వారు స్వతంత్రించుకోవాలి. ఎంత వెల చెల్లించాలో అంత చెల్లించావు. అనగా తగినంతగా ప్రార్థించావు అన్నారు.

**ప్రభువులో జీవితం చాలా ధన్యమైనంది మీరు ధన్యులు కావాలని నా ప్రార్థన.**



## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, జలజ



నా పేరు జలజ. నేను హిందూ సాంప్రదాయములు, చారములో పెరిగిన దానను. ఎన్నో పూజలు వ్రతాలు చేసిన దానను. నాకు వివాహము రామచంద్రరావు గిరతో జరిగినది. ఆయన రైల్వే డిపార్టు మెంటులో బాధ్యతకలిగిన ఉద్యోగి. మాకు పిల్లలు కలుగలేదు. మావారు ఆల్కహాలికి బానిస అయ్యి నన్ను పట్టించుకునే స్థితిలో ఉండేవారు కాదు. ఆ సమయాల్లో నేను హిందూ దేవుళ్ళనందరిని పూజించేదాన్ని. వ్రతాలు చేసేవాన్ని కాని ఏమి ప్రయోజనం లేదు.

అన్ని విధములుగా నేను అలసిపోయి కృంగివున్న తరుణంలో మా అక్కయ్య కుమార్తె శ్రీదేవి దేవుని నమ్మిన బిడ్డ. ఆమె వచ్చి యేసు ప్రభుని నమ్ము, ఆయన విడుదల ఇస్తారు అని చెప్పింది. ఎందరో త్రాగుచున్న వారిని దేవుడు మార్చారు అని ఆ విధంగా దేవుడు ఎవరో తెలియని నన్ను తాడేపల్లిలో శ్రీదేవీ వాళ్ళ సంఘమునకు కృపానిధి సంఘంలో ఉన్న ఉషగారు వెళ్ళి ఆమె సాక్ష్యం చెప్పినప్పుడు విని, నన్ను కృపానిధి సంఘమునకు శ్రీదేవి నడిపించింది.

2001, ఫిబ్రవరి నెలలో వెళ్ళి నేను జాకబ్ జాన్ పాస్టరు గారి ద్వారా దైవ వర్తమానం విని బలపడి 2001 మే నెల 25వ తారీఖున వారి ద్వారా బాప్తిస్మము పొందాను. అప్పటి నుండి ఇప్పటి వరకు నా భర్త నా ప్రార్థనా జీవితానికి ఎంతో సహకరిస్తున్నారు. ఎక్కడ బహిరంగ సభలు జరిగినా నన్ను తీసుకొని వెళ్ళేవారు. కాని ఆయన మందిరానికి వచ్చే వారు కాదు. దేవుని మహా కృప వలన 2003వ సం॥లో శాంతి

అనే సహోదరిని, నన్ను జతపరచి దేవుని సువార్త చెప్పుటకు , పరిచర్యకు, నన్ను దేవుడు వాడుకొంటున్నారు. అలా సాగుతున్న సమయంలో ప్రభువు పరిశుద్ధాత్మ దేవుడు నా భర్తకు వాగ్ధానమిచ్చి 2004లో నా భర్తను మందిరానికి నడిపించారు.

ఇప్పుడు నా భర్త 1 సం॥ నుండి ఎటువంటి మత్తుపానీయములు త్రాగుట లేదు. దేవుడు తప్పిస్తున్నారు. కాని కొన్ని నెలల క్రితం నా భర్త డిప్రెషన్‌కిలోనై అనారోగ్యంతో బాధపడి మానసిక వైద్యుని వద్ద ఎన్నో మందులు వాడారు. కానీ ఏ మందులు ఆయనను బాగుచెయ్యలేదు. కృపానిధి సంఘంలో విజ్ఞాపన ప్రార్ధన వరముగల రమా ఆంటీ ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మాట్లాడి ప్రార్ధనాపరులచే నా గృహంలో ప్రార్ధన సమావేశాన్ని సిద్ధపరచి సంఘస్తుల ప్రార్ధనలచే, పాస్టరుగారు, పాస్టరమ్మ గారు మరియు కేరళ నుండి వచ్చిన సమూయేలు పాస్టరుగారి ప్రార్ధనలవలన నా భర్త రామచంద్ర రావు డిప్రెషన్ నుండి బయటపడి దేవుడిచ్చిన ఆరోగ్యము ఆయుష్యుతో ఉద్యోగము చేయగలుగుచున్నారు.

మా కుటుంబంలో నేను మాత్రమే దేవుని, నామములో రక్షింప బడ్డాను. రామచంద్రరావు గారి రక్షణ కొరకు మాకు కల్గిన రక్త సంబంధీకులందరి రక్షణ కొరకు ప్రార్థించమని కోరుతూ...

**ఈ నా సాక్ష్యం ద్వారా అనేకులు రక్షింపబడాలని**
**దేవుని ప్రార్థిస్తున్నాను.**
**ఈ సాక్ష్యాన్ని దేవుడు దీవించును గాక. వందనములు.**





## నన్ను రెండు పర్యాయములు మరణము నుండి రక్షించిన నా ప్రభు యేసునకు మహిమ, మెర్సి

నా పేరు మెర్సి, నా జీవితంలోని క్లుప్త సాక్ష్యమును వెల్లడించుటకు, ప్రభువు అనుగ్రహించి నందులకు ఆయనకు వందనస్తురాలను.

ప్రభువును విశ్వసించి విజయవాడలో సేవచేయుచున్న కుటుంబములో 4వ వ్యక్తిని, నా తరువాత ముగ్గురు ఉన్నారు. నేను సెయింట్ ఆంథోనిస్ ఆర్.సి.యమ్. హై స్కూలు నందు చదువుచుండగా గ్రేస్ విజయ టీచర్ గారు నాకు చదువుచెప్పియున్నారు. నేను తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ నందు ఉండగా అక్టోబర్ 10న ఎంతో త్రీవ పని భారం ఉన్నప్పటికిని టీచర్ గారు హాస్పటల్‌కి వచ్చి నన్ను పరామర్శించి నా కొరకు ప్రార్థించి నన్ను ఎంతో బలపర్చియున్నారు.

ఆ సమయంలో నేను రెండవ పర్యాయము తీవ్ర జ్వరముతో మరణాపాయ మునకు గురిచేయబడియుంటిని. గత 7 సం॥ల క్రితం మొదటిగా ఈ విధంగానే తీవ్ర జ్వరమునుబట్టి మరణమును పొందవలసియున్నది. ఆ సమయంలో మా తల్లిదండ్రులు ప్రభువుకు ప్రార్థనచేసి నేను బ్రతికియెడల ఆయన సేవకు అప్పగించెదమనిరి. కృపగల ప్రభువు నన్ను బ్రతికించి ఆయన సేవలో చిన్నపిల్లల పరిచర్యను, వ్యక్తిగత పరిచర్యను, సువార్త సభలలో పాటలు పాడుటకును కృపనిచ్చిరి.

మా తల్లిదండ్రులు ప్రభువునందు విశ్వాసముతో జీవించుచు ప్రభువు అప్పగించిన ఆయన సంఘ పరిచర్యను చేయుచున్నారు. నా పెద్దన్నయ్య పాస్టర్‌గా, రెండవ అన్నయ్య మ్యూజిక్ మాస్టర్‌గా, మూడవ అన్నయ్య పాస్టరుగా, ప్రభువు సేవ చేయుచున్నారు. నా తర్వాత చెల్లి నాకు సహాయకరముగా ఉన్నది, తమ్ముడు బైబిలు కోర్సు నందు తర్ఫీదు పొందుచున్నాడు, ఆఖరి చెల్లి ఇంటర్ చదువుచున్నది. మా కుటుంబము ప్రభువు సేవలో ముందుకు వెళ్ళునిమిత్తము ప్రార్థించండి.

నాయీ చిన్న సాక్ష్యమును ప్రభువు మహిమార్థమై గ్రేస్ విజయ టీచర్‌గారు ముద్రించుచున్న ఈ తరంలో యేసు సాక్షులు అను ఈ పుస్తకమున అచ్చువేయుటకు సమ్మతించినందులకు ఆయన మహిమార్థమై మా టీచర్‌గారికి ఎంతో కృతజ్ఞురాలను. నా దేవుడు ఆమెను ఆయన సేవలో బహుగా వాడుకొనునట్లు ప్రార్థించెదను.

నా కొరకు ప్రార్థించండి, ఆమేన్.

# అవసరాలన్నీ తీర్చి ఆదరించే దేవుడే నా రక్షకుడు
## శ్రీమతి శ్రీదేవి



నా పేరు శ్రీదేవి. విగ్రహాలను నమ్ముకుని పూజలు చేసి బ్రతికేవారము చదువుతక్కువ జ్ఞానం లేదు. చిన్న వ్యాపారాలు. లారీ ఉండేది. ఆ పరిస్థితుల్లో చాలా యిబ్బందులలో నలిగి పోయాము. నాకు ముగ్గురూ మగపిల్లలు. కొంతకాలము గుడివాడలో కాపురమున్నాము. ఒక పాస్టరుగారు విజయవాడ నుండి మా ఊరు వచ్చి దేవుడి ప్రార్థనలు చేసి యేసు క్రీస్తు రక్షకుడని, బాధలు తీర్చే దేవుడని నమ్ముకుంటే నెమ్మది అని చెప్పారు. యింటి దగ్గర సహవాసంలో ఉన్న వాళ్ళు మమ్ములను నడిపించారు. మన మనిషిలో యేసును చూచేటట్లు భక్తిగా ఉండాలి. యేసు నామంలో రక్షణ ఉంది. నీకున్న కొద్ది జీవితంలో యేసును నమ్ముకొని నరకశిక్ష తప్పించుకోవాలి. రోమా 10:16, వినుట వల్ల విశ్వాసం కల్గుతుంది.

రోమా 10:14, ప్రకటించేవారు లేకుండ ఎలా వింటారు?

రోమా 10:15, సువార్త ప్రకటించువారి పాదాలు ఎంతో సుందరమైనవి. అన్నట్లు వారి బోధలు నమ్మము.

యేసు క్రీస్తును బోధించిన పాస్టరుగారు చెప్పేమాటలు వినేదాన్ని. యేసు ప్రభువని నోటితో ఒప్పుకున్నాను. యేసుక్రీస్తులో నిరీక్షణ అనగా ఏమిటో చెప్పారు. ఒకనాడు నేను యేసు సన్నిధి చేరినప్పుడు ఆయనలో ఆనందంగా నిత్యం జీవించగలమన్నారు.

*దేవుని మాటలు చెవిగలవాడు వింటాడు. నేడే రక్షణ దినం.*



*కాలానికి నిలుపులేదు దానికి తలపులేదు.*

అపొ॥కార్య॥ 1:7 కాలములు సమయములు తండ్రి ఆదీనములో ఉంచుకున్నారు. 2 కొరింథి 6:2, ఇదిగో యిప్పుడే మిక్కిలి అనుకూల సమయం. ఇదిగో ఇదే రక్షణ దినము.

*నిన్నటి వింత రేపటి చింత, ఈనాటి నీ వంతు తీర్చలేదు.*

మత్తయి 6:34, రేపటి గూర్చి చింతవద్దు,

మత్తయి 6:26, పక్షుల కంటె మీరు శ్రేష్టులుకారా కష్టాలు కన్నీళ్ళు ఎక్కువైతే, శ్రమలు శోధనలు ఎదురైతే ఆహారం కంటె ప్రాణం వస్త్రం కంటె దేహం ముఖ్యం.

ఫిలిప్పి 4:6, దేని విషయం చింతించరాదు.

మత్తయి 6:31-33, దేవుని నీతిని వెదగాలి అప్పుడు నీకేమి కావాలో అన్నీ ఆయనే యిస్తాడు. అసలే యిబ్బందుల్లో ఉన్న నా జీవితానికి ఓదార్పు ధైర్యం కల్గింది. ప్రార్థన చేయడం నేర్చుకున్నాను. యేసు గొప్ప రక్షకుడు నన్ను తన చేతుల్లోకి తీసికొన్నట్లు భావించి రక్షణ స్థిరత్వం పొంది క్రీస్తునే వెంబడిస్తూ క్రమంగా ఆరాధనకు వెళ్ళి యేసు మాటలు వింటూ ఉండేదాన్ని. యింతలో గుణదల వచ్చాము. ఏలియాను కాకులు పోషించినట్లు మా యింట్లో ఐదుమందిని దేవుడే కాపాడాడు.

మేమందరము క్రీస్తు మాటలు నమ్ముకొని ముంచడం బాప్తీస్మం తీసికున్నాము. గుడివాడల మా యిల్లు కాలిపోయింది, చాలా నష్టపడ్డాము. అయితే మమ్మును దేవుడే కాపాడాడు. గుణదల రామవరప్పాడులో దేవుని సేవచేసుకుంటున్న పాస్టరుగారు పీటర్‌సింగుగారు చర్చి ఉంది అదే బేతనీ చర్చి. 1994 సం॥ అయ్యగారు ఏప్రిల్‌లో పల్లెటూరిలో సేవకెళ్ళారు. కరుణమ్మ అనే పేరుగల తల్లి ఆమె భర్త చేతబడి శక్తువల్ల మరణించాడు.

నిస్సాహాయస్థితిలో ఆ తల్లి పిల్లలకింత విషం పెట్టి మరణించాలనుకున్నది.

కాని బంగారం లాంటి పిల్లలను చూస్తూచూస్తూ చంపలేకపోయింది. క్రీస్తు వాక్యానికి పట్టుబడి ప్రార్థన చేస్తుంది. పాస్టరమ్మగారు ఎల్విగారు ఫిన్‌లేండు నుండి సేవకై వచ్చి పాస్టరుగారితో వివాహం భారత దేశంలో సేవ పిలుపుకు లోబడి అనాథలకు అమ్మకావాలని ఆశతో ఆమె ప్రార్థిస్తుంది. ప్రసాదు 5 సంవత్సరాల పిల్లవాడు. పిల్లలకు దారి చూపమని తల్లి అడిగింది. ఎల్వి అమ్మగారు దగ్గరకు తీసికొని ప్రసాదు బిడ్డ. రెండవ బిడ్డ జబ్బునయం చేయించి బిల్లు కట్టలేక ఆస్పట్లో అప్పచెప్పారు. డబ్బు కట్టి విడిపించి సరోజనీ ఆశ్రయంలో చేర్పించారు. యిప్పుడు 80 మంది పిల్లలు, బడి హాస్టలు, చర్చి, నిరంతరము ప్రార్థనలలో దేవుడు ఘనంగా సేవ చేయించుకుంటున్న పీటరు సింగ్ పాష్టరుగారు మా ఆత్మలకాపరి.

గంభీరమైన గొంతు, కన్నీటి ప్రార్థన, ఉపవాసాలు, దయ్యాలు, చేతబడులు నుండి విడుదల ఎన్నో గడ్డు రోగాలు కేన్సరు, ఎయిడ్స్ నుండి విడుదల. యివన్నీ చూచి వారి మాటలు వింటుంటే పరలోకానందంలో తేలిపోతాము. పెద్దోడా, దేవుని నమ్ము, సేవకురావాలి, నిన్ను దేవుడికిచ్చాను అనే అమ్మ సంతోషమ్మ గారి మాటలు పదేపదే గుడిలో చెప్పింది. మాకు గొప్ప పాటలు వినిపించారు.

1. నీ జీవితంలో గమ్యం ఏది? ఒకసారి యోచించవా?
2. జీవితా యాత్రలో నాదు గురి నీవెగా, నీకు సాగి ఎవ్వరు?
3. ఆకాశములు దేవుని మహిమ వివరిస్తున్నాయి
4. స్తుతి, స్తుతి, స్తుతి స్తుతికి పాత్రుడా
5. ఏ కీడు కలుగదు ఏహాని కలుగదు,
   నీవున్నది యేసు చేతిలో, దాచుకున్నాడు కంటిపాపలాగ
6. రాక సమయంలో కడబూర శబ్దంలో
   యేసును చేరుకునే విశ్వాసం నీకుందా అనే పాట మాకిష్టం



7. శ్రమలో సహనం ఉందా? ఏకాంత ప్రార్థనుందా, వాక్య పఠణ
   ఉందా? యేసు ఆశించే దీన మనస్సుందా?

ఆ పాటలు మాకు కంఠతా.

8. వెండి బంగారం ఉన్నా లేకున్నా, నీ సన్నిధి నాకు తోడుగా ఉంటే
   చాలు యేసన్నా.

హబక్కుకు 3వ అధ్యాయం చివరి వచనంలో మాట "అంజూరపు చెట్లు పూయకుండిననూ ఆనందిస్తాను". ఈ మాటలు మాకు ఆదరణ అండ.

చర్చికి క్రమంగా వెళ్ళి దేవుని పూర్తిగా నమ్ముకొన్నాము. మా ఆయన మిల్లుగుమస్తా నేను గేదెలు పెట్టుకొని బ్రతికాము. దేవుడు అద్భుతంగా ఆశ్చర్యంగా మా బ్రతుకునకు వెలుగు చూపాడు ఇల్లు కొనుకున్నాము. రైలుకట్ట వెంబడి గుడిసెకొన్నాము. ఆ తర్వాత రాతి గోడలు పెట్టి రేకులు వేసికున్నాము. ఆ యేసుబాబు చల్లని దయమాకు చూపించాడు.

పిల్లకు చదువు చెప్పించే స్థోమత లేదు. 10వ తరగతి తప్పారు. మూడవ బాబు 9వ తరగతి చదువుతూ పనికెళ్ళేవాడు. తర్వాత జరుగుబాబు లేక క్లీనరు పని చేసేవాడు. ఎన్నో కష్టాలు వచ్చాయి. పీటరు సింగుగారు నన్ను తన పెద్ద కుమార్తె అని పిలుచుకుంటూ ప్రేమతో ప్రతి కష్టంలో ప్రార్థన చేసి ధైర్యం చెప్పేవారు. సంఘప్రార్థన చేయించేవారు.

2001 సం॥లో నాకు ఆపరేషన్ హైదరాబాదు నిమ్సులో జరిగింది. దేవుడే దగ్గర ఉండి స్వస్థత యిచ్చి, ప్రమాదం తప్పించాడు హల్లెలూయా! 2004 సం॥లో టైయిఫాయిడ్, భయంకరమైన వాంతులు జ్వరం.

మలేరియా కూడా వచ్చింది. మరణం అందువరకు వెళ్ళాను. రోజూ మా పాస్టరుగారు వచ్చి ప్రార్థించేవారు. అందరి ప్రార్థనతో బ్రతికాను. వెంటనే 2005 8వ తేది మూడవ బాబు అకస్మాత్తుగా చనిపోయాడు. తీరని గాయం, గాయము చేసేవాడు దేవుడే మాన్పువాడూ ఆయనే.

కన్నీరు తుడిచే దేవుడు తల్లి మరచినా తండ్రి విడిచినా, నజరేయుడా నిన్నే చూడాలి నీవే కావాలి, నీ నామస్మరణే నాకు శరణు అని ఆ దేవుని నమ్మకొని ధైర్యం తెచ్చుకొని బ్రతుకుతున్నాను.

మట్టి బొమ్మలు నమ్మే మా వాళ్ళకు యిన్ని బాధలలో ఓదార్పులేదు. నేను నా కుటుంబం నమ్మిన దేవుడు యేసు క్రీస్తు అవసరాలు తీర్చేవాడు. జబ్బులు బాగు చేసేవాడు. అందరికీ అండ, కొండ, కోట, ఆశ్రయం ఆ యేసుక్రీస్తు నామమే. ఆ యేసుక్రీస్తు సిలువలో కార్చిన రక్తమే జయము. నా కోసం నా కుటుంబం కోసం ప్రార్థించండి, ఆమేన్.



## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, దుర్గమ్మ



నా పేరు దుర్గమ్మ. మేము గొప్ప విగ్రహారాధికులము. కార్తీక మాసంలో చేయని పూజలులేవు. 1985లో క్రీస్తును గూర్చి విన్నాను. వ్యక్తిగత సాక్ష్యము బలమైనది.

నాకు ఎనిమిది మంది సంతానం ఏడుగురు ఆడ పిల్లలు, ఒక్కడే కుమారుడు. కట్నం యివ్వలేని అసహాయత, భవిష్యత్తు ఎదుర్కోలేని పిరికితనంతో, భర్తరైలుక్రింద పడి ఆత్మహత్య చేసుకొన్నారు. ఒంటరిగా కుటుంబ భారాన్ని దుఃఖభారాన్ని భరించాను. నా భర్త బంధువులు నన్ను నిందించారు. “కేవలం దేవుని నమ్ముట వలన నీ భర్త మరణించాడు” అని అన్నారు.

1990లో మా కుమార్తె వివాహం జరిగింది. సైతాను శోధన ఫలితంగా అల్లుడు నా కుమార్తెను వదిలి వెళ్ళిపోయాడు. దుఃఖంతో దేవుని చేరి, అమ్మాయిని కూడా దేవునిలో ప్రోత్సహించి ప్రార్థించగానే ఒక నెలలో అల్లునిలో మార్పు వచ్చింది. కాని బంధువులకు భయపడి క్రీస్తుకు దూరమయ్యాను. చర్చికి వెళ్ళలేదు. దేవునితో స్థిర సంబంధాలులేని నన్ను శ్రమల ద్వారా దేవుని కట్టడలు నేర్చుకోవడానికి శక్తిని పొందాను. అనారోగ్యం, బాధ, దుఃఖం వల్ల ప్రార్థనను ఆశ్రయించాను.

ఇశ్రాయేలును కాపాడు వాడు కునుకడు నిద్రపోడు, పురుగువంటి యాకోబు భయపడకు అని పలికిన దేవుడు నాకు మరలా సహాయం చేయగలడని తలంచాను. తప్పిపోయిన కుమారుని ప్రేమించిన తండ్రి ప్రేమ పొందాను. ఆరాధనకు వెళ్ళడం ఆరంభించాను. దేవుడే ఆశ్చర్యంగా

అప్పులు తీర్చారు. కుమార్తె కుమారులు వివాహాలు నిమిత్తము 41 రోజులు వేకువనే లేచి ప్రార్థించేవారము. 21 రోజుల్లో ఉపవాస ప్రార్థనలు చేశాము. "విగ్రహారాధన పాపం అంటరానియ్యకు దేవా" అని మొరపెట్టాము. దేవుని అమృత హస్తం మాపై నిత్యము నిలిపి, జిగటగల ఊబి నుండి నాశనకరమగు గుంట నుండి లేపి, క్రీస్తు అనే బండపై మా అడుగులు స్థిరపరచి, నడిపించారు.

కృపానిధి సంఘం ప్రార్థన విజ్ఞాపనలతో, నిండు విశ్వాసంతో సాగిపోయే విశ్వాసులతో దేవుని ప్రత్యేక నడిపింపులో కృపలలో నిండిన సంఘము. నా పెద్దరికంలో బిడ్డలందరూ వినయ విధేయలతో నా మాట, నా బాటలో క్రీస్తు వెలుగులో ప్రయాణం చేస్తున్నారు.

నా పట్ల దేవుడు ఎన్నో అద్భుతకార్యలు చేశారు. 1985లో నేను దేవున్ని తెలుసుకున్నాను. కాని దేవునితో ఎదగలేకపోయాను. నేను 2003 ఏప్రియల్ 5వ తేదిన నేను బాప్తీస్మం పొందాక దేవునిలో నేను ఎంతగానో, ఎదిగి గురువారం పరిచర్య చేస్తున్నాను. నాకు ఏడుగురు ఆడపిల్లలు, ఒక్క కుమారుడు ఐదుగురు మనుమరాళ్ళు ముగ్గురు మనవళ్ళు ఉన్నారు.

రాజమండ్రి నుండి మా అబ్బాయికి సంబంధం వచ్చినప్పుడు "బేబిగారితో ప్రార్థన చేయించుకున్నప్పుడు నా కుమారి నీ కన్నుల నుండి కన్నీళ్ళు విడువకుండా నీ బంధు వర్గం ముందు సిగ్గు పరచకుండా నేను నిన్ను అక్కడకు పంపిస్తున్నాను" అని దేవుడు చెప్పారు. అక్కడకు వెళ్ళిన తరువాత సంబంధం కాయ పరచుకొని వచ్చాము.

నా 4వ కుమార్తె సావిత్రికి దేవుడు సంవత్సరం క్రితం రమగారితో సమీపంలో సిద్ధపరిచాను. యోగ్యమైన భర్త అనుకూలమైన కుటుంబం, అక్కడకు పంపిస్తున్నానంటే అనేకమైన ఆత్మలను రక్షించుటకే అని జక్కయ్య



ఇంటికి నేడే రక్షణ దినం, నేడు నేను నీ ఇంట ఉండబోవుచున్నాను అని చెప్పిన విధంగా ముందుగా నేను ఉండి నిన్ను నడిపిస్తానని దేవుడు వాగ్ధానం ఇచ్చారు.

నేను దేవునిలో ఉన్న బిడ్డకు విగ్రహారాధన పెళ్ళి జరుగుతుందని భయంతో ప్రార్థన చేయగా "బేబి గారి ద్వారా దర్శించి దాటిస్తానని చెప్పారు" అట్లాగే విజయ ద్వారా పవిత్రపరచి పరిశుద్ధ పరిచాను అని చెప్పారు. ఎటువంటి విగ్రహారాధన లేకుండా పెళ్ళి జరిగింది.

దేవుడు కానాను విందులో విధంగా కొరత లేకుండా జరిగిందో ఆ విధంగా జరిపిస్తానని దేవుడు వాగ్ధానం ఇచ్చారు. నా కోడలికి "వంశాంకురాన్ని ఇవ్వబోతున్నారని రమగారి ద్వారా దేవుడు చెప్పారు" దేవుడు చెప్పిన విధంగా నాకు మనమడు పుట్టాడు.

మా కోడలికి కలలో కవల పిల్లలను చూపించారు. అలా చూపించిన విధంగా నా కుమార్తెకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. ఆ ఇద్దరి పిల్లల కండీషన్ సిరియస్ అని డాక్టర్లు చెప్పారు. "ఆ ఇద్దరు పిల్లలు పుట్టిన మూడు రోజుల తరువాత రమగారిని ప్రార్థన చేయమని 21 రోజు తరువాత ముగ్గురు కూడి 21 రోజు ప్రార్థన చేయని 21 రోజు తరువాత నేను నడిపిస్తానని దేవుడు చెప్పారు" 21 రోజు తరువాత నుండి బిడ్డల ఆరోగ్యం చాలా బాగుంది.

సహోదరులు ఐక్యత కలిగినివసించుట ఎంత మేలు, ఎంత మనోహరము. అని కీర్తన 133లో చెప్పినట్లుగా మా కుటుంబం అంతా ఐక్యతతో కలిసి దేవునిలో ఎదగాలని మా ఆశ.

**అంతము వరకు నిశ్చలమైన భక్తితో క్రీస్తు ప్రేమలో నిలిచి సేవించే కృప కోసం మీరు ప్రార్థించండి.**

## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, ఉషా

నా పేరు ఉషా. నేను హిందువుల కుటుంములో జన్మించాను. నా కుటుంబీకులందరూ బహు విగ్రహారాధికులు. వారితో పాటు నేను కూడా చిన్నతనం నుండి ఉపవాసాలు, పూజలు చేసేదాన్ని. నేను చదువుతున్న రోజుల్లో నా స్నేహితులు ఎక్కువగా క్రైస్తవులు, ముస్లిమ్స్ ఉండేవారు. మూడు మతాలు, ముగ్గురు దేవుళ్ళు. అందరూ సమానమే అనుకునేదాన్ని. రాత్రి పూట ఆదాము అవ్వ కథా పుస్తకము మరియు హనుమాన్ చాలీస్ అనే పుస్తకం కూడా చదివి తల క్రింద పెట్టుకుని నిద్రపోయేదాన్ని. ప్రతి రోజు సూర్య నమస్కారం చేసేదాన్ని.

ఈ రీతిగా సృష్టిని పూజించుచుండగా నాకు ముఖ్యమైన ఫ్రెండ్ అనే క్రిస్టియన్ అమ్మాయితో చర్చికి వెళ్ళాను. యేసు ప్రభువంటే ఇష్టం. యేసు ప్రభుని ఇష్టపడుతూ, పూజలు, వ్రతాలు చేసేదాన్ని. ఆయనే సృష్టికర్త అని తెలియదు. ఇలా నా జీవితం కొనసాగుచుండగా నేను బి.ఎ. ఫైనల్ ఇయర్ చదువుచుండగా రామకృష్ణ గారితో నాకు వివాహం జరిగింది. ఇప్పటి నుండి మరి ఎక్కువగా నోములు, వ్రతాలు, పూజలు చేసేదాన్ని. ఈ విధంగా చేయుటవలన దేవుడు నాకు మంచి బిడ్డను ఇస్తాడని ఆశించాను. కానీ నా ఆశ నిరాశ అయ్యింది. కారణం ఏమనగా నాకు ఒక పాప పుట్టింది. ఆ పాప రాత్రింబగళ్ళు విపరీతముగా ఏడ్చేది. నిద్రపోయేదికాదు. పాప బాధ ఏమిటో మాకు తెలిసేదికాదు. డాక్టర్లు పరీక్షలు చేసి ఈ పాపకి బ్రెయిన్ డెవలప్ కాలేదు అని చెప్పి పాప మీద ఆశ పెట్టుకోవద్దన్నారు. అయినా నేను పాప బాగుపడుతుందని ఇంకా ఎక్కువగా పూజలు చేసాను.



ఈ విధంగా 5 సంవత్సరాలు కష్టాలు, కన్నీటి లోయలలో గతించిపోయినది. ఇక ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నాను. అదే రోజు రాత్రి జింఖానా గ్రౌండ్స్‌లో యేసు ప్రభువారి సువార్త సభలు జరుగుచుండగా ఒక దైవజనుని స్వరము మైక్ ద్వారా వినబడినది. యేసు ప్రభుని నమ్మినట్లైతే మీరు స్వస్థపడతారు అనే మాట నా హృదయంలోనికి వచ్చి నాతో మాట్లాడినట్లు. నా హృదయానికి నెమ్మది కలిగింది. ప్రార్థన ఎలా చేయాలో నాకు తెలియదు. వచ్చీరానీ ప్రార్థనతో దేవుడ్ని ఈ విధంగా అడిగాను. "ప్రభువా నేను ఇంత వరకు అనేక విగ్రహాలకు పూజలు చేశాను. అయినా జవాబు రాలేదు. ఈ రాత్రి పాపకి జ్వరం, మోషన్స్ తగ్గి చక్కగా నిద్రపోతే నీవు స్వస్థపరిచే దేవుడవని మనసారా నమ్ముతాను అని ప్రార్థించాను. ఆ రాత్రి జ్వరం మోషన్స్ తగ్గి పాప హాయిగా నిద్రపోయింది. నాకు ఎంతో విశ్వాసం కలిగింది. నాకు కూడా ఐదు సంవత్సరాల నుండి లేని నిద్ర, మనశ్శాంతి కలిగి నెమ్మది కలిగింది. నాలుగు రోజుల తర్వాత నా భర్త శబరిమలై నుండి వచ్చారు. ఆయనకు జరిగినది చెప్పాను. ఆయన కూడా ప్రభుని నమ్మారు.

గ్రేసు టీచర్ గారి ఫ్రెండ్ సిటి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రమీల గారు ఆమె భర్త నోబుల్ గారు వాళ్ళింట్లోనే ప్రార్థన నడిపించేవారు. ఈ విధంగా నేను కూడా మా ఇంట్లోనే మందిరముగా చేసుకోవాలని ఆశ కలిగింది. విజయక్క ఇంట్లో, గ్రేస్ టీచర్ గారింట్లో, మా ఇంట్లో కలసి ప్రార్థన చేసేవాళ్ళం. ఆ రోజు విజయక్క పరిచయమైయింది. విజయకుమారి అక్క కృపానిధి సంఘం మొదటి సాక్షి. ఇప్పుడు అక్కలాగా ప్రభు చేశాడు. విజయక్క నేను బొట్టుతో బాప్తీస్మము కావాలని దేవునికి ప్రార్థన చేసేవాళ్ళం.

అయితే నాకు లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వచ్చి సీరియస్ అయ్యాను. అప్పుడు నేను కన్నీటితో ప్రార్థన చేశాను. గ్రేసు టీచర్‌గారు, విజయక్క

విశ్వాసులందరూ ప్రార్థించినప్పుడు దేవుని హస్తం వచ్చి నా ఎడమ లంగ్‌ని ముట్టినట్టు అయ్యింది. ఆపరేషన్ లేకుండా దేవుడు నన్ను స్వస్థపరిచారు. అప్పుడు డాక్టర్ గారు ఎక్స్‌రే తీయించి, ముందు తీసిన ఎక్స్‌రే కంటే ఇప్పుడు ఎక్స్‌రేలో ఏ లోపం లేదని చెప్పారు. అమ్మా! నీవు ఏ దేవుడికి మొక్కుతున్నావు అని అడిగి చాలా అద్భుతం చేశాడు అని ఆయన చెప్పారు. "జీసస్" అని చెప్పాను. ప్రభువు నన్ను బ్రతికించారు. కనుక నేను ఆయన కోసం బ్రతకాలి. ఆయన నామాన్ని ఘనపరచాలి. కనుక సంఘంలో సాక్ష్యం చెప్పాను.

1996వ సంవత్సరములో దుష్టుడు నన్ను నష్టపరుస్తానని చెప్పిన విధముగా వ్యాపారాన్ని నష్టపరిచాడు. దుష్టుడు నన్ను అనారోగ్యముగా చేస్తానని సవాల్ చేసిన విధముగానే నేను అనారోగ్యంపాలైయ్యాను. 1997లో నా భర్తకు గుండె జబ్బు వచ్చినది. వ్యాపార నష్టమువల్ల, ఆనారోగ్యమువల్ల ఆర్థిక సమస్యలు పెరిగాయి. యోబు వలె నీతి లేకపోయినా సమస్తాన్ని పోగొట్టుకున్నాను. నా విమోచకుడు సజీవుడని నా దేవునిని చూచెదనని నిరీక్షణతో స్థిరమైన విశ్వాసంతో ఉన్నాను. ఎన్ని కష్టాలు, బాధలు వచ్చినా ప్రభువు తోడుగా ఉంటే ధైర్యంగా ఉంటుంది. ఒంటరిగా వున్న నా జీవితంలో దేవుని బట్టి జీవిస్తున్నాను. నాలాగ శ్రమల్లోవున్న వారు నా సాక్ష్యం ద్వారా బలపడి శ్రమల్లో నిరీక్షణ కలిగి దేవునిలో స్థిరంగా నిలవాలని ప్రార్థిస్తున్నాను.

మేము దేవుని నమ్మిన తర్వాత మా వ్యాపారం విస్తారంగా అభివృద్ధి చెందింది. యిల్లు స్థలాలు, సంపద ఐశ్వర్యము దేవుడిచ్చారు. దేవునికి ఎంతో కృతజ్ఞతగా ఉండడానికి బదులుగా దేవుని ఆజ్ఞలు పాటించక నా భర్త నేను అవిధేయత వల్ల అప్పులపాలయి క్రమంగా ఆస్థిని పోగొట్టుకున్నామ. నా భర్త చనిపోయేముందు హైదరాబాదులో వ్యాపారం



ఆరంభించి నన్ను విజయవాడ నుండి రమ్మాన్నారు. అమ్మదగ్గరే ఉండి నేను వెళ్ళలేదు. ప్రభువు తెలియపర్చారు. అయినా అజ్ఞాతిక్రమము వల్ల తోబడక నా భర్తను పోగొట్టుకున్నాను. మా పాపే కారణం. కానీ దేవుడు కృపామయుడు ప్రేమగలవాడు. ఆస్థికోల్పొయి. భాదలో నష్టాల్లో మొర్రపెట్టగా కొందరి విశ్వాసుల ద్వారా నా యిల్లు, మందిరము నిలిపారు. భద్రతలేక యిచ్చిన ఆస్థిపోయినను అకాలమరణం వల్ల భర్త పోయినను ధైర్యమిచ్చి నిలబెట్టారు. మందిరం క్రింది భాగంలో నాకు నివాసం సిద్ధపరిచారు.

ఈ అనుభవాల వల్ల సుసన్నితమైన మనస్సాక్షితో చిన్న పొరపాట్లుకూడా ప్రభువు స్పష్టంగా చూపింపి సరిచేసి నడిపిస్తున్నారు. తాను నిలబాడ్డనని తలంచినవాడు పడకుండా చూచుకోవాలి. యింకను దినదినము పరిశుద్ధముగా జీవించేలా మీరు నేను కూడా ప్రభువుని వేడుకుందాం, ఎడతెగక ప్రార్థిద్దాం.

దేవుడు అన్యాయస్థుడు కాడు. పసర పురుగులు, చీడ పురుగులు తిని వేసిన పంట అంతటిని కూడా దేవుడు రెండింతలుగా ఇవ్వగల శక్తిమంతుడని నా బిడ్డ ద్వారా అటు వంటి ఆశీర్వాదాన్ని, ఆనందాన్ని దేవుడు అనుగ్రహిస్తాడు అనే నిరీక్షణతో జీవిస్తున్నాను.

**దేవునికి స్తోత్రం, హల్లెలూయా.**

## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, స్వాతి

నేను సదాచారాలు గల హిందూ కుటుంబానికి చెందిన దానిని. ఒక యిరవై సంవత్సరాల వయస్సులో నా వివాహం మంచి పేరుల సాంప్రదాయముగల గొప్ప మనస్సుగల వ్యక్తితో వివాహం జరిగింది. శ్రీ చింతలపూడి బుచ్చి రంగారావు గారు మా మామగారు, శ్రీమతి శివకుమారి గారు మా అత్తగారు. వారికి నలుగురు సంతానం. ఏకైక పుత్రిక శాంతి. పెద్ద కుమారుడు శ్రీ సుధాకర్ నా భర్తగారు, నేను పెద్ద కోడల్ని. మాది బట్టల వ్యాపారం విజయవాడ, వస్త్రలత షాపు నెం. 14.

మా మామ గారు, అత్తగారు అనుకోని రీతిగా ఒక సంఘాన్ని దర్శించి, ఆ వాక్యానికి ప్రసంగానికి ప్రభావితులై దేవుని సర్వత్రో, మెల్లని స్వరాన్ని విని దేవుని రక్షణానుభవాన్ని పొందారు. అత్తగారు బైబిలు, దేవుని పుస్తకాలు, జీవిత చరిత్రలు నాశ్రయించి ఆత్మీయంగా బలపడ్డారు.

గతంలో నేను విగ్రహాలన్నీ క్రమంగా కడిగి పూజలు చేసేదాన్ని. ఒక రోజు “యివన్నీ వ్యర్థమే” అన్న స్వరాన్ని విన్నాను. ఆ రాత్రి స్వప్నం ద్వారా హెచ్చరిక పొందాను. క్రీస్తును నమ్మాలి అనే ఆశ కల్గింది. బైబిలు పుస్తకాల చదవడం ద్వారా దేవుని గూర్చి తెలుసుకున్నాను. ప్రతి వ్యక్తికి నోసటమీద బొట్లు లేదు. అప్పటిలో ఆ కలకు అర్థం నాకు తెలియలేదు. బాప్తీస్మ అనుభవంలో నొసట బొట్టు తీసి శిలువ గుర్తును, క్రీస్తును ఎరిగిన విశ్వాస జీవితం కావాలని గ్రహించాను. యేసు క్రీస్తు. సజీవుడు. మాట్లాడే దేవుడని చెప్పేవారు. ఆశక్తితో ప్రార్థించడం ప్రారంభించాను. “నాతో నీవు మాట్లాడినచో నేను బ్రతికెదను ప్రభూ....ఒక్కసారి నాతో మాట్లడు” అని పదేపదే అడిగాను ఆ విధంగానే ప్రభువు నాతో మాట్లాడి రక్షణనిచ్చారు.



2002 సెప్టెంబరు 22 మేమందరము బాప్తీస్మము తీసుకొని కృపానిధి సంఘ సభ్యులుగా ఉంటున్నాము. 7-12-1996 సం॥ నుండి యిప్పటి వరకు మా కుటుంబాలన్నీ రాత్రి 11-00 నుండి 11-30 వరకు కుటుంబ ప్రార్థన చేసుకుంటాము.

ఒకసారి నా భర్త స్కూటరును దొంగలు దొంగలించారు. అప్పుడు నేను ప్రభువును ఆశ్రయించాను. వెంటనే ఒక పోలీసు మా షాపుకు వచ్చి “ఫలానా చోట మీ స్కూటరు ఉంది వెళ్ళండి” అని చెప్పాడు. వెంటనే చెప్పిన చోటనే ఉంది. దేవున్ని స్తుతించాము, కృతజ్ఞత తెల్పుకున్నాము.

పాస్టరు జాకబ్‌జాన్ గారు వారి సతీమణి మమ్ములను ఆప్యాయంగా చూస్తారు. వాక్య పరిచర్య గొప్పది. మాకు అర్థమయ్యే రీతిలో బోధిస్తూ ఆత్మ ఎదుగుదలకు సహాయపడుచున్నాము. క్రీస్తు ఎక్కడ సంచరిస్తే అక్కడ సంచలనం తప్పదు.

మేము సేవించే దేవుడు ఆశీర్వాదలతో అద్భుతాలు చేసే దేవుడు, ఆశీర్వాదాలతో అభివృద్ధినిచ్చే దేవుడు, నమ్మితే మహిమను చూపించే దేవుడు, దేవునికే స్తుతి మహిమ.

# దేవుని సువార్త సాక్ష్యము,
# సుగుణ



క్రీస్తు నందు ప్రియమైన మీకు యేసు నామములో నా వందనాలు. నా పేరు సుగుణ. నేను ఉన్నతమైన కుటుంబములో జన్మించి హిందూ సాంప్రదాయములో జీవించాను. నాకు 20 సం॥ల వయస్సులో వివాహం జరిగింది. మీ మామయ్యగారు చింతలపూడి బుచ్చిరంగారావుగారు. వారికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె. నాల్గవ కుమారుడైన శ్రీనివాస్ గారు నా భర్త. మాది హోల్ సేల్ మెడికల్ వ్యాపారము.

మా కుటుంబము చాలా సరదాగా, సంతోషంగా ఉండేది. మా మామయ్యగారు వారంలో ఏ రోజు ఏ దేవుడు సంబంధించినదో ఆ విధంగా వారము రోజులు గుళ్ళు, గోపురాలు తిరిగేవారు. నిత్యము ఇంటిలో ఓంకారము, పూజ చేసేవారు. చాలా భక్తి శ్రద్ధలతో ఉండేవారు. వారి మూడవ కుమారుడైన డా॥గిరిధర్‌గారు చిన్నప్పటినుండి చాలా భక్తి శ్రద్ధలతో రామాయణం, మహాభారత గ్రంథాలు పఠించేవారు. కాని వారికి నిజ దేవుని సత్యాన్వేషణకు సమాధానం దొరకలేదు. ఓం శాంతి మందిరానికి వెళ్ళేవారు. కాని వారికి శాంతి దొరకలేదు. సర్వశక్తిమంతుడైన దేవునికి అసాధ్యమైనది లేదు. వెదకుడి దొరకబడును, తలుపు తట్టుడి తీయబడును, సమాధానం దొరకును. ఈ విధంగా వారి ఫ్రెండ్ డా॥జోయల్ ద్వారా పరమదేవుని శాంతి సందేశము తెలియచేసారు. దేవుడిని ఆకర్షింపచేసారు.

(దేవుని ప్రేమ సన్నిధి అందరికీ కావాలి. యేసు సన్నిధికి సాధనాలు, **1.**యేసు క్రీస్తు, యోహాను 14:6, **2.**సిలువ రక్తం, ఎఫె 2:13, **3.** పరిశుద్ధాత్మ ఎఫె 2:18, **4.**విశ్వాసం రోమా 5:2, **5.**పవిత్రత కీర్తన 24:3-5, **6.**ప్రార్థన మత్తయి 6:6. *ఈ ఆరు భావాలు అర్థమయ్యేరీతిలో డా॥గిరి వివరించేవారు.*

వారి సతీమణి డా॥మాలా అనరాలైనను యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలుసుకొనుడి అని దేవుని యందు నిజ విశ్వాసముతో విశ్వాసులకు మాదిరిగా వారి కుటుంబము ఉండెను. వారిలో క్రీస్తు ప్రేమ నిండుగా ఉంది.



దేవునిలో జీవించాలంటే ముఖ్యమైనది ప్రేమ. ప్రేమ భాషకాదు. మాటలు కాదు. సంకేతాలుకావు కాని ప్రేమ ఒక అనుభూతి, ఒక అనుభవం. ఒక అనుబంధం. ఒక తల్లి తన చిన్న కొడుకు పడిపోతే క్రిందికి వంగి వాడు పడిపోయిన స్థాయికి వంగి కొడుకును లేవనెత్తుతుంది. ప్రేమంటే అదే. యేసు ప్రభువు కూడా తనను నమ్ముకున్నవారిని ఎంతగా ప్రేమించారంటే పరలోకం నుండి వారున్న పాపస్థితికి అంటే భూలోకానికి వచ్చి సలువ మీద మరణించేంత వరకు తన్నుతాను తగ్గించుకున్నారు. మనమున్న స్థితికి దిగి ప్రేమించాలి. గట్టు మీద నిలబడి శుభాశీస్సులు అందించుటకాదు. చిత్త శుద్ధితో మన వాళ్ళందం ఆనందం కోసం దేవుని ప్రేమ మనవాళ్ళతో పంచుకోవాలి.)

డా॥జోయల్ గారి కుటుంబం లండన్‌లో ఉండేవారు. వారు ఇండియా వచ్చినప్పుడెల్లా మా అత్తగారు, మామగారితో దేవుని గూర్చి సువార్త బోధించేవారు. ఎన్నో సంవత్సరాలు మా కుటుంబము దేవుని విశ్వాసములో ఉండాలని వారు కన్నీరు విడిచి ప్రార్థించేవారు. దేవుని మహాకృప వలన మా అత్తగారు, మామగారు లండన్ వెళ్ళి వారితో కొన్ని రోజులు గడిపి వచ్చారు.

ఒక రోజు అనుకోకుండా మా మామగారు చర్చిలో వాక్యము విని దేవుని ప్రేమకు ఆకర్షితులయ్యారు. అప్పటినుండి దేవుని గూర్చి సువార్త సత్యాన్వేషణ గ్రంథాలు పఠించేవారు. వారు క్రమముగా దేవుని విశ్వాసము, దేవుని ప్రేమ ద్వారా మాత్రమే మేము దేవుని యందు నమ్మిక కల్గింది. బైబిలు గ్రంధ పఠనము ద్వారా నిజమైన దేవుని ఎరిగి యిన్నాళ్ళు ఎంత వ్యర్థముగా వట్టి విగ్రహాలకు మ్రొక్కి ఎంత పాపము చేసామో గ్రహించి దేవునిని క్షమాపణ కోరి దేవుని విశ్వాసులయ్యాము. నా భర్త కూడా మంచి విశ్వాసి. నిజమైన దేవుడు ఎవరు అని కలలో దేవుని అడిగినపుడు వాక్యము ద్వారా నేనే సత్యము, మార్గము, జీవము నా ద్వారా తప్ప ఎవడును పరలోకము చేరలేడు అని నాకు ఎన్నో కలల ద్వారా బలపర్చారు.

మనము ఈ లోకములో శరీర సంబంధమైన తల్లిదండ్రులను ప్రేమిస్తాము. అటువంటిది. సర్వసృష్టికర్తయైన యేసయ్య మనకు సమస్తము ఇచ్చి, తన పోలికచొప్పున మానవ జన్మ ఇచ్చి ఎంతో ప్రేమించి, మనకొరకు తన రక్తాన్ని శిలువలో చిందించిన యేసయ్యకు ఎన్ని కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఎంత ప్రేమ కల్గి ఉండాలి. ఈ విధమైన ఆలోచనలతో దేవుడే నన్ను బలపర్చారు.

నాకు ఒక బాబు ఒక పాప. పాప ప్రసూతి సమయంలో క్రీస్తును ప్రార్థించే విశ్వాసుల ప్రార్థన నా కత్యవసర సమయాల్లో ఎంతో ఆదరించి ధైర్యపర్చాయి. ఈ సమస్యలో కష్టంలో దేవునితో కలిసి జీవించాలి దేవునితో జీవించాలి. దేవునికి దగ్గరగా జీవించాలంటే ప్రార్థన చాలా అవసరమని అర్థమయింది. విసుగక నిత్యం ప్రార్థన చేయాలి. కన్నీటితో ప్రార్థన చేయాలి. చిత్త శుద్ధితో ప్రార్థన చేయాలి, యాకోబు 5:16, నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైన బహుబలముగలదై యుంది. అట్టి ప్రార్థనలు ఇతరుల జీవితాలలో ఆనందపుశిరులు పండిస్తాయి. అవసరాలు తీరుస్తాయి, కష్టాలలో ధైర్యాన్నిస్తాయి. నా బాధలో ఆ ప్రార్థన నాకు నెమ్మదినిచ్చి సుఖ ప్రసవానిచ్చి ఆనందింపజేసింది. దేవునికి స్తోత్రం హల్లెలూయా.

అప్పుడు నిజముగా యేసయ్య నాకు తోడుగా ఉన్నారు. ఉదయం ఊట సెయింట్ ఆన్స్ హాస్పటల్‌లో 7:30 గం॥లకు అందరూ హాస్పటల్ స్టాఫ్ ప్రేయర్ చేస్తారు. వారు ప్రేయర్‌లో ఉండగా నాకు నెప్పులు ఎక్కువైనాయి. నేను యేసయ్య యేసయ్య అని కేకలు వేయసాగాను. దగ్గర ఎవ్వరూ లేరు. భరించలేని స్థితిలో ఉండగా అరగంటకు ప్రేయర్ అయిపోయింది. వెంటనే దేవుడు డెలివరీ ఇచ్చి పండంటి ఆడపిల్లనిచ్చారు. ఆమె పేరు రక్షిత అని పెట్టాము. దేవుడు నన్ను రక్షించి ఇచ్చిన బిడ్డ ఇప్పుడు ఏడేళ్ళు. దేవునియందు మంచి విశ్వాసము కలది. తన ఫ్రెండ్స్‌కి కూడా దేవుని సువార్త చెప్తుంది. వాళ్ళ అమ్మమ్మను కూడా వట్టి విగ్రహాలకు మ్రొక్కొద్దు. యేసయ్యను వేడుకోమని చెప్తుంది. బిడ్డలిద్దరు దేవుని ప్రేమకు పాత్రులయ్యారు. క్రమం తప్పకుండా సండేస్కూల్‌కి వెళ్తారు. బాబు మణిదీప్ 8వ తరగతి, రక్షిత 2వ తరగతి చదువుచున్నారు.

నా భర్తగారు గొప్ప విశ్వాసి. వ్యాపారములో ఎన్నో ఒడిదుడుకుల మధ్య యేసయ్య పట్ల ఆయన విశ్వాసమే ఆయనను చేయుపట్టి నడిపిస్తుంది. గొప్ప ధైర్యము నిస్తుంది.

యిహలోక స్నేహం దుష్టసాంగత్యం **1.** విగ్రహారాదనకు ప్రోత్సహిస్తుంది నిర్గమ 34:11-16, **2.** మోసం చేస్తుంది సంఖ్యా 25:1-3, **3.**అపవిత్రపరుస్తుంది ఎజ్రా 9:13-15, **4.**దేవుని ఉగ్రతకు గురిచేస్తుంది ఎజ్రా 9:13-15, **5.**నిత్య మరణానికి దారితీస్తుంది 1 కొరింథి 15:33)

ఒకసారి నా భర్తకు స్కూటర్ ఆక్సిడెంట్ అయ్యి చెయ్యి ఫ్యాక్చర్ అయ్యింది.



అదే సమయంలో తను నమ్మిన స్నేహితుడే లక్షల్లో మోసం చెయ్యడం జరిగింది. ఆ సమయంలో ఆయన చాలా నిరాశ నిస్పృలో ఉండగా అనుకోని రీతిలో దేవుని కృప వలన తన అన్నయ్య ద్వారా సహాయం అందించి సమస్యలు తీర్చారు. నా భర్తకు దేవుని యందు నూతన జీవానిచ్చారు. జీవకిరీటమిచ్చెదనని యేసయ్య వాగ్దాణము ఇచ్చారు. తన ఆజ్ఞల ద్వారా నడిచేవారికి సమస్తము సాధ్యమే అని తెలుసుకున్నారు. నిజంగా యేసయ్య అద్భుతకరుడు, ఆశ్చర్యకరుడు. బిడ్డలిద్దర్ని ఎన్నో మార్లు ఆపదల నుండి కాపాడారు. ఒకసారి మేము అందరము ఊరికి వెళ్ళటానికి రైల్వేస్టేషన్‌లో రైలు కోసం చూచుచుండగా మా బాబు పట్టాల మీద నడుచుచున్నాడు. మేము ఎవ్వరు చూడలేదు. అక్కడ ఉన్నవారు గట్టిగా కేకలు వేసి బయటకు రమ్మని ప్లాటుఫారం ఎక్కమని కేకలు వేస్తే అప్పుడు మేము చూశాము. అప్పుడు చేయిపట్టి పైకి లాగాము. వెంటనే మెరుపు వేగంతో ట్రెయిన్ ఆ పట్టాల మీదకే వచ్చింది. అది బాంబే లోకల్ ట్రెయిన్ అక్కడ సింగిల్ లైన్ నుండి ట్రేన్స్ వస్తుంటాయి అని చెప్పారు. నిజముగా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెప్పాము.

తను నమ్మిన బిడ్డలను, ఆయన రాయి తగలకుండా ఎత్తుకుంటాడు. తల్లి మరిచినా తండ్రి విడచినా యేసయ్య చేయి పట్టి కాపాడి, సంరక్షించాడు.

మేము కృపానిధి సంఘము పాస్టర్ పి.జాకబ్ జాన్ గారి ద్వారా యేసయ్య మమ్మును వాక్యముతో జీవింపచేయుచున్నారు. మమ్మును తన బిడ్డలవలే ఆదరిస్తున్నారు. ఉపవాస ప్రార్థనలు, గృహకూడికలు ద్వారా మమ్మును దేవుని యందు బలపరుస్తున్నారు. ఈ సాక్ష్యము ద్వారా చదువరులను దేవుడు దీవించాలని మా బంధువులు కూడా గొప్ప విశ్వాసాన్ని అంగీకరించే విధముగా ప్రార్థిస్తున్నారు. దేవునికే స్తుతి, మహిమకలుగుగాక. ఆమేన్.

యేసుతో కలిసి జీవించాలంటే విశ్వాసం అవసరం. విశ్వాస సహిత ప్రార్థనలు విజ్ఞాపన వల్ల పరలోపుగనులు తెరవబడతాయి. మనం ఆశించిన జీవితాల్లో పరలోకానందం ప్రవహిస్తుంది. దేవునితో కలిసి జీవించాలంటే ప్రభువు చూపించిన కనికరం దయ సాత్వీకం, క్షమ మనము కూడా చూపించాలి. చిత్తశిద్ధి కావాలి. దినదినము యేసుకు దగ్గరకావాలి. ఈ సత్యం నేను నా కుటుంబీకుల మంతా ప్రభువుప్రేమలో వర్థిల్లేలా దయతో ప్రార్థించండి.

## భయపడకుమని వాగ్దానమిచ్చిన దేవుడే నా రక్షకుడు,శ్రీ చింతలపూడి బుచ్చి రంగారావు

*14వ నంబరు వస్త్రలత షాపు,*
*విజయవాడ-1.*

వ్యాపారస్తుల కుటుంబంలో, హైందవ విగ్రహారాధనలో, పూజలు పునస్కారాలు సందడిలో నా బాల్యం, విద్యాభ్యాసం గడిపింది. 1957లో వివాహం. నలుగురు పుత్రిక సంతానం, ఏకైక పుత్రిక శాంతి. ఆమె పేరున మా షాపు ప్రభువు దయలో వర్ధిల్లుతుంది. ప్రథమ పుత్రుడు జడ్జిగా ఏలూరులో రెండవ బాబు నా వ్యాపారంలో ఉండగా మూడవ అబ్బాయి గిరి కర్నూలులో వైద్య విద్య MBBS వెళ్ళి తన ప్రియమైన స్నేహితుడైన జోయల్ అనే క్రైస్తవ యువకునితో పరిచయం అయింది కేవలం క్రైస్తవ్యం గూర్చి గ్రహించడం ప్రభువు గొప్ప ప్రేరేపణ నడిపింపుగా భావిస్తూ మా కుటుంబీకులమంతా క్రీస్తును స్వీకరించి, మేమంతా క్రీస్తు అడుగుజాడలలో సాగలేకున్న క్రీస్తు అనుచరలంగా ఉన్నాము. మా అబ్బాయి గిరి సహధ్యాయుడు జోయల్ మంచి క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో మంచి నారుమడిగా క్రీస్తు వాక్యాన్ని హృదయంలో భద్రపరచుకొన్నాడు.

కీర్తనలు 119:9. యౌవనస్తులు దేనిచేత తమ నడత శుద్ధి పరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే కదా? యోసేబు వలె దానియేలు వలె, షడ్రక్ మేషక్ అబెద్నెగో వలె ధైర్యంతో క్రీస్తును నమ్మిన విశ్వాసులుగా విద్యాభ్యాసంలో మండిన మంటతో మీరు లోకమునకు వెలుగు, ఉప్పుగా ఉన్నారు. ప్రతి క్రైస్తవుడూ ఎలా ఉండాలో గిరి చెప్పేవాడు. మత్తయి 7:7 ప్రార్థనా పరుడైయుండి, దేవుని అడిగే వారుగా ఉండాలి అనేవాడు.



వినుట వలన విశ్వాసం కల్గును. రోమా 10:17, విశ్వాస వీరుడైయుండాలి నమ్మినవిశ్వాసాన్ని మా అబ్బాయి మాతో పంచుకొనేవాడు. కానీ మేమంతగా పట్టించుకోలేదు. 2 తిమోతి 4:2.

మా అబ్బాయి క్రొత్త విశ్వాసంతో చాలా నిబ్బరంగా ధైర్యంగా ఉండేవాడు. 1 కొరిథీ 15:58 స్థిర విశ్వాసిగా నిశ్చల భక్తిలో ఉంటూ మా యెడల చాలా ప్రేమతో వినయ విధేయతలతో మెలిగేవాడు. మత్తయి 11:29.

రోమా 10:13, ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపడును. మా అబ్బాయి రక్షణ గూర్చి విన్నాము. మాకు కోపం ద్వేషం కల్గలేదు. ఎవరియిష్టం వారిది. గొప్ప చదువులో ఉన్నాడు. తప్పుచేయరనే భావనతో ప్రేమతోనే ఉన్నాము.

మా గిరి డాక్టరుగా చదువు పూర్తిచేసి డాక్టరు చదివే విద్యార్థులకు అధ్యాపకునిగా ఛండీఘర్ హర్యానాలో చేరాడు. అక్కడే చదువుకుంటున్న అమ్మాయి మా అబ్బాయి జీవితాన్ని గమనించింది. నీ గురించి నీవు ఆలోచించుకో నీ గూర్చి ఎవరూ ఆలోచించరు. ఇతరుల గూర్చి ఆలోచించు, ఇతరులు నీ గూర్చి ఆలోచించును. ఇతరులు నీ గూర్చి ఆలోచిస్తారు. ప్రేమించ బడాలనే తృష్ణ తీరాలంటే నీవు ప్రేమించడం నేర్చుకోవాలి. స్వార్థంతో, స్వనీతితో, స్వలాభంతో శరీరేచ్ఛలతో ప్రేమించే ప్రేమ నిజమైనది కాదు. నిస్వార్థమైన నిష్కళంకమైన క్రీస్తు ప్రేమ పొంది, ఇతరులను ప్రేమిస్తే ప్రేమించ బడతాము.

యిర్మియా 31:3 శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమిస్తున్నాను. గనుక నీ యెడల విడువక కృపచూపుచున్నాను. దేవుని కుమారుడైన క్రీస్తు ప్రేమామయుడు అందరికొరకు ప్రాణాన్ని శిలువలో సమర్పించి

పాతిపెట్టబడి పునరుత్థానుడై సజీవంగా మనలో, మనతో ఉన్నాడని గిరి విద్యార్థులతో తన విశ్వాసాన్ని బహిరంగ సాక్షమివ్వడంతో హర్యానా యువతి వివాహానికి ముందుకు వచ్చింది. గిరి ఆమెతో సంప్రదించాడు.

"నేను క్రైస్తవ నమ్మకముతో ఉన్నాను. నీవు కూడా నమ్మితేనే వివాహం చేసికుంటాను" అని గిరి ప్రశ్నకు ఆమె సమ్మతించింది. వారి తలిదండ్రులు హిందీ మాట్లాడేవారు. నావాళ్ళు, ఆ అమ్మాయి బలగం సమ్మతితో చాలా నిరాడంబరంగా విగ్రహాలు లేకుండా పూజలు ఆచారాలకు దూరంగా దండల మార్పిడితో పరిశుద్ధ వివాహం జరిగింది. వారిద్దరూ మన దేవుడు గొప్పవాడు మనకు దేవుడు (రోమా 8:3) మనలో ఉన్న దేవుడు (ఫిలిప్పి 2:13) మనతో ఉన్న దేవుడు (ఆదికాండం 28:15) మనయందున్న దేవుడు (నిర్గమ 13:21) మన వెనుక ఉన్న దేవుడు (నిర్గమ 14:1-19) మనపైన ఉన్న దేవుడు (ద్వితి 33:27 మన చుట్టూ ఉన్న దేవుడు (కీర్తన 125:2) మనపైగా ఉన్న దేవుడు (పరమగీతం 2:4). మా అబ్బాయి, కోడలు క్రైస్తవులుగా నేడు అమెరికాలో ఫ్లోరిడాలో క్రీస్తే దేవుడని సజీవుడని వాక్య ప్రబోధం చేస్తూ విరామ సమయంలో క్రీస్తుకు సాక్షులుగా ఉంటున్నారు. దేవునికి స్తోత్రం.

గతంలో వారు ఇంగ్లాండులో ఉండే రోజుల్లో తలిదండ్రులముగా నేను నా సతీమణి వారి వద్ద 3 నెలలు గడిపి వారి విశ్వాసాన్ని చూచి వారి ప్రేమను పొందుకున్నాము. యేసు ప్రభువు గూర్చి వివరంగా విన్నాము. మాటయిచ్చిన దేవుడు, యెషయా 7:14, మాట యిచ్చి మరణించిన దేవుడు మత్తయి 27:50, మాట యిచ్చి సమాధినుండి లేచిన దేవుడు మత్తయి 28:7, రెండవసారి రానున్న దేవుడు, అపొ॥కార్య॥ 1:11.

ఇంగ్లాండులో ఉన్న 3 నెలలూ మా గిరి, అతని భార్యతో సహా క్రైస్తవ దేవాలయాలెన్నో దర్శించాము. ఆరాధనలో పాల్గొన్నాము. ఆ తర్వాత



యింటికి ఇండియా వచ్చేసాము. మా అబ్బాయి క్రీస్తును స్వీకరించిన 10 సుదీర్ఘ సంవత్సరాలు కన్నీటి ప్రార్థన, బోధల ఫలితం మాలో దైవ ప్రేరణ పనిచేయు నారంభించింది. మాకు దగ్గరగా ఉన్న ప్రబోధ బుక్ సెంటర్ దగ్గరగా ఉన్న ఒక దేవాలయాన్ని దర్శించాము అక్కడ క్రీస్తు బోధల్ని ఆంధ్రక్రైస్తవ కీర్తన పాటలు పాడువిధాన్ని నేర్చుకున్నాము. బైబిలు కొనుక్కొని చదవడం ఆరంభించాము మా అబ్బాయి గిరి అమెరికాలో ఉంటూ మా భార్యతో సహా నేను కూడా క్రైస్తవ్యాన్ని స్వీకరించి క్రీస్తును నమ్మి బాప్తీస్మాన్ని తీసికొని నమ్మకంగా నేటి వరకు ప్రభువు ప్రేమలో సాగిపోతున్నాము. కేవలం నమ్మికతోనే రక్షణ స్వీకరించాము. స్టీవ్ బ్రౌన్ అన్నారు దేవుని వాక్యాన్ని తర్కించుటకును వాదించుటకును కాదుగాని వాక్యానుసారంగా జీవించుటకు చదవాలి. మనం కోరే యేసు సహవాసం కంటె యేసు కోరేమన సహవాసం ఎంతో ఎక్కువని గ్రహించాము. దేవుని నడిపింపులో వెళితే తప్పటడుగు వేసే ప్రసక్తి లేదని నమ్మాను. విజయసాధకులుగా ఉండాలని కాదు నమ్మకస్తులుగా ఉండాలనే దేవుని కోరిక అని తెలిసింది. గులాబి ముళ్ళ గురించి గోలపెట్టక ముళ్ళ మధ్యనున్న గులాబీలకై కృతజ్ఞత చూపడం నేర్చుకున్నాము. దేవునిపై జ్వాలలు రేగే హృదయంలేకుంటే యేసు కోసం నీవు ప్రకాశింపలేవు.

జీవాహారమైన క్రీస్తే మన ఆత్మసంబంధమైన ఆకలిని తీర్చగలడు. యేసు మన హృదయాన్ని ఏలుతుంటే శాంతి ఏలుతుంది. దేవుని కోసం గడిపిన జీవితం లెక్కంతా నిత్యత్వములో గణనకు వస్తుంది. కేవలం, దేవుని గూర్చి వినడం వల్ల విశ్వాసంతో బాప్తీస్మం తీసికోగల్గాం గానీ బైబిలులోని వాగ్దానాలు సత్యాలు అంతగా తెలియని స్థితి. బైబిలు పఠనం వల్ల ఆ సత్యాలు పరిశుద్ధాత్ముని సహాయంతో అతి భక్తి శ్రద్ధలతో నేను నా భార్య నేర్చుకున్నాము. ఎవరూ బోధించలేదు.

స్థంబాల గురువు ఇశ్రాయేలుగారిని సంప్రదించి అనేక పుస్తకాలు, జీవిత చరిత్రలు చదివాము, ఎన్నో మాస పత్రికలు తెప్పించుకున్నాము. జీవాహారం, కాపరి మన్నా, మరనాత, యేసు పిలుచుచున్నాడు, పరవస్తుగారి జీవిత చరిత్ర, సాధు సుందర్ సింగ్‌గారి జీవితం, క్రీస్తు గలవారు – క్రీస్తులేనివారు, ప్రభుపాద సన్నిధి, ఆరార్కే మూర్తి గారి జీవితం, భక్తసింగ్‌గారి జీవితం, తెర చినిగెను, దాగెడు స్థలము యిలా ఎన్నో పుస్తకాలు, బైబిలు ఎడతెగక చదివేవారం. నా హృదయంలో రేగే ప్రశ్నలకు సరియైన జవాబు వాక్య రూపంలో ఉన్న క్రీస్తే. యేసు ప్రభువు ఎవరు? ఎందుకిలోకానికి వచ్చారు? ఎందుకు శిలువ వేసారు? తన స్వకీయులే వ్యతిరేకించి తన జాతివారే హింసించారెందుకు? ఆయనే క్రీస్తు. నిజదేవుడు. మన పాపాలు క్షమించే దయామూర్తి ఆ దేవుని మరింత ప్రేమతో వెంబడించాము. స్వీయరక్షకునిగా ధృడపర్చుకొన్నాము.

ప్రార్థన చేసే విధం మా అబ్బాయి గిరి నేర్పించాడు. ఆ ప్రబోధంలో మేము మా అబ్బాయిని అనుకరించి ప్రార్థనలో పట్టుదల పెంచి క్రమంగా నమ్మకంగా మేము సేవిస్తున్న యేసును మిగిలిన కుమారులు, కోడళ్ళు, కుమార్తె సంతోషంతో స్వీకరించి కృపానిధి సంఘం సభ్యులై నేడు ఆధ్యాత్మిక ఎదుగుదలతో వర్థిల్లుట మాకు ప్రభువు ప్రసాదించిన అద్భుత దీవెన.

నాకు దర్శనాల అనుభవం లేదుగానీ నిద్రలో తెల్లవారు జామున ఆంధ్రక్రైస్తవ కీర్తనలు గుడిలో పాడే పాటలు, చదివిన పాటలు కలవరింతలుగా అవే మాట్లాడుతూ నిద్రలో పాడుతూ ఉండే అనుభవాలు ఎక్కువ. వేకువనే లేచి స్తుతిగానం చేసెదను. రాత్రి జాములందు అంతరింద్రియము నాకు నేర్పిస్తుంది అనే దావీదు అనుభవమే. శ్వేత మా కోడలు సాక్ష్యం, ఆధ్యాత్మిక సత్యాల కదంబమాలలో ప్రచురించారు. ప్రతిరాత్రి మా బిడ్డలలో యెహోషువా వలె నేను నా యింటి వారు ప్రభువును సేవిస్తున్నాము.



22 మంది సభ్యులము కుటుంబారాధనలో ప్రతి రాత్రి కలిసి ఆరాధించే భాగ్యం దేవుడిచ్చారు. అబ్రహాము జీవితంలో విశ్వాసం, మోషే జీవితంలో సాత్వీకం దేవుని వాగ్దానాలు, యెషయా సామెతలు, కీర్తనలు దినవృత్తాంతాలు, సువార్తలు పత్రికలు ఎక్కువ యిష్టం ఎన్నో వాగ్ధానాలు స్వతంత్రించుకున్నాను. అది ప్రభువు ప్రేరణమాత్రమే. మా అబ్బాయి గిరి, గురి అంతా క్రీస్తుకు తిమోతి వలె సాక్ష జీవితం జీవించడమే. 2 తిమోతి 2:15 దేవుని యెదుట యోగ్యునిగా సిగ్గు పడనక్కరలేని పనివానిగా సత్యవాక్యము సరిగా ఉపదేశించు వానిగా నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము.

ఈ వాక్యం గిరి సార్థకముచేసాడు. స్టెతస్కోపులో గుండె చప్పుడు వినే డాక్టరు గారు గనుక ఆ ప్రతి లబ్‌డబ్ చప్పుడు గూర్చి ఆయన సాక్ష్యమిచ్చే సత్యము ఒక్కటే హృదయ మనెడి తలుపు వద్ద క్రీస్తు నిలిచి తలుపు తట్టిన శబ్దం ప్రతి వ్యక్తి వినాలి. ఎంత గొప్ప సత్యం! నాకయితే అబ్రహాము విశ్వాసం నా విశ్వాసంనకు పునాది. హెబ్రీ 11:8 విశ్వాసమును బట్టి అనేమాట యిష్టం. నిన్ను నన్ను పిలిచాడు, పిలుస్తునే ఉన్నాడు. ఆయన ప్రేమను, శక్తిని విశ్వాసంతో ఆధారపడి అందుకోవాలి. అబ్రాహాముతో నేను నీకు చూపించే దేశం వెళ్ళాలన్నాడు, పేరు చెప్పలేదు.

ఆదికాండము 12:1, వినయ విధేయతలతో దేవుని మాటపై ఆధారపడడం నేర్చుకున్నాడు. నమ్మి ఆయన మాటపై ఆధారపడినప్పుడు నిత్యం తోడుగా ఉండి నిర్దోషముగా నిలువ బెట్టే శక్తిమంతుడు. తొట్రిల్లకుండా కాపాడే దేవుడు యూదా 25 వచనము. బలవంతుడగు దేవుడు శోధలను నుండి రక్షింప సమర్థుడు. మనమెంత బలహీనులమో దేవుడు అంతటి శక్తిగల బలవంతుడు. హెబ్రీ 11:9 పునాదులు గల

పట్టణమునకు ఎదురుచూచాడు నేను కూడా వాగ్దానములను నమ్మి, ఆ నిత్య నివాసంలో నాతో కూడా సదా నివసిస్తానని వాగ్దానమిచ్చిన ఆ యేసుకై ఆ రాజ్యానికై నిరీక్షణతో ఎదురు చూస్తున్నాను. నా వారిని హెచ్చరిస్తున్నాను. నాకిష్టమైన వాగ్దానాలు మనస్సులో ఎప్పుడూ ధ్యానిస్తాను. నాకు నచ్చినవి స్వతంత్రించుకున్న దేవుని వాక్యాలు. నేనే అన్న మాటలే.

1. **కీర్తనలు 121:8, నీ రాకపోకలయందు కాపాడువాడను నేనే**
2. **జెకర్యా 2:8, కంటిపాప వలె కాపాడువాడను నేనే**
3. **యెషయా 43:1-3, భయపడకుము నిన్ను విడిపించి రక్షించు వాడను నేనే**
4. **యెషయా 46:3,4 వృద్ధాప్యంలో నిన్ను ఎత్తుకొనువాడను నేనే**
5. **యోహాను 8:23, నేను పై నుండి దిగివచ్చినవాడను**
6. **యోహాను 8:12, నేను లోకానికి వెలుగైయున్నాను**
7. **యోహాను 10:7, నేను గొఱ్ఱెల ద్వారాన్ని**
8. **యోహాను 6:35, నేను మంచి కాపరిని**
9. **యోహాను 15:1, నేను జీవాహారాన్ని**
10. **యోహాను 14:26, నేను ద్రాక్షావల్లిని**
11. **యోహాను 11:25, నేనే మార్గం సత్యం జీవం**
12. **యోహాను 16:33, నేను లోకాన్ని జయించాను**

యిన్ని వాగ్ధానాలిచ్చిన యేసు పునాదులుగల పట్టణ వారసులను చేసారు. హల్లెలూయా.



నేను నా భార్య క్రీస్తులో సహ విశ్వాసులుగా మా నమ్మకాన్ని, మేము చదివేపుస్తకాలు చూస్తూ స్వాతి, సుగుణ, శాంతి, కోడళ్ళు కుమార్తెలు విశ్వాసంలోకి సులువుగా వచ్చేసారు. కుమారులు కూడా నమ్మారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక సాక్షముంది. మేమంతా ఇహ లోకం తర్వాత దేవుని రాజ్యంలో నివాసం తండ్రితో చేయగలమనే నిరీక్షణ ఉంది.

నా షాపులో చెక్కలపై దైవ వాక్యాలు పెయింటింగ్‌తో వ్రాయించి ఉంచాను. పరలోక ప్రార్థన, పది ఆజ్ఞలు, విశ్వాస ప్రమాణము, సిలువలో పల్కిన ఏడు మాటలు అనేకులకు మౌనంగా సందేశాన్నిస్తున్నాయి. మా షాపులో కొనుగోలుచేయువారి సంచులపై దైవ వాక్యం ముద్రించాను.

మా అందరి జీవితాలను నిశ్చింతగా ఆయన చేతులకు అప్పగించాము. మా బ్రతుకులో ఏమి చేసినప్పటికీ తృప్తిగా ఉంటాము. హుందాగా లోకం ఎదుట సాక్షమిస్తాము.

**క్రీస్తే నిజ రక్షకుడు అని యితరులకు చెప్తాము. దేవునికి స్తోత్రము.**

## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, భారతి

భారతి, అందమైన అమ్మాయి. ఆంగ్లం, తెలుగు భాషలలో మంచి పరిచయంగల వనిత, బాల్యం హైదరాబాదులో సంపన్న కుటుంబంలో హిందూ సాంప్రదాయములో గారాబముగా చూచే తల్లిదండ్రుల పెంపకం అత్తగారిల్లు విజయవాడలో ఉన్నందున ఈ సంఘములో సాక్షిగా ఉండే అవకాశం కల్గింది.

రక్షనానుభవం చాలా వింతగా జరిగింది. శ్రీమతి విజయలక్ష్మి తాతినేని ప్రక్కనే నివాసమున్న భారతి, ఆమె భర్త, తరుచుగా యింటిని దర్శించడం ఆనవాయితీ ఉండేది.

ఒక రోజు శ్రీమతి భారతి విజయలక్ష్మీ (బేబి, మొదటిసాక్షి) యింటికి వచ్చింది. బేబి నల్లపుస్తకం చదువుకుంటుంది. "ఆ నల్ల పుస్తకమేమిటాంటీ, చెపుతారా?" అని భారతి అడిగింది. బైబిలు గ్రంధములో యోహాను సువార్త చదువుతున్నాను. యోహాను కథ చాలా బాగుంటుంది. క్రీస్తును పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని కొంత సువార్త విశేషాలన్ని వివరించింది.

తలాతోక తెలియని భారతి, విషయాలన్నీ వివరిస్తున్నప్పుడే పరిశుద్ధాత్మ తాకిడిని అనుభవించింది. వాక్యము రెండంచుల ఖడ్గం. ఒంటిలో గగుర్పాటులాంటి పులకింత, వింత అనుభవం భారతికి తప్పక బైబిలు చదవాలనే ఆకాంక్ష ఆరంభమయింది. భర్తతో చెప్పింది. బేబీ ఆంటీతో చెప్పి, చదువుకో అన్నాడు.



అదే రాత్రి కలలో ఒక నదిలో ఉన్నట్లుగా చూచింది. బయటకు వెళ్ళాలంటేనాలుగు ప్రక్కల గోడ మూసుకొని పోయి ఉంది. దారి కన్పించలేదు. అయోమయంగా నిలబడినప్పుడు గొప్ప వెలుగు, దానిలో మార్గము కనబడింది. అప్పటి నుండి వాక్యము చదువుతూ దేవునిలో స్థిరపడింది. నేనే మార్గం, నేనే సత్యం, జీవం, వాక్యం ధైర్యపరచింది. పాస్టరు జేకబ్ జాను గారి ఆధ్వర్యాన్న ఒకసారి విజయకుమారి, ఉష, రమతో పాటు భారతి కూడా బాప్తీస్మము తీసుకొంది. యింటిలో పూజచేసే విగ్రహాలన్ని బయట పడవేసింది. భర్త బంధువులు విమర్శించారు. అన్నీ తట్టుకొని నిలబడింది. విగ్రహాలు పనమ్మాయికిచ్చి కృష్ణా నదిలో పారవేయమని చెప్పగా, కొన్ని ఖరీదయినవి కారు షెడ్డులో దాచిపెట్టింది. ప్రభువు భారతికి బయలుపరచారు, నిలదీసి అడిగి యిల్లాంతా వెదకి కారు షెడ్డులో దాగిన బొమ్మలు చూచి కోప్పడి మరలా పడవేయించింది. బొట్టుతో పాటు బాప్తీస్మము యిచ్చిన పాస్టరు గారికి ప్రభువు దర్శనములో వారి సతీమణికి స్పష్టంగా గొప్ప సాక్షిగా నిలుస్తారని, ధైర్యంగా నిలబడి బొట్టు త్వరలో తీసివేయగలరని బోధపరచారు. బొట్టుతో బాప్తీస్మము అంగీకరించలేని కొందరు క్రైస్తవుల, విమర్శలకు బాధపడి అవేదనతో ప్రార్థించింది.

"ప్రభువా బొట్టు నిజంగా తప్పు అయితే సిలువ గుర్తు చూపించండి" అని అడిగింది. వెంటనే ఆమె నుదుట మీద బొట్టు స్థానంలో సిలువ గుర్తు గమనించింది. కొని నెలల వరకు మేమంతా ఆ గుర్తును చూచాము. జీవముగల దేవునిని నమ్మినందుకు సాక్షిగా ఉండాలని నిర్ణయించి బొట్టు తీసివేసింది.

చాలా బలమైన ప్రార్థనాత్మ గలదిగా దర్శనవరంలో ప్రభువు అభిషేకించారు. ఉష గూర్చి ప్రార్థిస్తున్నప్పుడు ఒక యౌవనస్తుని కొట్టి గాయపరచి అపస్మారక స్థితిలో గదిలో బస్తాలపై పడి ఉన్నట్లుగా కన్పించింది. ఎవరో చనిపోయిన స్థితి అనుకున్నారు. ఉష భర్త రామకృష్ణగారి మరణము వారి ఏకైక కుమారుడు దేవునికి విరోధముగా నిరుత్సాహంలో నీర్సపడి పోయాడు.

భారతి దర్శనం ఉష కుమారుని అసహాయ స్థితి. విజయకుమారి, రెండవ సాక్షి గురించి దర్శనములో గుర్రాల రధాలు తీవ్రంగా ఉగ్రతతో వస్తునట్లు చూపారు. అదే సమయములో పోరాటము ఎదుర్కొనవలసి వచ్చింది యింట్లో ఆ సమాధానం. నా కోసం నా బిడ్డల కోసం ప్రార్థించినప్పుడు ప్రార్థన లేమి, విశ్వాసంలో దిగజారిన స్థితి దర్శనంలో స్పష్టంగా చెప్పి హెచ్చరించాను.

సంఘ అభివృద్ధికి వ్యక్తిగతంగా దర్శించి రక్షించిన కొందరిలో జయలక్ష్మి ఒకరు. ఇంటింటి సువార్త, ప్రార్థన పరిచర్య చేసి దేవుని మహిమపర్చే భారతి ప్రభువులో గొప్ప సాక్షిగా నిలవాలని ప్రార్థిస్తూ......

గ్రేస్ విజయ.



## నా గొప్ప ఆదరణ కర్త క్రీస్తు
## శ్రీమతి అనసూయ



నేను విగ్రహారాధన జరిగే కుటుంబంలో జన్మించాను. సాధారణ విద్యాభ్యాసం, వివాహం. ఒక బాబు జన్మించడం. అందరి హిందూ స్త్రీవలె గృహిణిగా పూజలలో నా జీవనం కొనసాగింది. కొంత కాలము తర్వాత నా యిష్టముచొప్పున కొనసాగింది. కొంత కాలము తర్వాత నా యిష్టము చొప్పున పోస్టలు డిపార్టుమెంటులో చేరాను.

మా బాబుకు 3వ సంవత్సరంలో అకస్మిక మరణం సంభవించింది. నా భర్త చనిపోయారు. వితంతువుగా నా భావి జీవితాన్ని ఎలా గడపాలో తలస్తూ శోకములో కృంగిపోయాను.

క్రైస్తవ మతమును గూర్చి తెలుసు గాని అంగీకరిస్తే నిమ్న జాతులలో కలిసిపోయామని బంధువులు స్నేహితులు నిందిస్తారనే భయం. మనుష్యులకు మతం కాదు జీవమిచ్చేది. క్రీస్తు ఉన్నాడని ఆయనను అంగీకరిస్తే ఆత్మానందము ఆత్మీయ శాంతి లభిస్తుందని నాకు స్పష్టంగా ఎవరూ బోధించలేదు.

నా భర్త చాలా పెద్ద ఆఫీసరుగా ఉద్యోగం చేసేవారు. ఆయన ఉన్నప్పుడే ఉద్యోగంలో చేరాను. మా వారికి ఇష్టం లేదు. దేవుని సంకల్పం నా పట్ల స్పష్టంగా ఉంది గనుక ఆ ఉద్యోగము విధవరాలిగా నా పసి బిడ్డతో బ్రతుకు యీడ్వడానికి సహాయపడింది. ఏదో అదృశ్యశక్తి, దైవ బలం నా ఒంటరితనంలో నా వెన్నుతట్టి ధైర్యపరిచేది. నీవు ఏకాకివి కాదు. దేవుని శక్తి లోకబంధాలను అధిగమించే ఉన్నత శక్తి బాధితులకు

ఓదార్పు, ఊరటనిచ్చి దుఃఖితులను ఓదార్చి నడిపిస్తుంది. విలువైన భావాలన్నీ తలంచుకొని నన్ను నేను ధైర్యపరచుకొనేదాన్ని. ఎలా సమర్థించుకున్నా బాబు పనివాడు. ఎలా పెంచుకోగలనో భయం, ఆందోళనతో ఉన్న రోజుల్లో యిరుగు పొరుగువారు నన్ను బాబును ప్రేమతో చూచేవారు. నిన్ను గూర్చి నీవు ఆలోచించుకో నీ గురించి ఎవరూ ఆలోచించరు ఇతరుల గూర్చి ఆలోచించు ఇతరులు నిన్ను గూర్చి ఆలోచిస్తారు.

యీ మాట ఆధారంగా అందరితో సన్నిహితంగా ఉండేదాన్ని బాబును ఇంటర్ వరకు కష్టపడి చదివించాను. తెలివిగా ఉండేవాడు. అందరితోపాటు ఇంజనీరింగు చదివి తన స్నేహితులతో కలిసి దర్జాగా ఉండాలని ఆశించాడు. నాకు ఆర్థిక స్తోమతలేకపోవుట, బంధువులంతా తప్పించుకొని చేయూతనివ్వక ఒంటరి పోరాటంలో బాబుకు ధైర్యం చెప్పి ఎంట్రెన్సు పరీక్ష వ్రాయంచగా, అద్భుతంగా సీటు లభించింది. చక్కగా చదువుకోగల్గాడు. అప్పుడే నా ఆత్మీయ నేత్రాలు తెరువబడి నిజదేవుని గూర్చి తెలిసికొనే అవకాశం కల్గింది. ఏవిధంగా అనగా, ప్రక్కింటిపోర్షనులో క్రీస్తు విశ్వాసులు దిగారు. క్రీస్తు ప్రభువు దయామయుడనీ, లోకరక్షకుడనీ, ఆదరణనిస్తాడనీ మంచి భవిషత్తు బాబుకు యివ్వగలడని ప్రార్థన చేయు పద్ధతులు నేర్పించారు. ఆమె కూడా ప్రార్థించేవారు. ప్రార్థన ద్వారా ఎంతో శాంతి నెమ్మది పొందాను.

ప్రభువు మహా కృపవల్ల కృపానిధి సంఘములో గొప్ప విశ్వాసి శాంతి నా యింటికి ప్రక్కపోర్షన్‌లో అద్దెకు దిగారు. అది క్రీస్తుకు నా పట్లగల శ్రద్ధ ప్రత్యేక ఉద్దేశ్యంతో ఆయన ప్రణాళికలో నా రక్షణకార్యం యిమిడి ఉందని సంపూర్ణంగా అవగాహనము కల్గింది. వాళ్ళ అన్నయ్య గిరిగారు చదువుకొనే రోజుల్లో జోయల్‌గారి ద్వారా రక్షింపబడి కుటుంబ



సమేతంగా ప్రభుకు విదేశాలలో సాక్షిగా ఉంటూ అమ్మనాన్నగార్ల ఆత్మల రక్షణకై కన్నీటితో ప్రార్థించి వారంతా ప్రస్తుతం వదిన స్వాతి కుటుంబంతో సహా 22 మంది కుటుంబ ప్రార్థనాక్రమంలో క్రీస్తు సాక్షులుగా ఉన్నారు. విజయవాడ వస్త్రలతలో నెం.14 షాపులో దేవుని పది ఆజ్ఞలు, పరలోక ప్రార్థన వ్రాసిపెట్టిన పలకలు ప్రత్యేకాకర్షణ, అమ్మకంలో వారు ఉపయోగించే సంచిపై యేసే మార్గం సత్యం జీవ అని ముద్రించారు. శాంతి నాకు సన్నిహితురాలై ఎన్నో ఆత్మీయ సత్యాలు వాక్య పఠనంలో మెళుకువలు నేర్పింది.

క్రీస్తు రక్తం ప్రతి పాపం నుండి పవిత్రుల్ని చేస్తుందని, రక్షణ అందరికీ ఉచితమనీ పరలోక రాజ్య వారసులగుటకు ప్రతి వ్యక్తి అర్హులని చెప్పగా ఎంతో ఊరట చెందాను. శాంతి ఒక వ్యక్తిగత ఆత్మల జాలరి.

1. **మత్తయి 14:22, ధైర్యము తెచ్చుకొనుడి నేనే భయపడకుడి.**
2. **2 కొరింథి 12:9, నా కృప నీకు చాలును**
3. **యిర్మియా 31:3, శాశ్వతమైన ప్రేమతో నిన్ను ప్రేమించుచున్నాను. విడువక నీ యెడల కృపచూపుచున్నాను.**
4. **కీర్తన 121:8, నీ రాకపోకల యందు కాపాడువాడను నేనే**
5. **జకర్యా 2:8, కంటిపాపవలె కాపాడువాడను**
6. **యెషయా 43:1-3, నిన్ను విడిపించువాడను రక్షించు వాడను నేనే**
7. **యెషయా 46:3,4 నిన్ను ముదిమి వరకు పోషించి ఎత్తు కొనువాడను నేనే**

మన కోసం ప్రాణ మిచ్చునంతగా ప్రేమించే ప్రభువు ఈ లోకంలో భద్రత, ఆ తర్వాత రాజ్యవారసత్వము యిచ్చే ప్రభువు మనలను గుర్తించి తన మహిమ కొరకు వాడుకొనుటకు ఆశపడే ప్రభువును స్వంతరక్షకునిగా

స్వీకరించాలి అని శాంతి సందేశము సహాయంతోనూ, కృపా నిధి సంఘంలో బోధలు నన్ను ఆకర్షించాయి. పాస్టరు బేకబ్ జాన్‌గారి ప్రసంగాలు, ఉషాగారు, విజయగారు, వారి అక్క బేబీ గారు, రమ గారు, గ్రేస్ టీచరు గారు, యింకా ఎందరో అందరూ నన్ను అప్యాయంగా ప్రభువు ప్రేమ గూర్చి వివరంగా తెల్పి ధైర్యం చెప్పేవారు. నన్నెవరూ ప్రేమించడంలేదు. నన్ను గుర్తించడం లేదు, నాకు భద్రత లేదు అనే న్యూనతభావాల్ని ఎగిరిపోయాయి. ఏకాంత ప్రార్థన, వాక్యధ్యానం నాకు యిష్టంగా ఉండేది. నా బాబుకు ఏమీ పట్టేదికాదు. ఒకరోజు ఒంటరిగా ప్రార్థిస్తూ ఉండగా కంటిపొరలు రాలిన అనుభవం, పరిశుద్ధాత్మ సాక్షాత్కారమునకు కల్గింది. నా పాప జీవితమునకు విముక్తి, క్రీస్తు నా స్వంత రక్షకుడని, నేను దేవుని బిడ్డననే దృఢ భావం స్ఫురించింది, హల్లెలూయా!

చెప్పనశక్యమైన ఆనందం కల్గింది. దేవుని సన్నిధిలో ఆదరణ లభించింది. గతంలో నన్ను అర్థము చేసికొనే స్నేహితులు బలపరిచే సన్నిహితులు బంధువులు దూరమై కృంగిన భావాలేమీ నాదరికి రాలేదు. ప్రార్థన ద్వారా శోధనలలో జయం, చిన్నదర్శనాల ద్వారా వాక్యం ద్వారా సమస్య సాధన లభించేది. ఎన్నో విషయాలు బోధించేవారు. విగ్రహారాధన పూర్తిగా మానివేసాను. తర్వాత కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. అయితేనేమి? దేవుడే నాకు అండ, కోట, ఆశ్రయము. ధైర్యంగా నిలిచాను. మతాలన్నీ మృతం. క్రీస్తు సజీవుడు, క్రీస్తు నాకు ఆరాధన దైవం. నమ్మి బాప్తీస్మము పొందిన వారు రక్షింపబడుదురు అనే వాక్యం నన్ను బలవంతం చేయగా మా బంధువులకు బాబుకు తెలియకుండా రహస్యంగానే ముంచడం బాప్తీస్మం తీసికొని కృపానిధి సంఘ సభ్యత్వం పొందాను. గొప్ప శాంతి, గొప్ప కృప నన్ను ఆవరించి అనేక సమస్యలకు పరిష్కారమిచ్చి సంతోషపరిచిన నా రక్షకుడు గొప్ప ప్రభువు. నా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా,



నేను బాబును డిగ్రీకూడా చదివించలేనని భయపడిన నేను ఆ దేవుని అపారమైన ప్రేమను బట్టి అద్భుతంగా చాలా పెద్ద కంపెనీలో ముంబాయిలో మంచి జీతంతో విదేశీ అనుబంధంగా ఉండే ఉద్యోగం ప్రభువు గొప్ప యీవి. ప్రతి విషయంలో దేవునికి మొక్కిపెట్టి సంపాదించుకున్న విజయాలే.

అయిన వాళ్ళందరూ మమ్ములను విడిచినా యేసయ్య చేరదీసి చేయిపట్టి అనుక్షణం మమ్ములను నడిపిస్తున్నారు.

నిన్ను విడువను ఎడబాయను, నిబ్బరంగా ఉండుము అనే మాట ఎల్లప్పుడూ నాకు ధైర్యమిచ్చి కాపాడుతుంది. బాబును మంచి అలవాట్లలో మనుష్యుల దయతో దేవుని దయతో పెంచే దైవిక జ్ఞానాన్నిచ్చారు. దేవుని యందు భయభక్తులు కల్గియుండుట. జ్ఞానమునకు మూలము అనే వాగ్దానము నా పట్ల బాబు పట్ల నెరవేరింది.

ప్రతి బాష్ప బిందువులను తుడిచే దేవుడు దుఃఖితులకు ఓదార్పు. బూడిదెను ప్రతిగా పూదండనిచ్చే దేవుడు మన దేవుడు. పురుగువంటి యాకోబూ, భయపడవద్దు బదులుగా అనసూయా, నా కుమారీ నీవు ఒంటరివికావు. సదాకాలము నీతో ఉంటున్నాను. ఉంటాను అన్నట్లు భావన యింతలో నా తల్లి మరణం నన్ను కృంగదీసింది.

నా తల్లి మరచిన, నా తండ్రి విడిచినను విడువక కాపాడువాడు కునుకడు నిద్రపోడు. పరిశుద్ధాత్మ ఆదరణకర్తను తోడుగాయిస్తాడు. ఎన్నెన్నో మేలులు చేసిన నా ప్రభువునకు నేనేమి యివ్వగలను? నా బాబుకు రక్షణనిచ్చి మంచి వివాహిత జీవితమునిచ్చి దీవించాలనీ, నా శేష జీవితము దేవుని పాదాల చెంత నమ్మకమైన సాక్షిగా మలుచుకోవాలని నా అనుదిన ప్రార్థన.

క్రీస్తు ప్రేమ అనంతం, అపారం. 2 రాజులు 4:6లో సారెపతు విధవరాలి పక్షంగా చేసిన అద్భుతం నా పట్ల చేసారు. లోకాన్ని గెంటివేస్తేనే, తలుపులు మూసి నూనె పంచేస్తేనే, కొంచెమన్నా నూనె ఉన్నది అనే ఆశాభావంతో ఉంటేనే, విశ్వాసాన్ని ఆ కొంచెము నూనెను విస్తారంగా ఆశీర్వదించి అవసరాలు తీర్చగల దేవుడు మన దేవుడు.

నా యింట్లో నూనెకుండ, పరిశుద్ధాత్మతో క్రొత్త అనుభవాలతో నిండి ఉంది సాతాన్ని అన్ని కోణాల నుండి కుదిపేస్తాడు. అనుమానాలు, సందేహాలు, భయాలు కలిగించి దేవుని వాగ్దానముల నుండి, నమ్మకం నుండి మనలను తరుమ జూస్తాడు. అయితే వాగ్దానాలు స్వతంత్రించు కొనుట మన కర్తవ్యం. అట్టి కృప నాకు మీకు దేవుడు అనుగ్రహించి దీవించాలని నా ప్రార్థన.

**దేవునికి స్తుతిస్తోత్రము, హల్లెలూయా, ఆమేన్**



# నిరాశనుండి నిత్య జీవానికి వారధి నా యేసు

## శ్రీమతి జయలక్ష్మి



నేను హిందువుగానే పుట్టాను. అన్య దేవతలెందరినో నిష్టగా పూజించాను. పది అవతారాలలో క్రీస్తు పదునొకండవ అవతారమూర్తని పూర్తిగా నమ్మాను. బైబిలు గూర్చి అంతగా తెలీదు. బైబిలులో తప్పుపడితే అదే మనలోని తప్పులను పట్టిస్తుందనిగానీ, బైబిలు సృష్టికర్త జీవముగల దేవుని నోటి వాక్కు అని గానీ, ఆధ్యాత్మిక మానసిక వైద్యుడని గానీ నాకు తెలీదు. దేవుని రాజ్య భోజనం పానం కాదు. గాని నీతి సమాధానం పరిశుద్ధాత్మయందలి ఆనందమని చాలా కాలము అర్థం కాలేదు. ఎందుకంటే యుగసంబంధమైన దేవత నా ఈ మనోనేత్రాలకు గ్రుడ్డితనం కల్గించి, వెలుగైన క్రీస్తును చీకటి లోకంలో వెలిగించడానికి వచ్చాడన్న సత్యాన్ని చూడలేక పోయాను. కులాలు మతాలు నిర్దేశించబడ్డాయి. ఎవరి మతం వారిది. ఎవరి వృత్తి వారి కులాన్ని బట్టి నిర్ణయం అనే మిడి మిడి జ్ఞానము ఉండేది.

నాకు మంచి వ్యక్తి భర్తగా లభించడం చక్కని బాబు పుట్టడం, వారి ఉద్యోగ రిత్యా తిరువూరు నుండి విజయవాడకు 1993 ఫిబ్రవరి 26 తేదిన వచ్చాము. 1996లో నా క్రొత్త జీవితానికి ఆరంభం జరిగింది. మేమున్న యింటి ప్రక్కగా ఒక క్రైస్తవ కుటుంబం అద్దెకు చేరారు. ఆమె ఉపాధ్యాయిని జెస్సీ సుజాత గారు. గ్రేస్ టీచర్‌గారు ఆమె ఒకే సంస్థలో ఉద్యోగం చేసేవారు ఆమె తరుచుగా దైవవాక్యాన్ని వివరించి చెప్పేవారు ప్రార్థనలు ఆలకించే దేవుడు యేసు అని అనేక హిందువులు ప్రభువును

నమ్మాకుంటున్నారని ప్రోత్సాహపరచి భారతి అనే అందమైన విశ్వాసికి పరిచయం చేసారు. ఆమె కృపానిధి సంఘంలో పునాదిగా నిలిచిన ఏడుగురిలో ఒకరు. యింటిప్రక్క గాస్పెల్ హాలు అనుకున్న యింట్లో మా నివాసం. మొదటిగా కుటుంబంలో చిక్కులు వ్యక్తిగత సమస్యలు పరిష్కరించి సంతోషం సమాధానము తిరిగి పొందుటకు అనేక ఆజ్ఞలు బైబిల్లో ఉన్నాయని, కలవరములో దేవుని నిరీక్షణ గొప్పదని, వ్యాధులలో స్వస్థతనిచ్చే గొప్ప వైద్యుడని, ఎందరో రోగులను బాగుచేసారని, కష్టములో విడుదలనిచ్చు దేవుడని, బిడ్డల పెంపకములో జ్ఞానమునిచ్చేవారు క్రీస్తని, ఆర్థిక యిబ్బందులలో సమృద్ధినిచ్చే దేవుడని ఆత్మీయ మేళ్ళు ఆశించిన దానికంటే ఎక్కువగా అందించే గొప్ప దేవుడని యింటి ప్రక్క టీచరు జెస్సీగారు సలహాలు, గోడప్రక్క ప్రసంగాలు పదే పదే హెచ్చరించేవి. వినుట వల్ల నిజంగా విశ్వాసం కల్గింది.

ఒక రోజు బిషప్ అజరయ్య హైస్కూలు ఆవరణములో దైవిక స్వస్థతామహాసభలకు జెస్సీ టీచరుగారు నన్ను తీసికొని వెళ్ళారు. అర్థంకాని విషయాలు వివరించారు. మొదటిగా నాకు క్రీస్తును పరిచయం చేసినవారు జెస్సీ టీచరుగారి పట్ల కృతజ్ఞతాభావం కల్గి ఉంటాను. భారతి గారింట్లో ప్రతి మంగళవారం జరిగే గృహ కూడికకు రమ్మని భారతి ఆహ్వానించారు. నా భర్తగారు వ్యతిరేకించారు. మన సాంప్రదాయం హిందూ ఆచారంలో మనకు చాలా దేవుళ్ళున్నారు. వాళ్ళు మంచి వారే. ఎక్కడికీ పరుగులు తీయకు అని తీయగా గద్దించారు. రోమా 8:28, దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ప్రభువు నన్ను ఎందుకో ఎంతగానో ప్రేమించారని ఆయన సంకల్పంలో ఉన్నానని చాలా ఆలస్యంగా గ్రహించాను. ప్రతి ఆదివారం శుక్రవారం కృపానిధి సంఘ కూడికలకు ఆసక్తితో వెళ్ళేదానిని. ఏదో సాకుతో నిర్లక్ష్యం చేస్తే భారతి



నన్ను ప్రేమతో హెచ్చరించి, నాకు యింటి పనుల్లో, బయటి పనుల్లో సహాయపడి, సహకారిగా నిలిచి నన్ను వెన్నంటి ధైర్యపరచి బలపరచి క్రమంగా వెళ్ళే అనుభవంలో ఆత్మీయ ఎదుగుదల స్థిరత్వానికి సహకరించింది. యిర్మియా 31:34 నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక ఎన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి, ఘనులేమి అందరును నన్నెరుగుదురు. ఇదే యెహోవా వాక్కు దేవుడు క్రొత్త హృదయాన్ని యిచ్చెదనని. వాగ్దానము చేయుచున్నాడు. రోమా 9:24, యిది సంఘమునకు పునాదియైయున్నది. దీనిలో యూదులు, అన్యజనులు ఇరువురు నుందురు. క్రీస్తు అందరికీ ప్రభువు, రక్షణ అవసరము, బాప్తీస్మం అవసరమని బోధల ద్వారా ప్రభోదించబడ్డాను.

నాది చాలా సున్నితమైన మనస్సు. ఎవరైనా చిన్న మాటన్నా ఉలిక్కిపడి మదనపడేదాన్ని. అదేమాట పదే పదే తలస్తూ కుమిలిపోయి నిరాశలోకి నిస్పృహలోకి వెళ్ళేదాన్ని. అది భయంకరమైన వైద్యరీత్యా చికిత్స అవసరమైన రీతిగా నన్ను యీడ్చేసింది. డిప్రెషన్ కృపానిధి సంఘం శక్తిగల ప్రార్థనలను నన్ను మరలా ఉజ్జీవపరచి ప్రభువు రక్షణ నేను స్వీకరించి స్థిరపడేవరకు నన్ను వెన్నంటి ధైర్యపరిచాయి.సభ్యుల నిర్మలమైన ఎడతెగని ప్రేమ వాత్సల్యము నన్ను ఆవరించి ఉక్కిరిబిక్కిరి చేసాయి. నా మనసు ఆత్రుతలో చలించేది. ఎవరు వీరు? ఎందుకు నాపై యింతటి ప్రేమ. వీరిలో నివసించే క్రీస్తు ప్రేమ వీరిని బలవంతపెట్టి తొందర చేయడం వల్ల కాదా? అని దారిలో లేచినిలిచిన క్రీస్తును నేను ఆహ్వానించాను. ఒంటరిగా ప్రార్థిస్తునప్పుడు దర్శనం ద్వారా నాకు రక్షణనిచ్చి ఆత్మీయ స్థిరత్వం ఇచ్చి నన్ను దేవుని బిడ్డగా ఒక గొప్ప విశ్వాసిగా నిలబెట్టి బాప్తీస్మం అనుభవానికి 1996 డిసెంబరు 1వ తేదిన నడిపించగా కృపానిధి సంఘ సభ్యత్వం పొందాను.

మావారు నాతో పూర్తిగా సహకరించలేదు గానీ ఆలయానికి స్కూటరు మీద విడిచిపెడతారు. బాబులో మార్పింకా లేదు. ప్రసంగి 7:3 నవ్వుట కంటే దుఃఖపడుటమేలు ఏలయనగా ఖిన్నమైన ముఖం, హృదయమును గుణపరచను. మత్తయి 5:4 దుఖపడువారు ధన్యులు వారు ఓదార్చ బడుదురు. ఆయన నామము గొప్పది. ఈ దేవుడ్ని నమ్మిన వారికే పరలోక ప్రార్థనానుభవం. యంత్రాలు నవ్వవు, ఏడ్వవు. అనుభూతి, శ్వాస, ప్రేమ అప్యాయతలు ఉండవు. నవ్వేవారితో నవ్వుట ఏడ్చేవారితో ఏడ్చుట ఒక్క మనిషి చేయగలడు. దేవుని శ్వాస జీవం మనలో ఊదెను గనుక ఒకరికి కష్టము వస్తే ఆలోచించగలడు. కన్నీరు తుడువగలడు. ఓదార్పు నివ్వగలడు. అందరిని సృష్టించి, గర్భంలో రూపొందకముందే పేరు పెట్టి పిలిచిన దేవుడు నా స్వంత రక్షకుడు ఆయన కాపాడి సంరక్షిస్తారనే నమ్మకం రోజురోజుకు పెరిగింది. ఆత్మీయంగా వివేకం కల్గింది. 1 పేతురు 5:7 మీ చింత యావత్తూ దేవునిపై వేయాలనీ, చూచుచున్న దేవుని చూడాలనీ, హాగరును చూచిన కన్నులు, దుఃఖంలో ప్రార్థించిన హన్నాను చూచిన కన్నులు పెద్ద తుఫానులో చిన్న దోనెలో ఉన్న శిష్యులను చూచిన కన్నులు గర్భం తెరిచి చూచిన కన్నులు నన్ను కూడా చూస్తున్నాయి అనే ధైర్యం నాలో పెరిగింది. హల్లెలూయా.

దుఃఖపడుట దేవుని కృప ఎందుకంటే ఓదార్చబడగలము గనుక ఆ ఓదార్పు మన జీవితాలను ఫలవంతం చేస్తుంది. తోటి మానవులకు సహాయం చేసేది కష్టాలు, బాధలు, దుఃఖాలలో ఉన్నప్పుడే. నవ్వుతూ ఆనందంలో ఉండే వారికి ఆత్మీయంగా లోతుగా ఎదిగే అవకాశాలు తక్కువ. నాలో విచారములు హెచ్చుగా నీ కృప నన్ను బలపరిచి ఆదరిస్తుంది. నీ కట్టడలను నేర్చుకోవడానికి శ్రమనొందుట మేలాయెను. కీర్తన 119:71. అని దావీదు భక్తుడు చెప్పాడు. నాలో ఈ భావాలు, అనుభవాలన్నీ



ఆత్మీయంగా నాకన్న బలహీనులకు సాక్షమిస్తూ దేవుని ప్రేమను గూర్చి వివరించాలని తహతహలాడుతున్నాను. దేవుడిస్తున్న ప్రతి అవకాశాన్ని కనుగొని దేవుని ప్రేమ పంచుకుంటున్నాను.

ఈ లోకంలో ఎన్ని ఉన్న, ఎంత సంపాదించినా, అన్నిటిని ఒక్కసారిగా వదిలివేయాలి మానవుడు. ఎందుకంటే ఈ లోకములో మనము యాత్రికులము పరదేశులమే. మన పౌరస్థితి పరలోకంలో ఉంది. పరలోకవాసులం, దేవుని వారసులం పరలోకమే మన పట్టణము. కాబట్టి మనమంతా పరలోకంలో మనకై దాచబడిన నిధి కొరకు శ్రద్ధతో, ఓప్పిగా శ్రమించాలి. ప్రభువు నాకు అన్ని విధాలుగా సహకారిగా ఉన్నాడు. నా మొర్రలన్నీ ఆలకిస్తున్నాడు. నాశనకరమగు గుంటలో నుండి జిగటగల ఊబినుండి నన్ను లేవనెత్తి, బండపైన అడుగులు స్థిరపరచి క్రొత్త కీర్తన నా నోట ఉంచారు. నా భర్త బిడ్డ రక్షణకై ప్రార్థించండి. జీవితకాలమంతా క్రీస్తుకు సాక్షిగా జీవించుటకు ఈ సాక్ష్యం దేవుడు దీవించాలని కోరుతూ...

**దేవుని పరలోక నడిపింపు యిప్పుడు ఎల్లప్పుడును**
**మనందరికి ఉండునుగాక! ఆమేన్.**
**దేవునికి స్తోత్రములు, హాల్లెలూయా!**

## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘములో ఒక సాక్షి, శ్రీమతి పార్వతి



నేను ఉన్నతమైన కుటుంబములో జన్మించి హిందూ సాంప్ర దాయంలో జీవించాను. బాల్యము నుండి యేసుక్రీస్తు ఎరుగుదును. యేసు ఉత్తముడని రుచిచూచి తెలిసుకొన్నాను. మేనత్త గారి యొద్దవుండి తిమోతివలె దైవక్రమానుభవాన్ని పొందాను. ఆమె నన్ను పెంచారు.

మా మేనత్తగారు వాక్యములో జీవాన్ని నాలో స్థిరపర్చిచారు. నాకు చిన్నతనంలో, ఇంకా లోప పోకడలు అర్థముకాని 16 సంవత్సరాల ప్రాయంలో విజయవాడలో గొప్ప బలగమున్న సాంప్రదాయ కుటుంబంలో శ్రీ రమణగార్ని భర్తగా పొందాను. అత్తగారింట్లో నిత్యం విగ్రహాల పూజచేయవలసివచ్చేది. విగ్రహాల ముందు కూర్చుని ఉన్నా సరే, నాకు విగ్రహాలనే గ్రహింపుకు దూరమై మనసంతా ఆ క్రీస్తు ప్రభుని ధ్యానంలో ప్రార్థన చేసికొనేదానను. పూజలు చేసే పద్ధతే నాకు తెలీదు. భర్తతో ఎంత సౌమ్యంగా ఉండాలో, ఎలా నడచుకోవాలో తెలియని అమాయక స్థితి.

పుట్టింట్లో అతి గారాబంగా పెరిగాను. నా భర్తకు పూర్తిగా లోబడి వినయంగా ఉండాలంటే బాధకల్గేది. అసహనంతో వాదనకు దిగి చాలా చిరాకు కల్గించేదాన్ని. మరింత ఎక్కువ త్రాగేవారు. పిల్లలు పుట్టారు. నిజమైన సంతోషం లేదు. ఆచారాల్లో లీనమయ్యాము. నా హృదయంలో తపన, ఆరాటము బాల్యంలో క్రీస్తుతో జీవనం నన్ను వెంబడిస్తుంది. ఎట్లైనా



దైవారాధనలో పాల్గొని క్రీస్తుతో స్సంబంధాలు కల్గి ఉండాలనే ఆసక్తి నాకు ఎక్కువయింది. క్రీస్తు యేసు ఒక్కరే నేడు రేపు ఏకరీతిగా వుండేవారు. తప్పిపోయిన కుమారుని క్షమించి చేతుల్లోనికి తీసుకొని ఆదరించిన ఆ ప్రభువు ప్రేమ నా భర్తను తప్పక సరిచేస్తుంది అని నమ్మాను. పరిశుద్ధాత్మ బలం నన్ను వెన్నంటి ధైర్యపరచేది.

కృపానిధి సంఘంలో 6వ సాక్షిగా ఉంటున్న అందమైన యవ్వన విశ్వాసి నమ్మకమైన సాక్ష్యాన్ని విన్నాను. ఆమె భారతి. ఆమె వ్యక్తి గత ఆత్మీయ సేవ నన్ను ప్రభావితం చేసింది. భారతి మమ్ములను కృపానిధి సంఘానికి పాస్టరు జేకబ్ జాన్ గారికి సతీమణికి పరిచయం చేసారు. వారి ఆప్యాయత, నిజ క్రైస్తవ జీవితం, వారి సౌమ్య ప్రవర్తన, బోధనలు మాకు చాలా నచ్చాయి. నాటికి నేటికి వారు మా ఆత్మీయ తల్లిదండ్రులుగా ప్రేమతో ఆదరిస్తున్నారు.

నా భర్తలో మెల్లమెల్లగా మార్పు చూచాను. నాతోపాటు మందిరానికి వెళ్ళాలనే కోరికి ఆయనలో కల్గించింది ఆ క్రీస్తు మాత్రేమే. ఎంత పాపినైనా మార్చగల శక్తి ఆ దేవునిదే. ఎందరో బంధువులున్నారు. మా వారిని గమనిస్తూ సలహాలు ఇస్తూ చెడు సహవాసాలు మానమంటే వినలేదుకాని వారికి వారే మందిరానికి రావడం ప్రారంభించారు. గతంలో 10 సుదీర్ఘ సంవత్సరాలు బాధలో గడిపాను.

ప్రభువును బాల్యంలో ప్రేమించిన పునాది నన్ను నా కుటుంబాన్ని ఆయన కృపలో నిలబెట్టింది. దేవుని ప్రేమించే సాక్షి సంఘము మంచి కాపరి ఉన్న చోట ఎన్నో అద్భుతాలు జరుగుతాయి అనే సత్యం మా పట్ల ఋజువయింది. ఎట్టి సమస్యలున్నా దేవుని సన్నిధానంలో అప్పగించగల్గితే

నమ్మదగిన దేవుడు సమాధానాధిపతి తెల్పిన విధంగా నమ్ముట నీవలనైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే.

చదువరులను దేవుడు దీవించాలని, మా బంధువలు కూడా ఈ గొప్ప విశ్వాసాన్ని అంగీకరించే విధంగా ప్రార్థిస్తున్నాము.

**దేవునికే స్తుతి ఘనత మహిమ కలుగుగాక.....ఆమేన్.**



## ఈరతం సాక్షి సమూహం కృపానిధి సంఘము, పాస్టరు రెవ.జాకబ్.పి.జాన్ గారి జీవిత సంగ్రహం

ఇంత వరకు యెహోవా మనకు సహాయము చేసెను. గడచిన సంవత్సరములో ఎబినేజర్ గాను, ఈ రోజున ఇమ్మానుయేలు గాను, రాబోయే రోజులలో యెహోవా యీరేగాను నమ్ముటకును చెప్పుటకును సాధ్యమైన ఒక్కొరికి యెహోవా దయ నిరంతరము ఉండును. దావీదు చెప్పినట్లుగా "నా ప్రభువా యెహోవా యింతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటి వాడను. నా కుటుంబము ఏపాటిది" అని మేము కూడా చెప్పగలము.

1976వ సంవత్సరములో సెప్టెంబర్ నెలలో గుంటూరు జిల్లా చిలువూరు గ్రామానికి ప్రభువైన క్రీస్తు మమ్ములను తన పరిచర్యకు నడిపించినాడు. జీవిత సౌకర్యాలు తక్కువగా ఉన్నను, భాషా సమస్య ఉన్నది అని తెలుసుకొని సొంత రాష్ట్రమైన కేరళాను విడిచిపెట్టి ఆంధ్రా రాష్ట్రంనకు వచ్చుటకు ప్రేరేపించిన క్రీస్తు కల్వరి ప్రేమయై యున్నది. పౌలు చెప్పినట్లు "క్రీస్తు ప్రేమ నన్ను బలవంతము చేయుచున్నది. ఆ క్రీస్తు వలన నేను నా భార్య, ఇద్దరు పిల్లలతో కలసి చిలువూరు రావటానికి కారణమైయున్నది.

చిలువూరు గ్రామములో రెండు సంవత్సరములు దేవుని పరచర్య చేయుటకు దేవుడు సహాయము చేసినాడు. విస్తారమైన పరిచర్య నిమిత్తమై చిలువూరులోనే ఉంటూ రెండు సంవత్సరములో తెనాలి మరియు విజయవాడ పట్టణం నిమిత్తమై ప్రార్థించుచుంటిమి. ఈ సమయంలో

దేవుడు ప్రేరేపణ ద్వారా Dr.Rev.T.C. జార్జిగారి ద్వారా విజయవాడ పట్టణములోనికి వెళ్ళమని సలహా ఇచ్చినారు. ఈలాగున దేవుడు దర్శనము యిచ్చి విజయవాడ పట్టణంలోనికి మమ్ములను కుటుంబముతో పరిచర్య కొరకు నడిపించినారు. 1979 జనవరి 8వ తారీఖున నేను నా భార్య లీలమ్మ, సజీ, శ్యామ్, కుటుంబముతో విజయవాడలోని విధ్యాధరపురంలో దేవుని పరిచర్య కొరకు వచ్చితిమి. ఆ దినము నుండి ఈ దినము వరకు పరిచర్య చేయుచున్నాము.

1979 జనవరి 14వ ఆదివారం రోజున గరిమెళ్ల యేసుదాసుగారు, రాహేలమ్మ గారి యొక్క ఇల్లు గాలి వానలో పడిపోయిన మొండి గోడలో మేము ఆరాధన ప్రారంభించుటకు దేవుడు సహాయము చేసెను. మాకు ఆరాధన చేయుటకు యోగ్యమైన ఒక స్థలం మాకు ఉండలేదు. గాలి తుఫాను వలన పై కప్పు లేని మొండి గోడ నీడలో మొదటి ఆరాధన జరిగినది. పై కప్పులేని మొండి గోడల నీడలో ఆరాధన ప్రారంభించితివి. ఈలాగు ప్రారంభించిన సంఘమును "నేను నా సంఘమమును కట్టుదును" అని ప్రభువు చెప్పిన వాగ్ధాన రీతిగా (మత్తయి 16:18) దేవుడు ఫిలదెల్ఫియా ఎ.జి.సంఘమును అభివృద్ధి పరచుచున్నారు. దేవుని ఆత్మ ప్రేరేపణ వలన 21 రోజుల అనగా ఫిబ్రవరీ నెలలో ఉపవాస ప్రార్ధణలు జరిపినాము. ఆ ఉపవాస ప్రార్ధన ముగింపులో దేవుని కృప చేత ఐదుగురు బాప్తీస్మము పొందిరి. మార్చి నెలలో మరలా ఐదుగురు బాప్తీస్మము పొందిరి. ఈలాగున సంఘము యొక్క ప్రారంభ దినముమలలో భాష తెలియకుండా ఉండుట వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటిమి. అలా ఉండగా టీచరు దానమ్మ గారు ఆరాధనలోను తర్జుమా చేయుటలోను తోడ్పడినారు. వర్షాకాలం వచ్చినప్పుడు పైకప్పులేని మొండి గోడలో ఆరాధన చేయటం ఇబ్బంది



ఏర్పడినది. ఈ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎటూ తోచని పరిస్థితిలో దేవుడే ఒకరి ద్వారా మట్టి చెట్టు ప్రాంతములో ఆరాధన చేయుటకు అవకాశము ఇచ్చినారు. దేవుని కృప వలన సంఘము అభివృద్ధి పొందుట వలన అక్కడ నుండి బైపాస్ రోడ్డు దగ్గర అద్దెకు స్థలము తీసుకొని పూరిపాక వేసితివి. ఇలాగున సంఘం బలముగానూ, సంతోషముగాను మరియు దీవెనకరముగాను అభివృద్ధి చెందుచున్నది. 1980వ సంవత్సరములో చోడవం గ్రామములో కలతోటి వెంటేశ్వరరావు (లేటు) గారి ఇంటి దగ్గర సంఘం ప్రారంభించినాము. దేవుడు అక్కడ పరిశుద్ధాత్మ అభివృద్ధి పరచుచున్నాడు.

1884 జనవరి 12వ తారీఖున దేవుడు మమ్మును దీవించి మాకు కుమారుని (బ్లెసిస్) అనుగ్రహించారు. ఈ లాగున దీవెనకరముగా మా పరిచర్య సాగుచుండగా వేదనకరమైన సంఘటనలు జరిగినవి. 1984 జూన్ 14న మా రెండవ కుమారుడైన శ్యామ్ మెదడు వాపు వ్యాధి ద్వారా క్రీస్తు నందు నిద్రించినాడు. ఆ దుఃఖకరమైన పరిస్థితులలో దేవుడు మమ్ములను కూడా యోబు భక్తుడు చెప్పినట్లు "యెహోవా యిచ్చెను యెహోవా తీసుకొనెను" అను మాటను బట్టి మమ్మును ఆదరించిన తన పరిచర్యలో ముందుకు కొనసాగించెను. అలా ఉండగా 1985 మే 5న ఆరాధన మందిరము కాలిపోయినది. అక్కడ నుండి మన ఎ.జి.సంస్థ మరియు విశ్వాసుల సహాయంతో దేవుని కృప వలన ఫిలడెల్ఫియా మందిరము కొండ మీద కట్టబడినది. ఈ మందిరము 1986 ఫిబ్రవరి 4న దేవుని సన్నిధిలో ప్రతిష్టింపబడినది.

1985 అక్టోబరు 17వ తారీఖు దేవుడు మమ్మును దీవించి మాకు కుమార్తెను (షర్లీ)ని అనుగ్రహించినారు. ఇలాగున మా పరిచర్యను అభివృద్ధి పరచుచుండగా 1994 సెప్టెంబరు 18న విజయవాడ, గాంధీనగర్‌లో కృపా నిధి సంఘం ప్రారంభించబడినది. ఈ కృపా నిధి సంఘం మొదటి ఆరాధనలో బేబి గారు, విజయ గారు, ఉషా గారు, భారతి గారు, రమా గారు, గ్రేస్ విజయ గారు మరియు చిన్ని గారు ఉండిరి.

ఈ విధంగా పరిచర్య అభివృద్ధి చెందుచుండగా మా పెద్ద కుమారుడు సజీ (చాల్స్ పి.జాకబ్) దేవుని పిలుపు అందుకొని ఎస్.ఎ.బి.సి. (S.A.B.C.) బెంగుళూరులో 3 సంవత్సరములు ఎమ్.డివ్ (M.Div) చదువు పూర్తి చేసి మాతో పాటు పరిచర్యలో కొనసాగుచున్నారు. 2002 అక్టోబరు 23వ తారీఖున మా కుమారుడు సజీకి వీనాతో పరిశుద్ధ వివాహము జరిగినది. ఆమె కూడా మా కుమారునితో పాటు మా పరిచర్యలో కొనసాగుచున్నది.

1979వ సంవత్సరము నుండి 2004వ సంవత్సరము జనవరి 8వ తారీఖు వరకు ఉన్న దీర్ఘమైన 25 సంవత్సరములు తండ్రి కుమార పరిశుద్ధాత్మ దేవుని కృప వలన ఫిలదెల్ఫియా ఎ.జి.సంఘము అభివృద్ధి చెందుచున్నది. మరియు మాతో పాటు సహకరిచుచున్న ఆత్మీయ సంరక్షకులు, ప్రార్థనా గ్రూపులు, విశ్వాసులు, యవ్వనస్తులు, వారి యొక్క ప్రార్థన సహకారములు వలన ఫిలదెల్ఫియా ఎ.జి.సంమును అభివృద్ధి పరచుచున్నారు.

యెహోషువా చెప్పిన విధముగా “నేను నా కుటుంబమును యెహోవాను సేవించెదము” అను నిర్ణయము చొప్పున మా ఈ చిన్న



కుటుంబానికి దేవుడు యిచ్చిన భాగ్యమునకు దేవునికి కృతజ్ఞతలు తెలియపరచుచున్నాము. మా కుటుంమము కొరకు మరియు ఫిలదెల్ఫియా ఎ.జి. సంఘం నిమిత్తము ప్రార్థన చేయమని మనవి చేయుచున్నాము.

## ఈతరం సాక్షి సమూహాలో ముస్లిమ్ మతం నుండి క్రీస్తులో పయనం, శ్రీమతి ఎవాంజిలిన్

క్రీస్తు నందు ప్రియులైన మీకు నా హృదయపూర్వక వందనములు. నా పేరు షేక్ మస్తాన్‌బీ. నేను ముస్లిము కుటుంబము నుండి వచ్చాను. బాల్యము నుండి సెయింట్ ఆంథోనీస్ ఆర్.సి.యమ్. కాన్వెంట్ స్కూల్‌లో చదివాను. చదువుకుంటున్న దినాల్లో సిలువను చూస్తుండే అలవాటునాకుండేది. కాని ఆ సిలువ రహస్యం నాకు తెలియదు. అయినా కండ్లు మూసుకొనగానే నా నొసట వెలుగుతున్న సిలువ (లైట్‌లాగ) కనబడేది. తదుపరి వివామమయ్యింది. కొంత కాలం తరువాత అనేక శ్రమలు, సమస్యలు, కుటుంబపరంగా ఇరుకులు మొదలైనవి.

1975 సం॥ ఒక రాత్రి 10.30 గం॥ - 11.00 గం॥ల సమయం. ఒకాయన తెల్లని వస్త్రాలు ధరించి ఉన్నాడు. తల వెంట్రుకలు విడిగా ఉన్నవి. ఆయన తలుపు తట్టాడు. నేను వెళ్ళి తెరిచాను. రండి అని ఆహ్వానించాను. తిరిగి లోనికి వచ్చేసాను. ఆయన కనబడలేదు. వచ్చిన వ్యక్తి ఎవరు? మా నాన్న గారు మసీదులో (షేక్‌మామ్) పాష్టరులాంటి పదివి. మా నాన్న గారి కొరకేమో అనుకున్నాను. ఆయన రాలేదేంటీ అని ఎదురుచూసాను. ఎవ్వరు లేరు. తరువాత బయట తలుపు ఊరకే దగ్గర వచ్చేసాను. చాలా భయమేసింది. మా నాన్న గారితో ఉదయం చెప్పాను. ఎవరు దేవదూత నీకు కనబడినారు? అని అన్నారు. కొంత కాలానికి వ్యాపార నష్టాలు, శ్రమ, ఆ తరువాత కుటుంబ జీవితంలో శాంతి లేదు.

ది.5-6-1985న నేను బైబిలు పట్టుకొని నా గుండెలకు హత్తుకొన్నాను. అంతే నాలోని భయము, వణుకు, కంగారు మటుమాయమైనవి. అంతలో దీనిని నేనెలా తీసుకెళ్ళాలి అని నిండుగా ముసుగు కప్పుకొని జాగ్రత్తగా తీసికెళ్ళాను. ఇంటికెళ్ళి దీనిలో ఏముందో అని ఆగి బైబిల్ తెరిచాను.



నేను చదివిన భాగం యెషయా 41:8 నుండి 10 వరకు చదివాను. నా స్నేహితుడైన అబ్రహాము సంతానమా అన్న వాక్యం మా తండ్రి అబ్రహాము అని మాకు తెలుసు. అయితే బైబిల్ ఖురాన్ చాలా దగ్గరగా వుండవచ్చని పెద్దలనడిగాను. వారైతే ఒక్కటే అని చెప్తున్నాను. మరలా నమాజ్ చేస్తున్నాను. ఆ సమయంలో కన్నీరు కారుస్తున్నాను. అలవాటుగా బైబిలు త్రిప్పి చూస్తున్నాను. అందు యెషయా గ్రంథం 38:5వ వచనంలో నీవు కన్నీళ్ళు విడుచుట చూచితిని. నీ ప్రార్థన నేను అంగీకరించియున్నాను. అని చదివి దేవుడు నా ప్రార్థన ఆలకించాడని నమ్మాను. బైబిలు చదవాలనుకున్నాను, అయితే నాకు అర్థంకాదు. బైబిలు మా ఇంటికి వచ్చిన 10 రోజులలో నెమ్మది సమాధానము కుటుంబంలో ప్రేమలు మొదలయ్యాయి. దానిని నేను గ్రహించి యేసు ప్రేమను తెలుసుకోవాలని ఆశ కలిగింది.

గ్రేస్ టీచర్ గారు నన్ను అనేక హైందవ కుటుంబాలకు పరిచయం చేసి వారికి క్రీస్తు ప్రేమను తెలియజేయడానికి నాతో కూడా వారు మేము క్రీస్తు ప్రేమను పంచే పత్రికల వలె గ్రేస్ విజయ టీచర్ అనేక పర్యాయములు ప్రార్థన కూడికలు అనేక గృహాలలో పెట్టించి వారిని బలపరుస్తూ బీద వారిని, కనికరముతో వారికి సహాయ నిర్ణయించుకొనిపడ్తూ కొందరిని పుస్తకములతో సేవ పరిచర్య చేసేవారు. ఆత్మీయ తల్లిగా నన్ను బలపరుస్తూ క్రీస్తు ప్రేమలో వర్థిల్లుచున్నాము. కృపానిధి సంఘ సాక్షులు గ్రేస్ టీచర్ గారు, నన్ను ఆప్యాయంగా చూస్తారు.

వాగ్ధానము సువార్త అనుభవము :

యెషయా గ్రంధము 43:2, నీవు జలములకిబడి దటునప్పుడు నేను నీకు తోడైయుందును. నదులలో బడి వెళ్ళునప్పుడు అవి నీ మీద పొర్లిపారవు అని ప్రభువు తెలిపారు.


తెలుగు బాప్టీస్టు సంఘం, ఖుద్దూస్ నగర్, విజయవాడలో సంఘ సభ్యత్వం ఉంది. 1995 సంగి మార్కాపురం సేవకై కన్వెన్షన్‌వెళ్ళాము. ఆ తరువాత సువార్త కొరకు చిన్న చిన్న పల్లెటూళ్ళకు వెళ్ళాము. నలుగురు స్త్రీలు కలిసి సువార్తకై బయలు దేరిన ఆ సమయంలో తురక పల్లెదాటి వెళ్ళవలసి వచ్చింది. చాలా దూరం తురక పల్లె వాగు పొంగి పొర్లుతుంది. వెనుక తిరుగుటకు దారిలేదు. ముందు పొంగి పారుతున్న వాగు. వాగు దగ్గర నిలువబడి ఇశ్రాయేలు సైన్యములకు అధిపతియైన ప్రభువా నీవిచ్చిన వాగ్ధానము నెరవేర్చేది నీవే అని ప్రార్థించాము. అంతలో ఒక మనిషి మా వెనుక నుండి వచ్చాడు. ఆయన మా ముందర నడిచి మమ్ము నడిపించారు. వాగు దాటిన తరువాత చూస్తే ఎంతో భయం వేసింది. ప్రభువా నీవు లేకుండా ఈ వాగు మేము దాటియుండలేము అని కృతజ్ఞత చెల్లించియున్నాము. మరియు నీవు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. అంతము వరకు దేవుని చిత్తానుసారముగా దేవునికి సాక్షిగా సేవ చేయులాగున ప్రార్థించండి. మీకు వందనములు.

**ప్రభువు నందు ఎవాంజిలిన్. ఆమేన్.**



**ఈతరం సాక్షి సమూహంలో ప్రత్యేక సాక్షి**

మధిరలో డా॥ వసంతమ్మ గారు (మాఅక్క) గోసవీడు పాస్టరు దోరనాల బెంజమన్ గారికి నా భర్త గార్ని, నన్ను పరిచయం చేసింది. అంతా కలసి ఆ గ్రామాన్ని 3 సం॥ల క్రితం దర్శించి ప్రార్థించాము. నేడు నా భర్త మరలా గోసవీడులో ఆ గ్రామము ప్రార్థనకు వెళ్ళాము. అక్కడ అందిన సాక్ష్యము.



## నా రక్షణ సునాద గీతము
## రత్నం మామ్మ



కృపానిధి సంఘం పునాదిగా ఉన్న ఏడుగురులో మొదట యిద్దరు సాక్షులు విజయకుమారి, తాతినేని విజయలక్ష్మి గార్లు. విజయకుమారి చౌదరిగారింట్లో వంటపనికై కుదిరిన నేను వారు నమ్మిన క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. వారింట్లో వంటపనికై కుదిరిన నేను వారు నమ్మిన క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. వారింట్లో జరిగిన ప్రార్థనలు, అమ్మగారి హెచ్చరికలు, బైబిలులోని గొప్ప సత్యాలు నన్ను నా జీవితాన్ని నిలబెట్టి నా జీవితాధారలయ్యాయి. రూతు నయోమితో మాట్లాడినట్లు, నీ దేవుడే నా దేవుడు, మీతోనే నా జీవితం అని చెప్పుకున్నాను. ఆ దేవుడు నన్ను అమ్మగారి ద్వారా పోషిస్తున్నారు. ఆత్మీయంగా కూడా ఆమె నాకు అండ.

మాది తాడేపల్లి గూడెము వద్ద అత్తలి గ్రామము. బాల్యంలో నేను ఏకైక పుత్రికగా జన్మించాను. నాన్న అమ్మ పేదలు. కిళ్ళీకొట్టు ఉండేది. 12 సంవత్సరాల వయస్సులో ఎదురుకట్నమిచ్చి నా భర్త నన్ను పెండ్లి చేసికున్నారు. తర్వాత మూడు నెలలకు నాన్న మరణం. నా భర్త యిల్లరికం వచ్చి ఆ పొలం చేసికొనే శక్తిలేక అప్పులుపాలుచేసి అమ్మేసారు. ఈలోగా తమ్ముడి సంతానంలో ఐదుమంది బ్రతికారు. వారిని పోషించే భారంలో నా భర్త మరణించారు. యింతలో అమ్మకూడా చనిపోయింది. పిల్లల పోషణ భారం నా ఒక్కదానిపై పడింది. ఎన్నోకష్టాలు పడి, చీటీలు వేసి వడ్డీవ్యాపారం, పిండి వంటలు చేసి అమ్మడం, మొదలగు పనులు చేసేకాలంలో మొదటి బిడ్డ యిల్లు విడిచి పారిపోయాడు. ఆడ పిల్లకు



పెండ్లి చేసాను మరొక కొడుకు దుర్వ్యసనాల పాలయ్యాడు. విజయకుమారి అమ్మగారి పెద్దమ్మ ప్రభువుని నమ్ముకుని మద్రాసులో కొడుకు సురేష్‌గారితో ఉండేవారు. కొంతకాలంగా గొప్ప వారింట్లో వంటలు చేసి పోషణ చేసికొనే నాకు వంట చేసే మామ్మగా విజయకుమారిగారింట్లో స్థిరపడ్డాను. అప్పట్లో రూ. 75/- జీతంతో కుదిరాను. దేవుడు నివాసం చేసిన, ఆశీర్వాదం నిండిన ఆ యింట్లో ఎప్పుడూ నాకు దొరకని శాంతి, ఆనందం లభించింది. ఎంతో ప్రేమతో ఆదరణతో యింటిల్లిపాదీ నన్ను అభిమానంగా చూచేవారు. యిప్పటికి చూస్తున్నారు. అది దేవుని ప్రేమయే.

చిన్నమ్మగారు అనిపిలిచే విజయకుమారి గారింట్లో టి.వి.లో వచ్చే దేవుని సందేశాలు, రేడియో ప్రసంగాలు, గ్రేస్ టీచరు గారిచ్చే పుస్తకాలు, మస్తాన్ బీ (ఇవాంజలీన్) గారు ప్రార్థనలు, వాక్యాలు, కృపానిధి సంఘం ఏర్పడిన తర్వాత పాస్టరు గారి ప్రసంగాలు, వారి అక్కయ్య బేబీగారు, రమగారు తరుచుగా చేసే ప్రార్థనలు, నాకు ఆత్మీయంగా మేల్కొలుపుగా ఉండేవి. చినమ్మగారు రక్షణ పొందడం అంటే ఏమిటి? ప్రభువు కలల ద్వారా, వాక్యం ద్వారా మాట్లాడే సజీవుడైన దేవుడని, మారుమనస్సు పొంది బాప్తీస్మము కూడా పొందితే నిత్యజీవం మనకు పరలోక ప్రాప్తి అని బోధించేవారు. ఏవిధంగా పాపక్షమాపణ పొందాలో పరిశుద్ధ జీవితం జీవించడంలో మెళుకువలన్నీ తరచుగా చెప్పేవారు. నాకు తెలిసి తెలియని పాపములను దేవుని సన్నిధిలో ఒప్పుకొని దేవుని బిడ్డగా చేసికొని నా ఇబ్బందులు తీర్చి, అవసరాలు సమకూర్చి నా వాళ్ళందరిని నీ కోడిరెక్కల క్రింద పసిపిల్లలను కాచే రీతిగా కాపాడమని ప్రార్థన చేసికున్నాను.

చిన్నమ్మగారు, అయ్యగారు నన్ను దయగా చూడాలని దేవుడు కూడా చల్లగా చూడాలనీ రోజూ ప్రార్థన చేసికొని నిద్రపోయేదాన్ని. ఆ రోజు

మగతనిద్రలో కన్పించిన కలయో దర్శనమో గుర్తులేదు. కాని, తెల్ల చామంతి చెట్టుకు పూలు విరబూసి ఉన్నాయి. చెప్పులతో శబ్ధం చేస్తూ నాకు దగ్గరగా వచ్చారు. తెల్లవారే మెళుకువ వచ్చింది. మరొకరోజు రాత్రి బాగా ప్రార్థన చేసికొని నిద్రపోయాను. ఆ రాత్రికలలో ఒక అమ్మాయిని చంపడానికి నలుగురు వ్యక్తులను ప్రేరేపించిన ఒక అత్తను చూచాను. అయ్యో ఆ బిడ్డకెంత శ్రమ వచ్చింది అని దుఃఖపడ్డాను. వెంటనే ధగధగ మెరుపుగల తెల్లని వస్త్రాలలో ప్రభువు కనబడ్డారు. నోరు కదిపి మాట్లాడారు. అమ్మా, నీవు ఆ నలుగురిని కొట్టాలని అని అన్నారు. ప్రభువా నన్ను రక్షించు, రక్షించు అంటూ కేకలు పెట్టాను. మెళుకువలో కూడా రక్షించు అని అరుస్తు ఉండగా చిన్నమ్మగారు కన్పించారు. "ఏమయింది మామ్మా? ప్రభువు కన్పించారా? సహాయం చేస్తారు. ధైర్యంగా ఉండు" అని చెప్పి మంచినీరు త్రాగడానికి యిచ్చి ధైర్యపరచారు. ప్రభువును చూచిన అనుభవం వల్ల అదే రక్షణ అని సంతోషంతో వాక్యము చదువుకోవడం, ప్రార్థించడం ఎక్కువగా నేను చేసేదానను.

పంతులు కొడతారని మా నాన్న అక్షరాలు వరకు నేర్చుకోగానే బడి మాన్పించారు. అమ్మకు చదువవచ్చు ఆమె బాలనాగమ్మ, చందమామ కథలు చదివి వినిపించేది. నేను శ్రద్ధగా ఒక్కొక్క అక్షరం కలుపుకొని బాగా చదవడం స్వయంగా నేర్చుకున్నాను. చేతితో ఒక్కమాట కూడా వ్రాయలేను. ఎన్నిపుస్తకాలైనా వార్తా పత్రికలతో సహా బాగా చురుగ్గా చదివేస్తాను.

చిన్నమ్మగారి వద్ద ఉన్న భక్తుల జీవిత చరిత్రలు పండిత రామాబాయి, భక్తసింగు గారి జీవితం సాధుసుందరసింగ్ గారి జీవితము, తెరచి చదివాను. పరమానందభరితులు, పాల్‌యంగీ చో గారి పుస్తకాలు, ఇంకా



ఎన్నో నెలవారీ పుస్తకాలు చదువుకుంటూ ఉంటాను. నేను చదివిన భాగంలో అబ్రహాము గారి ప్రేమ లోతుపట్ల ఎంతో గొప్పది. ఆయన భక్తివల్ల పనివారు మగవారు, ఆడవారిలో హాగరు అంతా ప్రార్థన నేర్చుకున్నారు. లోతు ఆపదలో ఉంటే నడుంకట్టుకొని అబ్రహాము యుద్ధము చేసారు. ఆయన భార్య రాజుకు పట్టుబడితే ఆ రాజుకు దేవుడే చూపించి తప్పించాడు. ఒక్కవ్యక్తి నమ్మకం వల్ల దేవుడెంతో కాపాడాడు. నేను ఒక్కత్తైను నా జనాంగంలో దేవున్ని నమ్మాను. నన్ను బట్టి నావాళ్ళను కాపాడి భక్తి నేర్పించగలరని నమ్మాను. బాప్తీస్మం కూడా కృపానిధి సంఘం పాస్టరు జేకబ్ జాను గారి ద్వారా పుచ్చుకున్నాను, దేవునికి స్తోత్రము.

మా అమ్మాయిని వాళ్ళ బిడ్డలను చూడాలని తణుకు వెళ్ళాను. అకస్మాత్తుగా మా మనమరాలికి సుస్తీ చేసింది. ఆ రాత్రి కలలో ఒక చెట్టు ఎండిపోయి ఒరిగిపోయి ఉంది. కాసేపటికి వెంటనే పైకి లేచింది. గుబురుగా పచ్చగా కన్పించింది. ఆ కలకు అర్థము నెరవేర్పుగా నా కన్నీటి ప్రార్థన ఫలితముగా ఆ బిడ్డ స్పృహలోకి వచ్చి మా మూలుగా ఆరోగ్యవంతురాలియింది.

నా ప్రభువు నా మొర్ర ఆలకించి కలలో చూపినట్లు నా మనమరాలికి స్వస్థత నిచ్చారు. నాకు జ్ఞానము లేదు. చదువురాదు. దేవుడేనాకు అర్థమయ్యేరీతిగా కలలో చూపించి అన్ని సమస్యలకు జవాబిచ్చేవారు. మరొకసారి మా పెద్ద అల్లుడి గార్కి ప్రమాదం సంభవించింది. మరొక దగ్గర బంధువులమ్మాయికి సుస్తి చేసింది. యిద్దరికొరకు నేనే కన్నీటితో ఆ ప్రభువు పాదాలు ఆశ్రయించి ప్రార్థించాను. తెల్లని వస్త్రాలతో ప్రభువు కన్పించారు. ఆయన చేతిలో రెండు కొబ్బరికాయలున్నాయి. ఒక కాయ సవ్యంగా ఉంది. మరొక చేతిలో కాయ బీటలుగా ఉంది, నీరు కూడా ఉంది. కొంతకాలానికి దాని ఫలితంగా బంధువులమ్మాయి త్వరలో పూర్తిగా

బాగయ్యింది. మా అబ్బాయి బ్రతికాడు గాని పగిలిన కాయిలాగ కాస్త ఔడుగా నడుస్తూ సజీవంగా ఉన్నాడు. పగిలిన నీరున్న కాయి అని అర్థము.

ఒకరాత్రి కలలో పెద్దనేరేడు చెట్టు పండ్లుతో ఉంది. దాని బలమైన కొమ్మదారికి అడ్డంగా పడిపోయింది. అయ్యో ఎలాపడిపోయిందో! అని కేకలు వేసాను. ఆ తర్వాత ఆ కొమ్మను మోసి, ఆ చెట్టుకే అతికించాను. బాగయింది. ఆ పండ్లు కోసి అందరికీ పంచాను. ఆ కల వచ్చిన కొన్ని నెలలకు మా అబ్బాయి సైకిలు ఎక్కబోయి ఓరిపడి కాలితొడ జారింది (స్థితి తప్పింది) ప్రార్థనలలో ఆ అబ్బాయికి స్వస్థత కల్గింది. అందరికీ చెప్పి సాక్ష్యము ద్వారా దేవుని ఘనపర్చాను. చెట్టు కొమ్మ అతుకుటు పండ్లు పంచుట అర్థం సాక్ష్యం పంచుట. మరొకసారి మా పెద్దబ్బాయికి చాలా జబ్బుచేసింది. చేతిలో ఒక్కపైసాలేదు. అప్పుచేసి చిన్నకారులో తీసుకు వెళ్ళాము, చనిపోవటం తప్పదు, తీసికొని వెళ్ళిపోండి అన్నారు. సృహలేదు. డబ్బులు ఎక్కువ కావాలి. ప్రార్థించి అడిగినప్పుడు లేదన కుండా అప్పుయిచ్చారు. 10 వేల రూపాయిల అప్పు అయితే నేమి ప్రార్థన ద్వారా బాగయ్యాడు. ఆ ఆస్పత్రిలో మూడు నెలలు చికిత్స కొరకై ఉన్నాము.

అద్భుతమైన అనుభవం. ఒక వ్యక్తి పాస్టరు గారిని మీ అబ్బాయి కొరకు ప్రార్థించడానికి వచ్చాను అని చెప్పారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో రోజూ వచ్చేవారు. ఆ విధంగా 3 నెలలు క్రమంగా వచ్చారు. మీ బిడ్డకేమీ ప్రమాదములేదని చెప్పేవారు.

ఆ తర్వాత 15 రోజులకు కన్నువిప్పాడు. ఒక నెల తర్వాత అమ్మా అని అన్నాడు. మతిస్థిరం సరిగ్గా లేకపోయినా ప్రార్థన ఎడతెగక చేసాను. పసిపిల్ల వలె అడుగువేసాడు. ఆ తర్వాత స్వస్థత వచ్చింది. దేవుని దయవల్ల ఏ విషయాలు ప్రార్థించినా జవాబు పొందేదాన్ని.



చిన్నమ్మాయి భర్త ఆమెను సరిగ్గా చూచేవాడుకాదు. ప్రార్థన ద్వారా ఆమెను ప్రేమగా చూస్తున్నాడు. మరొక కలలో లారీ నిండా సర్వే కర్రలు పట్టుకొని వెళ్తున్నాను. యిల్లు కట్టడానికని మట్టి తీసికొని పోసాను. ఆ రోజు చేదు కాకరకాయ కూడ వండాను.

ఆ తర్వాత రోజు మా చిన్నబ్బాయి చనిపోయినట్లు వార్తవచ్చింది. చేదుకాకరకాయి అనుభవం. మట్టయిపోయాడని కల నెరవేర్పు. చాలా దుఃఖపడ్డాను, ఆఖరి చూపుకరువైంది అయితే ప్రభువే ఆదరించారు. చిన్నమ్మగారిని అయ్యగారిని దేవుడు దీవించి వారి బిడ్డలు ముగ్గురు అమెరికాలో స్థిరపడునట్లు కనికరించారు. పిల్లల పసితనంలో నేను వారింట్లో వంటపనికైకుదిరి, వారి ప్రేమ అభిమానంతో క్రీస్తును సంపాదించుకోగల్గాను. నా కన్ను ఆపరేషన్‌కై వారు సహాయం చేసి నా కష్టసుఖాలు కనిపెట్టి చూస్తున్న వీరికి వీరిని ప్రేమించిన ఆ క్రీస్తు యేసు ప్రభునకు నేను సదా వందనాలు చెల్లించుకుంటున్నాను. ఆ దేవుడు వీరి కుటుంబాన్ని చల్లగా చూడాలని నా ప్రార్థన.

చాలా సార్లు కలలో పూలతోటలు సొరపాదులు కాయలతో, గులాబీతోట కన్పిస్తుంది. ఆత్మీయ జీవితంలో పచ్చగా, అందంగా తాజా ఫలాలతో ఉండునట్లు గుర్తు అని తలస్తాను. దేవుడు దయగలవాడు. నాలాటి అనాథలకు అండగా ఉంటున్నారు. ఎవరైనా ఈ గొప్ప దేవుని నమ్ముకుంటే వారికి కూడా ఆశ్రయంగా ఉండి కాపరిగా ఉండి చేయిపట్టి ఈ లోకంలో నడిపించి పరలోకంలో స్థానమిచ్చి దీవిస్తారు. అందరికీ వందనాలు. దేవునికి స్తోత్రము.

**ఇదే నా రక్షణ సునాద గీతము.**

# సజీవుడైన క్రీస్తు నా రక్షకుడు
## శ్రీమతి విజయలక్ష్మి

ఆర్థికస్తోమతగల సాంప్రదాయ హిందూ కుటుంబములో జన్మించాను. ప్రేమ, ఆప్యాయతలు నిండిన యోగ్యుడైన భర్తగారు, ముగ్గురు పుత్రుల సంతానంతో ఆనందంగా కుటుంబ జీవితం సాగింది. ఈ లోకంలో కోరుకున్నవన్నీ పొందుకున్నందువల్ల చాలా సంతోషించేదాన్ని. హిందువులు పూజించే విగ్రహాలను నేను కూడా ఆరాధించేదాన్ని. నా పుట్టింట్లో కొందరు క్రీస్తును నమ్మి విశ్వాసులుగా ఉన్నారు. నాకు ఒకే ఒక తోబుట్టువైన విజయకుమారి సోదరి యేసును స్వీయ రక్షకునిగా స్వీకరించడం నా భాగ్యం. అక్క అయినా నన్ను బేబీ అనిపిలుస్తుంది. "బేబీ, నీకు దేవుడు కోరినవన్నీ యిచ్చి ఆనందంగా ఉంచారు. దానికై నీవు దేవునికి కృతజ్ఞత కల్గిఉండాలి. అంతేకాదు నిత్యజీవం గూర్చి నిత్యత్వంలో నీ జీవితం గూర్చి కూడా ఆలోచించాలి సుమా" అని నన్ను హెచ్చరించింది.

నేను అంత ప్రాముఖ్యతనిచ్చి పట్టించుకోలేదు. నాకెప్పుడైతే కష్ట సమయాలు ఆసన్నమైనప్పుడు యేసు నామమున, ప్రార్థించడం మాత్రమే యిష్టంగా ఉండేది. మా చెల్లి ఉపాధ్యాయిని గ్రేస్ టీచరుగారు మా యింటికి ఎదురింట్లో ఉండేవారు. ఆమె మమ్ములను ఆధ్యాత్మికంగా ప్రోత్సహించేవారు. మమ్ములనే కాదు మరికొందరి హిందూ మతం నుండి క్రైస్తవ విశ్వాసంలోకి వచ్చినవారిని పుస్తకాల ద్వారా ప్రార్థన ద్వారా ఉజ్జీవాన్ని పొందుకోవడానికి ప్రార్థించి హెచ్చరించేవారు. యిలా మా పరిచయం 25 సం॥రాలు పైగా సాగింది. అప్పుడప్పుడు మాకు దగ్గరగానున్న గాస్పెల్ హాలు సంఘ బోధలు, కృపావరం టీచరు గారి ఆప్యాయత నన్ను స్థిరపరచాయి.

కొంతకాలానికి భవిష్యత్తులో జరుగబోయే సంఘటనలను గూర్చిన స్వరాలు వినబడేవి. ఈ క్రొత్త అనుభవ భావాలేమీ నాకెంత మాత్రం అర్థం అయ్యేదికాదు. నాకే ఎందుకు వినిపించాలి? అని ఆశ్చర్యపడేదాన్ని. ఒకరోజు నాకిలా వినబడింది. "రామాలో అంగలార్పు, రాహేలు తన బిడ్డలకై దుఃఖిస్తుంది".

నా రెండవ కుమారుడు చాలా ఆరోగ్యంగా మంచి ఒడ్డూపోడుగూ కల్గి 24 సంవత్సరాల వయస్సుతో పాటు ఉన్నత విద్యా భ్యాసం ఇంజనీరింగు



చదువుతూ ఉండేవాడు. అప్పటికే నాకు యేసు ప్రభువు జీవితము బోధలు నాకు నచ్చాయి. పాప క్షమాపణ రక్షణను గూర్చి విన్నాను. ప్రార్థించుట నేర్చుకున్నాను. ప్రభువు పరిశుద్ధాత్మ నడిపింపుతో, ముంచడం బాప్తీస్మం తీసికున్నాను.

నా యీ క్రైస్తవ విశ్వాసం కొరకు ఎన్నో నిందలు విమర్శలు ఎదుర్కొన్నాను. ప్రభువే తోడుగా ఉండి ఆదరించారు. మరలా 1989 డిసెంబరులో రెండవ బాబును కోల్పోతున్నట్లు కలవచ్చింది. అనుకోని రీతిగా 1990లో మా రెండవ అబ్బాయి నాలుక ముందు భాగంలో చిన్న కురుపులు వచ్చాయి. డాక్టరు సరియైన వైద్యం చేసి కారణాన్ని కనుకొనలేకపోయారు. 1990మార్చి నెలలో కేన్సర్ ట్యూమర్‌గా నిర్ధారణ చేసారు. ఎంతో దుఃఖంలో ఆ పరిస్థితి ఎదుర్కున్నాను.

ఆర్థిక స్తోమత ఉంది గనుక, ఎంత ఖర్చయినా ఫర్వాలేదనే ఉత్తమమైన వైద్య సేవలందుకోవాలని తలంచాము. ఇంగ్లాండులో మా కుటుంబ వైద్యులు ప్రముఖ కేన్సర్ స్పెషలిస్టుగా మాచెస్టరులో పని చేస్తున్న వారిని సంప్రదించాము. మేము బాబును తీసికొని ఇంగ్లాండు వెళ్ళాము. దేవుని దయ వల్ల గొప్ప వైద్యం అందుకొని, చాలా అనుకూలంగా సదుసాయాలనీన పొందుకొని ఆనందంగా యిల్లు చేరాము. డాక్టరు వైద్యం చేయడం పూర్తికాగానే ఇండియా చేరాక రెండు నెలలలోనే తెరిగ బెట్టి అదే వ్యాధి బాధించడం ఆరంభించింది.

మరలా దేవుని స్వరాన్ని స్పష్టంగా విన్నాను. "నీకు విశ్వాసముంటే మరణము నీ యిల్లు చేరదు" మరలా మరొకసారి అన్నారు "నేను తెరచిన ద్వారాన్ని మూయడం ఎవరి తరముకాదు" అనగా ఎవరూ మూయలేరు. నాకు సాధ్యమే అని అర్థం. అనేక జనాలకు శాంతి ప్రధాతను అని కూడా అన్నారు. మా బాబు నోటి గాయం నుండి రక్త స్రావం జరిగడం దక్త వాంతులు కావడం ఆరంభించాయి అది 1990 నవంబరులో. చాలా రక్తము పోవుట ద్వారా అసహాయుడైన స్థితిలో డాక్టర్లు ప్రాణం పై ఆశ వదులుకున్నారు. నిరీక్షణ లేదు. అద్భుతంగా రక్త ప్రవాహం ఆగిపోయింది. యిలా జరగడం చాలా అద్భుతం. కానీ మరలా రక్త స్రావం జరిగితే ఆగేది ఉండదు అని అన్నారు.

"నాకు కృతజ్ఞత తెల్పు, డిసెంబరులో 25 నాటికి అద్భుతం చూస్తావు అని తిరిగి స్వరం వినబడింది. బాబు నోటి కురుపుల బాధ తీవ్రత వల్ల

సరిగ్గా మాటలాడలేకపోయేవాడు. ఏమీ త్రాగలేకపోయాడు. అద్భుత కార్యం జరిగింది. 40 రోజులుగా ఏమీ తిననివాడు మాతో పాటు కూర్చుని డిసెంబరు 25 తారీఖున ఘనపదార్థాలు తింటూ హాయిగా మనస్సు విప్పి మామూలుగా మాతో మాట్లాడాడు, హల్లెలూయా. బాబు మాములుగా తినుట మమ్మల నందరిని ఆశ్చర్య చకితులను చేసింది. ఆ విధంగా 10 రోజులుగా భోంచేసాడు.

ఆ తర్వాత జనవరి 1991లో నా బాబును రక్షించుకోవాలి వాడు బ్రతకాలి అనే గొప్ప ఆశతో నా హిందూ సాంప్రదాయంలో పూజలకు ప్రాధాన్యత నిచ్చే బంధువుల సలహామేరకు సంగీతం ద్వారా స్వస్థత అని తెల్పు స్వామిజీ వద్దకు పంపాను. వారైనా బాబును స్వస్థపర్చగలరేమో అనే భ్రమ నన్ను క్రీస్తు యందలి నిరీక్షణ నుండి ఒక్క క్షణం దారి మళ్ళించింది. వెంటనే ప్రభువు గద్దింపు స్వరం విన్నాను. "నీవు తగినంత పవిత్రత" వెంటనే యాధృచ్చికంగా బైబిలును ఉన్నపాటున తెరిచాను. యిర్మీయా 2:13, నా ప్రజలు రెండు నేరాలు చేసారు, జీవ జలముల ఊటనైన నన్ను విడిచి ఉన్నారు. తమ కొరకు తొట్లను, అనగా బద్దలై నీళ్ళు నిలువని తొట్లను తొలిపించుకొనియున్నారు.

మరొక సారి సూటిగా ప్రభువు మాట్లాడారు. నీ స్వీయకృతాలు నీ అభిలాషకు ఆటంకాలు. యీ లోకంలో అతని పేరులేదు. దేవుడు నమ్మకంగా ఉండాలనే మార్గాన్ని చూపారు. ఆయన మహిమను అద్భుతాల ద్వారా చూపారు. నా పిచ్చి ప్రేమ, బ్రతకాలనే కోరిక నా దేవుని నుండి నన్ను లాగివేసింది.

నా తప్పులకై నేను చాలా వ్యధ చెందాను. 10 రోజులుగా ఉపవాస ప్రార్థనలు చేసాను. నీ బాబు యెహోవా నామమున రక్షింపబడును" అనే స్వరాన్ని విన్నాను.నా ప్రార్థనలో దేవుడితో వాదించాను. నిజదేవుడిని తెలియని విగ్రహారాధికులంతా వారి ప్రార్థనలకు జవాబుందని వాళ్ళను మహిమ పర్చుకుంటున్నారు కదా, సజీవుడవైన నిన్న సేవిస్తూ నేనిలా మౌనంగా ఉండవలెనా? అప్పుడు ప్రభువిచ్చిన జవాబు "నీ విశ్వాసముతో నిన్ను బలపర్చుదును" అన్నారు. ఒకసారి ప్రభువు నాకు కలలో కన్పించి ఒక పాత్రలో ఆహారముంచి దీనిని ఏడు మందికి పెట్టాలి అని ఆదేశించారు. ప్రభూ, నీవెందరినో పోషిస్తున్నావు. నా బాబుకు ఆహారం పెట్టలేవయ్యా అని ప్రాధేయపడ్డాను. వెంటనే కనుమరుగై



అంతర్థానమయ్యారు. యింతలో నా బాబు ఆరోగ్యం మరింతగా క్షీణించనారంభించింది. తిరిగి ఆస్పత్రి పాలయ్యాడు. బహిరంగంగా అతనికి యేసు క్రీస్తు పట్ల విశ్వాసాన్ని బయలుపర్చలేదు. ఎందుకో మాబు నన్ను బైబిలు చదువవలసినదిగా, గట్టిగా చదవాలని కోరాడు. వెంటనే బైబిలు చదివి ముగించగానే అభినందనలు అని వినబడింది యిలా వరుసగా మూడు రోజులు వాక్యాన్ని బాబు దగ్గర చదివి వినిసించేదాన్ని. ఆ తర్వాత కోమాలోకి వెళ్ళాడు. అంతలో ఒక రథం చూచాను. అది వింత కాంతిలో ప్రజ్వలిల్లుతుంది. "యిదే పరలోకం" అనే స్వరం విన్నాను. బాబు వ్యాధిగ్రస్తుడుగా ఉన్నంతకాలం కడుపుకు ఆహారం తినడం లేదనే బెంగతోనే ఉన్నాను నానీ, దేవుడు జీవాహారమగు వాక్య మన్నాతో జీవి వాక్కులు విని ఆ ఆహారాన్ని సువార్తను వినుట ద్వారా గ్రహించాడనే సత్యం, జీర్ణించుకోలేకపోయాను.

కొంతకాలానికి బాబు పరలోకం చేరాడు. నేను విచార సముద్రంలో మునిగిపోయాను. ఒక ప్రశ్న నన్ను బాగా వేధించింది. నేనే, విశ్వాసంలో బలంగా లేక, స్థిరపడలేదు. నా బాబు క్రీస్తును స్వీయ రక్షకునిగా అంగీకరించలేదు. నిజంగా ఆత్మీయంగా బాబుకు రక్షణానుభవం ఉందా? అంతేకాక నా బాబు స్థితి మేమి ప్రభువా? నాకు తెలుపండి అని అడిగాను. మత్తయి 20:1-16 ఒక యజమాని పనివారిని వివిధ సమయాల్లో పిలిచి అందరికీ ఒకే సొమ్ము చెల్లించడం వివరణ 15వ వచనం సణిగిన కొందరితో "నా కిష్టము వచ్చినట్లు నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కాదా?.... ఈ ప్రకారమే కడపటి వారు మొదటి వారగుదురు. మొదటి వారు కడపటివారగుదురు. నేను విడువక బాబు స్థానం గూర్చిన స్థిరమైన జబాబుకై ప్రార్థిస్తున్నాను. నేను చాలా స్పష్టంగా విన్న గొంతు నా బాబుదే.

పూర్తిగా మెళకువగా ఉన్న సమయంలో "నా తండ్రి యింటిలో ఆనందంగా ఉన్నాను" యీ గొప్ప మాటనన్నెంతో మార్చింది. ఒక్క సత్యం నన్ను బలపర్చింది. ఈ లోకంలో జీవించు ప్రతి వ్యక్తి తప్పక చివరికి మరణిస్తారు. దేవుడు చెప్పిన విధంగా నిత్యజీవము యేసు నామమున మాత్రమే లభిస్తుంది. ఆ తర్వాత ఎందరికో నా యీ అనుభవాన్ని పంచుకున్నాను. నా

ద్వారా అనేకులు క్రీస్తును విశ్వాసంతో రక్షకునిగా స్వీకరించడం ఎంతో ఆనందాన్ని కల్గిస్తుంది. పరిశుద్ధ గ్రంధాన్ని పదే పదే పఠించమని బోధించారు. అంభికేశ్వరి అనే నా స్నేహితురాలు చెల్లి చిన్న వయస్సులో కేన్సరుకు గురైయింది. ఆమెకు నా సాక్ష్యం చెప్పగా, ఆమె చూచి మాట్లాడి బిడ్డలకు భర్తకు దర్శనం గూర్చి చెప్తూ మరణించింది. నేను చెప్పగా చిట్టిబాబు మా బంధువు 17 రోజులలో బాప్తీస్మం తీసికొనుట ప్రభువు కార్యం. పరిశుద్ధ గ్రంధము నీ పాపాలను గూర్చి ఒప్పింపజేయుట నీకు జేష్టపుత్రుని పొందిన ఆనందం కల్గుతుంది. తొమ్మిది నెలలో అనేక సార్లు బైబిలు చదివిన తర్వాత రక్షణ స్థిరత కల్గింది బాప్తీస్మం తీసికున్నాను.

ఒకరోజు అపొస్తులుల కార్యాలు 6:3, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీతో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈపనికి నియమింతుము. ప్రార్థన యందు వాక్య పరిచర్యయందు ఎడతెగక ఉందుమని చెప్పిరి.

మా సన్నిహితులంతా కలిసి బాబు మరణం తర్వాత ప్రార్థనలో వాక్య ధ్యానంలో, సాక్ష్యం పంచుకోవడంలో ఎడతెగక ఉండేవారం. వారంతా దేవుని కృపతో ఒక మందిరాన్ని నెలకొల్పారు. ముందుగా చిన్న గదిలో ఉష యింట్లో చేరాము. ఆ యిల్లు దేవుని మాట చొప్పున దేవుని కొరకు పై భాగం మందిరముగా నిర్మించబడుటకు కొనుగోలు చేయుటకు ప్రభువు ప్రేరణ వల్ల జరిగింది. నేడు కృపానిధి సంఘముగా పిలువబడుచున్నది. దేవుని వాక్య పరిచర్య, ప్రార్థనా సహవాసం గృహకూడికలు శుక్రవారం ఆదివారం స్థానిక పాస్టరు గారు జేకబ్ జాన్‌గారి ఆధ్వర్యమున ఆత్మలు సేకరింపబడి ఎంతో ఉజ్జీవముగా ప్రభువు సేవ కొనసాగుచున్నది.

దేవుని కృప వల్ల ఎన్నో హిందూ మతస్తుల కుటుంబాలు ఆరాధనలో పాల్గొనుట దేవుని ఆరాధించుటను బట్టి నన్ను ప్రభువు వాబుకొనిన గొప్ప కృపకై స్తుతిస్తున్నాను. వాడుకొనిన గొప్ప కృపకై స్తుతిస్తున్నాను.

**దేవునికే సమస్త మహిమ ఘనత, ఆమేన్.**



## చదువురాని నాకు జ్ఞానమిచ్చి బోధకురాల్నిగా మార్చిన క్రీస్తు నా రక్షకుడు, శ్రీమతి బుజ్జమ్మ



మా స్వగ్రామం ఓగిరాల. గుడివాడ దగ్గర చాలా చిన్న పల్లెటూరు. తాతగారి దగ్గర పెరిగాను. మా ఊరిలో పాఠశాల లేదు. 13 సంవత్సరాలు చదువుకోక అమోమయములో పెరిగాను. వివాహం డబ్బున్న వ్యాపారితో జరిగింది. ముగ్గురు మగపిల్లలు పుట్టారు. పెండ్లి కాగానే పట్నం విజయవాడ వచ్చాము. అమాయకంగా బ్రతుకుతూ ఉండేదాన్ని. యింటి ప్రక్క ఆదెమ్మ ఉండేది. మొదటిగా ప్రభువైన క్రీస్తు రక్షకుడని, అవసరాలు తీర్చగలడని అసహాయతలో సహాయకుడని బాధలు సమస్యలన్నీ చెప్పుకోవచ్చుని చెప్పి ప్రార్థనలకు నడిపించింది. ప్రార్థనలు, మీటింగులో బైబిలు చదివే వారిని చూస్తూ, చెప్పేది ఒకటి చేసేది ఒకటి, నాకు చదువస్తే వీళ్ళకు సరిగ్గా జవాబు చెప్పాలి. స్టేజి ఎక్కి వీళ్ళలాగా మాట్లాడితే బాగుండు అని తలంచేదానను. ఆదెమ్మగారు పరిచయం అయిన రోజుల్లో క్రీస్తు అనగా ఎవరో తెలియదు. మేము అమాయకంగా అండలేక డబ్బు అంతా ముందే చెల్లించి ఒక స్థలం శ్రీ బండారు భూషయ్యగారికిచ్చి ఎగ్రిమెంట్ వ్రాసికున్నాము. రిజిస్ట్రేషన్ చేసికోలేదు. విధివషాత్తు, పచ్చ కామెర్లు వ్యాధి తీవ్రమై కోమాలో పడిపోయాడు. కుమారులకు తెలియదు, ఋజువులు లేవు. నేను భయంతో దుఃఖపడే రోజుల్లో యేసు సమస్యలన్నీ పరిష్కరిస్తారు యేసును నమ్ముకో అని చెప్పారు.

నాకు తెలిసితెలియని జ్ఞానంలో ఈ యిల్లు సమస్య తీరిస్తే యేసు గొప్పవాడని నమ్మి, క్రొవ్వొత్తులు వెలిగిస్తానని మ్రొక్కుకున్నాను. నేను తెలిసీతెలియని ప్రార్థన భూషయ్య గారికి కోమా నుండి తెలివి వచ్చి మాట్లాడసాగారు. "నేను కష్టాల్లో ఉన్నప్పుడు డబ్బుయిచ్చారు. నా బిడ్డలారా, ఈమెను మోసం చేయవద్దు అని చెప్పిన 1 గం॥లోనే సృహకోల్పోయారు.

నా ప్రార్థనకు జవాబు విజయం కల్గింది. నేను కాస్త నమ్మాను గాని సంపూర్ణంగా హృదయాన్ని సమర్పించుకోలేదు. సినిమాలంటే యిష్టత ఉండేది. ఆదెమ్మ నాతో చెప్పింది ఏమిటంటే "నీకు విశ్వాసం లేదు. మందిరానికి రాకుండా సినిమాకు వెళ్ళుచున్నావా" అని తీవ్రంగా గద్దించింది. ఆదెమ్మ మా యింట్లో అద్దెకి ఉండేది. నాకు హక్కు ఉందనే ధీమాలో "నీవెవరివి నాకు బుద్ధి చెప్పడానికి? యిల్లు ఖాళీ చేయించేస్తాను జాగ్రత్త" అన్నాను. ఆమెకు 55 సం॥ వయస్సు అప్పట్లో నాకు 17 సం॥ మాత్రమే. ఆదెమ్మ దీనురాలు. మంచి విశ్వాసి. నాకోసం నా గర్వమైన మనస్సుకోసం భారంతో ప్రార్థించింది. ప్రభు ఆమెను సంధించారు. "బుజ్జమ్మను ఎందుకు గద్ధించావు? క్షమాపణ కోరుకో" యీ మాటలు దేవుని వద్ద నుండి శబ్దరూపంలో వినబడ్డాయి. అదేమాట మూడు సార్లు వినబడింది. మూడవసారి సూర్యుడు ఉదయించక ముందే క్షమాపణ కోరమని కూడా దేవుడు తెల్పారు. ఆ ఉదయమే పెందలకాడ ఆదెమ్మ నా కాళ్ళు చుట్టుకొని "అమ్మా క్షమించుతల్లీ" అని పసిపిల్లలాగా ఏడ్చింది. దేవుడు మాట్లాడగలడా అని అడిగాను, మందిరానికి ఆహ్వానించింది. బ్రదర్ దేవదత్తంగారు పటమటలో సహవాసంలో ఏర్పరచారు. ప్యారీ కంపెనీలు ఉద్యోగి ప్రస్తుతం వారబ్బాయి సుధాకర్ గారు నడిపిస్తున్నారు.

వారి సహవాసంలో ఆత్మీయంగా బలపడ్డాను. క్రైస్తవ పద్ధతులు తెలీదు. సంఘ ప్రార్థనక్రమము, వాక్యధ్యానం, రక్షణకై నిరీక్షణ, పాపపు ఒప్పుకోలు రక్షణలో స్థిరత్వం. క్రీస్తు రక్తం యొక్క శక్తి యివన్నీ తెలిసికోగల్గాను. 1979 సంవత్సరంలో 11 నెలలు క్రైస్తవ ఆరాధనలో ఆత్మీయంగా సిద్ధపడ్డాను. 11వ నెలలో ప్రభువును నన్ను దర్శించి రక్షణనిచ్చారు. ఆయన స్వరం వినవచ్చునన్న ఆదెమ్మ యిష్టంగా ఉండేది. నడి బజారులో ఒక్క అడుగుసాగలేదు. ఒక శబ్దం వినబడింది. ఆ స్వరం దేవుని స్వరం అని నాకు అర్థమయింది.

"నీవు మరణమైతే ఏమి చేస్తావు?

నీవు చనిపోతే ఎక్కడ గడిపెదవు?

నాకు చాలా భయవేసింది. యిప్పుడే లారీ గ్రుద్దితే నాగతి ఏమి? అని తలంచి "ప్రభువా నేను పాపిని నన్ను రక్షించు అని పశ్చాత్తాపంతో ప్రార్థించాను.



నీకు సాక్షిగా బ్రతుకుతానని కూడా చెప్పాను. ఆ తర్వాత 1980 జనవరి 1వ తారీఖున అదే సహవాసంలో బాప్తీస్మం తీసుకున్నాను. ఇంటికి వచ్చి గోడకానుకొని నన్ను దర్శించు ప్రభువా అన్నాను. అది పగలు 11 గం॥ల సమయం. మెళకువగానే ఉన్నాను. ఒక దర్శనాన్ని చూచాను. ఒక పెద్దనది. ఆ నదిలో నిలబడ్డాను. దగ్గరకు పిలిచారు. ప్రభూ నీవు పరిశుద్ధుడవు అని అనుకున్నాను.

ఆ ప్రభువు నవ్వుతూ నన్ను దగ్గరకు పిలిచి రెండు చేతులు నా తలపై ఉంచి, చుట్టూగల నీటిలో ముంచి అభిషేకించారు. నేను ఆయన చేతిలో బొమ్మ రూపంలో ఉన్నాను.

"నీవు అడుగుపెట్టిన ప్రతి స్థలంలో నిన్ను ఆశీర్వదిస్తాను. నేను వెళ్ళమన్న స్థలాలకు వెళ్ళు. దయ్యాల మీద, చేతబడి మీద స్వస్థతల మీద పూర్తి స్వస్థతావరం యిస్తాను" వెంటనే ప్రార్థించుటనారంభించాను.

1989లో కృపాజ్యోతి గారబ్బాయి గాలిపటం ఎగరవేస్తూ మీద మీద నుండి వెనక్కు పడిపోయి స్పృహకోల్పోయాడు. డాక్టర్లు ఆశవదిలి చనిపోయినట్లే అని వదిలిపెట్టారు. యేసు నామమున నూనె వ్రాసి ప్రార్థించగా ఆ రాత్రంతా బాబుతో ఉండి ప్రార్థిస్తూ నిద్రపోయాము. అయితే ఉదయాన్నే మాకన్నా ముందే బాబు లేచి మమ్ములను లేపి, నాకు ప్రభువు ఔషదమిచ్చి లేపారు. నాకు బాగుంది. ఆకలిగా ఉంది అన్నం పెట్టండి అన్నాడు" యిప్పుడా బాబుకి పెండ్లయి యిద్దరమ్మాయిల తండ్రి అయ్యాడు.

జ్వరంతో బాధపడు ఒకరికై ప్రార్థించగా తగ్గింది. మరొకరికి పాముకాటువల్ల నురగలు గ్రక్కుతుండగా పుండుపై నూనె ప్రార్థించి రాసి, యేసు నామమున, యేసు రక్తంగా ధ్యానించి రాయగా తగ్గింది. దర్శనం ద్వారా ఐదు వేళ్ళలో వెల్డింగుచేయు కరెంటు మంట ఫీలింగుతో శక్తిని పొంది దయ్యాలు పారిపోవుట చూచాను.

నేను బలపడిన తర్వాత ప్రార్థనా పూర్వకముగా ఎన్నో మేలులు పొందిన వారిని రక్షణ అనుభవాన్నికి సిద్ధపరచి పెంతెకోస్తు సీనియర్ పాస్టర్ గారైన దానియేల్ గారి ఆధ్వర్యాన బాప్తీస్మ అనుభవానికి ప్రభువు నామాన ఆయన రక్త శక్తితో జరిగిన అద్భుతాలను బట్టి దేవునికే మహిమ ఘనత.

ఎజ్రా సద్గుణం గారు Church Evangelical Prayer Fellowship (CEPF) వారు నన్ను పాస్టరు కోర్సు చేయమని సలహాయిచ్చారు. 3 సంవత్సరాలు బైబీలు ట్రెయినింగులో వ్రాయడం చదవడం మాట్లాడడం బోధ చేయడం నేర్చుకున్నాను. ఇంగ్లీషు అర్థం చేసికోగలను కేసెట్లు ఆధారంలో తెలుగు చెప్పడం పరిశుద్ధాత్మ కృప మాత్రమే. అవసరతను బట్టి యీ పనులు చేయగల్గాను యేసు క్రీస్తు కృపయే.

ఒట్టిదానను మట్టిదాననైన నన్ను నాలో ఆయన స్వస్థశక్తి అనే ఐశ్వర్యమును ఇచ్చి నన్ను వాడుకొన్న దేవునికే మహిమ ఘనత, హల్లెలూయా!

నేను ఎవరి సహకారాన్ని అందుకోలేదు. ప్రభువు ప్రేమ నన్ను బలవంతము కొద్ది ప్రార్థనా గుంపును తర్భీతు చేసే కృప ప్రభువు ఇచ్చారు.

1. **సంఘ అవసరతలు**
2. **దేశ విదేశాలలో విశ్వాసుల ఆత్మీయ సంరక్షణ అవిశ్వాసుల ఆత్మ రక్షణ కొరకై ప్రార్థిస్తాము.**
3. **కొన్ని సమస్యల నెరవేర్పు కొరకు ప్రార్థిస్తాము.**
4. **వ్యాధుల స్వస్థత కొరకు ప్రార్థిస్తాము.**
5. **వివిధ ప్రాంతాలలో క్రీస్తు సేవ కోసం ప్రార్థిస్తాము.**
6. **పరిశుద్ధాత్మ శక్తి కొరకు, నడిపింపుకొరకు ప్రార్థిస్తాము.**

ప్రతి శనివారము ఉపవాస వ్రత ప్రార్థనలు రాత్రి 9.00 గం॥ల నుండి ఆదివారం ఉదయం 6.00 గం॥ల వరకు ప్రార్థనలు జరిగించబడుతున్నాయి.

దానికై వచ్చిన 20-25 మందిని సమకూర్చుతాను ప్రార్థనా భారమును బట్టి 45 రోజులకుగానీ రెండునెలలకు గానీ వారమంతా ఉదయం 10 గం॥ల ఒక బ్యాచీ రెండవ బ్యాచి రాత్రి 10 గం॥లకు ప్రార్థనలో గడుపుతాము.

**రెబ్కా బుజ్జమ్మగారు (పాస్టరమ్మ)**
డో.నెం. 56-10-13B, P&T కాలని,
పటమట, విజయవాడ -10.
ఆం.ప్ర., ఇండియా.
ఫోన్ నెం. 0866-2555334



## పాస్టరు బుజ్జమ్మగారి ద్వారా దేవుడు జరిగించిన అద్భుతాలు

**1.** నా పేరు పుల్లమ్మ. మేము పాములవాళ్ళము. చెత్తకాగితములు ఏరుకొని సాయంత్రానికి త్రాగి విచ్చలవిడిగా తిరుగేవారము. నాకు కుడికాలు బోదకాలు, మరియు నాలుగు దుష్టశక్తులను బట్టి నేను చనిపోయే పరిస్థితిలో పాస్టరు బుజ్జమ్మ గారు యేసు నామమున ప్రార్థనలో బలమందని అని, నా భర్త నన్ను అచ్చటికి తీసుకొని వెళ్ళినాడు. ఆమె ప్రార్థన వలన నాకు స్వస్థత కలిగి, బోధకాలు తగ్గిపోయి, దుష్టశక్తులు దురలవాట్లు పోయి నేను స్వస్థత పొందాను. ప్రభువు నందు బాప్తిస్మము పొంది. చిన్న వ్యాపారం చేసుకొంటూ సంతోషంగా బుజ్జమ్మగారి సంఘములోఉన్నాము.

పుల్లమ్మ
ఆటోనగర్.

**2.** నా పేరు యెలమ్మ. మేము వడ్డెర కులములకు చెందినవారము. నలుగురు పిల్లలు. మట్టి పనులు చేసుకొని బ్రతుకుతాము. నాకు కుష్టు వ్యాధి వచ్చినది. కాళ్ళుకు పెద్ద పెద్ద గుంటలు పడిపోయిన నన్ను బంధువుల యిళ్ళకు రానిచ్చెడి వారు కాదు. భర్త నన్ను వదలివేసినాడు. నా నలుగురు చిన్న పిల్లలను తీసుకొని కృష్ణానదిలో పడి చనిపోవలెనని వెళ్ళుచుండగా, మార్గమధ్యమున బుజ్జమ్మగారి చర్చికి వెళ్ళు అని ఒక సహోదరి నన్ను కలిసి ఆమె గూర్చి చెప్పి నన్ను బుజ్జమ్మగారి చర్చికి తీసుకొని వచ్చినది. ఆమె నా పుండ్లు మీద చేయిపెట్టి, కొబ్బరినూనె ప్రార్థన చేసిన వారం రోజుల కల్లా నాకు పూర్తిగా స్వస్థత వచ్చినది. మేమందరము కూడ బాప్తిస్మము పొంది సంఘములో సంతోషంగా ఉన్నాము.

యెల్లమ్మ
ఆంజనేయవాగు.

**3.** నా పేరు సత్యవతి. మేము పాచిపని చేసుకొని బ్రతికేవారము. భర్త మరణించాడు. నాకు రొమ్ము కేన్సరు వచ్చినది. చాలా చోట్ల తిరిగి, చాలా మందులు వాడినాను. అయినను బాధ భరించలేక రేయింబవళ్ళు ఏడుస్తూ ఉండేదానిని. ఒకనాడు బుజ్జమ్మగారు మాయింటి ప్రక్కకు ప్రార్థనకు వచ్చినపుడు ఆమె నాకు ప్రార్థన చేసి కొబ్బరి నూనె యిచ్చినారు. అది రొమ్ము మీద

రాస్తున్నాను. 3 రోజులలకల్లా ఆ కేన్సరు గడ్డ కరిగిపోయి నాకు స్వస్థత చేకూరినది. ఇపుడు బాప్తిస్మము పొంది, ఎంతో సంతోషంగా నా పనులు నేను హాయిగా చేసికొనుచున్నాను.

సత్యవతి
పటమట.

**4.** నా పేరు వెంక. మేము మట్టి మోసుకొని బ్రతికేవారము. నాకు చిన్నపుడే పోలియో వచ్చి రెండు కాళ్ళు పోయి, కర్రలు పట్టుకొని నడచేదానను. బుజ్జమ్మ గారి చర్చిల స్వస్థత వస్తుందని తెలిసి వెళ్ళగా ఆమె ప్రార్థన చేసి కొబ్బరి నూనె యిచ్చినది. అది రోజూ కాళ్ళకు నేను రాసుకొనుచున్నాను. ఆమె ప్రార్థన వలన నా కాళ్ళకు శక్తి వచ్చి, యిప్పుడు కర్రలు పారవేసి మామూలుగా నేను నడువగలుగుచున్నాను. నేను వివాహముచేసికొని నా కుమారునితో నేను బాప్తీస్మము తీసుకొని చర్చిలో సంతోషముగా ఉన్నాను.

వెంక
వాగు.

**5.** నా పేరు విట్టూరమ్మ. నేను పల్లెటూరు హాస్పటల్‌లో ఆయాగా పనిచేయించున్నాను.నాకు యాక్సిడెంటు అయి, మోకాలిచిప్ప విరిగిపోయి ఇక కాళ్ళు నాకు రావని డాక్టర్లు నిర్ధారించినారు. అప్పుడు ఒకసారి బుజ్జమ్మగారు మా ఊరిలో వీధి మీటింగ్ పెట్టినారు. అక్కడ ఆమె సాక్ష్యము విని అక్కడకు వెళ్ళి నా స్థితిని తెల్పగా ఆమె ప్రార్థించి ఆయిల్ యివ్వగా నా కాళ్ళకు రాసుకొన్న ఒక నెలరోజులకే కర్రలు పారవేసి మామూలుగానే నేను నడుచుచున్నాను. బాప్తిస్మము పొంది యిప్పుడు దేవునిలో సంతోషంగా ఉన్నాను.

విట్టూరమ్మ
పెనమలూరు.

**6.** నా పేరు ఎల్లమ్మ. నాకు కేన్సరు వచ్చి రక్తంకక్కుకొంటూ ఉండేదాన్ని. చాలా మంది డాక్టర్ల దగ్గరకు వెళ్ళగా, నేను ఎక్కువ కాలం బ్రతకనని నిర్ధారించినారు. పాస్టరు బుజ్జమ్మ గారి గురించి తెలుసుకొని వెళ్ళగా ఆమె ప్రార్థన చేయగా రక్తం పడటం ఆగిపోయింది. యిప్పుడే కేన్సరు లేదు. బాప్తీస్మం తీసుకొని సంఘములో సంతోషంగా ఉన్నాను.

ఎల్లమ్మ
వాగు



**7.** నా పేరు మోహనరావు. నాకు పక్షవాతము వచ్చి ఒక కాలు చెయ్యి పడిపోయినాయి.మూతి వంకరపోయి నోటి మాట పడిపోయింది. బుజ్జమ్మగారు వచ్చి ప్రార్థించగా దేవుడు నన్ను స్వస్థపరచి ఒక వారం రోజులకల్లా నేను మళ్ళీ మాములుగా నడవగలుగుతున్నాను.

మోహనరావు
పటమట

**8.** నా పేరు లక్ష్మి. మట్టిపని చేసుకొని బ్రతుకుతుంటాము. నాకు గుండెలో నొప్పి వస్తూవుండేది. ఒకసారి నన్ను హాస్పటలకు తీసుకెళ్ళి పరీక్ష చేయగా గుండెలో బెజ్జాలు పడ్డాయి. ఆపరేషన్‌కు లక్ష రూపాయిలు కావలెనన్నారు డాక్టర్లు. డబ్బులేక నన్ను బుజ్జమ్మగారి దగ్గరకు తీసుకొని వెళ్ళారు. బుజ్జమ్మ గారు ప్రార్థన చేయగా దేవుడు నన్ను స్వస్థతపరిచారు. నొప్పి పూర్తిగా తగ్గిపోయినది. మళ్ళీ పరీక్ష చేయించగా యిప్పుడు నీకు పూర్తిగా తగ్గిపోయిందని చెప్పినారు. ఇంత వరకు నాకు మళ్ళీ నొప్పిరాలేదు.

లక్ష్మి
ఆంజనేయ వాగు.

**9.** నా పేరు అనూష. నా వయస్సు 10 సం॥రాలు. యాక్సిడెంట్‌లో రెండుకాళ్ళు విరిగిపోయినాయి. కర్రలతో నడిచేదానిని బుజ్జమ్మగారు ప్రార్థన చేసి ఆయిల్ యిచ్చారు. ఆ ఆయిల్ కాళ్ళకు రాయగా నాకు తెలియకుండానే నా కాళ్ళలోకి శక్తి వచ్చేసింది. యిప్పుడు నేను కర్రలు లేకుండా నడవగలుగుతున్నాను.

అనూష
పెనమలూరు

**10.** నా పేరు ఆర్.వి.స్వామి. నేను గుండె జబ్బు, కిడ్నీలు చెడిపోయి భయంకరంగా బాధపడుతుండే వాడ్ని పైగా చేతబడికూడా చేశారు. ఎంతోమంది డాక్టర్ల దగ్గరకు తిరిగి చాలా ఖర్చుపెట్టినాను. అయినా ఏ మాత్రం వ్యాధి నయంకాలేదు. నేను ఒక పారిశ్రామిక సలహాదారుడను. ఒకసారి నాతో పనివుండి బుజ్జమ్మగారు నా దగ్గరకు వచ్చారు. ఆ సమయమున మాటల

సందర్భములో దేవుడు గొప్పవాడు, ప్రార్థన చేస్తే జబ్బులన్నీ నయమవుతాయని చెప్పినారు. మొదట నేను నమ్మలేదు. అయినను ఆమెయే వచ్చి ప్రార్థన చేసి దేవుడు మిమ్ముల్ని శుద్ధిచేశాడు. మీకు పూర్తి స్వస్థత వచ్చినది. జబ్బులన్నీ నయమయిపోయాయి. ఎక్కడైనా చెకప్ చేయించుకోండి అని అన్నారు. నేను హైదరాబాద్‌లో చెకప్ చేయించుకొనగా జబ్బు పూర్తిగా నయమయిపోయినదని డాక్టర్లు చెప్పగా నేను ఆశ్చర్యపోయాను. అప్పుడు దేవుడు గొప్పవాడని అంగీకరించి, బుజ్జమ్మగార్కి సహకరిస్తూ దేవుని సేవ చేయాలని తీర్మానించు కొన్నాను. ఆర్.వి.స్వామి

**11.** నా పేరు విజయకుమార్ ప్రభుత్వ హాస్టల్స్ మీద సూపర్‌వైజర్‌గా చేస్తున్నాను. నాకు రెండు కిడ్నీలు చెడిపోయినాయి. డాక్టర్లను సంప్రదించగా ఎక్కువ కాలం బ్రతకనని చెప్పినారు. దాంతో నా భార్యబిడ్డలు ఏడ్చుచుండగా రాత్రి 11 గంటలకు బుజ్జమ్మగారి చర్చికి వెళ్ళు ఒక సహోదరి వచ్చి దేవుని మాటగా బుజ్జమ్మగారి చర్చికి వెళితే తప్పక తగ్గుతుందని చెప్పినారు. నేను వారిని అవహేళన చేశాను. అయినా నా భార్య పిల్లలు నన్ను బుజ్జమ్మగారి వద్దకు తీసుకొని వెళ్ళినారు. ఆమె వెంటనే రాత్రి 12 గంటలకు నా కొరకు ప్రార్థన చేసి. ఒక వారం రోజులు ఉపవాస ప్రార్థన చేయించినారు. దేవుడు నన్ను బాగుచేసినట్లు అక్కడ అందరికీ కనబడినది, అయినా నేను నమ్మలేదు. కొద్దిసేపటికి నాకే ఒక అజ్ఞాత స్వరం “నిన్ను బాగుచేశాను” అని వినబడినది. నేను ఆశ్చర్యపోయాను. తర్వాత చెకప్ చేయించగా రెండు కిడ్నీలు బాగుపడినట్లు డాక్టర్లు నిర్ధారించినారు. డాక్టర్లు కూడ ఇది విని ఆశ్చర్యపోయారు. భార్యాబిడ్డలతో సాక్షిగా దేవుని నమ్ముకొని యున్నాము. విజయకుమార్, విజయవాడ.

**12.** నా పేరు అనసూయ, నాకు తరచు విపరీతమైన కడుపునొప్పి వచ్చెడిది. డాక్టరుకు చూపగా కడుపులో కేన్సరు గడ్డ ముదిరపోయిందని డాక్టర్లు చెప్పినారు. మేము బాల బీదవాళము డబ్బుపెట్టు స్థితిలేదు. అప్పుడు నన్ను బుజ్జమ్మగారి సంగతి తెలిసి అక్కడకు తీసుకొని వెళ్ళగా ఆమె ఆయిల్ రాసి ప్రార్థన చేయగా ఆ రాత్రే నాకు ప్రభువే ఆపరేషన్ చేసి ఆ గడ్డ తీసి వేసినట్లుగా దర్శనంలో చూపిచారు. వెంటనే నాకు స్వస్థత వచ్చింది. బాధనయిమయింది. చెకప్‌కి వెళ్ళగా జబ్బు నయమయింది, కడుపులో గడ్డలేదని డాక్టర్లు చెప్పినారు. మేము దేవునికి సాక్షిగా ఉండి కుటుంబ సభ్యులతో హాయిగా ఉన్నాము. అనసూయ, నులకపేట.



## నిరాశ, చింత నుండి రక్షించిన రక్షకుడు నా యేసయ్య

### శ్రీమతి మరియమ్మ (అమ్మాజి) విజయవాడ-1.



పూజలలో నిమగ్నమయి నిజ దేవునికి దూరమై నిరాశ, దిగుళ్ళతో నలిగిపోయిన నేను నా కుటుంబమంతా ఒక్కసారిగా యేసు క్రీస్తు అద్భుత ప్రేమను, అపారశక్తి సంపదను కనుగొని విగ్రహాలన్నీ ఒకే సారిగా పారవేసి ప్రభువును విశ్వసించాము. నా పేరు అమ్మాజీ. నాకు యిద్దరు సంతానము, ఇద్దరూ ఆడపిల్లలే. భర్త పిళ్ళా వంశీకుడు. చాలా పేరున్న పెద్ద. భర్తమరణంతో నాకు ఒంటరితనం యిద్దరి ఆడపిల్లల పెండ్లిళ్ళ బాధ్యత మీదపడింది. సొంత యిల్లు పెద్ద బిల్డింగు. విజయవాడ పాత బస్తీ చేపల మార్కెటు ఎదుటి బిల్డింగు నాకు ఒకేఒక ఆస్తి. షాపుల అద్దెలులతో నా జీవితాన్ని కొనసాగించుకుంటూ బ్రతుకుతున్నాను.

సామాన్య కుటుంబంలో మంచి వ్యక్తులతో మా అమ్మాయిల వివాహం చేసాను. నా యింటిలోనే చిన్నమ్మాయి, అల్లుడు మగ బిడ్డలతో జీవిస్తారు. పెద్దమ్మాయికి యిద్దరబ్బాయిలు ఒకమ్మాయి. పెద్దమ్మాయి బిడ్డలు నా దగ్గరే పెరిగారు. నా మాట దాటలేని రీతిగా అందరినీ ఒక బాటలో నడిపించాను. ఉన్న సొమ్ము జాగ్రత్తగా దాచి అందరి క్షేమం గురించి బాధ్యత తీసికుంటూ పిళ్ళా యింటి పేరు బలగం రాకపోకలు మన్నిస్తూ ఉండే రోజుల్లో, అద్దె డబ్బులు సరిగ్గా యివ్వని కారణాన, అల్లుళ్ళ ఉద్యోగాలు సరిలేక నేను నిరాశకు లోనయ్యాను. ఆదరించే దిక్కులేదు. అయితే సైతాను నిరాశతోనే కృంగదీస్తాడని తీరిగ్గా తెలిసింది.

సైతాను పరిస్థితుల ద్వారా ఎదిరింపు, బెదిరింపు, సందేహం, చిరాకు నిరాశ వీటిలో కలవరంగా ఉండేదాన్ని నిద్రకు కరువయ్యాను. ఓపిక లేకపోవడం, ఒంటరితనంలో తోడులేని స్థితి, ఏ నిర్ణయం తీసికోవాలో తెలియదు, సలహాలిచ్చే వారి కరువైయ్యారు. యీ స్థితిలో మా పెద్దమ్మాయి యింటి దగ్గర స్నేహితుల సలహామేరకు క్రీస్తును గురించి వినడం, వెంటనే విశ్వాసం కుదిరింది. మా అమ్మాయి భర్తతో సహ మంచి బోధలు చేసే సంఘానికి సభ్యత్వం తీసికుంది. ఆ సంఘకాపరి చెప్పిన వాక్యం గూర్చి నాకు కూడా చెప్పింది. యేసు క్రీస్తు నిజమైన దేవుడు, మన రాజు అని చెప్పింది. విగ్రహములు మూగవి మాట్లాడే దేవుడే క్రీస్తు అని నొక్కి

చెప్పారు. మీకా 2:13, ప్రాకారములు పడగొట్టువాడు వారికి ముందుగా పోవును. వారు గుమ్మములు పడగొట్టి దాని ద్వారా దాటిపోవుదురు. వారి రాజు ముందుగా నడుచును. యెహోవాయే వారికి నాయకుడిగా ఉండును. కొయ్య విగ్రహములను నమ్మువారికి తెలియలేదన్నారు. యెషయా 45:16,17 విగ్రహములు చేయువారు సిగ్గుపడినవారైరి....అందరూ కలవరపడుదురు యెహోవా వలన ఇశ్రాయేలు నిత్యమైన రక్షణ పొందియున్నది. మీరెన్నటికి సిగ్గుపడక విస్మయ మొందక ఉందురు. యేసు నిజరక్షకుడని అందరి కొరకు సిలువ మోసాడని రక్షకుడని చెప్పింది. యేసు క్రీస్తు అవసరాలు తీర్చే గొప్ప ప్రభువని ఎందరో సాక్ష్యాలు వివరించాయి. కులం, మతం తేడా లేదు. ఎవరెవరో అంతా ప్రభువు భక్తులుగా మారిపోతున్నారు. "అమ్మా నీవు కూడా నమ్ముకో చెల్లికి కూడా చెప్పు" అని పెద్దమ్మాయి ముందుగా క్రీస్తును పరిచయం చేసింది. నేను ఆలోచనలో పడ్డాను. పెళ్ళిళ్ళయి పోయాయి బాధ లేదులె అని తలంచే సరికి మాలో ఒకామె వచ్చి క్రీస్తును గూర్చి చెప్పి రోగాలు బాగుచేస్తాడు, డబ్బు అవసరాలు తీర్చుతాడని మరీ మరీ నమ్మకంగా చెప్పడం ఆరంభించింది.

సరేనని నేను ఆమెతో పెజ్జోనుపేటలో హేమిల్టను గారి సంఘానికి వెళ్ళాను. ఎంతో భక్తితో పాడే పాటలు ఆరాధన నన్ను ఆకట్టుకుంది. దావీదు రాజు కథ చెప్పారు. 1 సమూయేలు 17:41 గొల్యాతును దావీదు ఎంత విశ్వాసంతో ఎదురించాడో. 1 సమూయేలు 17:37, దేవుడయితే దావీదుకు ముందు నడిచాడు. దావీదుకు తోడుగా ఉండి జయమిచ్చాడు. ఎవరు నీకు తోడు? దావీదు రాజయ్యాక సౌలు అసూయకుగురై శ్రమలపాలయ్యాడు. 1 సమూయేలు 30:6, దావీదు శ్రమలో దేవుని వైపు చూచాడు. నిరాశలో నిరీక్షణ దొరికింది. నష్టాన్నంతా సమకూర్చుకున్నాడు. నిరాశలో ఉన్నప్పుడు దేవునికి చెప్పుకోవాలి, సంఘానికి కూడ చెప్పి ప్రార్థించుకో, యోబు 1:21, దేవునిపై ఆనుకోవాలి. శిష్యులు రాత్రంతా చేపలు పట్టి ఏమీ దొరకలేనందున నిరాశలో దేవుని మాట విని విజయం పొందాడు.

ఆర్థిక బాధలలో ఒక స్త్రీ దైవసేవకుడు ఎలిషా దగ్గరకు వస్తే, తలుపు వేసికొని కొద్ది నూనె ఖాళీ పాత్రలతో నింపే వరకు ఆశీర్వాదం చూచాక సరిగ్గా ఆగిపోయింది. మన దేవుడు అద్భుతాలు చేసే దేవుడు. దేవుడు చింతలన్నీ తీర్చి సేవదీర్చువాడు అని పాటలు కూడా పాడారు. ఆకాశపక్షులు చక్కగా పోషించబడి దేవునికి స్తుతిపాటలు పాడతాయి. కూడుగుడ్డ గూడుకోసం మనుష్యులే చింతిస్తారు. ఎందుకు? దేవుని మీద నమ్మకంలోటే. ఏమి తింటామో ఆలోచించడం మాని దేవుని మాటలు వాగ్దానాలు ఆలోచించాలి.



హెబ్రీ 13:5, "నిన్ను విడువను ఎడబాయను" అన్నారు. 1 పేతురు 5:7, మన చింత అంతటినీ మీదేసుకునే దేవుడున్నాడని. పేతురు కూడా అన్నాడు. 1 పేతురు 5:7, ఆయన నీ కోసం చింతిస్తున్నాడు. యేసు వైపు చూడాలి. ఆయన జీవితం, మరణం, పునరుత్థానం, రెండవ రాకడ యివన్నీ నమ్మాలి. ఆయన కొరకు జీవిస్తే ప్రయోజనం. నిబ్బరము కల్గి ఉండాలి. దేవుడు పట్ల వినయంగా మసలుకోవాలి దేవుఇనిక విధేయత చూపితే ఆయనను గౌరవమిస్తున్నామన్న మాట. యేసుకు నీవిచ్చే హృదయంలో నివాసం ఆయన నీకిచ్చే పరలోకరాజ్యంలో స్థానము. క్రీస్తుకు దగ్గర వస్తే ఆయన పోలిక మనకు పెరిగి మనలో చింత, భయం, ద్వేషం, అసూయ ఈర్ష్య అన్నీ మాయమవుతాయి. నా చింత నీకు, నీ శక్తి నాకు కావాలని ప్రార్థించాలని నేర్పించారు. యీ మాటలు నాలో గొప్ప శాంతిని తెచ్చిపెట్టాయి. యిలా కొంతకాలం ఆరాధనలో క్రమంగా పాల్గొన్నాము. నా పెద్దమ్మాయి అల్లుడు మాత్రమే వేరే సంఘం వారి పిల్లలు, నా చిన్నమ్మాయి నారాయణమ్మ కుటుంబం మేమంతా హేమిల్టన్ గారి సంఘానికి వెళ్ళేవారం. యీ రెండు సంవత్సరాల తర్వాత క్రీస్తు బోధలకు ప్రభావితమై మేమంతా విగ్రహాలన్నీ దూరంగా పారేసాము.

ఒక్కసారే ముంచడం బాప్తీస్మం తీసికొని మా పేరు బ్రతకుమార్చేసు కోగల్గాము. దేవునికి స్తోత్రం హల్లెలూయా. దీనికి మూడు రోజులు ముందుగా ఉపవాసంలో ఉన్నాము. బాగా ఆత్మీయంగా సిద్ధపడ్డాము. రక్షణ స్థిరతకల్గి, శాంతి నిండిన గుండెలతో దేవునికై నిలబడ్డాము. మా ఆర్థిక పరిస్థితులలో ఆరోగ్యాలలో ఎంతో మార్పు, యింట్లో మనస్సు నెమ్మది. ప్రేమ శాంతి తాండవమాడింది. క్రీస్తు ప్రేమ వాతావరణం నెలకొంది. మేము నమ్మిన యేసు జీవితాలను పరిస్థితులను మార్చే గొప్ప దేవుడు. అమ్మాజీ నా పేరు అయితే మరియమ్మగా మారింది. నారాయణమ్మ నా చిన్నమ్మాయి అయితే మార్తమ్మగా పేరు మార్చారు. ఆమె భర్త నరసింహరావుగారు బోయజుగారు. మా చెల్లి గారబ్బాయి మహేష్ మోషేగా సేవలో ఉన్నాడు. సూరిబాబు గొప్ప వరాలు గల విశ్వాసి. జాన్ ఫిన్నీ, ఫిన్నీ వలె చాలా ప్రార్థనాపరుడు. గొప్ప సాక్షి జీవితం. నా పెద్దమ్మాయి కుమార్తె మున్నీపేరు దిబోరా. ఆమె దెబొరాగా నోరులేక పోయినా మౌనసాక్షి. మున్నీ సోదరుడు మహేష్, చిన్నమ్మాయి మార్తమ్మ చిన్నబ్బాయి అనిల్ కూడా ఒకేసారి ముగ్గురు జతగా తీసికున్నారు. వారి పేర్లు యెహోషువా, గిద్యోను. మార్తమ్మ పెద్దబ్బాయి సతీష్ యింకా మారలేదు. అవిధేయత, దుర్వసనాలతో ఎంతో వేధించేవాడు.

ఎన్నో కన్నీటి ప్రార్థనల ఫలితంగా బైబిళ్ళు అమ్మకం, మీటింగులలో బైబిలు పుస్తకాలు అమ్మడంతో దైవసేవకులకు సహకరిస్తున్నాడు. మేమంతా విజ్ఞాపన చేస్తున్నాం. నేను యిల్లు అంతటికి పెద్ద దిక్కు. అందరికీ నా మాట వేదవాక్కు. ఏ ఒక్కరూ నా మాటకు ఎదురుచెప్పలేరు. నా మాటకు ఎదురుచెప్పలేరు. ఆస్థి అంతా నా ఆధీనంలోనే ఉంది. అందరి అవసరతలు, శుభాలు, కష్టాల ఖర్చులు నా చేతి మీదే. భక్తి జీవితం కూడా అంతా ఒక్కబాటే.

అందరం ఎంతో ఆనందంగా విశ్వాసంతో సాగిపోతున్నాము. మా చిన్నమ్మాయికి ప్రార్థనా వరం ఉంది. గ్రేస్ విజయ టీచరుగారు, క్షేమాబాయి టీచరు గారి ద్వారా మా అమ్మాయికి పరిచయిమయ్యారు. 9 సంవత్సరాల క్రితం వారి అమ్మాయి బ్యూలా డాక్టరుగా అనురాగ్ ఆస్పత్రిలో ఉద్యోగం చేస్తూ మున్నీని పరిచయం చేయగా నర్స్ ట్రెయినింగ్ పూర్తి చేసి మున్నీ ఉద్యోగం చేయడం (దెబోరా) ప్రభువు కృప.

దెబోరా జీతం దాచి ఆమె వివాహం కోసం ఎంతో ప్రార్థించాము. ఆమె 41 రోజులు ఉపవాసం ఉంది. మార్తమ్మ (చిన్నమ్మాయి) ప్రార్థించి ప్రభువు ప్రేరణతో సందేశాలు యిచ్చే కృపతో మున్నీ అవసరాల కోసం ప్రార్థించగా దెబోరాకు దర్శనం ద్వారా ఒక నది కన్పించింది. ఆవలి ఒడ్డున కన్నీటితో ప్రార్థించు వ్యక్తి కన్పించాడు. ఆ వ్యక్తితోనే వివాహం. అతడు విద్యావంతుడు, యోగ్యుడు, పిళ్ళా వంశానికి సన్నిహితుడు ఒక స్నేహితుని వల్ల క్రీస్తును నమ్మినవాడు గొప్ప ప్రార్థనాపరుడు, పరిశుద్ధాత్మ నడిపించగా దెబోరా (మున్నీ)కి భర్తయ్యాడు.

దెబోరా నా మనమరాలు వివాహం ఒక అద్భుతం. దేవునిపై విశ్వాసంతో కనిపెట్టి సంపాదించిన గొప్ప కృప. రెండవ అద్భుతీరి సూరిబాబు పెండ్లి ఫిన్నీగా గొప్ప ప్రార్థనా వీరుడిగా, ప్రార్థనలో దర్శనాలు, ప్రవచన వరంతో సాగిపోతున్న యౌవ్వనస్తునికి మా కులంలో ప్రభువును నమ్మిన అమ్మాయితో వివాహం నిర్ణయించి వైభవంగా పెండ్లి జరిగింది. పెండ్లి ఖర్చులకై 1 లక్ష బహుమతిగా యిచ్చారు. ఆ పెండ్లి రాత్రి ఆ అమ్మాయి చాలా వింతగా ప్రవర్తించింది. తెల్లవారే మాతో, తన భర్తపై అబంధాలు వేసి భర్తగా తగదని తనిచ్చిన డబ్బులు వాపస్ కావాలని బంధువులదరిలో నానారభసాచేసి అమాయకుడైన ఫిన్నీని చాలా సిగ్గుపరచి మా అందరి హృదయాల్ని గాయపరచి బాధతో కృంగేలా చేసింది. ఒక విశ్వాసి కుటుంబంలో యీ భీబత్సవము ఇస్కరియోతు యూదా కుట్ర జ్ఞప్తికి తెచ్చింది.

విజయవంతమైన వివాహానికి అవసరమైనది ఒకే వ్యక్తితో పదేపదే ప్రేమలో పడడం. ఎఫెస్సి 5:33, ఒకరికొకరికి ప్రేమ కావాలి.



ఫిన్నీ చాలా దుఃఖంతో ప్రార్థనలో ఆమె కోరినట్లుగా విడిపోయాడు. ఆ అమ్మాయిని క్షమించి యివ్వవలసిన సొమ్ము చెల్లించి 3 నెలలో విడాకులు తీసికున్నాడు. ఆ తర్వాత దేవుని మరింత యదార్థంగా వెంబడిస్తూ ప్రార్థనలో సాగిపోయాడు. పేతురు చెరసాలలో ఉండగా అత్యాసక్తితో ప్రార్థించగా దేవదూత సహాయంతో చెరసాల నుండి వెంటబెట్టుకొని విడుదలపొందిన రీతిగా ఫిన్నీకి ఒక సంవత్సరంలో మరొక అందమైన యువతి విశ్వాసితో వివాహం నిశ్చయం కావడం మాజీ భార్య తండ్రి కొత్తగా పెండ్లియిన అమ్మాయి తండ్రికి ఫిన్నీ గుర్చి గొప్ప సాక్ష్యమిచ్చాడు. అదొక అద్భుతం. మాజీ మామగారే వాళ్ళమ్మాయి అవిధేయతకు బాధపడ్డాడు.

ఫిన్నీ ఉపవాస ప్రార్థన, సంఘకాపరి ఆప్యాయత ప్రార్థనల సహకారంతో మాజీ మామగారే పశ్చాత్తాపంతో కుమిలిపోయి "నా పిల్ల నష్టజాతకురాలు. మంచి సేవకుడుగా, భక్తిపరుడైన ఫిన్నీ బుద్ధిమంతుడు. ఏలోటులేనివాడు అని రెండవ భార్య పెండ్లి పెద్దలను ప్రోత్సహించి ఆయనే నిలబడి పెండ్లి జరిపించారు. భర్తగా తగదని పేరుపొందిన సిగ్గు అవమానం కొట్టివేయాలని సంఘకాపరి తన అవమానంగా భావించి రోషంతో ప్రార్థించిన ఫలితంగా ఒక్క నెలలో అమ్మాయి నెల తప్పింది. పండంటి మగపిల్లవానిని కనింది. గొప్ప ఆనందంతో అందరం దేవునికి స్తుతి చెల్లించాము. గత సంవత్సరం ఫిన్నీ పరిస్థితి తెలిసిన గ్రేస్ టీచరుగారు ఎంతో దుఃఖపడి ప్రార్థించానని చెప్పారు. ఈ మధ్య వారు మరలా అమెరికా నుండి రాగానే బాబును చూచి సుమియోను వలె బాబును బట్టి స్తుతించి ఆనందించారు.

నేను నీతిపరుడునగు దేవుడను రక్షించువాడను నేనే. నేను తప్ప ఏ దేవుడును లేడు. ప్రతి మోకాలు, ప్రతి నాలుక నా తోడని ప్రమాణము చేయును. మాట యిచ్చి నెరవేర్చిన దేవునికి వందనాలు చెల్లించి, ఘనపర్చి ఆరాధించాము. మన విశ్వాసాన్ని బాగా పరిశీలిస్తోంది. కానీ గొప్ప ఆటంకాలు గుండెల్లో కలవరపర్చినా తొట్రిల్లకుండా కాపాడే దేవుడు యేసు క్రీస్తు నిరాశనుండి చింతను బాపి చెంత చేరేవాడు నా క్రీస్తు. సంఘం ప్రార్థిస్తే సాతాను కాళ్ళు వణుకుతాయి విశ్వాసి నిదురపోతే సాతాను చెలరేగుతాడు. విశ్వాసులు బూరగా మారితే రక్షణ పొందు ప్రజలు ప్రభువుని ఆశ్రయిస్తారు. విశ్వాసులంతా మేలుకోవాలి. ఏమికావాలో ప్రభువుతో చెప్పుకోవాలి. ఉప్పుగా, నిప్పుగా ఉండాలి. నన్ను నా జీవితాన్ని మార్చి గొప్ప విశ్వాసంతో నన్ను నా వారిని నిరాశ నుండి నిజ విశ్వాసుల్ని చేసిన దేవునికే మహిమ. హల్లెలూయా.

## పై రూపంకాక హృదయాలను లక్ష్యముంచు క్రీస్తు నా ప్రభువు, మార్తమ్మ



విగ్రహారాధన ప్రాధాన్యత గల హిందూ సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను. నా పేరు నారాయణమ్మ. బాల్యంలో నాన్న గారి మరణం వల్ల పోషణ భారం అంతా అమ్మ అమ్మాజీదే. ప్రభువును ఆమె కూడా నమ్మింది. పేరు మారింది. బాప్తీస్మం తర్వాత పేరు మరియమ్మ. నా పేరు మార్తమ్మగా మారింది. వివాహం సత్యనారాయణగారితో జరిగింది. భార్యాభర్తలిరువు ఒకేసారి విశ్వాసంలోకి వచ్చి బాప్తీస్మంలో బోయజుగా మారారు. నాకిద్దరు కుమారులు. పెద్దవాడు సతీష్ రెండవవాడు అనిల్. అనిల్ రక్షింపబడ్డాడు.

మాకు ఆర్థిక యిబ్బందులవల్ల చాలా నలిగిపోయాము. మా భారమంతా అమ్మ భరించేది. భర్త చిన్న వ్యాపారి వద్ద గుమాస్తాగా ఉండేవారు. అమ్మ యింట్లో రెండు చిన్న గదులు మాకివ్వగా దానిని సర్దుకొని ఒక గది పూర్తిగా ప్రభువు ప్రార్థనా గదిగా ప్రత్యేకించాము. అమ్మపై ఆధారపడడం చిన్నతనంగా ఉండేది.

మా అమ్మకిద్దరమే సంతానము, నేను మా అక్క. అక్క,బావగారు దూరంగా వేరొక యింట్లో ఉండేవారు. వారి ముగ్గురు బిడ్డలు అమ్మమ్మ బాధ్యతలో మాతోనే ఉండేవారు. అక్క, బావ వారి ప్రక్కింటి వారి ద్వారా క్రీస్తును రక్షకుడిగా నమ్మారు. ముంచడం బాప్తీస్మం పొందారు. మంచి సహవాసంలోనే ఉన్నారు. మా అక్కలో విశ్వాసాన్ని మాతో పంచుకొనేది మా పిన్ని, మా అమ్మ, మా బంధువులు కూడా క్రీస్తును గూర్చి చెప్పడం వల్ల వినుట వలన విశ్వాసం కల్గింది.

వారంతా చెప్పేసత్యం ఒక్కటే యేసు క్రీస్తే సజీవుడు, నిజదేవుడు, విగ్రహాలు నమ్మటం దండగ. ఎన్నో మేలులు చేసేది క్రీస్తే. శాంతినిస్తారు.



శాంతి పావురాలు ఎగరేసే పెద్దలంతా కల్లోలాలు కల్గిస్తారు కాని నిజమైన శాంతి యిచ్చే శాంతిదూత క్రీస్తు. యోహాను 14:27, క్రీస్తు నుండి పాపము వల్ల దూరమైన వ్యక్తి దేవుని క్షమాపణ కోరి రక్షణపొంది క్రీస్తును నమ్మితేనే నిజమైన శాంతి సముద్ర హోరులో ప్రక్కగానున్న కొండమీద దాగిన పక్షి పాడే పాట నిజమైన శాంతి. పాపం చేసిన సమరయ్య స్త్రీని ఒంటరిగా దర్శించి పాపాలు క్షమించి జీవ జలాలనిచ్చి ఆమె జీవితానికి శాంతినిచ్చారు. క్రీస్తు దగ్గరకు ఎవరైతే నడిపిస్తారో వాళ్ళంతా శాంతి దూతలే. యేసే రక్షకుడు పరలోకం మనదేశం యేసును నమ్మి సేవించాలి అని చెప్పడం సువార్త.

యీ మాటల సారమంతా మా కందరికీ కనువిప్పుకల్గించి, హృదయాల్లో పని చేసింది. అప్పటికే నిరాశ, చింత అశాంతి, ఆర్థిక లేమితో ఉన్న మాకందరికీ ఈ దేవుడిని నమ్మి చూద్దాం అనిపించింది. రక్షణ పొందుటకేమి చేయాలి? అనేవి వరాలు తెలిసికొని ప్రార్థించడం, బైబిలు చదవడం అవసరము అని తెలిసికొని మా దగ్గరవారు వెళ్తున్న సంఘం. పెజ్జోనిపేట హేమిల్టన్‌గారు సంఘానికి వెళ్ళడం ప్రారంభించాము. రెండు క్రొత్త నిబంధన సంఘం, సంపూర్ణ సంవత్సరం అన్ని విషయాల్లో ఆత్మీయంగా జ్ఞానాన్ని పొందాము. క్రీస్తును స్వీయ రక్షకునిగా అందరిలో గొప్ప సంతోషం నెమ్మది. మా అందరి పరిస్థితులలో గుర్తించగల మార్పు గమనించాము.

నన్ను ప్రభువు మార్చుకున్న వెంటనే ప్రార్థనా గదిలో ఎడతెగక ఉపవాసాలు, ప్రార్థన, వాక్యంలో లీనమయ్యాక ఒక్క సంవత్సరంలో పరిశుద్ధాత్మ నన్ను బలంగా తాకింది. అన్యభాషల వరం, వివేచన వరం, ప్రార్థనా వరం సమృద్ధిగా నన్ను ఆవరించి ఆవిరిగా నా చెవులలను తాకిన అనుభవం వచ్చింది, దేవునికి స్తోత్రం. యీ అనుభవాలన్నీ నాకు క్రొత్త రహస్యంగా కొంతకాలం గడిపాక దర్శనాల ద్వారా ఆత్మ ప్రేరేపణ ద్వారా అర్థం గ్రహించుకొని యితరుల కొరకు ప్రార్థించినా, నా ప్రార్థనలోనే వింతగా జవాబు దొరికినట్లు గ్రహించేవారు.

నా రక్షణ భాగ్యాన్ని, క్రీస్తుతో నాకు గల బంధం ప్రేమను బట్టి యితరుల అవసరాలకోసం భారంతో ప్రార్థించే భారం నాలో పెట్టారు. నేనెవరిని

పిలువలేదు. నాలో క్రీస్తు పని చేస్తున్న ఉనికి గ్రహించి కొందరు అపరిచితులు నా దగ్గరకు వచ్చి ప్రార్థనా గదిలో ప్రార్థించుకొనేవారు. ఆత్మీయవరాల విషయం, ఆత్మీయ ఫలాల విషయం వీటి తేడా గుర్తించే కృపనిచ్చారు. గలతీ 5:22లో ఫలాలు పైనుండి వచ్చేవి, లోపల ఉండేవి, బయట కనపర్చేవి యిలా తొమ్మిది వరాలు ప్రతి విశ్వాసికి చాలా అవసరం. అయితే ఆత్మీయ వరాలు 1 కొరింథి 12:9లో ఏడు వరాలు ఒక్కొక్కరికి వేర్వేరుగా యివ్వబడినప్పుడు యితరుల క్షేమాభివృద్ధికై వాడాలని అర్థం అయింది.

నాకు జ్ఞానం తక్కువ, పెద్దగా చదువుకోలేదు. 3వ తరగతి వరకే విద్య. బైబిలు, బైబిలు పుస్తకాలు చదువలగను సంతకం చేయగలను. చాలా నిదానంగా పట్టి పట్టి ఒక్క లైను వ్రాయడానికి ప్రయాసపడతాను. యిట్టి నన్ను ప్రభువు పాదసేవ చేసే అమృతమైన ఆయన నామాన్ని ఘనపర్చుకొనే ధన్యత యిచ్చారు, హల్లెలూయా.

ఆ రోజుల్లో మా యింటికి దగ్గరగా ఉండే స్కూలులో హెడ్‌మిస్ట్రెస్‌గా పనిచేస్తున్న క్షేమాబాయాంటీ వారి దగ్గర ఉద్యోగం చేసే అవివాహిత యువతులకై ప్రార్థించమని అడిగారు. కొందరి వివాహాలు దివ్యంగా జరిగించారు. ఆ ప్రభువే బయలుపర్చేవారు. దర్శనాలు కన్పించేయి. పండ్లు, పూలు, దండలు, క్షమాపణ ప్రార్థన చేసేవారము.

గ్రేస్ విజయాంటీ, క్షేమాబాయాంటీ గారు అతి సన్నిహితులు. ఆమె మాయింటిలో ప్రతి ఒక్కరితో అనుబంధం పెంచుకొని మా యోగ క్షేమాలు విచారిస్తూ, మా అక్కగారి అమ్మాయికి వాళ్ళ పాప డాక్టరు బ్యూలా ద్వారా చిన్న ఉద్యోగం యిప్పించింది.

డాక్టరు బ్యూలా వివాహం కూడా ప్రార్థన ద్వారా జరిగింది. "ఒంటరిగా కాదు, భర్తతో అమెరికా వెళ్ళుట" దర్శనం ద్వారా విమానము రెక్కలు రెపరెపతో ఆగుట. యిద్దరు ఎక్కి టాటా చెప్పిన దృశ్యం చూశాను, హల్లెలూయా. గ్రేస్ విజయాంటీ ఎందరినో పరిచయం చేసారు. మేలుపొంది జవాబుగా మరికొందరు క్రొత్త వ్యక్తులు నర్సులు, టీచర్లు, క్లర్కులు, పాస్టర్లు, డాక్టర్లు



ఎందరో ప్రార్థన సహవాసం కోరి ఆ చిన్న ప్రార్థనా గదిలో బేతనీ వలె సేదతీరి ఆనందంలో వెళ్తారు. ప్రభు కృప పరిశుద్ధాత్మని నడిపింపు ఏకాంత ప్రార్థన సహవాసమని రూఢిగా చెప్పగలను.

నా భర్త బోయజుగారు గ్రేసాంటీతో చెప్పిన మాట "దేవుడు గొప్ప కృపగలవాడు మేము అన్యులుగా ఉన్నప్పుడు ఏకార్యాలు జరుగలేదు. మనస్సుకు నిజమైన శాంతిలేదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా జరుగుబాటులేదు. క్రీస్తులో శాంతి, సంతోషం ఉన్నాయి. దేవుని సంపూర్ణ చిత్తానికి లోబడితేనే జయజీవితం స్వంత ప్రయాత్నాలన్నీ వ్యర్థమగును. కొన్ని దెబ్బలు, నష్టాలు పొందడం ద్వారా మరలా క్రీస్తును ఎక్కువ సేవిస్తేనే మేళ్ళు పొందగలమని తెలిసింది". అవిధేయత వల్ల కార్యాలు జరగవు అని కూడా అన్నారు. ప్రార్థనకు వచ్చే వ్యక్తులలో ఒకామె భర్త ఆమెను వదలిపెట్టి దూరంగా వెళ్ళిపోయారు. అప్పటికామె గర్భవతి. ఎంతో దుఃఖంతో నా దగ్గర ప్రార్థనకై వచ్చింది. ఆమెను ఆదరించి ప్రార్థించగా ప్రభువు దర్శనంలో మగపిల్లవాడు కల్గును. అతను తిరిగి తప్పక నెలలు నిండినప్పుడు వచ్చి ఆమెను చేర్చుకొనునని తెల్చారు. ప్రార్థనలో మాటలలో చేర్చుకుంటున్నందుకు స్తోత్రం ప్రభువా అనే మాట వస్తుంది. అది తప్పక నెరవేరేలా కృప చూపుతున్నారు. మరొక కుటుంబంలో బిడ్డల వివాహము ఒక పాప అమెరికా ప్రయాణం యివన్నీ దర్శనంలో కొత్త యిల్లు కొనుక్కొవడం అమ్మడం జరిగింది.

నేను ప్రభువు నామమున ప్రార్థించే అంశాలలో

1. **ఆత్మీయ రక్షణ, ఎదుగుదల ఆశించివచ్చేవారు**
2. **అవిధేయత గల బిడ్డలు, గూర్చి ప్రార్థించుట**
3. **భర్త లేక భార్య రక్షణ**
4. **భార్య భర్తల పోట్లాటలు విడాకుల వరకు వచ్చిన సమస్యల పరిష్కారం**
5. **ఉద్యోగాన్వేషణ**
   **ఉద్యోగంలో బదిలీకావాలని కోరుట**
6. **యిల్లు అమ్మడం, కొనడం, అవసరానికి ఆర్థిక సహాయం**

డాక్టరు బ్యూలా వివాహం ప్రప్రథమంగా ప్రభువిచ్చిన జవాబు. గ్రేసాంటీ అమెరికా వెళ్ళినను మమ్ములను మరువలేదు. యిప్పటికి సన్నిహితంగా ఉండి మమ్ములందరినీ ప్రేమతో సన్నిహితంగా ఉండి మమ్ములనందరినీ ప్రేమతో ఆత్మీయంగ పుస్తకాల ద్వారా ప్రోత్సహిస్తూనే ఉంటారు.

ఎక్కువగా వివాహాలు కావాలని యవ్వనస్తులకై ప్రార్థించి జవాబులు పొందడం విశేషం. అందరికీ రకరకాల ఆనందాలు కావాలి గొర్రెపిల్ల వెదికే కాపరికి ఆనందం. వెండి నాణెము వెదికే వానికి ఆనందం, చెంతకు వచ్చిన చిన్నకుమారుడును బట్టి తండ్రికి ఆనందం.

పండిన పనలు, విత్తువానికి ఆనందం, జ్ఞానియైన బిడ్డ, తండ్రికి ఆనందం. దేవుని పరలోకంలో నిత్యానందంలో ప్రవేశించడం క్రైస్తవ విశ్వాసికి ఆనందం. ఈ ఆనందం కోసం ఆశిస్తూ ఆత్మల భారంతో క్రీస్తును ప్రేమించాలి. షాలేము పుస్తకంలో చక్కగా వ్రాసారు. పుస్తకాలు చదవడం నాకు ఎంతో యిష్టం అదే నాకు ఆనందం.

మా అక్కయ్యగారబ్బాయి సూరిబాబు జాన్‌ఫిన్నీగా బాప్తీస్మం తర్వాత పేరుమార్చుకొని మంచి విశ్వాస జీవితం జీవిస్తున్న సమయంలో శోధణ ఎదుర్కొనాడు. కాని నేడు విజేతగా సాక్షగా మారాడు. అక్కకూతురు మున్ని బాప్తీస్మం తర్వాత దెబోరా, విశ్వాసియైన భర్తను ఉపవాసంతో భర్తగా దర్శనం ద్వారా పొంది ఒక పాపకు తల్లిగా దేవుని స్తుతిస్తుంది.

ఫిన్నీకి వివాహంలో శోధన గలిబిలి అలజడి అని ప్రభువు నాకు తెలియపర్చారు. సాధారణంగా పెండ్లి సమయంలో వచ్చే గొడవలను సర్ధుకున్నాము. కాని 24 గంటలు గడిచేసరికి ఆ పెండ్లి భార్య ఫిన్నిని నిరాకరించి భర్తగాలేదని తృణీకరించి నాకు అతనితో సుఖంలేదని సాతాను ప్రేరణతో క్రీస్తుకు వ్యతిరేకంగా మారిన ఇస్కరియోతు యూదా వలె ప్రవర్తించి, అందరి పరువు మంటకల్పింది.



మంచి విశ్వాసులు, మా కులంనుండి క్రీస్తును నమ్మినవారే. దుఃఖంతో ప్రభువు పాదాలు ఆశ్రయించాము. తర్వాత సంవత్సరంలో వివాహం జరిగింది. మంచి విశ్వాసి దొరికింది. గర్భవతిగా చేసి ఫిన్నీ నిందను తొలగించి ఎవరైతే అవమానించారో వారే సిగ్గుపడునట్లు ప్రభువు గొప్ప కార్యం చేసారు.

మేమంతా ప్రభును మహిమపర్చాము. సాతాను వెన్నంటి మరొక గలిబిలి సృష్టించి కలవరం కల్గించాడు. బాబు కడుపులో ఉండగా 8వ నెలలో ఆ తల్లికి స్కేనింగు ద్వారా మూత్రపిండాలలోపం, నీరుడు క్రమం ఆగింది. బాబు బ్రతకడం కష్టం. ఆపరేషన్ చేయాలి ప్రమాదం నివారించాలి అని డాక్టర్లు అన్నారు. వెంటనే మా ప్రార్థనా గదిలో మోకరిల్లి మొర్రపెట్టాము. ఉపవాస ప్రార్థనలు చేసాము. ఒక్క వారంలో మరలా స్కేనింగులో చూచి బాబులోపం నివారణ జరిగిందని చెప్పారు. అద్భుతమైన కృపకై స్తుతించాము. కాలం పరిపూర్ణమైనప్పుడు ఫిన్నీ భార్య సుఖప్రసూతి ద్వారా బాబును కనింది. యిది రెండవ అద్భుతము.

రెండవ వివాహం వెంటనే బిడ్డను పొందిన ఆనందంలో ఫిన్నీ విశ్వాసం మరింతగా బలపడింది. అందరమూ ప్రభువును ఘనపరచాము. సేవకై కొనసాగాము. గలతీ 6:9, అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కోస్తాము.

నా పని ప్రార్థన, విజ్ఞాపన. అదే నమ్మకంగా చేయసాగాను. 1 సమూయేలు 16:7, మనుష్యులుపై రూపాన్ని లక్ష్యపెట్టగలరు. యెహోవా హృదయాన్ని లక్ష్యపెట్టును. చదువులేని నన్ను మాటలాడుటచేతకాని, పేదరాలినైన నన్ను ఆయన ప్రేమలో నిలబెట్టి ఎందరో అపరిచితులైన గొప్ప విశ్వాసుల మధ్య దేవుని సేవ కొనసాగించే కృప నిచ్చారు.

దేవునికే స్తుతిస్తోత్రము, హల్లెలూయా. మేమంతా అమాయకులం ప్రభువును నమ్మకంగా ప్రేమిస్తు, ఒకే విశ్వాసంలో సాగిపోతూ భక్తులను ఆదరిస్తూ ఉండేవారం.

ఒక పాస్టరుగారు నా భర్త బోయజుగారి కోరిక మేరకు మా దీన స్థితి చూచి అరేబియాలో పనులున్నాయని వీసా తెప్పించి పంపుతానని ఆశపెట్టాడు. ఉన్నదంతా మా అమ్మ యిచ్చింది. కొంత అప్పుగా తెచ్చుకొని ముందు బొంబాయి పంపాము. అక్కడ యిదిగో అదిగోనని చెప్పి కాలయాపన చేశారు. పరువుకోసం మౌనంగా భరించాము. బొంబాయిలో స్థానిక విశ్వాసులు ఆదరించి పని యిప్పించారు. ఎంతో నిరీక్షణతో కనిపెట్టాము. గల్ఫ్ తీసికొని వెళ్ళి పనులు లేవని చెప్పి తిరిగి బొంబాయి తెచ్చేసారు.

ఎంతో సొమ్ము నష్టం. బాధతో అవమానంతో అక్కడే ఉండి ఉద్యోగం చేసి కొంత సమ్ముతో కొన్ని సంవత్సరాల తర్వాత యిల్లు చేరాము. అమ్మకు డబ్బు చెల్లించాలనే బాధ వల్ల నా భర్తతో చాటుగా ఫోనులు చేసినా భర్తను ధైర్యపర్చి ప్రార్థించి ఆయనలేని సమయంలో సేవ ఎక్కువ చేసి ప్రభువు పాదాలు ఆశ్రయించాను. బాధలు భరించి నష్టంపొందిన నా భర్త పరీక్షించిన తర్వాత సువర్ణంవలె మంచి భక్తిలో నిలిచారు. నేడు నా బిడ్డలతో కలిసి బైబిలు వాక్యాలు క్రీస్తు ఫోటోలు లేమినేషన్ చేసి షాపులలో అమ్ముట అనే వ్యాపారం చేస్తూ కుటుంబం పోషిస్తున్నారు.

క్రీస్తుకు దూరంగా దుర్వ్యసనాలపాలైన పెద్దబాబు నేడు బైబిలు, బైబిలు పుస్తకాలు అమ్ముతూ భక్తులకు దైవసేవకులకు సహకరించే విధంగా ప్రభువు మార్చారు. యెహోషువా వలె నేను, మా యింటి వారందరూ యెహోవానే సేవిస్తున్నాము. ఈ క్రీస్తు ప్రభువు నిజరక్షకుడు. అన్య దేవతలన్నీ వట్టివే మట్టివే. ఆత్మ స్వరూపియైన దేవుడు అందరినీ ఆదరించి పోషించి దీవించగలరు, హల్లెలూయా!



## క్రీస్తు యేసు నా వైభవ క్రైస్తవ జీవిత కేంద్రం
## శ్రీ డేనియేల్ హోటన్



నా బాల్య జీవిత సారాంశము కుటుంబ జీవితం మూఢనమ్మకాలగల నిష్టగల సస్సాంప్రదాయ ముస్లిమ్ కుటుంబములో జన్మించాను. మా నాన్నగారు నిఖచ్చిగా నిలిచిన ముస్లిమ్ విశ్వాసి. అమ్మ మాత్రమే క్రైస్తవ విశ్వాసాన్ని స్వీకరించారు. ఐదు సంవత్సరాల వరకు ఆ దంపతులకు సంతానయోగం లేదు. ఇండియాలో ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు ఆఫీసరుగా ఉద్యోగిగా చేసేవారు.

విచార గ్రస్తురాలైన మా అమ్మ పరిస్థితిని గ్రహించి నాన్న గారి ఆఫీసులో పనిచేసే పోలీస్ కానిస్టేబుల్‌గారు వారిని దర్శించారు. మా అమ్మ ఎన్నో హిందూ దేవతలను, అల్లాను, ముస్లిమ్ విశ్వాసంలో భక్తితో ప్రార్థనలు చేసినను బిడ్డలు కలుగలేదుని దుఃఖపడ్డారు.

### యేసు క్రీస్తు ద్వారా మొదటి అద్భుతము

పోలీస్ కానిస్టేబుల్ గారు గొప్ప విశ్వాసి యేసు క్రీస్తు నిజమైన దైవం. ఎవరైతే దేవుని ఆశ్రయించి ఆయన నామమున ప్రార్థిస్తే, ప్రార్థనలకు తప్పక జవాబు దొరుకుతుంది అని చాలా నిశ్చయతతో ప్రార్థించడానికి ప్రోత్సహించారు. క్రీస్త ఉత్తముడని మంచి దేవుడని రుచిచూచి తెలిసికోమని తెల్పారు. దాని పర్యవసానమే దేవుని వినయంతో ప్రార్థించారు.

"ప్రభువా, నీవుంటే, సజీవుడవైనచో నాకు ఒక బిడ్డను ప్రసాదించండి" ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే యేసు క్రీస్తు ప్రత్యక్షమయ్యారు. అంతేకాక మా అమ్మ గారితో మాట్లాడారు. అమ్మా, నీకు కుమారుడు కావాలని అడిగావు గాని నన్ను మరిచావు. నీవు నన్ను మరచినా నేనెన్నడు నిన్ను మరువజాలను. అంతేకాక నా అరచేతిలో నిన్ను చెక్కుకున్నాను"

మా అమ్మగారి క్రైస్తవ జీవితానికి ప్రథమ అద్భుతము, క్రీస్తు ఆమెకు సాక్షాత్కరించి ఆమెతో ముచ్చటించడమే అది ఆమె మొదటి అనుభవము.

**క్రీస్తును కనుగొనుట మా అమ్మగారి రెండవ అనుభవం.**

మొదటి దర్శనంలో క్రీస్తు కనబడిమాట్లాడిన పిదప ప్రభువు పట్ల ఆమె విశ్వాసం మరింతగా దృఢపడింది. రెండసారి మా అమ్మగారికి ప్రభువు కనపడి మాట్లాడారు. ఎప్పుడనగా మా పెద్దన్నయ్య పసివాడిగా రెండు సంవత్సరముల వయస్సులో ఒక ప్రమాదాన్ని ఎదుర్కున్నాడు. మా పెద్దన్నయ్య మహమద్ ఖాజా సుల్తాన్ అహమద్ పిన్న వయస్సులో పడకగదిలో రాత్రి కాంతినిచ్చే అతి చిన్న బల్బ్‌తో ఆటలాడసాగాడు. అకస్మాత్తుగా అది చేతిలో పగిలింది. చిన్న ముక్కలుగా చింది కనుగ్రుడ్డును తాకింది. అది పల్లెటూరి ప్రాంతం. సెలవులలో బిడ్డతో గడిపే ప్రాంతంలో ఎవరూ లేరు. అమ్మ, అన్నయ్య మాత్రమే ఉన్నారు. చాలా ఆందోళనతో అమ్మ ప్రార్థించసాగారు. "ప్రభువా, నా బిడ్డ కన్నులు సరిచేయండి, భవిషత్తు అంధకారము కాకుండా మీరే చూడండి" అదే రాత్రి బాధతో దుఃఖంతో కృంగియున్న వేళ, దేవుని వాక్యానుసారంగా కృంగిన వారిని లేవనెత్తు దేవుడు ఆపద సమయములో మొర్రపెట్టాము యిర్మియా 33:3, నాకు మొర్రపెట్టుము, నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులు గూఢమైన సంగతులను నీకు తెలియజేతును"

"భయపడకుము, బాబు కంటిలో గాజుముక్కను చూడలేదా? కండ్లు పూర్తిగా పోవలసింది. ఏది ఏమయినా, ఆ చిన్న గాజు ముక్కను జాగ్రత్తగా తీసివేయి. నీ బాబు పూర్తిగా బాగుపడును" ప్రభువు అమ్మతో స్పష్టంగా రెండవసారి మాట్లాడి అద్భుతము చేసారు. ఈ సంఘటనతో గాఢ విశ్వాసంతో ప్రభుని పూర్తిగా నమ్ముట జరిగింది.

**క్రీస్తుకై అద్భుత అన్వేషణ**

మూడవ అద్భుతముగా మరలా మా పెద్దన్నయ్య విద్యాభ్యాసంలో ప్రాంతీయ భాష తెలుగులో చాలా వెనుకబడ్డాడు. నేర్చుకోలేని అసహాయత. అమ్మ చాలా దిగాలు పడవద్దు నేను సజీవుడను దేవుడను. వారి విద్యాభ్యాసం గురించి నేను కనిపెట్టి చూచుకోగలను" యీ విధంగా ప్రతి ప్రాముఖ్య సంఘటనలతో అమ్మ దుఃఖాలలో తన వెనుక మూడవ సారి మెల్లని స్వరాన్ని ఆప్యాయతతో ఆదరణతో ఓదార్పునిచ్చు స్వరాన్ని విన్నారు.



ప్రతి అతి స్వల్ప సంఘటనలలో దేవుని ఉనికి స్పష్టంగా, అతి సన్నిహితంగా తమ జీవితాలకు గొప్ప రక్షకుడిగానున్న ఆ దేవునిని దృఢ విశ్వాసంతో వెంబడించారు.

**నేనెట్లు క్రైస్తవునిగా మారాను?**

నేను, ముస్లిమ్ మతాచారాలలో బాల్యంలో పెరిగినందున చాలా జాగృతితో ఇస్లామ్ మతపద్ధతులను ఆచారాలను విశ్వాసాలను అనుసరించేవాడిని ముస్లిమ్ సమాజము ద్వారా మా కుటుంబీకుల మంతా ఘోరమైన ద్వేషాన్ని, అయిష్టతను ఎదుర్కొన్నాము నన్ను వెంబడిస్తే లోకం మిమ్ములను ద్వేషిస్తుంది అన్న మాట నిజమైంది. నేను మా తోట్టువులందరితో ఆఖరివాడిని. ఏడవ సంతానం. మా పై జరిగిన బాధాకరమైన మానసిక హింసాత్మక వాతావరణాన్ని గమనించి చూచాను. సాంఘిక దురాచారాలు, హింస న్యూనతా భావంతో అవమానపరిచే సంఘటనలన్నీ అనుభవించాము.

యివన్నీ ఎవరో కాదు మా తండ్రి సనాతనాచారాలు పాటించే తండ్రి మహమర్ హిస్సాముద్దీన్ మరియు ఇస్లాము మత సంఘ సంస్కర్తల సమాజం నుండియే.

నా బాల్యమంతా ఏదో తీరని బెంగ, భయాలు, దిగుళ్ళు, ఆందోళనతో గడిపాను. నా మనస్సంతా మానసిక గాయాలతో శూన్యమైంది. జ్ఞాపకశక్తి కోల్పోయాను. తెలివి జ్ఞానం నాకే మాత్రం ఉండేది కాదు. మూడవ అద్భుతంతో చెప్పిన ప్రభువు మాటలు, ఆ స్వరం యొక్క శక్తిని గూర్చి మా అమ్మగారు నాకు పదేపదే జ్ఞాపకం చేసేవారు.

"అమ్మా, దిగులు పడవద్దు నేను సజీవుడగు దేవుడను. వారి విద్యాభ్యాసం గురించి నేను కనిపెట్టి చూచుకోగలను." మేము పుట్టక మునుపే మా పట్ల దేవుని చిత్తాన్ని మా అమ్మగారి జీవితంలో వాగ్దానం పొందుకున్నారు.

మా నాన్న గారిలో మాత్రం ఏ విధమైన మార్పులేకుండానే నిఖచ్చిగల ముస్లిమ్ గానే చనిపోయారు. అమ్మ మాత్రమే క్రైస్తవురాలిగా ఉన్నారు. మమ్ములనుకూడా ఆమె విశ్వాసంలో నడిపించారు.

శరీరకంగా, ఆత్మీయంగా, హింసాత్మక భావాలు మా కుటుంబాన్ని చుట్టుముట్టాయి. ఈ యుద్ధపోరాటం ఆగనిది. అంతం లేనిది.మేము ఎరుర్కొన్న యుద్ధాలు అనుభాలన్నిటిలో ప్రభువైన క్రీస్తు ఎన్నడూ ఎడబాయని దేవునిగా నలిచి ఆదరించుట ఒప్ప విశేషము. యుద్ధము యెహోవాదే విజయము మాది. మాకు అత్యధిక విజయాలనిచ్చి విజేతలుగా నిల్పారు.

**యేసు క్రీస్తులో నూతన జన్మ**

విద్యాభ్యాసంలో మా అమ్మకు దేవుడిచ్చిన వాగ్దానము మాకు, నాకు కుటుంబానికి మాలరాయిగా నిలిచింది. దాని పర్యవసానమే ప్రతి సంవత్సరము కాకినాడలో జరిగే వార్షికోత్సవ క్రైస్తవ సహవాస సభలకు అందరమూ హాజరయ్యేవారము.ఆ సభలలో ముఖ్య ప్రసంగీకుడైన జె.డి.మాత్యూస్ గారి శిలువ దాని శక్తిని గూర్చిన ప్రసంగము విన్నాను. దేవుని ప్రేమ ఎంత గొప్పదైనది, క్రీస్తు నా కొరకు తన విలువైన ప్రాణము నర్పించి శిలువపై మరణించేతంటి ప్రేమ చూపిన విషయం నా హృదయాన్ని తాకింది.

నా కళ్ళకు శిలువ దర్శనము కల్గిన వెంటనే నా జీవితాన్ని ఆ క్రీస్తు పాదాలపై సమర్పించాను. ఆ క్షణమే సంపూర్ణంగా నా పాపములు క్షమించబడినవనే నిశ్చయత కల్గింది. యేసు క్రీస్తు అమూల్య రక్తము నన్ను పరిశుద్ధపరచి నా హృదయంలో క్రీస్తు నివసించుచున్నాడని గ్రహించాను.

కల్వరి సిలువ చెంత నా సంపూర్ణ సమర్పణ జీవితం నాకు రూపాంతర అనుభవాన్నిచ్చి నా హృదయంలో క్రీస్తు జన్మించిన ఆరంభము స్పష్టంగా తెలిసికున్నాను.

యీ ఘట్టం చారిత్రాత్మకంగా మైలురాయిగా నా జీవితంలో నిలిచిపోయింది. యిదే ఘటన, నా జీవితంలో 'యు' లు మలుపు నిచ్చి దేవుని చిత్తమనే నా జీవతనిచ్చెనను ఎక్కుటకు ఎంతగానో తోడ్పడింది. వావ్! ఎంత గొప్ప సంగతి!

క్రీస్తును నా స్వీయ రక్షకునిగా స్వీకరించడం నా ప్రభువుగా సేవించడం ఎంత ధన్యత!క్రీస్తులో నా నూతన జన్మానుభవం నా జీవిత సంఘటలను మార్చింది. మంచి మలుపు నిచ్చింది.



నా జీవితంలో విద్యారంగంలో తక్కువ మార్కుల రికార్డు, చదువులో ప్రోగ్రెస్ కార్డులలో మార్పు చూచాను. గతంలో నాకున్న భయంవల్ల మతిమరుపు వల్ల చాలా వెనుకబడ్డాను.

దేవుని దైవిక జ్ఞానము నా జీవితంములో ప్రవేశించి, నాలో అవివేకాన్ని అసమర్ధనను దూరంగా పారద్రోలింది. మా హెడ్‌మాస్టరు గారు ఒక హిందువు. నేను గనుక పబ్లిక్ పరీక్ష ఉత్తీర్ణుడనైతే మన దేశంలోనే ఘనత వహించిన IAS ఆఫీసరు కాగలడని హేళన చేశారు. మా హిందూ హెడ్‌మాస్టరుగారు ఆశ్చర్యపోవు రీతిగా నేనా సంవత్సరము ఆఖరు పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందాను. హల్లెలూయా!

**నా జీవితాన్ని మార్చిన రెండవ సంఘటన**

ఆ ఏట పబ్లిక్ పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడనగుటకు ఆశ్చర్యరీతిగా నా దేవుడే నాకు సహాయకునిగా నున్నాడు. నా జీవిత పరిధి విశాల పరిచిన అదృశ్చమైన నా యేసు ప్రభుని ఉనికిని గూర్చి ఆశ్చర్యచకితుడనాయ్యాను.

లయోలా కాలేజీలో నా డిగ్రీ పూర్తి చేశాను. మద్రాసు క్రైస్తవ కళాశాలలో నా పోస్టు గ్రేద్యుయేషన్ అధిక మార్కులతో మంచి గ్రేడుతో ముగించగల్గాను. నా 24వ యేట ఆంధ్ర ప్రదేష్ గవర్నమెంటు ఆఫీసరుగా ఉద్యోగంలో 1995లో ప్రవేశించాను. ఎంతో పోటీ ఉన్న ఆ ఉద్యోగానికై 300,000 విద్యార్థులు ్రవేశ పరీక్షవ్రాయగా 1000 స్థానాలు ఉద్యోగంకై చేసిన నా ప్రయత్నంలో దేవుడు ఎన్నుకున్న పాత్రగా నన్ను ఘనపరచారు. దేవునికి స్తోత్రము. ఆ ఉన్నత ఉద్యోగానికి 1:300 అనగా 300 మందిని ఇంటర్వ్యు చేసి ఒకే ఒక్క వ్యక్తికి ఆ ఉద్యోగాన్నిచ్చే పద్ధతి. నేను నా ప్రభవునకు నా జీవితాన్ని నా 14 (పదునాల్గవ) ఏట సమర్పించుకున్నాను. అందుకే యేసు ప్రభువు నా పట్ల నమ్మగిన దేవునిగా నన్ను ఆశీర్వదించారు. నాకు ఆ ప్రత్యేక ఉద్యోగమిచ్చారు. అద్భుత సంఘటనవల్ల దేవుని మహిమను గూర్చి సాక్షమిచ్చే గొప్ప సాధనమిదే.

## నా జీవితాన్ని మార్చిన మూడవ సంఘటన

1996 సంవత్సరములో నూజీల్యాండ్‌లో శాశ్వతంగా ఉండే ప్రవేశము లభించింది. నేను దీనికై కోరికతో ప్రభువుని విధేశంలో స్థిరత్వం కొరకు చాలా ప్రార్థించాను. సరిగ్గా 6 వారాలలో అన్నీ సమకూరాయి. 1996లో ఆ దేశానిన& చేరాలంటే ఇండియాను వదిలి పెట్టి వెళ్ళిపోవలసిన సమయము. యీ ప్రత్యేక పిలుపు కొరకు రోజుకు 21/2 గంటలు భారంతో కన్నీటితో ప్రార్థించే వాడిని. ఇండియాలో ఉండుటమా లేదా విదేశమా, దేఉవని ప్రత్యేక చిత్తము నా యెడల ఎట్లుందో తెలిసికోగోరాను.

అకస్మాత్తుగా దేవుని దూత నా గదిలో ప్రత్యక్షమైంది. అప్పుడు నేను ప్రార్థిస్తూనే ఉన్నాను. దూత మాట్లాడ సాగింది. "ఇదే యెహోవా వాక్కు నీదేవుడైన యెహోవా నీ మార్గములన్నిటిలో నీకు తోడుగానుండును. నీ కార్యక్రములను సఫలము చేసి నిన్ను ప్రగతితో నడిపించను" యీ సందేశము నేను విదేశములకు చేరక ముందే ఇండియాలోనే దేవుని దూత నుండి పొందుకున్నాను. మన ప్రభువు మన విజ్ఞాపనలకు సూటిగా జవాబు నిచ్చు దేవుడు లేదా తన దూతలగు వార్తాహరుల ద్వారా కాజ్ఞాపించి వారి ద్వారా తన చిత్తాన్ని మనకు తెలియపర్చు గొప్ప దేవుడు.

## నా జీవితాన్ని మార్చిన నాల్గవ సంఘటన

నేను న్యూజిలాండ్ వెళ్ళిన తర్వాత బిసినెస్ స్టడీస్ లో మాస్టర్స్ చేసాను. మాస్సీ విశ్వవిద్యాలయం. ఆ తర్వాత సంతోష వాణి నూతులపాటితో వివాహం హైదరాబాదులో జరిగింది. ఆమె లో ఇంజనీరింగ్ చదివింది. నా భార్య తండ్రిగారైన సుందరరావు గారి హృదయాన్ని మర్చాడం దేవుని పని. ముస్లిమ్ యువకుడు క్రీస్తు విశ్వాసిగా తన కూతురును వివాహం చేయడానికి లేటుపాయించడం, దేవుడే సంధించి సంధికుదిర్చారు. దేవుని చిత్తాన్ని ఎవరైనా అడ్డగించగలరా? మా వివాహానికి పూర్వమే నా భార్య వాణికి రక్షణానుభవం కల్గింది. యిప్పుడు మాకొక కుమార్తె జోయిస్ ప్రిన్సెస్ హోటన్. జీవితాలను మార్చే దేవుడు యేసు తన మందను మంచి కాపరిగా సంరక్షించి చూచుకొనే దేవుడు. మన హృదయాలను హత్తుకొనేంతగా ప్రేమించే దేవుడు. ఎంత లోతుగా



క్షమాపణ పొందగలమో అంతగా మన హృదయాలను ప్రేమతో స్పందించగల దేవుడు.

యేసు లేనిదే మా జీవితాలు యీ నాడు యీ స్థితిలో ఉండేవి కావు. మేమేమయి ఉన్నామో కేవలము నేను ఉన్నవాడను. అనువాడను అన్నాఉ గనుక అంతేకాక ఆయనే మార్గము, సత్యము, జీవమైయున్నారు.

## యేసుతో నా సాక్ష్యానికి ముగింపు

యిక ఎన్నటికి చీకటిలో జీవించక, యేసు వెలుగైయుండి మా జీవితాలను ఆయన కొరకు వెలుగొందే రీతిగా ఎల్లవేళలా సంరక్షిస్తున్నారు. మన స్వీయ రక్షకునిగా దేవుని అంగీకరించుట అద్భుతము కాదా? యిది మీరు మొదటిగా విన్న క్రీస్తు గాథ అయినా అనేక సార్లు విన్నప్పటికీ చదువరీ, దయతో జ్ఞాపకం చేసికొనండి. యేసును స్వీయ రక్షకునిగా అంగీకరించి ఆయన శక్తి గల రక్షణను, క్రీస్తును మీ హృదయంలో చేర్చుకొనండి అది కేవలము మీ నోటితో స్పష్టంగా అడిగి, నా జీవితంలోకి ప్రభువుగా రండి అని యేసు హృదయంలోకి పూర్తిగా ఆహ్వానిస్తేనే రక్షణ కార్యం జరుగుతుంది. మీ శేష జీవితం దేవుడే చూచుకొనును. యెహోవా యీరే. ఆది 22:14. ఆనందించండి మరలా చెప్తుదును ఆనందించుడి. ఫిలిప్పి 4:4

**దేవుడు మిమ్ములను దీవించుగాక, ఆమేన్.**

---

గ్రేస్ విజయ గారి చెల్లెలు కృపగారి (పుట్ని) ప్రథమ పుత్రిక వాణి భర్తగారి సాక్ష్యం చాలా విలువైనదిగా ఎంచి ఆమె సాక్ష్యం ముందుగా వీరి సాక్ష్యాన్ని జోడించారు.

## ఈతరం సాక్షి సమూహం కృపానిధి సంఘం
## ఏడవ సాక్షి, శ్రీమతి గ్రేస్ విజయ



పరలోకపు శక్తిని దింపగల్గిన భూలోక శక్తి ప్రార్థన. ఉగ్గుపాలలో ప్రార్థన, వాక్యాన్ని నా ప్రియమైన తల్లిదండ్రుల ద్వారా అందుకున్నాను. మంచి కుటుంబాన్ని బాల్యంలో నాకిచ్చిన దేవునికి నా నిండు కృతజ్ఞతాస్తుతి స్తోత్రము. మా తల్లిదండ్రులు గంటా జాను గారు సంతోషమ్మ గారు డబ్బు ఉన్నా లేక పోయినా, తృప్తి ఉన్న వాడెంతో ధనవంతుడు. సంపద ఉండి తృప్తి లేనివాడు దరిద్రుడని వారి బోధన నాకు ఇష్టంగా ఉండేది. నీవు చేయరాని పనులు చేయడానికి కారణం నీవు చేయవలసిన పనులు చేయకపోవడమే. ఇదే పద్ధతి తొమ్మిది మంది సంతానాన్ని ఒక్క త్రాసు మీద క్రమశిక్షణలో పెంచిన ఘనులు. ఒక అన్నను, చెల్లిని కోల్పోయాక, మిగిలిన ఏడుగురిని ఉన్నత స్థితికి చేర్చారు.

ఇరు పక్షాల బంధువులను ప్రేమాభిమానాలతో ఆదరిస్తూ, సంతోష పరుస్తూ మంచి భక్తుల సహవాసాన్ని, స్నేహితులనుగల్గి, మంచి విలువైన జ్ఞాపకాలనందించారు. అందరినీ సమర్థవంతుల్ని చేసారు. మంచి పేర్లు పెట్టారు. విద్యనందించి, మంచి వివాహాలు నిర్వహించారు. అంతిమ యాత్ర దిగ్విజయంగా కొనసాగింది. పరలోక యాత్ర పూర్తి చేసారు. బంగారు వీధుల్లో సంచరిస్తూ మాకై కనిపెట్టుచున్నారు. ఆ నిరీక్షణ గొప్పదని ఆ భావాలు నాలో ఎల్లప్పుడూ విధేయత అనే మేలిమి బంగారము, శ్రమలు అనే కొలిమిలో తయారగునని నేర్చుకున్నాను.

యవ్వనములో ద్వంద్వ మనస్థత్వం అలవడింది. బాల్యంలో సినిమా అంటే తెలియకుండా పెరిగాను. కాలేజీ చదువులు, స్నేహితులు, ఆటలు,



పాటలు భక్తిగా ఉంటే వీటికి దూరంగా ఉండాలనుకొని బైబిలు పర్సులో, క్రమమైన ఉపవాసాలు, అయినా కథలు, మాస పత్రికలు, సినిమాలు ఇష్టంగా ఉండేవి. చెడు సహవాసాలంటే చాలా భయం. దానికి దూరంగానే ఉన్నాను.

రక్షణ స్థిరత్వం లేదు. భక్తిగలసంబంధాలు వస్తేకాదన్నాను. సినిమా షోకులకు దూరంగా ఉండాలనే ఆశ. అపరిపక్వ ఆలోచనా సరళిలో ఉండేదాన్ని. మంచి క్రైస్తవ కుటుంబీకుడు, బాధ్యతగల, వ్యసనాలులేని భర్త సుందరరావు గారికి భార్యనయ్యాను.

నిజ జీవితం అక్కడే ఆరంభమైంది. నవ్వుతూ తుళ్ళుతూ జీవించే పరుగు ఆగింది. బాధ్యతలు, ఉద్యోగ ఒత్తిడుల మధ్య నలిగిపోతూ దుః ఖిస్తున్న రోజుల్లో ప్రభువు నన్ను దర్శించారు.

నా తల్లిదండ్రులు ఉయ్యూరు, అవనిగడ్డ, సామర్లకోట సి.బి.ఎమ్. స్కూల్ కరెస్పాండెంట్ మరియు హెచ్.ఎమ్.గా బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉంటూ ఆధ్యాత్మికంగా ప్రార్థనాపరులతో సమావేశాల ఏర్పాటులో మా అందరికీ గట్టి బండపై పునాది యిచ్చారు. మేమంతా కలిస్తే ఎన్నో అనుభవాలు, కబుర్లు, మెళకువలు, జీవితాన్ని అక్కడే నేర్చుకున్నాను. అప్పటికే తమ్ముడు దేవానంద్ బాబు గొప్ప విశ్వాసి. చిన్నవాడు నాకు హెచ్చరికలు చెప్పాడు.

ఏకాంతంగా ఒంటరిగా ఉన్న సమయంలో హోమర్ డంకన్ గారి పుస్తకము ప్రార్థన, విజ్ఞాపన చదువుతూ ఉండగా ప్రభువు ఆత్మ నన్ను తాకింది. దర్శనం పొందాను. దూత గానాలు నన్ను పలుకరించడం, మరుసటి రోజు మరొక గొప్ప దర్శనం. ఇట్లు రక్షణనిచ్చి చెప్పసక్యంగాని ఆనందాన్నిచ్చి నన్ను 1973 సంవత్సరం జులై నెలలో దర్శించారు. నాకు అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రియమైన నేస్తం క్రీస్తే, అండ, కొండ క్రీస్తే.

కుటుంబ దీవెనగా క్రొత్త యింటిని దేవుడు మాకిచ్చారు. ఆర్థికంగా లోటులేదు. పెద్దగృహం, ఉద్యోగం, బిడ్డలు, బలగం, నాలో ఒంటరితనం. దేవుని తోడుతో సాగుతున్న నాకు సరిగ్గా ఎదురింట్లో నా ప్రియమైన విద్యార్థిని స్కూలు ఎస్.పి.ఎల్. తరగతి ప్రధాన స్థానాన్ని అలంకరించే అమ్మాయి. పెండ్లయి నావలె ముగ్గురు పిల్లతో కన్పించి ఆహ్వానించింది.

మా యిద్దరి కలయిక దేవుని సంకల్పంలో జగత్తుపునాది వేయ బడకముందే ఏర్పరచారు. వారి అమ్మ పెద్దమ్మలకు నేనొక Royal Guest "పంతులమ్మ గారొచ్చారు పాట పాడితే నాకిష్టం ప్రార్థన చేయండి మా యిద్దరి పిల్లలు విజయలక్ష్మి (బేబి), విజయకుమారి బిడ్డలందరిపైన చేతులుంచి ఆ క్రీస్తుతో చెప్పండి" అంటూ విలువైన ప్రేమ అందించేవారు. పెద్దమ్మగారు వారమ్మాయి వారి కుమార్తె సుశీల, సునీత మున్ని (USA) వారి ప్రేమ స్పర్శ నాకు నిత్య నూతనం.

విజయకుమారికి సమస్యలలో ప్రభువు దర్శనమిచ్చి సిలువ వద్దకు పరుగెత్తచేసి, పసిపాపలా క్రీస్తును దర్శించి, విశ్వాస జీవితంలో స్థిరపడి అక్కయ్య బేబి (మొదటి సాక్షి)ని స్థిరపరిచింది. అక్క ప్రథమ పుత్రుడు మణి (బుజ్జి) భార్య డాక్టరు లత అక్క వల్లిక, తల్లి ఝాన్సీ వారి ప్రేమ బంధం నన్ను బలవంతం చేయగా వారికొరకై ఎన్నో జీవిత చరిత్రలు అన్వేషి, నాకీ జీవితం చాలు, దాగెడు స్థలము (తెర చినిగెను) ముస్లిమ్ సాక్ష్యము, జోనీ ఎరిక్సన్, సాధు సుందర సింగ్ భక్త సింగ్ గారు పరమానందభరితుడు, డెమోస్ సకారియన్ జీవితం వీరిని చాలా ప్రభావితం చేసింది. వ్యాపారస్తుల సేవ అది.

సమయమనక అసమయమనక ఎడతెగని ప్రార్థన ఎన్నో వివిధ ఫెలోషిప్ వారిని కనీసం విభిన్నంగా 20పైగా విశ్వాసులతో పరిచయాన్ని కల్గించాను. ప్రభువుతో సంఘమానుభవాన్ని బాప్తీస్మ అనుభవాన్ని యివ్వాలని నా కోరిక. ఎవరినీ నమ్మేవారు కాదు. పద్ధతులు, కట్టడలు ఆచారాలంటే



కంగారుపడేవారు నేను మౌనంగా ప్రార్థించేదాన్ని. నేడు అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ (AIG Church) సహవాసంలో స్థిరపడ్డారు. మూడవ సాక్షి విజయలక్ష్మీ తోటికోడలు అమాయకురాలు, మూఢ భక్తిగలది, ఆప్యాయత గలది. యిద్దరూ అక్కా చెల్లి నన్ను ప్రాణంగా ప్రేమిస్తూంటే తను కూడా కలిసిపోయి మాట్లాడేదంతే.

రమా విశ్వాసి కాక మునుపు నాకొక రాత్రి కలలో నాయింటి తోటలో మంచి మట్టిలో పసుపు గులాబీ అందంగా నాటాను. దానిని చూచి చాలా సంతోషిస్తూ పరవశిస్తూన్నట్లు వెలుగులో అందమైన కలగా అందరితో చెప్పి రమా కావచ్చు కొత్త పువ్వు అన్నాను.

ఒక వ్యక్తి బైబిలును పరిశీలిస్తే అతనిని వందమంది పరిశీలిస్తారు. రమా కూడా ఆశ్చరంగా ఆ వారంలో క్రీస్తును అంగీకరించింది. అందరిని వేయి కళ్ళు పరీక్షించగా చూస్తూ విమర్శిస్తూ ఉండేవి. రమ జలజ, దుర్గకు ధైర్యం చెప్పి రక్షణలో స్థిరపర్చారు. రహస్యంగా ప్రార్థన చేస్తూ భర్తగాని హిందూ ఆచారాల్లో ఉన్న స్వకీయులు బంధువులు చూస్తారని బెదిరిపోయేవారం. భయం కల్గియుండుగాని పిరికిగా మారకు, ధైర్యము కల్గి ఉండుగాని బండరాయిగా మారకు అని అన్నది. ఈ మాటతో ఆదరింపబడ్డాము.

ముఖ్య ఆత్మీయ సత్యాలు వివరిస్తూ బైబిల్లో అనుభవాన్ని కథలు, పాటల రూపంగా అందిస్తూ నా తోబుట్టువుల కంటే సన్నిహితంగా వీరందరి సహవాసంతో ఇరవై యైదు సంవత్సరాలు పైగా సత్సంబంధాలు కల్గి ఉన్నామని చెప్పుకోవడానికి ప్రభువులో ఎంతో ఆనందం, అతిశయం. ఇంతలో బేబీ (విజయలక్ష్మి) మొదటి సాక్షి ఇంటి ప్రక్క భారతి కొద్ది రోజులలోనే గొప్ప విశ్వాసిగా మారిపోయింది. భారతి ప్రోత్సహించింది. జయలక్ష్మి, పంచిశీలపార్వతి, సుధ USA. సుధ స్నేహితులైన గొప్ప విశ్వాసులే కోటేశ్వరరావు కవిత ఇంజనీర్లు.

రమా మూడవ సాక్షి అమ్మాయి విజయలక్ష్మి, ఎమ్.ఎ., తల్లి కన్నీటి ప్రార్థన (నాల్గవ సాక్షి) ఆధ్యాత్మిక శక్తికి ప్రభావితమై ప్రభువు మాట మేరకు నాల్గవ సాక్షి అయింది.

ఆ రోజుల్లో నా జీవితం ప్రభువులో మండుచున్న అగ్ని కణికలాగా సాక్షిగా మారాను. స్కూలులో పరిచర్య భారం నన్ను ప్రేరేపించగా మా అధికారిలో సహోద్యోగులతో ఆత్మీయంగా పుస్తకాలు పంచుకోవడం దేవునికి ప్రతి గదిలో స్కూలు అయిపోయిన తర్వాత ప్రార్థించడం, సలోమి అనే చిన్న విద్యార్థినికి ప్రభువు ఆత్మతో అభిషేకించి గొప్ప ప్రార్థనాత్మ ప్రవచనాత్మతో మాలో సభ్యురాలిగా చేరింది. ఇప్పటికీ ప్రసాదమ్మ టీచరుగారు, సలోమి నాకు సన్నిహితంగా ఉంటారు. ఒకరినొకరము ప్రార్థనలో ప్రోత్సహించు కొనేవారము. ఒకరోజు, నాకు తెలిసిన సావిత్రమ్మ గారు ఏకాంత ప్రార్థనలో ఉంటారని, విజ్ఞాపన వరముందని తెలిసి "మీ కోసం, మీ బిడ్డల కోసం ప్రార్థించండి. రేయి మొదటి ఝామున మీ పసి పిల్లల ప్రాణం కోసం కన్నీరు కార్చి మొర పెట్టండి" అనే వాక్యాన్ని స్వతంత్రించుకొని ప్రార్థనలో ఉన్న సమయంలో అందంగా గుండ్రని ముఖంలో గుండ్రని కుంకుమ బొట్టుతో పెద్ద పట్టు చీరతో ఉష మొదటి పరిచయం. మా సహోద్యాయులందరికీ ఉషను పరిచయం చేసాను. ఉష ద్వారా క్రొత్త విశ్వాసులు చేరారు. శాంతి, స్వాతి, సుగుణను ఆదరించి ధైర్యపర్చారు. ఉష (5వ సాక్షి). ఆమె సాక్ష్యము వివరాలున్నాయి ప్రభువు ఏర్పరచుకొన్న గొప్ప పాత్ర. ఉష రామకృష్ణ గారు మావారికి విద్యార్థినులు. ఎ.సి.వ్యాపారం. మాకు ఎ.సి.ఏర్పరచింది వారే. ఉషతో ఆప్యాయత పెంచుకొని విజయ కుమారి, విజయ లక్ష్మి, రమను పరిచయంచేసాను. అంతా కలిసి భారతితో రమా అమ్మాయితో ఏడుమంది కలిసి బాగా ప్రార్థించుకొనేవారం. అప్పుడే ప్రభువు కృపానిధి సంఘం ఏర్పడింది. అపొ॥కార్య॥ 6:3 ఏడుగురును



ఏర్పరుచుకోండి. "గ్రేస్ టీచరు గారు మీకు కంచెగా ఉంటారు. ఆమెకు మీ పట్ల ఆత్మల భారమిస్తాను" అని మాట్లాడారు.

అందరికీ విలువైన అనుభవాలు, సాక్ష్యాలు ప్రభువిచ్చారు. అపొ॥కార్య॥ వీరు అపొస్తలుల బోధయందు, సహవాస మందు, రొట్టె విరుచుట యందు, ప్రార్థించుటయందు ఎడ తెగక ఉండిరి.

విలువైన సందేశాలనిచ్చే పాస్టర్ జాకబ్ జాన్ గారు, వారి సతీమణి, వీరి ఆత్మల భారాన్ని భరించి ఎంతో గణనీయమైన సేవలు చేస్తూ ప్రభువు ప్రశంసలందుకుంటున్నారు.

అందరము కలసి ఉన్నాము. విజయలక్ష్మికి ఆత్మల భారం ఏడుగురితో ఆరంభించి, చిట్టిబాబు అనే విజయ బేబీ సన్నిహిత బంధువు 17 రోజులలో రక్షణ బాప్తీస్మములో గొప్ప విశ్వాసిగా నిలిచి సాక్షిగా వుంటున్నారు. భారతి ఆదరించిన జయలక్ష్మి చేరింది. మరొక గొప్ప కుటుంబము వ్యాపారం చేస్తున్న రంగారావు గారు, వారి మొత్తము కుటుంబాలన్నీ రక్షింపబడి ఆత్మీయంగా ఎదుగుచున్నారు. వారి సాక్ష్యం చాలా విలువైనది. రంగారావు గారి అబ్బాయి డా॥గిరి, యం.బి.బి.యస్., చదువు నిమిత్తము ఇండియాలో ఉండగా జొయల్ అనే విద్యార్థి ద్వారా రక్షింపబడి, తనతో చదువుకుంటున్న మరొక హిందూ వనితను ప్రభువులోకిమార్చి వివాహ జీవితంలో లండన్‌లో సాక్షులుగా ఉంటూ, వారి తల్లిదండ్రులను తోబుట్టువులను ప్రోత్సహించి ఎన్నో సుదీర్ఘ సంవత్సరాల తదనంతరము అందరూ రక్షింపబడిన అనుభవంలో డా॥గిరి ఎంతో ఆనందిస్తున్నారు. అమెరికాలో జోయల్ గారి భార్య లీలా నాకు సుపరిచితురాలు. ఇ-మెయిల్ స్నేహితులమంతా ఆత్మీయ అనుభవాలు పంచుకుంటాము. ఇలా క్రీస్తు రక్తంతో కడుగబడిన పెద్ద కుటుంబంలో చిన్న సాక్షులము. గిరి తోబుట్టువులు కృపానిధి సంఘం సభ్యులు.

నేను 35 సం॥ల ఉద్యోగ జీవితంలో పాత విద్యార్థులను కలుస్తూ ఉంటాను. మస్తాన్‌బీ అనే అమ్మాయి 1992 సం॥లో మాతో కలిసింది. ఎందుకంటే ఆమె క్రీస్తును అంగీకరించిన విశ్వాసి. విశ్వాస యాత్రలో తోటి సహోదరి ప్రియమైన కుమార్తె మస్తాన్ బీ (ఎవంజిలిన్‌గా పేరు బాప్తీస్మము తర్వాత మారింది).

క్రీస్తు ప్రేమలో ఎంతో మంది కోసం ప్రార్థించే ఒక కన్నీటి పాత్ర. ఎన్నో కష్టాల్లో, నిందల్లో, లేమిలో బాధలో క్రీస్తు కొరకు నడుముకట్టి ఇంటింటికి చేరి సువార్తనందించే ఒక పత్రిక. ఈ విశ్వాసము బట్టి భర్త దూరమయ్యాడు. ఒంటరిగా దేవునితో నడిచింది. ఇటీవల నా సన్నిహితురాలైన ఎవాంజిలిన్ జీవితంలో జరిగిన గొప్ప అద్భుతాన్ని పొందుపరస్తున్నాను.

(ఎవాంజిలిన్ అను నేను ముస్లిం కుటుంబము నుండి ప్రభువుని నమ్మాను. నేను విశ్వసించి 21 సం॥రాలు. యేసు ప్రభువు నా పక్షముగా ఎన్నో గొప్ప కార్యములు చేసియున్నారు. నేను నా కుమారులు, కుమార్తె కుటుంబములు ప్రభువు యొక్క మహిమను చూస్తున్నాము. ప్రభువైన యేసు క్రీస్తుకు మహిమ, ఘనత, ప్రభావములు కల్గునుగాక ఆమేన్.

ఈ 2005వ సం॥లో ఒక అద్భుత క్రియ జరిగినవది. అది మీ యెదుట గొప్ప సాక్ష్యము, నా దేవునికి ఘనత. ఫిబ్రవరి, మార్చి నెలలో నేను దేవుని సేవలో ఉన్నప్పుడు నేను ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయానికి ఒక మెల్లని స్వరము వినబడుచున్నది. అదేమనగా, చూలాలి గర్భమందు ఎముకలు ఏరీతిగా ఎదుగునది నీకు తెలియదు అని ప్రసంగి 11:5, అనగానే అవును ప్రభువా అది నాకేలాగు తెలియును? అది నీవే ఎరుగుదువు. నీకే మహిమ. నా తండ్రి అంటూ నడుస్తున్నాను. కొంత దూరము వెళ్ళాక నీవు నమ్మిన యెడల దేవుని మహిమను చూస్తావు. అని వినబడింది. అవును



ప్రభువా నేను నమ్ముతున్నాను, నీకే మహిమ. నా తండ్రి అంటూ ప్రభువైన యేసును స్తుతిస్తు, ప్రభువా నీకే స్తోత్రం అంటూ నడిచేదాన్ని. నా చిన్న కుమారుడు Sk.అల్తాఫ్, అతని భార్య అస్మతున్నిసా గర్భవతిగా ఎంది, అతడు ప్రార్థిస్తుంటాడు కానీ లోతైన అనుభవం లేదు. నా కోడలును 30/8/05న గవర్నమెంట్ హాస్పటల్‌కు తీసుకువెళ్ళాము. అయితే కాన్పు మామూలుగానే అయినది. 1/9/05 సా॥5.30 ని॥లకు పాప పుట్టింది. అయితే పాపకు మోకాళ్ళు సరిగాలేవు. మోకాళ్ళు లేనట్టుగాను వంకరగాను ఉన్నవి. నా చిన్న కుమారుడు అల్తాఫ్ చాలా దుఃఖపడి కన్నీరు కార్చాడు. మోకరించి ప్రభువును స్తుతించాడు, ప్రభువు సన్నిధిలో అతని అవిధేయతలు ఏవేని ఉంటే క్షమించమని మొరపెట్టుకున్నాడు.

డాక్టరు గారు ఎక్స్-రే తీశారు. ఆ ఎక్స్-రేలో మోకాళ్ళు, మోచేతులు, వంగినట్టు, తిరిగి పాప గుండెల మీదుగా ఉంటున్నవి. ఏంచేయాలో తెలియని స్థితిలో ప్రభువు సన్నిధిలో మోకరించి కన్నీరు కార్చి ప్రభువా ఎండిపోయిన ఎముకలకు జీవముచ్చువాడవు నీవే, మా యందు దయవుంచి మమ్మును నీ నామమును బట్టి సిగ్గుపడనియ్యవు అని నమ్మాతున్నాను ప్రభువా నా ప్రార్థన ఆలకించమని మొరపెటుతున్నాను. ఈ మధ్య 6 ఎక్స్-రేలు తీశారు. 14/9/05 ఉదయం ప్రార్థించినప్పుడు "నమ్ముట నీ వలన అయితే నమ్మువానికి సమస్తము సాధ్యమే" అని మెల్లని స్వరము వినబడింది. అప్పుడు "అవును నమ్ముతున్నాను తండ్రి", అని కన్నీటితో ముగించాను.

శూన్యములో నుండి సమస్తము కలుగజేయువాడు ప్రభువే గనుక 7/10/05 రోజున మోకాళ్ళు సరిగా వచ్చినవి. దేవునికి స్తోత్రం. లేని మోకాళ్ళు చక్కగా బయటికి వచ్చి కాళ్ళు చక్కగా క్రిందకు వంగి చక్కటి కండీషన్‌కు వచ్చినవి. మా ప్రభువు, నేను నమ్మిన నా తండ్రి నన్ను సిగ్గుపరచలేదు. (నా జనులు ఇక ఎన్నడును సిగ్గునొందక యుందురు.

యోవేలు2:27) వాగ్ధానమిచ్చిన ప్రభువు ఎంతైన నమ్మదగినవాడు, యేసు ప్రభువుకే మహిమ కలుగును గాక! ఆమేన్.

మీ సహోదరి, Sk.ఇవాంజిలిన్.

నిజంగానే నన్ను లోక తాపత్రయాలన్నీ యజమానిగా ఏలే సమయంలో నాకు అనారోగ్యానికి గురి కావల్సి వచ్చింది. ఒంటరితనంలో ప్రభువు ఇచ్చిన ఆత్మీయ అనుభవాలన్నీ ఇప్పుడేమయ్యాయి? నీ కొరకు నేనెన్నో గొప్ప కార్యాలు చేసి నీ బిడ్డలను స్థిరపరిచి నీకు, నీ భర్తను సజీవంగా ఉంచి, ఆనందానిచ్చి మంచి స్నేహితులనిచ్చారు. ఇదేనా నీ సేవ? అని ప్రభువు నన్ను వాక్యం ద్వారా హెచ్చరించారు.

"నన్ను సజీవంగా ఉంచు ప్రభూ. లేదా నన్ను క్షమించి నీ రాజ్యానికి తీసుకో... బ్రతికితే నీకు బలమైన సాక్షిగా ఉంటాను" అని ప్రమాణం చేశాను. ప్రభువు కృప వల్ల ఈ సాక్ష్యాలు సేకరణలో దేవుని హస్తాన్ని స్పష్టంగా చూచాను. ఇ-మెయిల్ ద్వారా రాధిక, హరిత, రాశి, శివరామ్ కుటుంబం మాకు గతంలో పరిచయాలున్నాయి. వారి సాక్ష్యాలు పొందుపరిచాను.

ఫిలదెల్ఫియా బేతనీ సంఘం వారు, బ్రదర్ అనిల్‌పాల్ గారు, డాక్టరు మధు గారు, డాక్టరు సూర్య గారు, పిట్స్‌బర్గ్ సంఘ పాస్టరు గారు, సభ్యులు, ఇండియాలో కృపానిధి సంఘ పాస్టరు గారు, సభ్యులు, బంధువులు స్నేహితులు అంతా బాగా కన్నీటి ప్రార్థనలతో నన్ను నిలబెట్టారు. అమెరికాలో నాలుగు సంవత్సరాలుగా మా అమ్మ బంధువులు ఆత్మీయులు డా॥ డేవిడ్ చిగురిపాటి అన్నయ్య, డా॥సుశీలక్క, చెల్లి కుమారి, డా॥ భాస్కర్ అన్నయ్య, వదిన గారు లలిత, శ్రీ జగదీష్ రత్న గారు, దేవీ ఆంటీ కుటుంబీకులు ఫ్రాన్సీ, భాస్కర అన్న పాప జ్యోతి, నిడదవోలు విజయలక్ష్మి అక్కయ్య బాబు ఆనంద్, మా అల్లుడి గారి అన్నయ్య బెనర్జీ గారి కుటుంబము, ఫోను ద్వారా సిస్టరు లలిత, కాంత ప్రసాద్ గారు పలుకరించేవారు. మా ఇద్దరి



తమ్ముళ్ళు దేవానంద్ అండమాన్ ఫ్రాన్సీ బాబు, ఆస్ట్రేలియా వాణి, అక్క కొడుకు జానీ క్రమమైన ఇ-మెయిల్స్ ద్వారా వీరంతా నా బాధలో ఆదరించి ఎంతో ధైర్యం చెప్పి ఆత్మీయంగా నిలబెట్టారు. నా బిడ్డలు నాకు రోజు ధైర్యం చెప్పారు.

రాధిక చెప్పిన మాట "ఆంటీ" పెద్ద తుఫాను, నాకు గొప్ప దేవుడున్నాడు అనాలంటీ. "గొప్ప దేవా, నాకీ పెద్ద తుఫాను భయాన్ని కల్గింస్తుంది" అని పిరికి తనం వద్దు. హరితా రెడ్డి "ధైర్యంగా మోషే మహిమ చూచినట్లు నీవు క్రొత్త అనుభవాలలో భయపడక ప్రభువు చిత్తాన్ని కనిపెట్టు ఆంటీ అని అన్నది. మంచి దర్శనాలు మాతో పంచుకో అవసరమైతే ప్రభువుని చేరుకో, మనకు గొప్ప క్రీస్తు మన హీరో, బ్రతికితే సాక్షిగా ఉండు". ఆమెకు పరిచయం చేసిన సునీతతో, మరికొందరి విశ్వాసులతో హరిత, ప్రతి రాత్రి ఫోను సహవాస ప్రార్థనలు ఆదర్శం.

నా పెరోటిడ్ గ్రంధుల కేన్సరుగా అనుమానంతో వైద్యం కోసం సంద్రించే రోజులో శివరామ్ భార్య నాలా, మా పాప బ్యూలా స్నేహితురాలు. శ్రీలంక నివాసి, అమెరికాలో ఉంటున్నారు.

"రెండవ పాప గర్భంలో ఉన్నప్పుడు 3వ నెలలో స్కేనింగు తీయగా గుండెలో దోషముంది అని డాక్టరు గారు చెప్పారు. సరియైన ఆరోగ్యవంతమైన బిడ్డ కాదు అని నిర్ణయించారు. నా ప్రభువు పరమవైద్యుడు. పవర్ ఆఫ్ పాసిటివ్ తింకింగ్ (ఆశావాదంగా జీవించే మాస ప్రతిక) లోని భావాలు స్వతంత్రించుకొని దేవుని వాగ్ధానాలపై ఆనుకున్నాను. నాకు మంచి పాపను, ఆరోగ్యంగా ఉండే పాపను దేవుడిస్తారు. అదే మాట పదే పదే తలస్తూ ప్రార్థిస్తున్నాను. అక్టోబరు 2004లో ఆరోగ్యవంతమైన పాపను దేవుడిచ్చారు. అనుమానపడవద్దు అని నన్ను చాలా ఆప్యాయంగా ధైర్యపర్చినది వీరందరి విశ్వాసం నాలో విశ్వాసాన్ని పెంచాయి. నేడు నేను బాధలేని స్థితిలో నిబ్బరంగా ఉన్నాను.

మా బ్యూలా వివాహం డాక్టరుతో జరగాలని బుచ్చమ్మగారు మరియమ్మగారి కుమార్తె మార్తమ్మ గారు ప్రార్థనాపరుల వారితో కలిసి ప్రార్థించి దర్శనాలు పొందాను. వారి ప్రేమ అపురూపం. గాస్పెల్ హాలు విశ్వాసులు కృపావరం గారు, చిన్నారి సుజ్ఞానమని యువతి ప్రవచనాలు, ప్రార్థనలు మా కిష్టం. వీరందరూ ఈ నాటి సాక్షి సమూహం మన మధ్య ఉంటే నిరుత్సాహపడే క్రైస్తవుడా లేచిరమ్ము తేజరిల్లుము, హల్లెలూయా. ఆమేన్.

## కృపా నిధి సంఘములో సాక్షుల పరిచయం

ఏడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. వారిని ఈ పనికి నియమింతుము.

అపోస్తలుల కార్యములు 6:3 – విజయలక్ష్మి, విజయకుమారి, రమా, ఉష, రమ కుమార్తె విజయలక్ష్మి, విజయలక్ష్మి యింటి ప్రక్కన అమ్మాయి భారతి, చివరగా నేను.





విజయలక్ష్మి, విజయకుమారి, రమా, ఉష, రమ కుమార్తె విజయలక్ష్మి, భారతి, గ్రేస్ విజయ



కృపానిధి సంఘ పాస్టర్ గారైన
జాకబ్ పి.జాను గారు మరియు
వారి సతీమణి

231



కొన్ని సంవత్సరాలుగా ఈ సభ్యుల సాక్ష్యాలు, ప్రార్థన, ఉపవాస ప్రార్థనల ఫలితంగా నేడు ఫలభరితమైన ఆత్మీయ ఫలాల పంట. వీరంతా పాస్టరు గారి ఆధ్వర్యాన సాగిపోతున్నారు.

అపొ॥కార్య॥2:46, అపోస్తలుల బోధయందు సహవాస మందును రొట్టె విరుచుటయందును ప్రార్థనచేయుట యందు ఎడతెగక ఉండిరి.

ఉష, వేర్వేరు ప్రాంతాలలో యిచ్చిన సాక్ష్యానికి జవాబు జలజ, శ్రీదేవి, దేవుని కృపలో నమ్మకమైన సాక్షులుగా నిజ విశ్వాసముతో నిలుచుట, వారి సాక్ష్యాలు క్లుప్తంగా ప్రచురించాము. మరొక విశ్వాసి దుర్గ సాక్ష్యం, కృపానిధి సంఘ విజ్ఞాపనా ఫలితమే.

అట్లే పార్వతీ రమణ గారు శ్రీ పంచశీలా బంగారు ఆభరణాల వ్యాపారము ఎన్నో వందల మంది పేరు గాంచిన బలగంవారికి. హిందూ ఆచారాలకు దూరమై కృపానిధి సంఘంలో బాప్తిస్మ అనుభవాన్ని పొందారు. ఆ సాక్ష్యం అనేకులకు మేలుకొలుపుగా, దేవుని మహిమపర్చాలని నా ప్రార్థన.

సుగుణ, రంగారావుగారి మరొక కోడలు స్వాతి, శాంతి రంగారావు గారి కుమార్తె, శాంతి వారి అన్నయ్య డాక్టరు, విజయవాడ కుటుంబీకుల సాక్ష్యము వారి నమ్మకమైన ప్రేమ ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది. వస్త్రలతలో 14వ నెంబరు షాపులో దేవుని వాక్యాలు, పది ఆజ్ఞలు ప్రతి క్రైస్తవునికి సవాలు. జోయల్ డాక్టరు గారిలా తోటి స్నేహితునికి సాక్ష్యమిస్తే పరలోకం నిండిపోతుంది. ఒక్క గిరి గారి ద్వారా యిరవై యిద్దరు సభ్యులు క్రీస్తును వెంబడించడానికి నిలిచారు. బోయల్ గారి భార్య డాక్టరు లీలా గారి వల్ల డాక్టరు జయరామ్ పరిచయం నాకు కల్గింది. దేవునికి నిండు కృతజ్ఞత.

# స్వకీయుల జ్ఞాపకాల్లో పరలోక ధ్యానం



మా స్వకీయులలో పెద్దన్నయ్య పేతురు నేటికి ఆత్మల జాలరిగానే దైవ సేవలో 400 పైగా గీతాల రచన, స్వరకల్పన చేసారు. భార్య ఎల్సి వదిన సాధ్వి, ఆదర్శ మహిళ. "ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో" నిజంగానే అన్నయ్య రక్షణకై ముఖ్య పాత్ర వహించి సాక్షి జీవితాన్ని జీవించి అకాలమరణం పొందింది. ముగ్గురు బిడ్డలు సుజాత, శశి, సునీతలు కుటుంబాలతో రక్షణానుభవంలో నిజ క్రైస్తవులుగా జీవించడం ఆనందాన్నిస్తుంది. ముగ్గురు బిడ్డలు విశ్వాసులు క్రీస్తు ప్రేమలో జీవిస్తున్నారు.

మా అన్నయ్య, ఎల్సీ వదిన మరణానంతరము ప్రభువు చిత్తంలో ఫిన్‌లాండ్ మహిళను వివాహం చేసుకున్నారు. నేడు షాలేమ్ మినిస్ట్రీస్, పాటల సేవ, 700 పైగా సంఘ సేవ, 70 పైగా అనాథ సేవ ఒక చిన్న స్కూలు, వివిధ ప్రాంతాలలో మంచి స్పీకర్‌గా దేవుని సేవలు అందిస్తూ మా తల్లిదండ్రుల ఆశయాల మేరకు జీవిస్తూ దేవుని మహిమ పరస్తున్నారు.

2. తర్వాత చిన్నన్నయ్య సుధలు కురిపించే అందం తేనెలూరే మాటలు అమ్మ నాన్నల బరువు బాధ్యతలను భరించిన సుధాకర్‌రావు అన్నయ్య గొప్ప వ్యక్తి. బాల్యం నుండి ప్రభు ప్రేమ ఎరిగినవాడు. నిండైన సేవలో ఎందరికో తన పుస్తకాలు అందిస్తూ, సంఘాలలో వాక్యపరిచర్య చేస్తూ, (ఎమ్.టెక్.,) ఇంజనీరుగా రిటైర్ అయి ప్రభువు సేవ చేస్తున్నారు.

3. నా స్వకీయులలో అమ్మ నాన్న జీవితాల్లో వసంతాన్ని చిగురింప జేసిందని, వసంతకాలంలో ఇద్దరి మగ బిడ్డల తర్వాత మొదటి ఆడపిల్ల అనిమురిపెంగా వసంతమ్మ అని పేరు పెట్టుకున్నారు. వృద్ధాప్యం వరకు



అమ్మ నాన్నల జీవితాల్లో అవసరాలు తీర్చి వైద్య సేవలందించి నవ రత్నాల బిడ్డలలో గొప్ప మేలిమి రత్నంగా ఘనమైన సేవలందించి ప్రేమ చూచి, వసంత సుధలు కురింపించిన మా అక్క వసంతక్క ఊరందరికీ రమణీయమైన రమ్యమైన జ్ఞాపకాలు మిగిల్చి ఎక్కడో ఎవరూ తిరగని చోట చీకట్లో శాశ్వతంగా పండుకుంది. ఆత్మ బంగారు వీధుల్లో పయనిస్తూ అమ్మానాన్నలను చేరింది.

4. అక్క తరువాత నాల్గవ సంతానము శ్రీకరదత్త బాబు అన్నయ్య 4 సంవత్సరాల వయస్సు వరకు జీవించి ప్రభువు చెంత చేరాడు.

5. ఆ తర్వాత నేను, నా బాల్యం విద్య క్రైస్తవ సంస్థలే. బిషప్ అజరయ్య హైస్కూలు, గుంటూరు ఎ.సి.కాలేజీ, బి.ఇడి., అన్నీ గుంటూరులోనే. ఇంగ్లీషు లెక్చరరు గారైన సుందరరావు గారితో వివాహం. ఉద్యోగం లెక్కల టీచరు. విజయవాడ కాన్వెంటు. ప్రభువు దీవెన, బిడ్డలు ముగ్గురు, డేవిడ్ రవి కుమార్, (ఇంజనీరు), అతని భార్య కవిత (ఇంజనీరు). కుమార్తె బ్యూలా (డాక్టరు) ఆమె భర్తగారు హేమంత్ (డాక్టరు) చివరబ్బాయి సామ్యులు కిరణ్ డాక్టరుగా అమెరికాలో స్థిరపడ్డారు. అది ప్రభువు కృప. సోనాలి షీబా, ప్రణయ్ ఫిలిప్పు, సోహన్ సైమన్ మనుమ సంతతిలో వారి బోసి నవ్వులు చిలుక పలుకుల సందడిలో వృద్ధాప్యాన్ని అనుభవించే ధన్యత నిచ్చారు. స్తుతించే భాగ్యాన్నిచ్చారు.

6. సోదరి దైవకృపావరము అమాయకురాలు, ప్రేమకు పెన్నిధి. అతి గొప్ప ఓర్పు, నేర్పుగల చెల్లి భక్తికి మారుపేరు. ఇద్దరు బిడ్డలకు ఉన్నత విద్యనిచ్చి భక్తిగల కుటుంబాలకు చేర్చిన అభినందనీయురాలు. దైవానుభవాలు, సాక్ష్యాలు మామూచ్చట్లు. పరలోక ధ్యానం మా ఊపిరి. ప్రథమ కుమార్తె వాణి ఐఐటి ఇంజనీరు ఆస్ట్రేలియా నుండి వచ్చే క్రమమైన

ఇ-మెయిల్స్ నాకు ప్రాణం. తల్లికి అండ దీప,(ఎమ్.ఎ), వారి పాప కీర్తన. నా చెల్లి పుట్నీ భర్తగారైన సుందరరావు గారికి విధేయత చూపు భార్య.

7. ఆ తర్వాత సంతానం మా తమ్ముడు దేవానందబాబు. వాడికి పేరు పెట్టింది కీ॥శే॥ దానియేలు అయ్యగారు LEF స్థాపకుని మామగారైన దేవానందం గారు భక్తుడు వారి దీవెన ఫలితం అంతటి గొప్ప భక్తుడయ్యాడు. నా రక్షణకు ప్రేరణ తమ్ముడు. డాక్టరు సీటు పొంది ఎస్.సి. సర్టిఫికేటు కావాలని అధికారులు కోరగా సీటు తిరస్కరించి ప్రభువును ఎరుగనని అనక దేవుని నామాన్ని ఘనపరచి గల్ఫ్ దేశాలలో ఇంగ్లీష్ లెక్చరరుగా స్థిరపడి దైవ ప్రేరణ మేరకు సతీసమేతంగా దేవుని సేవకు అంకితమై గణనీయసేవ బైబిలు సొసైటి అంతర్జాతీయ డైరక్టరుగా ఎన్నో దేశాలు దర్శిస్తూ ప్రభువును ఘనపర్చుచున్నారు. భార్య రంజనీ బిడ్డలతో యిటీవల కుటుంబ సమేతంగా పాప బ్యూలా యింటి గృహప్రవేశం పిట్స్‌బర్గ్‌లో పాల్గొని వాక్య పరిచర్యచేసి తెలుగు సభలో పీటర్స్‌బర్గ్‌లో తన సేవను గూర్చి వివరించి అందరినీ ఆనందపర్చారు.

8. నిర్మలా చెల్లి, నిర్మలమైన హృదయంలో చెరగని చిరునవ్వుతో 10 సంవత్సరాలు సాధారణ ఆరోగ్యంతో పాడుతూ తృళ్ళుతూ తిరిగే వయస్సులో ఫిట్స్ వ్యాధితో మంచం పట్టి 33 సంవత్సరాల వయస్సులో ప్రభువు పిలుపు అందుకుంది. 23 సుదీర్ఘ సంవత్సరాలు, అమ్మ మరపురాని సేవ, దేవుని ప్రేమ అపరిమితమని బోధించేది.

9. నవరత్నాలలో ఆఖరి రత్నం సుశీల జోయాస్ తెల్లగా బొద్దుగా అమ్మనాన్న మేమందరమూ మురిసిపోయే బలంతో పుట్టి మా అందరికి ముద్దొచ్చేది. యిప్పటికీ మా అందరి ప్రేమ గారంగా చూసే చూపు ఆమెకు



కావాలి. భక్తిగల భర్తతో వివాహం, ఇద్దరి బిడ్డలకు తల్లిగా మంచి వ్యక్తిత్వంతో పెద్ద కోడలుగా సేమ్‌భాల్ల యిల్లాలుగా ఆసక్తితో భక్తిలో జీవిస్తుంది. బిడ్డలతో ఒకరు (అమెరికా) ఒకరు (ఇంజనీరు) దేవుని దీవెనలందుకొంటున్నారు. ఆరతి, అపూర్వ సోదరీమణులు. సంఘసేవలో, దైవ సేవలో నిపుణతలో బొంబాయిలో స్థిరపడింది.

**మా కుటుంబాలన్నీ నేర్చుకున్న సత్యాలు దేవుని శక్తి నిలచి ఉండాలంటే నిత్యం ప్రార్థనాత్మ కల్గి ఉండాలి. ఉజ్జీవ బలము వేదిక కావలెను వేదనలో కన్నీటిలో చేసే ప్రార్థనే దేవుని వెంబడించే వారిలో క్రీస్తు వ్యవహారశైలి, దేవుని ఆజ్ఞలు నమ్మకంగా పాటించాలి.**

**దేవునికి స్తోత్రము!**